ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

22 4 88, 29 4 88

శ్రీ విభవ నామ సం వైశాఖ శు షష్టి శు త్రయోదశి

సంపుటము 80 : సంచికలు 35; 36

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 3.00
పోస్టులో 6 నెలల చందా	రు 87 10
పోస్టులో 12 నెలల చందా	రు 174 20

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ఉగాది సంచిక

ఆ నీలాకాశంలో
నక్షత్రాల నడుమ చంద్రోదయం
ఈ సినీ వినీలాకాశంలోని
తారల నడుమ శ్రీదేవి ముఖారవిందం
పున్నమినాటి వెన్నెల విన్యాసం
పులకింప జేసే ఈ పుత్తడి చిద్విలాసం
విభవనామ సంవత్సరానికి
విభ్రాంతి గీతం
ముద్దులొలికే ఈమె ముఖ చిత్రం
ప్రకృతి ఇచ్చిన వరం
ఆమనిలోని నవ వసంతం
'పత్రిక' ఇచ్చిన వరం
ఉగాది ప్రత్యేకానుబంధం
పాఠకులలో కలిగించెనది
ఎనలేని హృదయోల్లాసం

—మంతెన విజయలక్ష్మి, విజయవాడ

★ ★ ★

మల్లాది వెంకటకృష్ణమూర్తిగారి సీరియల్ 'వినాయకరావు పెళ్లి' మా హృదయాలను ఉర్రూతలు ఊగిస్తోంది మండు వేసవిలో మలయమారుతంలా ఎంతో ఆహ్లాదకరంగా సాగుతుంది సినిమా డైరెక్టర్ నాదకర్ణిచే చెప్పించిన "రియలన్స్ వరల్డ్ కప్" బుర్రకథ మా మనసులను ఎంతగానో ఆకట్టుకొంది పాఠకులను మనసారా నవ్వించి మరో లోకాలకు తీసుకు పోయే మల్లాదికి ఇవే మా హృదయపూర్వక అభినందనలు

ఐ సత్యనారాయణ, శ్రీకాకుళం

★ ★ ★

ఉగాది సంచిక అత్యంత మనోహరంగా ఉంది మల్లాదిగారి సీరియల్ "వినాయకరావు పెళ్ళి" హాస్య రస భరితంగా ఉండి చక్కని హాస్యాన్ని అందిస్తోంది చిక్కా వెంకటేశ్వర్‌రావు, పాన్నెకల్

★ ★ ★

శ్రీదేవి ముఖ చిత్రంతో వెలువడిన మీ (మా) పత్రిక చాలా బాగుంది "వినాయకరావు పెళ్ళి" చాలా బాగుంది ఆహ్లాదకరముగా సాగుతుంది మల్లాదిగారికి నా అభినందనలు

పి పురుషోత్ కుమార్, మామిళ్ళపల్లి

★ ★ ★

శ్రీదేవి ముఖ చిత్రం గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'డి ఎస్ పి విజయ్' ముగింపు చాల చక్కగా వ్రాసారు రచయిత్రి ఆదూరి సావిత్రిగారు

—చలపాక ప్రకాష్, విజయవాడ

★ ★ ★

"శ్రీదేవి" ముఖ చిత్రం ఆకర్షణీయంగా వున్నది 'ఈ తరం యువతి' సీరియల్ చాలా బావుంది

—చోడవరపు విజయకుమార్, సికింద్రాబాద్

★ ★ ★

ఉగాది ప్రత్యేక సంచిక ముఖ చిత్రం ఆకర్షణీయంగా ప్రింట్ చేయ్యించి మా ముందు ఉంచిరి ఈ తరం యువతి సీరియల్ కథ, వినాయకరావు పెళ్లి సీరియల్ కథ మమ్ములను ఎంతో అలరిస్తున్నవి

సమయమంతుల జగ్గారావు, రాజమండ్రి

★ ★ ★

"ఉగాది సంచిక" ఆంధ్ర సచిత్ర వారపత్రిక కుమారి శ్రీదేవి ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉంది మల్లాదిగారి "వినాయకరావు పెళ్లి" చాలా ఆసక్తిదాయకంగా సాగుతోంది "డి ఎస్ పి విజయ్" ముగింపు చాలా బాగుంది "వేయి పడగలు" సీరియల్ అనూహ్యమైన మలుపులతో చాలా ఆసక్తికరంగా సాగుతోంది. ఎస్ మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

★ ★ ★

ఉగాది సంచికలో మీరు ప్రచురించిన 'రక్తబంధం' 'బహుమతి' కథలు చాల బాగున్నాయి మా ఇంటిల్లి పాదికీ ఎంతో బాగా నచ్చాయి రచయితలకు ధన్యవాదాలు

సి సత్యనారాయణ, నాగరత్న, హిందూపురం

★ ★ ★

'రక్త బంధం' కథ వాస్తవికతకు చాలా దగ్గరగా వుంది మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది రచయిత్రి దేవినేని ఉషకు మా కృతజ్ఞతలు

—కె యల్ జి గురుప్రకాష్, నందికొట్కూరు

★ ★ ★

నవరసాల మేళవింపుతో వచ్చిన ఉగాది సంచిక తీపి చేదు రుచుల కలయికలా శోభిల్లింది చాల రోజుల తర్వాత వచ్చిన బలివాడ గారి కథ రుషికేశోరాయి బాగుంది

చైతన్యం ఉట్టిపడే జీవనదుల జలజలలలో, కొండరాళ్ల గలగలల్లో దైవత్వం కాంచగల్గటం నిజంగా మరుపలేని మధురానుభూతి

ఆర్ వి రాఘవరావు, అద్దంకి

★ ★ ★

'బహుమతి' కథ చాల బాగున్నది

పి మారుతి ప్రసన్నబాయి, యర్రగుంటపల్లి

★ ★ ★

నటి "శ్రీదేవి" ముఖ చిత్రంతో వెలువడిన "ఉగాది సంచిక" ముగ్ధ మనోహరంగా వుంది "కథక చక్రవర్తి శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు," "అష్ట పదులలో అష్టవిధ నాయికలు" వ్యాసాలు ఈ సంచికకు ప్రత్యేకతను ఆపాదించాయనడంలో సందేహంలేదు "షేర్ మార్కెట్లలో పెట్టుబడులు" శీర్షిక ద్వారా అనేక కొంగ్రొత్త విషయాలు తెలియ జేస్తున్నందుకు కృతజ్ఞతలు. ఈ సంచికలోని "కార్టూన్స్" అద్భుతంగా ఉన్నాయి


—మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

★ ★ ★

ఉగాది సంచిక చాల బాగుంది మన పత్రికలో శీర్షికలు "ఈ కాలం పెళ్ళిళ్ళు" "చిన్నారి బాలల దీనగాథలు" బాగుంటున్నాయి. ఉగాది కార్టూన్లు, కవితలు బాగున్నాయి. —"సప్తశ్రీ" బలిజేపల్లి

సీరియల్

వినాయకరావు పెళ్ళి



మల్లాది వెంకటకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి వినాయకరావు తన గదిలో పడుకోలేదు మామయ్య షణ్ముగరావు కాని, తండ్రి డాంబికేశ్వరరావు కాని ఏ పనిమీదయినా వస్తే, తనింకా వరంగల్ వెళ్ళ లేదేం అని అడుగుతారు అందుకని తన బ్రహ్మచారి కొలీగ్‌తో కలసి రెండో ఆటకి పదవి నాదే రాముడు సినిమాకి వెళ్ళి అతని గదిలోనే పడుకున్నాడు మర్నాడు ఆఫీసుకి వెళ్ళలేదు తన తండ్రి ఏ కారణం చేతయినా అక్కడికి వస్తే కొంప లంటుకుంటా యన్న భయంతో ఆయన రాలేదని తెలిస్తే మర్నాడు వెళ్ళచ్చు అనుకున్నాడు

సాయంత్రం అయిదు కల్లా బిర్లా టెంపుల్‌కి చేరుకున్నాడు ఆదిలక్ష్మి వస్తుందో, రాదో అనే అనుమానంతో కూడిన బయం అతని మనసులో వుంది ఆరుకి అయిదు నిముషాలుందనగా వచ్చింది ఆదిలక్ష్మి

నేలమీద పరచిన తెల్లటి పాలరాతి రాళ్ళ మీద, ఎర్రటి గోరింటాకు పెట్టుకున్న పచ్చటి పల్చటి పాదాలు, కాళ్ళకి కట్టుకున్న వెండి గజ్జెలు చేసే ఘల్ ఘల్‌లు, ఆకుపచ్చ రంగు పరికిణీ, ఎర్రటి బార్డర్ గల అదే రంగు ఓణీ, జాకెట్టు, నల్లటి రెండు జడలు, జడలకి ఎర్రటి రిబ్బన్‌లు దూరం నించే ఆదిలక్ష్మిని చూసిన వినాయకరావు మనసు పురివిప్పిన నెమలిలా నాట్యం చేసింది

జరిగిన కథ–8: వినాయకరావు పెళ్ళి గురించి మాట్లాడటానికి మామయ్య వస్తాడు ఆ పెళ్ళి తప్పించుకోవడానికి మార్గాలు వెతికి విఫలమవుతాడు వినాయకరావు పెళ్ళి చూపుల దగ్గర పాట పాడిన ఆదిలక్ష్మే శృతి అని వినాయకరావు తెలుసుకుంటాడు పోలీసులను కొట్టి, నిశ్చితార్థం గండం నుంచి గట్టెక్కిన వినాయకరావు తండ్రితో కేంప్ ఉందని చెప్పి బయట పడ్డాడు.

ఆదిలక్ష్మి వైపు నడిచి ఆమెని సగం దారిలోనే కలుసు కున్నాడు ఆదిలక్ష్మి సిగ్గుతో ఆగింది తల వంచుకుంది. కింది పెదవిని పై పళ్ళతో కొరుకుతూ నేలని కుడిపాదం బొటన వేలితో రాయసాగింది

నా మాటని మన్నించి వచ్చినందుకు థాంక్స్' చెప్పాడు వినాయకరావు.

లక్కీగా నాన్నగారు ఇంట్లో లేరు' చెప్పింది ఆదిలక్ష్మి

మీది కాదు అది నా లక్" చెప్పాడు వినాయకరావు

ఇద్దరి మధ్య కాసేపు నిశ్శబ్దం

"పదండి గుళ్ళోకి వెళదాం' చెప్పింది ఆదిలక్ష్మి, కాసేపాగి

ఇద్దరూ గుళ్ళోకి నడిచారు దైవదర్శనం చేసుకున్నాక ఇద్దరూ బయటికి వచ్చి ఓ చోట కూర్చున్నారు

ఈ లోకంలో అత్యంత అబద్ధాలకోరులు మన భయాలే" చెప్పాడు వినాయకరావు

ప్రశ్నార్థకంగా చూసింది ఆదిలక్ష్మి

"మీ రొచ్చేదాకా వస్తారో రారో అన్న అనుమానం, రారని ఎన్నో సార్లు అనిపించింది, ఎవరో మీరు రారని చెప్తున్నట్లుగా ఇదంతా నా భయం వల్లే కదా జరిగింది.'

చిన్నగా నవ్వింది ఆదిలక్ష్మి

'ఓసారి గొంతెత్తి ఓ పాట పాడండి' అడిగాడు వినాయకరావు.

ఇక్కడా?" చుట్టూ చూస్తూ అడిగింది అనేక మంది తమలానే అక్కడక్కడా కూర్చుని వున్నారు

"వాళ్ళూ వింటారు ఫర్వాలేదు "

'బావుండదు "

"మీ పాట బావుండదని ఎవరంటారు?"

పాట కాదు ఇక్కడ పాడటం

మళ్ళీ ఇద్దరి మధ్యా కాసేపు నిశ్శబ్దం

మీ ఇంట్లో నే చేసిన అల్లరికి నా మీద మీకేం కోపం లేదుగా" అడిగాడు వినాయకరావు ఆదిలక్ష్మిని

తల అడ్డంగా వూపింది ఆదిలక్ష్మి

' చెప్పాగా బ్రెయిన్ అంతా శాస్త్రిది

మా నాన్నగారి పేరు కుక్కలకి పెట్టి పిలిచి నప్పుడు మాత్రం విపరీత మయిన కోపం వచ్చింది

'సారీ' కాని అలా చేస్తే కాని మీ నాన్నగారు ఇంటికి వెల్ల వేయించరని ఇదీ శాస్త్రి ఐడియానే

నేను, అమ్మా నాన్నగారికి చెప్పాం ఇంటి మొత్తానికి సున్నం వేయించమని ఆయన వినలేదు

కాసేపాగి నెమ్మదిగా అడిగింది ఆదిలక్ష్మి

మీ సుబ్బలక్ష్మి వాళ్ళు వెళ్ళి పోయారా"

ఆహా' విజయవంతంగా పంపించేసాను

మీకా అమ్మాయంటే ఇష్టం లేదన్నారు ఎందుకని?

చిన్నప్పట్నించి ఇష్టం లేదు అదీకాక మేనరికం చేసుకుంటే అవకరం వున్న పిల్లలు పుడతా రంటారు

బయల్దేరదాం నాన్నగారు వస్తే ఎక్కడికి వెళ్ళావని అడుగుతారు చెప్పింది ఆదిలక్ష్మి

ఇద్దరు లేచి కొండదిగి కిందకి వచ్చారు మెట్ల పక్కన వున్న చిలకజోస్యం చెప్పే అతన్ని చూసి అడిగాడు వినాయకరావు

మీకు దాంట్లో నమ్మకం వుందా?

అదేమిటి? అడిగింది ఆదిలక్ష్మి

రండి చూపిస్తాను

అతని దగ్గర ఆగారిద్దరు ఒకతను అర్ధ రూపాయ బిళ్ళ ఇస్తే చిలకజోస్యం అతను బోను తెరిచాడు అందులోంచి రామచిలక ఒకటి బయటికి వచ్చి బయట దొత్తరగా వున్న బైండ్‌ల లోంచి ఓ దాన్ని తన నోటితో బయటకి లాగింది అతను ఆ బైండ్‌ని తెరిచాడు అందులో సీతారాముల ఫొటో వుంది చిలక జోస్యం అతను ఆ బొమ్మని చూసి చెప్పాడు

మీరు చిన్నప్పటి నించి అనేక కష్టాలు పడి పైకొచ్చారు నీకు మొదటి భార్యంటే ప్రేమ ఆమె సీతలా సహనశీలి తోడికోడళ్ళ ఆరడి, ఆడపడుచులతో ఇబ్బంది, సవతి పోరు ఆవిడకి ఎక్కువ మీ ముప్పైనాల్గవ సంవత్సరంలో స్వంత వూరుకి దూరం అవుతారు మీ దగ్గర డబ్బు నిలవ వుండదు వచ్చింది వచ్చినట్లు ఖర్చవు తుంటుంది నీకు లక్ష్మణుడు లాంటి సోదర ప్రేమగల మిత్రు డొక డున్నాడు మీ చిన్న నాడు ఓ గండం గడిచి బతికి బట్ట కట్టావు బంధువులలో చాలా మందితో నీకు పడదు కారణం నీవు ముక్కు సూటిగా పోతుంటావు మీ నాన్నతో నీకు మాటలు లేవు నీ తమ్ముడితో ఆస్తి తగాదాతో కోర్టు కెక్కావు కానీ విజయం నీదే అవుతుంది నిజమేనా'

అన్నీ నిజం చెప్పాడు అతను

అయితే చిలకరాజుకి జామకాయ కొనడానికి మరో అర్ధ రూపాయి ఇవ్వు చెప్పాడు జోస్యం చెప్పేవాడు

ఓ పావలా ఇచ్చాడతను అత నెళ్ళాక వినాయకరావుతో చెప్పాడు

రండి దొర, దొరసాని జాతకం చెప్తుంది చిలకరాజు ఓ రూపాయ ఇవ్వండి చాలు ఉన్నది వున్నట్లు, లేనిది లేనట్లు అంతా నిజమే చెప్తుంది కోర్టుల్లోలా కాదు, ప్రమాణం చేయక పోయినా నిజమయిన, నికార్సయిన నిజం చెప్తుంది చిలకరాజు

వినాయకరావు రెండు రూపాయలిచ్చి చెప్పాడు–

మా ఇద్దరి జాతకాలు చెప్పమను '

నాకేం నమ్మకం లేదండి మెదడులేని చిలక ఏం చెప్ప గలుగుతుంది? •అడిగింది ఆదిలక్ష్మి


సరదా చూద్దాం చెప్పాడు వినాయకరావు

చిలకముక్కుకి నోటుని తాకించి చెప్పాడతను–

దొరసాని, దొర ఇద్దరూ సల్లంగ వుండాల మనసు బయం చెసుకుని సరయిన కాగితం లాగు చెప్పాడు చిలకతో

తలుపు తెరవగానే అది ఆ పంజరం లోంచి బయటకి వచ్చింది దొత్తరగా వున్న మాసిన కాలిక్ బైండ్‌ల లోంచి ఒకదాన్ని బయటకి తీసి మళ్ళీ పంజరంలోకి నడిచింది

చిలక జోస్యం వాడు ఆ బైండ్ తెరిచాడు ఓసారి దానివంక చూసి, వెంటనే ఇద్దరి వంకా చూసి దాన్ని మూసేసాడు ఆ బైండ్ మీద చాక్‌పీస్‌తో రైటు గుర్తు పెట్టి దాన్ని మళ్ళీ ఆ గుర్తు కనపడకుండా దొంతరలో కలిపేసాడు ఇద్దరూ అతని వంక ఏం చెప్తాడా అని ఆసక్తిగా చూసారు కాని అతను మాట్లాడ లేదు



చెప్పవే?" అడిగాడు వినాయకరావు

అతను మాట్లాడకుండా మళ్ళీ ఆ పంజరం తలుపు తెరిచాడు ఆ చిలక బయటికి వచ్చి దొంతర లోంచి ఓ బైండ్‌ని సగందాకా బయటికి లాగింది. తర్వాత మనసు మార్చుకున్నట్టుగా దాన్ని వదిలేసి మరో బైండ్‌ని లాగి, చిలక జోస్యం చెప్పే అతని దగ్గర వుంచి పంజరంలోకి నడచి వెళ్ళిపోయింది

ఇందాక చిలకజోస్యం వాడు పెట్టిన రైటు గుర్తు ఆ బైండ్ మీద వుండటం చూసి చెప్పింది ఆదిలక్ష్మి

చిత్రంగా వుందే మనిద్దరి జాతకాలు ఒకటే నన్నమాట"

మీ ఇద్దరి జాతకాలు బహు మంచివి త్వరలో మీ రిద్దరికీ వివాహం అవబోతోంది' చెప్పాడు అతను

నాకెవరితో? అడిగాడు వినాయకరావు

బదులుగా అతను ఆ బైండ్‌ని వినాయకరావు కిచ్చి చెప్పాడు

"మీరే తెరిచి చూడండి సమస్తం అందులో వుంది"

వినాయకరావు బైండ్‌ని తెరిచి చూసాడు ఆదిలక్ష్మి అందులోని బొమ్మల వంక చూసి అడిగింది ఆశ్చర్యంగా–

ఇదేమిటి??!




నాటి పెళ్ళిముచ్చట్లు

శ్రీవారి కంగారు

"ఆనాటి పెళ్ళి ముచ్చట్లు" అవి ఎంత మధురమయిన, అందమయిన భావనలు. మా పెళ్ళి అయి 18 సం అయింది ఇప్పటికి మా పెళ్ళినాడు జరిగిన సంఘటన తలచుకొంటే అప్రయత్నంగా నా పెదవులు చిరుదరహాసంతో విచ్చుకుంటాయి

అప్పటికి నాకు 16 సం లు ఇంకా బాల్యావస్థను దాటి రానంటున్న వయసది మాది గోదావరి తీరాన చిన్న పల్లెటూరు. గోదావరి అంటే నాకు ప్రాణం మా ఇంటి ప్రక్కనే గోదావరి ప్రవహిస్తూ ఉంటుంది ఆ నదిలో జలకాలాడందే ఏ రోజూ నాకు తెల్లవారినట్టు కాదు ఈ అనవాయితీ నాకు జ్ఞానం వచ్చిన దగ్గర నుండి అలా కొనసాగుతూనే వున్నది

మా పెళ్ళి రాత్రి 7 గంటలకి. ఆ రోజు రోజు గోదావరికి వెళ్ళటానికి వీల్లేదన్నది మా అమ్మ నాకు ఏమీ తోచటంలేదు సాయంత్రం 5గం కు మంగళస్నానాలు చేయించారు మా అమ్మ తలంబ్రాల బియ్యం కలిపే హడావిడిలో వుంది ఇదే సందని నేనూ మా స్నేహితురాళ్ళు చిన్నగా గోదావరికి వెళ్ళి హాయిగా ఈతలు కొడుతూ, కేరింతలు కొడుతున్నాము ఈలోగా మా శ్రీవారు. నేను నదికి వెళ్ళటం చూసి తన స్నేహితులతో వచ్చి గట్టు మీద నుంచొన్నారు తనని చూడగానే నాకో చిలిపి వూహ వచ్చింది మా స్నేహితురాళ్ళతో చెప్పి నేను నీటిలో గబుక్కున మునిగి అడుగు భాగాన వుండిపోయాను



పాపం మా శ్రీవారు కాసేపు చూసారు ఎంతకీ నేను పైకి రాకపోతే కంగారు పడిపోయారు మా ఫ్రెండ్స్ "అయ్యో సుశీల మునిగిపోయింది" అంటూ కంగారు నటిస్తున్నారు ఇంక పాపం మా వారి అవస్థ చూడాలి అన్నట్టు ఆయనకు ఈతరాదు పాపం దిగి చూద్దామంటే లేదు ఈలోగా నేను నీళ్ళ పైకి వచ్చి కిలకిలా నవ్వుతూ ఆయనకేసి చూసి నాలుక బైటపెట్టి వెక్కిరించి పరుగెత్తి ఇంటికి వెళ్ళిపోయాను. అన్నట్టు మా శ్రీవారు మా బావేనండోయ్

ఇది జరిగిన మూడో రోజు రాత్రి నేను చేసిన ఈ చిలిపి పనికి ప్రతీకారం మా వారు తీర్చుకున్నారనుకోండి అది మీకు చెప్పేదికాదు ఇదే మా పెళ్ళినాటి ముచ్చట

కె. సుశీల, అత్తిలి

* * *

కోమలం కౌగిలం మీదే!

నా పెళ్ళి జరిగి ఈ మే నెల 20 వస్తే 9 ఏళ్ళు అయింది నే చెప్పేది అప్పుడు తమాషాగా వుందో, లేదో కాని ఇప్పుడు ఆలోచిస్తే తమాషాగా వుంది మా మేనత్త కూతురుతో నా పెళ్ళి ఖాయం అవడంచే కట్నం ఏమి ఇవ్వనన్నారు పోనీ గమ్మత్తుగా తాళి కట్టిన తరువాత అడుగుదామని ఊరుకున్నాను అయితే తాళికట్టిన మరు నిముషంలోనే అడుగగా మా మామయ్య నాకు 1 ఎకరా భూమి (సుమారు 20 వేలు రేటు) రాసిచ్చా మన్నారు అది విని ఎంతో సంతోషం చాను అయితే ఇప్పటికి కూడా ఆ

వినాయకరావు పెళ్ళి


ఆ బైండ్‌లో ఒక దాని పక్కన మరొకటి ఇద్దరి ఫొటోలు అతికించి వున్నాయి ఆదిలక్ష్మి, వినాయకరావుల ఫొటోలు!

'అరె! వింతగా లేదూ?' అడిగాడు వినాయకరావు ఆదిలక్ష్మిని

తలవూపి అడిగింది ఆదిలక్ష్మి, చిలక జోస్యం చెప్పే అతన్ని

మా ఫొటోలు నీకెలా వచ్చాయి?"

"కొండదేవర మాయ నాదేం లేదు



ఆశ్చర్యంలోంచి తేరుకోగానే కొద్ది క్షణాల్లో ఆదిలక్ష్మికి స్ఫురించింది వినాయకరావు వంక అనుమానంగా చూసింది

'మీ ఇద్దరికీ వివాహం జరుగుతుంది ఇది కొండ దేవర ఆన ఆ తర్వాత బహు కష్టాలు సంప్రాప్తిస్తాయి అంటే తొమ్మిది మంది సంతానం అని కొండ దేవర ఆన. మీ ఇద్దరు పాపులు కాకపోయినా చిరాయువులుగా జీవిస్తారు

ఆదిలక్ష్మి మొహంలోకి వెంటనే సిగ్గు ప్రవేశించింది

"ఇదీ మీ శాస్త్రి బైయినేనా?" అడిగింది వినాయకరావుని

"కాదు నాదే "

అతనికి పది రూపాయలిచ్చి ఆ రెండు ఫొటోలు బైండ్‌లోంచి తీసి జేబులో వుంచుకున్నాడు వినాయకరావు

'చిలకరాజుకి ఆపిల్ కొనడానికి అయిదు రూపాయ లివ్వండి దొరసాని చెప్పాడు అతను


ఆదిలక్ష్మి తన హేండ్‌బేగ్ తెరచి అతనికి అయిదు రూపాయల నోటుని అందించింది వెంటనే పంజరం తలుపు తెరిచాడు అతను చిలక బయటకి రాగానే చెప్పాడు-

'దొరకి, దొరసానికి దణ్ణం పెట్టు

అది చిన్నగా అరిచి తలని నేలమీద మూడు సార్లు అనించింది

'కొండ దేవర ఆశీర్వాదం, చిలకరాజు ఆశీస్సు మీకు లభించాయి ఉత్తమ సంతానం లభిస్తుంది దేశానికి నాలుగు ఎల్లల మధ్య వాళ్ళు గొప్పవారుగా పేరు తెచ్చుకుంటారు ఆశీర్వదించాడు చిలక జోస్యం అతను

ఇద్దరూ రోడ్డు మీదకి వచ్చారు ఆదిలక్ష్మి మౌనాన్ని కోపంగా భావించి



పొలం యొక్క ఫలసాయం నాకు పైసా అందలేదు పైగా ఆ పొలం లేదు అత్త మేనత్త అగుటచే గట్టిగా నేను అడుగలేదు. అయితే నాకు సంతోషం మిగిల్చింది ఏమంటే 1 ఎకర భూమి నా పేరన ఉండడం కాగితం మీదే! తమాషా మిదే!తమాషాగా వుంది కదూ!! -బొత్స వెంకటరమణ, బొబ్బిలి

* * *

మా పెళ్లి 1970లో జరిగింది ఆయన నాకు మేనత్తకు 'మరిది కొడుకు పెళ్ళైన తరవాత మా మేనత్త కూతురు (ఆయన కజిన్) నా వద్దకు వచ్చి "ఈ రోజులలో మీసము, క్రాఫ్ వున్న మగవాడు దొరకాలంటి మూడు వేలన్నా కట్నం ఇవ్వందే రావడం లేదు

నాకు గుర్తున్న జోక్!

నీవు మాత్రం మా తమ్ముడ్ని భలే చీప్‌లో కొట్టేశావే మరదలా" అన్నది ఆ రోజుల్లో మా వారికి కట్నం క్రింద ఇచ్చినది 300 మాత్రమే నేనన్నాను మీ తమ్ముడికి మీసము, క్రాఫ్ రెండ



లేవుగదా వదినా! అందుకే నాకంత చీప్‌గా వచ్చారులే" అన్నాను ఆయన పెండ్లికి వారం ముందే తిరుపతి వెళ్లి జుట్టు ఇచ్చివచ్చారు దానికి మా వదిన "ఇంతేనా మా వాడిలో ఇంకా ఏమున్నాయో ఏం లేవో జాగ్రత్తగా చూసి గుర్తు పెట్టుకుని రేపు చెప్పమ్మా" అన్నారు ఇదే నాకు గుర్తున్న జోక్.


-ఎన్. సుబ్బలక్ష్మి, రేపల్లె

* * *

నా పెళ్లి 1948 సంవత్సరంలో జరిగింది తర్వాత భోజనాలు కార్య

మిరపకాయ కిళ్లీ!

క్రమం ఘనంగా కొనసాగింది అందరికి తమలపాకులతో బీడాలు (పాన్‌లు) ఇచ్చారు. మా బావ మరిది నా దగ్గరకు వచ్చి బావగారూ మీరు ఈ పాన్ తీసుకోండి. కొద్ది సేపట్లో ఇంకా కొన్ని ఆకులకి సున్నం రాయించి, వక్కపొడుంతో పట్టుకొస్తాను అని ఇచ్చాడు అది నోట్లో పెట్టుకొని రెండసార్లు నమిలాను అంతే, నాలిక, దవడలు చుర్రుమన్నాయి త్వరలో తెలిసింది వేళాకోళానికి అందులో పచ్చిమిరపకాయ పెట్టారని ఈ సంగతి తెలుసుకొని మా మామగారు అతనిని కోపపడ్డారు మా అత్తయ్య గారు ఒక కప్పులో పంచదారవేసి, నీళ్లలో కలిపి ఇచ్చారు త్రాగమని



అప్పటి నుంచి అతను ఎప్పుడు పాన్ ఇచ్చినా ఇందులో ఏముంది అని అడుగుతుంటాను మిరపకాయ మటుకు లేదు లెండి అంటుంటాడు

-కె. ప్రకాశరావు, హైదరాబాదు □

అడిగాడు వినాయకరావు

డైరెక్ట్‌గా ఎలా చెప్పాలో తెలీక ఏం అనుకోకండి

బదులుగా చిన్నగా నవ్వింది ఆదిలక్ష్మి

మీ కిష్టమేనా?' అడిగాడు వినాయకరావు

ఏమిటి?' అడిగింది ఆదిలక్ష్మి

'మన తొమ్మిది మంది సంతానం దేశానికి నాలుగు ఎల్లల లోపల గొప్పవారుగా పేరు తెచ్చుకోవడం

'ఛీ"

వెంటనే ఆదిలక్ష్మి బుగ్గలు సిగ్గుతో ఎర్ర బడ్డాయి

"మా సుబ్బులుతో నా పెళ్ళికి నిశ్చితార్థం ఎగ్గొడ్డానికి కారణం మీరే నాకు మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలని మీ రూపం తెలియక ముందే, రేడియోలో మీ పాట విన్నప్పుడే అనిపించింది ఆదిలక్ష్మి గారు మీకూ ఇష్టమేగా?

ఆదిలక్ష్మి రెండు చేతులతో మొహం కప్పుకుంది

"నాకు సైగల భాష తెలీదు మీ నోటితో, తెలుగులో చెప్పండి ఇష్టమేనా?

'ఇష్టమే చెప్పింది ఆదిలక్ష్మి

ఇది పబ్లిక్ రోడ్డయి పోయింది లేక పోతేనా

"లేకపోతే?" అడిగింది ఆదిలక్ష్మి

పిచ్చి పిచ్చిగా, గట్టిగా కేకలు పెట్టేవాడిని అంత ఆనందంగా ఉంది నా కిప్పుడు చెప్పాడు వినాయకరావు

* * * * * *

కంగ్రాట్యులేషన్స్"

మొత్తం విని చెప్పాడు శాస్త్రి


నేనింక గట్టెక్కినట్లే చెప్పాడు వినాయకరావు ఆనందంగా

అప్పుడేనా? సుబ్బులుతో నీ పెళ్ళి రద్దవ్వాలిగా

మా అమ్మ నాన్నలకి చెప్తాను నాకు సుబ్బులంటే ఇష్టం లేదని

'చెప్పి? ఆస్తిని పోగొట్టుకుంటావా? అడిగాడు శాస్త్రి

ఆస్తికన్నా నాకు ఆదిలక్ష్మి ముఖ్యం.



వినాయకరావు పెళ్ళి

'ఇలా ముక్కుకి సూటిగా వెళ్ళడం కాదు తెలివంటే సుబ్బులు చేతే "నో" అనిపించాలి నీవు "

"ఎలా? నువంటే నా కిష్టం లేదు అని చెప్పినా, మొండిది, వినిపించు కుంటేనా?' నిస్పృహగా చెప్పాడు వినాయకరావు

నీకో వుపాయం చెప్పనా?'

'సుబ్బులు నో అనే వుపాయమా?' ఆశగా అడిగాడు వినాయకరావు

'అవును

'చెప్పు

మరి నాకేం ఇస్తావు?"

ఓ నెల మీల్స్ టికెట్స్ కొనిస్తాను "


"ఏ అమ్మాయి కయినా తప్పనిసరిగా వుండేదేది?" అడిగాడు శాస్త్రి

'జడ

దాంతోపాటు అసూయ కూడా ఒకే కానుపులో అసూయ ముందు పుట్టి స్త్రీ తర్వాత పుడుతుంది

'ఇది విన్నాను. అయితే?

ఇంత వివరంగా చెప్పినా అర్థం కాలేదా? అయితే విను



జాగ్రత్తగా వినసాగాడు వినాయకరావు

*   *   *   *   *   *

'వినాయకంతో నిశ్చితార్థం చెడిపోయి ఇవాల్టికి పది రోజు లైంది అతన్ని రమ్మని వుత్తరం రాయండి '

సుబ్బలక్ష్మి తల్లి తన భర్త షణ్ముగరావుతో చెప్పింది

'అవునే అమ్మా మీ రసలు నా విషయం పట్టించు కోవడం లేదు చెప్పింది సుబ్బలక్ష్మి గోముగా

షణ్ముగరావు తెలుగు కేలండర్ చూసి చెప్పాడు

ఇంకో అరగంటలో దివ్యమయిన ముహూర్తం వుంది రాస్తాను వచ్చే ఆదివారం రమ్మని రాస్తాను డాంబికి, చాముండేశ్వరికి కూడా రాస్తాను

అరగంటలో ఓ ఉత్తరం వచ్చింది సుబ్బలక్ష్మికి ఆ కవరు మీద తన పేరు, చిరునామా వుండటం చూసి దాన్ని చింపి అందులోంచి ఓ వుత్తరాన్ని బయటికి తీసింది అది తన బావ చేతి వ్రాతలా గుర్తు పట్టి గబగబా చదవ సాగింది

హైదరాబాద్,

లక్ష్మి డార్లింగ్,

నిన్న సాయంత్రం టేంక్‌బండ్ మీద నీ కోసం ఎంత సేపు ఎదురు చూసానో తెలుసా? రాలేదేం? నీ కోసం చంద్రుని కోసం ఎదురు చూసే చకోర పక్షిలా చూసాను స్వాతి వాన కోసం ఎదురు చూసే ముత్యపు చిప్పలా ఎదురు చూసాను నా మనసంతా ఆక్రమించుకుని వున్న నువ్వు రాకపోతే రాత్రంతా దిగులుతో నిద్ర పట్టలేదు. ఎప్పు డెప్పుడు నిన్ను చూస్తానా అని మనసు తహతహలాడి పోతోంది ఇక ఇలా ఎదురు చూపులతో విసిగి వేసారే కంటే మనం వివాహం చేసుకోవడం ఉత్తమం అనిపిస్తోంది నువెపుడూ కరెక్ట్‌గా ఆలోచిస్తావని మరోసారి రుజువు చేసావు నీ మందస్మిత దరహాస ముఖారవిందం చూడాలని పిస్తోంది

అన్నట్టు నీకు ఓ వెర్రిదాని గురించి చెప్పనే లేదు కదూ? సుబ్బులని ఓ పిచ్చిది వుంది దానికీ, నాకు ముడి పెట్టాలని మా వాళ్ళ ప్రయత్నం అదంటే నాకు పరమ అసహ్యం అది గుర్తుకు రాగానే బాత్ రూంలోకి వెళ్ళి డోక్కొని వచ్చి కూర్చుని మళ్ళీ ఇది రాస్తున్నాను దానికి నన్ను చేసుకోవాలని వుందిట. నా మనసంతా నీవే నిండి వున్నావు మొన్న రాత్రి సినిమా హాల్లో నువ్విచ్చిన తియ్యటి ముద్దు ఎంత బావుందో తెలుసా? మనం చూసిన ఆ సినిమాలో సోఫియలోరెన్ కూడా తన ప్రియుడికి అంతటి తియ్యటి ముద్దుని జన్మలో ఇచ్చి వుండదు.

నా దేవతా నీ దర్శన భాగ్యం ప్రసాదించి ఈ భక్తుణ్ణి త్వరగా కరుణించు

నీ

వినాయకరావు

సుబ్బలక్ష్మి ఒకటికి రెండుసార్లు ఆ వుత్తరాన్ని చదివి కవరు మీది చిరునామాని చూసింది గట్టిగా నిట్టూర్చింది కాసేపు దిండు కింద తల పెట్టుకుని పడుకుంది లేచి మళ్ళీ ఆ వుత్తరాన్ని ఇంకోసారి చదివింది కళ్ళలోంచి కారే నీళ్ళని తుడుచుకుంది మరోసారి గట్టిగా నిట్టూర్చింది

బావా! నీ మనసు ఇదన్నమాట గ్రహించాను ' అనుకుంది

చివరికి ఓ తెల్ల కాగితం అందుకుని వినాయకరావుకి ఓ వుత్తరం రాయడం ప్రారంభించింది

బావా,

పొరపాటున నువు లక్ష్మి అనే అమ్మాయికి రాసిన వుత్తరం నాకు పంపావు నాకు రాసిన వుత్తరం లక్ష్మికి పంపి వుంటావు ఇలాంటి పొరబాటుని నీవు చేయడం ఇద్దరికీ మంచిదే అయింది

ప్రేమ త్యాగాన్ని కోరుతుంది బావా

ఆ వుత్తరాన్ని పూర్తి చేసి, దాన్ని ఓ కవరులో వుంచి అతికించి వినాయకరావు ఆఫీసు అడ్రస్ రాసి దాన్ని తన తండ్రికి ఇచ్చి చెప్పింది–

నాన్నగారూ! మీ వుత్తరంతో పాటు దీన్నీ పోస్ట్ చేయండి

బావకి రాసావా? చెప్తే నా వుత్తరం ఇందులోనే వుంచే వాణ్ణిగా రెండు కవర్లు దేనికి తల్లి దండగ' చెప్పాడు షణ్ముగరావు

చింపకు నాన్నగారూ దీన్నలాగే పోస్ట్ చేయండి చెప్పింది

"ఒంట్లో నలతగా వుందా? అలా నీరసంగా మాట్లాడు తున్నావు? అడిగాడు షణ్ముగరావు కూతురి వంక పరిశీలనగా చూసి

సుబ్బలక్ష్మి ఆ ప్రశ్నకు బదులు చెప్పలేదు చిన్నగా నిట్టూర్చింది

'ఈ ఆదివారం బావ, డాంబి అంతా వస్తారు వచ్చే నెలాఖరులో ముహూర్తాలు పెట్టుకుందాం అని రాసాను చెప్పా డాయన కూతురికి

'మీ కేది మంచిదనిపిస్తే అలా చేయండి చెప్పింది సుబ్బలక్ష్మి మరోసారి గట్టిగా నిట్టూర్పు లో పలకి వెళ్ళి పోయింది

ఆ రెండు వుత్తరాలతో షణ్ముగరావు పోస్టాఫీసు వైపు నడిచాడు

*   *   *   *   *   *

ఆ రోజు మధ్యాహ్నం ఎల్ ఐ సి కి వినాయకరావుకి ఫోన్ వచ్చింది

మీ లక్ష్మి అనుకుంటాను.' చెప్పాడు శాస్త్రి ఆ ఫోన్‌కాల్‌ని ఇవ్వబోయే ముందు

హలో!" వినిపించింది ఆదిలక్ష్మి కంఠం

హలో! వినాయకరావుని చెప్పాడు వినాయకరావు

వినాయకరావు పెళ్ళి

'చూడండి ఇవాళ సాయంత్రం ఓ సారి మనం కలుద్దాం" చెప్పింది ఆదిలక్ష్మి

"ఎక్కడ?" అడిగాడు వినాయకరావు

"చిక్కడపల్లిలో లైబ్రరీలో "

"అదెక్కడ?"

"ఇంతవరకు మీరు ఎప్పుడూ ఆ లైబ్రరీకి వెళ్ళ లేదా?" అడిగింది ఆదిలక్ష్మి

"లేదు '

"ఎవర్నయినా కనుక్కోండి లైబ్రరీలో సాయంత్రం అయిదున్నరకి కలుద్దాం మీతో ఓ ముఖ్యమయిన విషయం మాట్లాడాలి."

"అలాగే లైబ్రరీలో ఎక్కడ?"

"జోసెఫిన్ నెపోలియన్‌కి రాసిన ప్రేమలేఖ లుండే రేక్ దగ్గర మా నాన్నగారితో షాపింగ్‌కి వచ్చి ఫోన్ చేస్తున్నాను అయ నొస్తున్నారు పెట్టేస్తున్నాను "

క్లిక్‌మంది ఫోన్

వినాయకరావుకి అర్థం కాలేదు అంత త్వరగా లక్ష్మి తనతో ఏం ముఖ్యమయిన విషయం మాట్లాడాలనుకుంటోందా అని అతని ఆలోచనలు పరి పరి విధాల పోయాయి సాయంత్రం ఆఫీస్‌నించి· సరాసరి చిక్కడపల్లిలోని గ్రంథాలయానికి వెళ్లాడు

లైబ్రేరియన్‌ని అడిగాడు

"జోసెఫిన్ నెపోలియన్‌కి రాసిన ప్రేమలేఖల పుస్తకం ఎక్కడ వుంటుంది?"

ఇంగ్లీస్ పుస్తకాలుండే సెక్షన్‌లో లిటరేచర్ అన్న బోర్డుగల రేక్స్‌లోని 'ఫ్రెంచ్' విభాగంలో" చెప్పాడతను

"థాంక్స్"

వినాయకరావు లోపలికి వెళ్లాడు పావు గంట తర్వాత ఆదిలక్ష్మి లైబ్రరీలోకి అడుగు పెట్టింది లైబ్రేరియన్ దగ్గరకి వెళ్ళి అడిగింది ఆదిలక్ష్మి

"నెపోలియన్‌కి జోసెఫిన్ రాసిన ప్రేమలేఖల పుస్తకం ఎక్కడ వుంటుంది?"

అతను ఆదిలక్ష్మి వంక చూసి చిన్నగా నవ్వి ఆ ప్రశ్నకి జవాబు చెప్పాడు

"అతను వచ్చేసాడు మీ కోసం ఎదురు చూస్తున్నట్టున్నాడు" చెప్పాడు నవ్వి

ఆదిలక్ష్మి సిగ్గుగా నవ్వి ఇంగ్లీష్ లిటరేచర్ రేక్స్ వున్న గది వైపు నడిచింది

ఆదిలక్ష్మి రాగానే "హలో గుడీవినింగ్" పలకరించాడు వినాయకరావు తన చేతిలోని పుస్తకాన్ని రేక్‌లో వుంచి

"హలో" చెప్పింది ఆదిలక్ష్మి ఓ పుస్తకాన్ని రేక్‌లోంచి బయటకి తీసి చూస్తూ.

"ఏవిటి విశేషం?" అడిగాడు వినాయకరావు

మీకో విషయం చెప్పడం మరిచాను "

"ఏమిటదిగో"

రేక్‌లో ఆ పుస్తకాన్ని వుంచేసి మరోటి తీసుకుని దాన్ని తిరగేస్తూ చెప్పింది ఆదిలక్ష్మి

"నాదకర్ణి అని మాకో బంధువున్నాడు అయన కొడుకు కామేశ్వరరావు నాకు బావ అవుతాడు "

"అయితే?"

"మా ఇద్దరికీ వివాహం చేయాలని నాన్నగారి తలంపు"

"అరెరె! వద్దన లేకపోయావా?"

"వాళ్ళు ఎల్లుండి నిశ్చితార్థానికి వస్తున్నారు" చెప్పింది ఆదిలక్ష్మి దిగులుగా

"నాకు ఈ పెళ్ళి ఇష్టం లేదని మీ నాన్నగారితో చెప్పు'

"అలా ఆయనతో చెప్పేంత ధైర్యం నాకు లేదు."

"నాకున్న సమస్యలాంటిదేనన్న మాట మీది కూడా"

తన చేతిలోని పుస్తకాన్ని రేక్‌లో యధాస్థానంలో వుంచి మరోటి తీసాడు వినాయకరావు దాని పేజీలు తిరగేస్తూ ఆలోచిస్తూండిపోయాడు కాసేపు

"మీరే ఏదయినా ఆలోచించాలి మా బావకి నేనంటే తగని ఇష్టం నాకు మాత్రం అతనంటే ఇష్టం లేదు"

"అలాగే" చెప్పాడు వినాయకరావు

"ఈ పుస్తకం చదివారా" అడిగింది ఆదిలక్ష్మి

"ఏమిటది?" అడిగాడు వినాయకరావు

దాన్ని చూపించింది వినాయకరావుకి దాని పేరు 'నెవర్ లీవ్ మి' హెరాల్డ్ రాబిన్స్ నవల అది

"లేదు "

'చదవండి బావుంటుంది నాకు లైబ్రరీ కార్డు వుంది మీరు తీసుకెళ్ళచ్చు" చెప్పింది ఆదిలక్ష్మి

ఇద్దరూ బయటికి వచ్చాక చెప్పింది ఆదిలక్ష్మి

"నేను ముందెళ్తాను మీరు కాసేపాగి రండి మనిద్దరం కలిసి వెళ్ళడం బావుండదు "

ఆదిలక్ష్మి వెళ్ళిన పది నిమిషాలకి ఇంటికి బయల్దేరాడు వినాయకరావు శాస్త్రికి ఆదిలక్ష్మి బావ గురించి చెప్పాడు ఆ రాత్రి

"ఆలోచిద్దాం ఆలోచిస్తే ఈ లోకంలో అసాధ్యం అయినదంటూ ఏదీ వుండదు" చెప్పాడు శాస్త్రి

* * * * *


ఆ రోజు ఆఫీస్‌కి రెండు ఉత్తరాలొచ్చాయి వినాయకరావుకి ఒకటి షణ్ముగరావునించి, మరొకటి సుబ్బలక్ష్మి నించని వుత్తరాల మీద చేతి వ్రాతనిబట్టి గ్రహించాడు వినాయకరావు

తన పథకం ఫలించి వుంటుందనిపించింది ఆనందంగా ఆ కవరుని చింపి వుత్తరాన్ని బయటికి తీసి గబ గబ చదివాడు

బావా,


పొరబాటున నీవు లక్ష్మి అనే అమ్మాయికి రాసిన వుత్తరం నాకు పంపావు నాకు రాసిన వుత్తరం లక్ష్మికి పంపి వుంటావు ఇలాంటి పొరపాటుని నీవు చేయడం ఇద్దరికీ మంచిదే అయింది

ప్రేమ త్యాగాన్ని కోరుతుంది బావా ఇది పచ్చి నిజం. నిజమయిన ప్రేమకి కష్టాలు ఎక్కువ వాటిని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి నాకు ఆ భగవంతుడిచ్చాడు బావా చిన్నప్పటి నించీ నిన్నే భర్తగా వూహించుకుంటూ వచ్చాను నా పక్కన మరో వ్యక్తిని భర్తగా వూహించలేను బావా వూహించలేను అలాంటి జీవితం



ధర్మపథం

పాప విముక్తి - సుఖ ప్రాప్తి



మనం ఎందరో దేవతలను పూజిస్తాము: ఎన్నో వ్రతాలు చేస్తాము. మహిళలు ఎన్నో నోములు నోస్తారు. వీటిని ఆచరించేటప్పుడు సంకల్పంలో- పాపాలు నశించడానికీ, కోరిన కోరిక సిద్ధించడానికి, ఆరోగ్యైశ్వర్యాలు కలగడానికీ అని చెప్పుకోవడం పరిపాటి. ఏ పాపమూ ఎరగననే నిశ్చయ బుద్ధి కలవారు కూడా ఇలా సంకల్పం చెప్పుకుంటూనే ఉంటారు. బుద్ధి పూర్వకంగా కాకపోయినా, మనకు తెలియకుండా చేసే పాపాలు స్వల్పంగానైనా ఉంటాయని పెద్దలు అంటూ ఉంటారు

ఈ విధంగా పూజలూ, వ్రతాలూ చెయ్యడానికి అందరికీ అవకాశం ఉండవచ్చు. అట్టి వారు పరమ పవిత్రుల చరిత్రలను, పుణ్య తీర్థ, పుణ్య క్షేత్రాల మహాత్మ్యాన్నీ విన్నా కూడా పాపాలు నశిస్తాయనీ, సుఖ సంపదలు కలుగుతాయనీ మన వారి భావన.

సూత మహాముని శౌనకాదులకు చెప్పిన కథలు మన పురాణాలలో చాలా కానవస్తున్నవి. వాటిలో పుణ్య తీర్థ క్షేత్రాల మహాత్మ్యాలు వివరింపబడి ఉన్నవి. ఎటువంటి ఘోర పాతకాలు చేసిన వారయినా సరే, ఆ పుణ్య తీర్థంలో స్నానం చేసినా, ఆ పుణ్య క్షేత్రంలో అడుగు పెట్టి, దైవ దర్శనం చేసుకున్నా ఆ పాపాలన్నీ నశించి, అతడు మహా పుణ్యాత్ముడు కాగలడనీ. భగవంతుని అనుగ్రహాన్ని పొందగలడనీ ఆ ఇతిహాసాలలో చెప్పబడినది. ఇంతే కాదు. ఆ చరిత్రను చదివిన వారికీ, విన్న వారికీ కూడా పాప పరిహారమయి, సుఖ సంపదలు కలుగుతాయని చెప్ప బడుతూనే ఉన్నది.

వాటినిబట్టి, మనం ఎన్ని పాపాలు చేసినా, వాటికి భయపడనక్కర్లేదనీ, ఒక పుణ్య నదిలో మునిగినా, లేక ఒక పుణ్య స్థలానికి వెళ్ళినా ఆ పాపాలన్నీ పోతాయనీ భ్రాంతి పడకూడదు. ఆయా తీర్థ క్షేత్రాల గొప్పతనాన్ని వివరించడానికే ఆయా కథలు చెప్పబడ్డాయనీ, అర్థ వాదాల మాదిరిగా ఉన్నాయని మాత్రం గ్రహించాలి జనాన్ని ఆయా చోట్లకు వెళ్ళడానికి ప్రోత్సాహం ఇచ్చేవే కాని, పాపాలు చెయ్యడానికి ప్రోత్సహించేవి కావు. పుణ్య తీర్థ క్షేత్రాల వల్ల మనస్సు పరి పక్వమయి, శాంతి, సంతృప్తి కలిగి, ఇక మీద ఎంత చిన్న పాపాన్నయినా చేయకూడదనే సంకల్పం కలగడానికి అవి దోహదం ఇస్తాయి. పుణ్య తీర్థ క్షేత్రాలు దర్శించే వారు పాపాలకు భయపడతారు పుణ్యానికి ప్రయత్నిస్తారు అట్టి వారు సుఖపడతారు.

—బులుసు వేంకటరమణయ్య

నిస్సారం, నిస్తేజం, నిశ్శబ్దం, నిర్లిప్తం, నీరసం అవుతుంది కాబట్టి నేనో నిర్ణయానికి వచ్చాను నీవు లక్ష్మిని గాఢంగా ప్రేమిస్తున్నావని ఉత్తరాన్నిబట్టి అర్థం చేసుకోగలిగాను ''

అక్కడ నించి జాగ్రత్తగా, నెమ్మదిగా చదవసాగాడు వినాయకరావు.

''చెప్పా కదా బావా ప్రేమ త్యాగాన్ని కోరుతుందని నాన్నగారు నిశ్చితార్థం గురించి ఇవాళే నీకు ఉత్తరం రాస్తున్నారు ఆ ప్రకారం మనిద్దరి వివాహం రెండు నెలల్లో అవుతుంది అయాక నా పిచ్చి బావ, నీ మనసుని నా వైపుకి తిప్పుకోడానికి నా శాయశక్తులా కృషి చేస్తాను ఆ లక్ష్మి మీద కేంద్రీకృతమయిన నీ మనసుని నావైపుకి తిప్పుకుంటాను బావా అలా చేయలేకపోతే నేను సుబ్బలక్ష్మినే కాను ఇది మాత్రం సత్యం బావా మన పెళ్ళయిన క్షణం నించి ఇది నేను ఛాలెంజ్‌గా తీసుకుంటాను ఓ నా పిచ్చి బావా! నా పక్కన చోటున్నది నీకొక్కడికే

నీ చరణదాసి,

సుబ్బలక్ష్మి వ్రాలు

ఆ ఉత్తరం చదివాక తెల్లమొహం వేసాడు వినాయకరావు

అతని గుండెల్లో రైళ్ళు పరిగెత్తినట్లయింది గబగబా ఆ ఉత్తరంతో శాస్త్రి దగ్గరికి వెళ్ళాడు

''ఇది చదువు'' చెప్పాడు సుబ్బలక్ష్మి లెటర్‌ని ఇచ్చి

శాస్త్రి ఆ ఉత్తరం మొత్తం చదివి తిరిగి ఇచ్చేసి చెప్పాడు

''కంగ్రాట్యులేషన్స్'' సుబ్బలక్ష్మి నిన్ను మనసారా ప్రేమిస్తోంది స్త్రీ సహజమయిన అసూయని కూడా జయించిందంటేనే అర్థం అవుతోంది ఆమెది ఎంత గాఢమయిన ప్రేమో!''

''నా పిండాకూడు నీ పిండాకూడు ఇదా నీవు చెప్పాల్సింది? సుబ్బలక్ష్మి బారి నుంచి కాపాడే ఉపాయం నీవే చెప్పాలి'' చెప్పాడు వినాయకరావు కోపంగా

''చెప్పాగా ఆలోచిద్దాం ఆలోచిస్తే ఈ లోకంలో అసాధ్యం అయినదంటూ ఏదీ వుండదు'' చెప్పాడు శాస్త్రి

(ఇంకా వుంది)

ఓ వేకువ వెలుగులో

తెల్లవారుఝాము మూడున్నర నాలుగు

ఊరంతా మాటుమణిగినట్లు నిశ్శబ్దంగా వున్నది

అయినా పల్లెటూరు •కాబట్టి చలిరోజులైనా, బావిలో నీళ్ళుతోడుతున్నట్లు గిలకలచప్పుడూ పశువులకు మేతవేస్తూ పనివాళ్ళ 'హేయ్ హేయ్'మనే కేకలూ అస్పష్టంగా విన్పిస్తూనే వున్నయ్

వెన్నెల ఎంతో స్వచ్ఛంగా వున్నది ఎంతో ఆహ్లాదంగా కూడా వున్నది

చలికి నా శరీరం గజగజ వణుకుతున్నది

పమిటను తీసి చుట్టూతా కప్పుకున్నాను

వెన్నెల ఓ కవి వర్ణించినట్లు గడ్డివాములమీద, కొష్టాలమీద, మర్రిచెట్టుమీద అన్నింటిమీదా తన సామ్యవాదాన్ని తెలియజెప్తున్నట్లు సమానంగా ప్రసరిస్తున్నది నేనూహించుకునే ఈ స్వప్న సౌందర్యం నా కండ్లముందే ప్రత్యక్షంగా కన్పించేసరికి మైమరచిపోతున్నాను

ఆ బస్‌స్టాప్ ఊరుకి చివరలో, ఒక గ్రంధాలయానికి దగ్గరగా వున్నది అంత చిన్న ఊరుకి మొత్తానికి గ్రంధాలయం, ఒక బస్‌స్టాప్ వుండటం ఆశ్చర్యమే! ఆ గ్రంధాలయం అరుగుమీదే బస్ కొరకు అందరూ కూర్చుంటారని తాతగారు చెప్పారు మూడున్నరకే లేచి నేను ప్రయాణమౌతుంటే తాతగారు అమ్మాయ్! ఆ బస్సు ఊరికి పెదగా అగుతుంది భయపడతావ్ అయినా అది తీరిగ్గా అయిదుగ్గానీ బయల్దేరదు ఎవరో ఒకర్ని తోడుపంపిస్తాను ఆగరాదూ? అన్నారు

"భయమేమిటి తాతయ్యా! నన్నెవరైనా మింగేస్తారా ఏమిటి? ఈ చాదస్తాలతోనే చంపుతున్నారు కోపంగా జవాబిచ్చి మరీ బయల్దేరాను తాతయ్య పక్షవాతం వల్ల లేవలేరు నేను బయల్దేరుతున్నందుకు అమ్మమ్మ సణుక్కుంటున్నా, నేను నవ్వుకుంటూనే సరదాగా వచ్చినప్పటి దారి గుర్తుచేసుకుంటూ వచ్చాను

"జీతగాళ్ళు పశువులకు మేత వేయడానికి వెళ్తుంటారు భయపడుతూ కూర్చోకు తాతగారు వస్తుంటే హెచ్చరించారు వెన్నెల్లో మర్రి వూడలు, ఆకుల వెలుగు నీడల్లో అస్పష్టంగా కన్పిస్తున్నయ్ ఆ మర్రివూడల్ని చూడగానే నా పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నయ్ సంగం జాగర్లమూడిలో మర్రిచెట్టు క్రింద నిలబడున్న కృష్ణమూర్తిగార్ని, ప్రసాద్‌గార్ని, మణినీ, రత్ననూ 'ఫొటో తీస్తాను నిలబడండి' అంటే- నేను క్లిక్ మన్పించచదం, వాళ్ళందరూ ఒక్కసారే అనుకున్నట్లు మర్రి వూడలకి వేళ్ళాడి (కోతి) ఫోజు లివ్వడం ఒక్షణంలో గడిచిపోయింది ఆ సంఘటన గుర్తుకొచ్చి, ఫొటో వున్న బ్యాగ్ తడుముకున్నాను.

చలిగాలి వణుకుతో పాటు గిలిగింతలు పెడుతున్నది

మైమరచిపోయి ఆ అరుగుమీద అలాగే కూర్చున్నాను

ఒక్కసారి హఠాత్తుగా ఉలిక్కిపడ్డాను

దూరంగా ఏదో ఆకారం . తెల్లగా అస్పష్టంగా .

అమ్మో! ఏమిటిలా తాతయ్యగారు తాను రాలేకపోయినా, ఎవర్నన్నా పంపిస్తానన్నా వినకుండా ఒక్కదాన్నే వూరికి పెడగావున్న ఈ బస్‌స్టాప్‌కు వచ్చాను?

అంతవరకూ అందంగా, నవలల్లో, కథలల్లోని సీన్‌లా అద్భుతంగా, సౌందర్యభరితంగా కన్పించినా ఈ దృశ్యం ఓ క్షణం నాకు భీతిగొల్పింది ఒంటరితనంలోని వివశత భయం రూపంలో నాలో మెల్లమెల్లగా రెక్కలు విప్పుకుంటున్నది

ఎంత ధైర్యగా వుందామన్నా ఈ ఒంటరితనం, కాంపౌండ్‌వాల్ పడిపోయిన ఈ గ్రంధాలయం-గ్రంధాలయానికీ, బస్సు స్టాండ్‌కీ మధ్య నున్న వూడలుదిగిన మర్రివృక్షం యివన్నీ కలగలిపి ఆ వచ్చే ఆకారాన్ని గురించి నాలో వణుకు పుట్టిస్తున్నవి.

వెన్నెల స్పష్టంగా వున్నది!

ఆ ఆకారం కొంచెంకొంచెంగా దగ్గరౌతున్నది!

ఇప్పుడేమిటి దారి!

చుట్టూతా వున్న ఈ పశువులశాలలూ ఈ గడ్డివాములూ, మర్రిచెట్టూ - యివన్నీ నా బుర్రచుట్టూ ఒక పీడకలలా తిరుగాడ బోతున్నాయా? ప్రకృతి సౌధర్యమనే పిచ్చితో యింతముందుగానే బస్‌స్టాప్‌కు బయల్దేరిన నేను ఆపదలో పడబోతున్నానా?

చటుక్కున నా బుర్రలో ట్యూబ్‌లైట్ వెలిగింది.

అవునూ! గ్రంధాలయానికి కరెంటు వుండే వుంటుంది కానీ ఎందుకనో అక్కడ చీకటిగావున్నది బహుశా అక్కడే ఎక్కడో స్విచ్‌బోర్డ్ వుండకుండా వుంటుందా?

ఎంతో స్వచ్ఛంగా అన్పించిన వెన్నెల నాకిప్పుడు చీకటిలా తోస్తున్నది. స్విచ్‌బోర్డు వుంటుందా? మనసు అటూయిటూ వూగిసలాడుతున్నది

ఎంత వెన్నెల్లో వున్నా చీకటి గదికి దగ్గరగా వున్నానని మొదటిసారిగా గుర్తించాను

లేచి గబగబవెళ్ళి, కళ్ళు నిగిడ్చి స్విచ్‌బోర్డుకోసం చూశాను అమ్మయ్య! స్విచ్‌బోర్డ్ చేతికితగిలింది లైట్‌వేస్తే అంత భయపడనక్కరలేదు కొంచెం రిలీఫ్ ఫీలయ్యాను

వరుసనే రెండు స్విచ్‌లు వున్నయ్!

రెండూ ఆదుర్దాగా నొక్కేశాను

ఊహు వెలగలేదు భరించలేని టెన్షన్

బల్బు వుండే దోమ్ వైపుచూశాను బల్బులేదు అయితే రెండో స్విచ్ దేనిదై వుంటుంది? ఆలోచించాను ఊహు దేనిదైనా వెలగలేదుకదా ఇంకా ఆలోచించడం వేస్ట్

నా బుర్రలో వెలుతురు అస్పష్టమై పోతున్నట్లన్పించింది లైబ్రరీ వరండాలో వెన్నెల పడటంలేదు నిరాశగా నిట్టూరుస్తూ వచ్చి అరుగుమీద కూర్చున్నాను

ఇదంతా ఒకటిన్నర నిముషాల్లో అయిపోయింది

మనసులోని బెదురునీ, గుండె వేగాన్ని తగ్గించుకోవాలని ప్రయత్నిస్తున్నాను వస్తున్న ఆకారంవైపే కళ్ళు పెద్దవిచేసుకొని చూశాను

అయినా ఏమిటింత భయపడుతున్నాను? ఈ సినిమాలు, నవలలూ నాకు తెలీకుండానే నన్నింత ప్రభావితంచేశాయా? ఊహు అన్నివేళలూ మనవి కాదంటుంది అమ్మ నిజంగానేనా?

తత్తరపడుతూ తదేకంగా చూశాను

దగ్గరగా వచ్చాడు! మొత్తానికి మగమనిషే అతను!

అక్కడకు దగ్గరగా పశువులశాలలున్నాయి

తాతగారన్నట్లు మేతవేయడానికి వెళ్తున్నాడేమో!

నేనే అనవసరంగా భయపడుతున్నానా? కొంచెం సంతోషం

కళ్ళెత్తి పిరికిపిరికిగా అతని పాదాలవైపే చూడసాగాను

అమ్మో! ఆగిపోయాడు నేనొక్కదాన్నే!

లైబ్రరీ అరుగుమీద వున్న నావైపు సందిగ్ధంగా నిలబడి చూశాడు ఓ.రెండు నిముషాలు హిచ్‌కాక్ సినిమా చూస్తున్నట్లు అతనివైపే చూశాను

ఎందుకు ఆగాడు? అందుకు నేనే కారణమా? ఒకవేళ నేనే కారణమైతే

ఎంతో టెన్షన్‌తో బుర్ర వేడెక్కిపోతున్నది

బాబోయ్ అదే . నేను కూర్చున్న అరుగువైపే వస్తున్నాడు


దగ్గరగా బాగా దగ్గరగా

నా అరుగు దగ్గరకేనా? ఇదేమిటి యిది గుండేనా?

కె. ఉషారాణి

లోపల రైళ్ళుగానీ, మారాయా?

అతని అడుగుల చప్పుడిప్పుడు చాలా స్పష్టంగా చాలా సమీపంగా నా కతని మట్టిపాదాలు కూడా ప్రత్యక్షంగా కన్పిస్తున్నయ్



ఓ వేకువ వెలుగులో

ఏమిటి? సూటిగా నా అరుగుదగ్గరకే వచ్చేస్తున్నాడా?

నేను రెప్పవేయడంలేదు. ఆ పాదాలు అరుగువైపే వస్తున్నయ్!

కానీ

అమ్మయ్య కొంచెంలో కొంచెం మెరుగు నా ఎదురుగా వున్న అరుగుమీద కూర్చున్నాడు

గుండెను కొంచెం చేతులతో అదుముకున్నాను

గుండెలో పరుగెత్తే రైళ్ళన్నిటినీ బయటకు పరుగెత్తించాలనుకున్నాను

ఫర్వాలేదులే. పాపం అతను కూడా ప్రయాణీకుడేమో!

తలెత్తడానికి ధైర్యం చాల్లేదు

అయినా జాగ్రత్తగా కొంచెం తలెత్తాను

అమ్మోయ్!

ఏమిటంత నల్లగా చింతమొద్దులా, యింత బలిష్టంగా వున్నాడు?

ఆ అరుగు నాకేమంత దూరంగా లేదే! కనుబొమ్మలేంటి అంత దుబ్బుగా వున్నాయ్! కళ్ళు నావైపే అంత పరీక్షగా చూస్తున్నాయేంటి?

తల దించుకున్నాను భయంతో

ఓ అయిదారు నిముషాలు అలా గడిచిపోయినయ్ ఇంతలో

ఏం టా సన్నని చప్పుడు? ఎదురుగా తలెత్తి చూశాను

ఏమిటది?

అతను లేచాడు! ఎందుకు. ఎందుకు లేచాడు?

బస్సుకోసం వచ్చేవాడైతే, నాలాగా బస్సుడ్రైవరూ, కండక్టరూ బస్సు దగ్గరకు వచ్చేవరకూ స్థిరంగా కూర్చోవచ్చుగా? అయినా ఆ డ్రైవర్‌కూ, కండక్టర్‌కూ ఊళ్ళోకెళ్ళి నిద్రబోయే జబ్బేమిటి? పురాణాల్లో శాపాలన్నింటినీ గుర్తుతెచ్చుకునీ మరీ వాళ్ళిద్దర్నీ శంపించుకున్నాను అతను లేచి నిలబడి లైబ్రరీ ముందు హాలును పరిశీలనగా చూస్తున్నాడు

మళ్ళా నా గుండెల్లో ఎన్నో సూపర్‌డీలక్స్‌లూ నాన్‌స్టాప్‌లూ వేగంగా పరుగెత్తసాగినయ్!

లైబ్రరీ హాలులోనికి నడిచాడతడు!

'బాబోయ్! ఎంత ఎత్తూ, లావూ! ఈ పర్సనాలిటీ ఏ డైరక్టరన్నా చూస్తే తప్పకుండా విలన్‌గా తీసుకొని వుండేవాడు' అనుకున్నాను ఛీ ఛీ వెధవబుర్ర ఇప్పుడుకూడా హాస్యంగా ఆలోచించడమేనా? దరిద్రపు అలవాటు తిట్టుకోవడం పూర్తిచేసి తలెత్తాను

చీకట్లో ఏం చేయడానికి వెళ్ళాడు? ఏం చెయ్యబోతున్నాడు?

కళ్ళు ఆర్పకుండా అలాగే చూస్తున్నాను

స్విచ్‌బోర్డు తడిమిచూస్తున్నాడతడు!

ఎందుకు? లైట్‌వేయడానికేనా? రోజూ యిటే వెళ్ళేవాడికి బల్బులేదని తెల్సివుండదా?

అయితే అయితే మరి లైట్ లేదని తెల్సుకోవడానికేనా? అవునా అవునా?

స్విచ్ వేశాడు! లైట్ వెలగలేదు!

లైటులేదని యితనికి స్పష్టంగా తెల్సిపోయిందా? ఆ తర్వాత ఏం జరుగుతుంది?

వచ్చి మళ్ళా తనచోటులోనే కూర్చున్నాడు

అమ్మయ్య! ఫర్వాలేదు ఇప్పుడుకూడా నా అరుగుమీదకు రాలేదు

కాళ్ళు చలికి బిగదీసుకుపోతున్నయ్!

చెవుల్లో చలిగాలి దూరి నళ్ళంతా వణుకుతున్నది

అంత మంచుగాలికి పళ్ళు సరిగమలు పాడేస్తున్నయ్!

అయినా సర్దుకోవడానికి బయం

కదిలి సరిగ్గా కూర్చోవడానికి బయం

బిగదీసుకు కూర్చున్నాను

మళ్ళా ఓ అయిదారు నిముషాలు గడిచిపోయినయ్

మనసు మెల్లగా సర్దుకుంటున్నది మెల్లగా మాత్రమే!

సర్దుకొని కూర్చుందామని అనుకున్నాను ఇంతలో

అరేయ్ సాయన్నా! ఓ పొలికేక విన్పించింది

ఏవిటి? మనిషి అరుపేనా? వెధవమెకులు ఈ గొంతుకిందకు ఏం పనికివస్తాయ్?

ఇంతకూ ఎవరి దా పొలికేక?

నోరు వెళ్ళబెట్టి తత్తరగా తలెత్తాను

ఒరేయ్! సాయన్నా! మరోగావుకేక ఈ శాల్తీ వేనన్నమాట ఆకేక!

అంత బిగ్గరగా ఎందుకు పిలుస్తున్నాడు!

నా కళ్ళముందు రోజూ పేపర్‌లో పడుతున్న రేప్ సంఘటనలు, సినిమాల్లోని రాక్షసకృత్యాలు గిరగిరా తిరుగాడసాగినయ్ వేగంగా!

'పిచ్చిమొహవా! నిన్నంతా హాస్టల్‌లో ఫ్రెండ్స్‌తో హాపీగాగడిపావ్ ఇప్పుడీ చిన్న పల్లెటూళ్ళో దిక్కూ మొక్కూ లేకుండా అలాగే బలయిపోతున్నావ్!'

దుఃఖం పట్టలేకపోయాను


బిగ్గరగా రోదిస్తే నా పిరికితనం ముందుగానే తెలిస్తే!

మెదడులో అనేక ఆలోచనలు ఢీకొంటున్నయ్ అయినా అయిందిటికి బయల్దేరే బస్సుకి, ఆ శబ్దం విన్పించదేమోననే చాదస్తంతో వెన్నెల్లో ఈ పల్లెటూరి ప్రకృతిని చూడాలనే అమిత పిచ్చితో యింత ముందుగా ఎందుకురావాలి? ఇది అనుభవించడానికేనా?

ఉహు! లేదు నేను బలికాకూడదు. లేచి పరుగెత్తాలి లేచి పరుగెత్తాలి

అయ్యో! శరీరం సహకరించడంలేదేమిటి?

నా శరీరంలోనూ, హృదయంలోనూ యింత పిరికితనం దాగివున్నదా! మరీ యింతభయంకరమైన పిరికితనమా!



ఊహు కాదు లేవాలి ధైర్యాన్నంతా కాళ్ళల్లోకి తెచ్చుకోవాలి

అప్పుడే....

సరిగ్గా అప్పుడే . నేను అతనికి ఎదురుగా, నాకు వీపువైపు వున్న వూరిలోకి పరుగెత్తాలనుకున్నాను

అతను పిల్చిన సాయన్నే కాబోలు

చాలా వేగంగా "ఏందిరా సుబ్బులూ? అంటూ వచ్చాడు

అయిపోయింది అంతా అయిపోబోతోంది

నేను పరుగెత్తుదామన్న దిశనుండే అతను వస్తున్నాడు!

ఇద్దరి ఆకారాలు ఒకేలా పోతపోసిన ఇనుప విగ్రహాల్లావున్నయ్!

ఒకరికొకరు తోడు దొంగలా? ఇలాంటివాటిల్లో భాగం పంచుకోవడం కొందరు మగవాళ్ళకిష్టమని విన్నాను. వీళ్ళకు కూడా అదే యిష్టమా? దరిదాపు నన్ను రాసుకుంటూనే అతడు నా ఎదురునున్న అరుగువైపువచ్చాడు

నిస్సహాయంగా కళ్ళుమూసుకున్నాను

పిరికితనం, భయం ఉద్వేగం యివన్నీ మూకుమ్మడిగా నా శరీరాన్ని, మనసునూ సంపూర్ణంగా వశంచేసుకున్నాయ్!

ఆఖరినిముషంలో తనను నరకబోతున్న కత్తిని చూసి గిజగిజలాడుతున్న మేకపిల్లలా నిశ్చేష్టతతో అలా ఎంతసేపున్నానో నాకేతెలీదు

హఠాత్తుగా బస్సు యింజన్ స్టార్టయిన శబ్దం విన్పించింది ఉలిక్కిపడ్డాను సంతోషంతో ఉక్కిరిబిక్కిరై తలెత్తాను

వెలుతురులో బాగాస్పష్టత వచ్చింది

భయం భయంగా కళ్ళు రెపరెపలాడిస్తూ నా ఎదురుగావున్న అరుగుచూశాను.

వెలుతురువల్ల భయం తగ్గి నాలో ధైర్యం కొంచెం కొంచెంగా వూపిరిపోసుకుంటున్నది ఆ యిద్దరూ . నన్ను భయపెట్టిన ఆ రాక్షసులు (నాదృష్టిలో) ఒకరి వీపు నానుకుని ఒకరు కునికిపాట్లు పడుతున్నారు

లేస్తారేమోననే బెదురుతో నిదానంగా లేచాను

హారన్ మోయమంది. నేను వాళ్ళముందునుండే వెళ్ళాలి.

వాళ్ళిద్దరూ కూడా చటుక్కున మేలుకున్నారు. అరుగుమీద నుండి దూకినట్లు దిగి లేచి బట్టలు దులుపుకున్నారు.

నాకీసారి భయంవేయలేదు.

నింపాదిగా బస్‌వైపు నడవసాగాను

కానీ వెళ్ళబోతూ వాళ్ళిద్దర్నీ అసహ్యంగా, కోపంగా, కోరగా చూశాను

అయినా వాళ్ళు పట్టించుకోలేదు

అసలు నా చూపులు వాళ్ళకర్థమై ఏడిస్తేగా!

నా వేనుకే నడిచారు

బస్సు మొదటిమెట్టుమీద నిలబడ్డాను నేను ప్రయాణీకులు ఎవ్వరూలేరు నే నొక్కదాన్నే తాతగారు చెప్పారు 'ఎవ్వరూ వుండరని'

'అమ్మాయ్‌గారూ! దండాలమ్మా వుంటాం చీకట్లో భయపడ్తారే మోనని పన్లన్నీ మానుకుని



ఆంధ్ర కళాసమితి డొంబివిల్లి (మహారాష్ట్ర) వార్షిక సమావేశంలో కూచిపూడి నృత్యం ప్రదర్శించిన నృత్యాంజలి విద్యార్థినులతో నృత్యాంజలి డైరెక్టరు శ్రీమతి విజయాప్రసాద్

కూర్చుడామమ్మా బేగి పనిచేసుకోవాలి రావులయ్యగారి మనవరాలివి కదంటమ్మా నిన్నపొద్దుటేల వస్తుంటే చూసాలే దండాలమ్మా వుంటా జాగ్రత్తగా వెళ్ళు. ఆ పంచలో దీపవన్నాలేదు' చేతులు జోడిస్తూ చెప్పాడు

నా కళ్ళముందు - షిరువులు! నా హృదయంలో పొంగిపోయే నదులు!

నా కంటిపొరల్లో ఒక్కసెకన్‌లో ఉబికిన కన్నీరు!

అతని కళ్ళలో స్వచ్ఛత అమాయకత పాతిక ముప్పయేళ్ళ వయిసుకే తెచ్చుకున్న పెద్దరికం

"నేను కూడా ఎల్తానమ్మా. అదికి తోడొచ్చాను ' రెండో అతను కూడా చేతులు జోడించాడు

శారీరకంగా ఏమికాకపోయినా మానసికంగా చిత్తుగా ఓడిపోయాను అయితేనేం? మానవత్వపు మహిమ యింత అనిర్వచనీయమా'

బాగ్ తెరువబోయాను

ఛీ ఛీ. ఈ వెధవడబ్బుతో నిండిన ఈ నాగరికతతో ఈ స్వచ్ఛతను కించబరచబోతున్నానా? మళ్ళా తిట్టుకున్నాను కానీ నా హృదయంలో సముద్రపుఘోష

నేను చదువుకున్న నాగరీకురాల్ని!

కానీ వారి హృదయంలోని నాగరికత, స్వచ్ఛత నేను చెప్పలేకపోయిన 'థాంక్స్'లో గానీ, 'కృతజ్ఞతలు' అనే సామాన్య పదాల్లో గానీ యిమడకపోగా వాళ్ళు హిమాలయ శిఖరాగ్రాలు అధిరోహించినట్లు, ఆ శిఖరాల ముందు నేను చిన్న రేణువునైనట్లు చిన్నబోయాను

నిజానికి నన్ను నేను అంత కించపరుచుకో నక్కర్లేదు కానీ వారు పెదవి విప్పకముందు, నేను కొంచెంకూడా అవగాహనతో గానీ, తార్కికంగా కానీ ఆలోచించలేకపోయాను

కనీసం బస్ ఎక్కబోతూ కూడా నా హృదయం తెరుచుకోలేదు

ఎంత శూన్యమైన ఆలోచనా జ్ఞానం! అసహ్యంగా చూశానిందాకా భరించలేని భావావేశంతో నా కంటి రెప్పల్లో నిలబడ్డ కన్నీటిచుక్క బుగ్గలపై టప్‌మని జారిపడింది

సాగుతున్న బస్సులోనుండి హడావుడిగా పనికి వెళ్తున్న వాళ్ళిద్దరూ మసకగా కనిపిస్తున్నారు ☐

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి. ఎస్ భీమవరం

★ ప్రస్తుత సామాజిక వ్యవస్థ సమూలమైన మార్పులు చెందవలసిన అవసరం వున్నదని మీరు భావిస్తున్నారా?

● సమాజం ఏమిటి? అదొక జడపదార్థం కాదే అలా అయితే – దాని రూపురేఖలు మార్చవచ్చేమో కాని సమాజం – జనం కద వీరిది కప్పలతక్కెడ భాగోతం అందుకే – మార్పువచ్చినా అదెప్పుడు – కొందరికి మంచిదిగాను, కొందరికి చెడుగానూ కన్పిస్తూనే వుంటుంది ఎక్కువమందికి మంచి అనిపించే మార్పు తెగలగటమే సామాజిక స్పృహ అని నేను అనుకుంటాను

★ నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యలకు పరిష్కార మార్గం ఏమిటి?

● నేడు వారిని కృంగదీస్తున్నది న్యూనతాభావం తక్కువతనం దీన్ని వారికి వారే పరిష్కరించుకో కలరు తమ ఆత్మగౌరవానికి, వ్యక్తిత్వానికి తామే – గౌరవం, గుర్తింపు యివ్వకపోతే ఎరిస్తారు? ముందు తమని తాము గుర్తించి గౌరవించుకోడం ప్రారంభిస్తే స్త్రీలు తమ సమస్యలకి పరిష్కారం కనిపెట్టకలరు

★ మీ ఆశయం ఏమిటి?

● నావాళ్ళు, నా వల్ల సిగ్గుపడవలసిన పరిస్థితిలో పడకుండా వుండడమే నా ఆశయం!

పి కె. డి. విజయవాడ.

★ ఆనాడు నిస్వార్థమైన మనస్సుతో ప్రాణాలకు తెగించి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావులు ఎందరో కాని ఈనాడు దేశం స్వార్థపరులైనవారి చేతిలో చిక్కి ఎటు దిగజారిపోతోందో అని భయంగావుంది – అక్కయ్యా

● మరేం భయంలేదు చెల్లెలా ప్రజాస్వామ్య ప్రభుత్వం వున్నంతవరకు! చేసిన తప్పు తిరిగిచేసినా పదేపదే అటువంటి తప్పు ఓ టర్ము చేయరు – ఇక స్వార్థం – సేవ అంటే అవి నిజానికి రెండు పనులుకావు – కలిసివుండడానికి! త్యాగుల చెమట – స్వతంత్రం యిచ్చింది పలితం స్వార్థపరులు అనుభవిస్తున్నారనుకుంటే ఎలా? పండు తాను తినే అవకాశం లేదని మన పూర్వులు చెట్టునాటడం మానేసినట్టుంటుంది జనంలో నిజాయితీ, నేషనల్ స్పిరిట్ అభివృద్ధి అవుతూంటే స్వార్థపరుల ఆట – చివరంటా సాగే అవకాశం వుండదు

★ ప్రేమ దైవదత్తమని, ప్రేమికులను విడదీయడం పాపమనీ అంటారు

● ప్రేమ దైవదత్తం అయితే – మనిషిదాకా రాదు! ప్రేమికులు విడిపోవడానికి కారణం ఎప్పుడూ పైవాళ్ళే కానక్కరలేదు

ఎస్. పి ఎస్ బొబ్బిలి.

★ ఆడది అనురాగదేవత అని సమాజం అంటుంది 'నీకోసమే నా జీవితం, నువ్వు కాదంటే నేను తాగుబోతునౌతాను ఆత్మహత్య చేసుకుంటాను అని ఎన్ని వాక్యాలు పలికినా పట్టించుకోదేం? ఇదేనా అనురాగదేవత కుండవలసిన అభిమానం నా మంచి మనసును ఎవరూ అర్థంచేసుకోరేం?

● అనురాగదేవత అంటే అడ్డమైన వారినీ ప్రేమించేది కావాలా?! మిమ్మల్ని అవునంటే ఆమె జీవితం నరకం చేస్తారని ఊహించి వుంటుంది – తెలివైనది

జి వి ఆర్. హైదరాబాదు.

★ నేటి రాజకీయ పార్టీలపైమీ అభిప్రాయం?

● అవకాశవాద పార్టీలేగాని – జనానికి, పనికొచ్చేవి ఏమివున్నాయి? నిలకడ, క్రమశిక్షణ, అభివృద్ధి, సంస్కరణ ప్రాతిపదికలుగా వుండే పార్టీలు – ఏ దేశానికైనా ఆరోగ్యకరమైన రాజకీయ జీవితాన్ని అందించకల్గుతాయని అనుకోవాలి కాని వ్యక్తి పూజే తప్ప, ఉదర పోషణే తప్ప యితర ధ్యేయంలేని పార్టీలు – రాష్ట్రపు బాగోగులను – వెనక్కినెట్టడంలో వింతేముంది?

పి. ఎస్ ఆర్. కె కోటబొమ్మాళి.

★ జీవితమనే నాటకరంగానికి మలుపు

● తెరపడడం!

కె. ఎస్ పి విజయవాడ.

★ పెద్దవాళ్ళు చెపుతుంటే వినడమేగాని మీ పార్వతీ కృష్ణమూర్తుల కథలు మాతరం వాళ్ళకు లభ్యం అవడంలేదు కథా సంపుటాలు పునఃప్రచురింపచేసే ఆలోచన లేదా?

● ఈతరంవాళ్ళు సాఫ్ట్ కథలు చదువుతారా? కదానికకు కాలం చెల్లిందంటున్నారు – లేదా ఏదో దృష్టితో కదలు వ్రాయాలంటున్నారు అందుచేత భయంగావుంది

ఎమ్ ఎస్. ఎన్. సికింద్రాబాదు.

★ మన నుదిటిరాత ఎదుటివారు చదవ కల్గితే బాగుంటుంది కదూ కె రా గారూ?

● లాభంలేదండీ మూర్తిగారూ నుదురు కనిపించని ఫ్యాషన్లు అమలులోకి వస్తాయి అప్పుడు నుదుటిరాత తెలియక జాతకాలు చదువుతున్నారిప్పుడు – కొంతమందేనా బ్రతుకుతున్నారు

ఎన్ ఎమ్. బి మచిలీపట్నం


★ మీకోసం మేం ఎన్ని ఉత్తరాలు తగలెయ్యాలి –చెప్పండి!

● ఇలాంటి వెన్ని తగలేసినా లాభంలేదని మీకు చెప్పడానికేయిది వేస్తా!!


ఇ ఎస శృంగవరపుకోట.

★ నేను మీ అభిమానిని మీ శీర్షికలు చదవడమేగాని ప్రశ్నలు వేయలేదు మీ అసలైన ఫొటో ప్రశ్నావళిలో చూడాలనివుంది మా కోరికనొప్రచురించరూ!

● మీ కోరిక తీరుస్తా! ధైర్యంచేసే ఫొటోగ్రాఫరు భూషన్ కాస్తా ఎన్ టి ఆర్ కొలువులో అమరిపోయారు ఇక కారికేచర్ అంటే బాపుగారు మనుషులకు దొరకనంత బిజీ! ఏం చెయ్యను కాస్త ఓపికపట్టండి కొత్తసంవత్సరంలోనైనా మీ కోరిక తీరుస్తా! □




ఛాంపియన్ల సబ్బు
రవి శాస్త్రి
పి. టి.
INDIA
New
Lifebuoy
Personal
Lifebuoy
Personal
కొత్త
లైఫ్‌బాయ్ పర్సనల్.
రవి శాస్త్రి పి. టి. ఉషల వంటి ఛాంపియన్ ఆటగాళ్ళకు
ఆరోగ్యం మరియు పరిశుభ్రత యొక్క విలువలు తెలుసు. అందుకే
వారు ఎన్నుకున్న సబ్బు కొత్త లైఫ్‌బాయ్ పర్సనల్.
హాయిని గొల్పే కొత్త సువాసనతో కూడిన కొత్త లైఫ్‌బాయ్
పర్సనల్ సబ్బు విశిష్టతే వేరు. పరిశుభ్రత, ఆరోగ్యాన్నిచ్చే దీంతో
ఆనందమే ఆనందం. మరింక కొత్త లైఫ్‌బాయ్ పర్సనల్
ఛాంపియన్ల సబ్బంటే ఆశ్చర్యమేముంది.
ఆరోగ్యంతో నిండిన పరిశుభ్రతకోసం.
AS LBP P 3 2720 TL



(గతసంచిక తరువాయి)

'ఏమిటిసార్ దండ తియ్యరా? సరదాగా అడిగాడు ఎస్ ఐ

తియ్యను త్రివర్ణపతాకాన్ని గుర్తుచేస్తున్న ఈ దండ నా మెళ్ళోవుంటే నాలో దేశభక్తి పొంగిపొర్లుతోంది అన్నాడు దీనదయాళ్ మళ్ళీ ఆయనే –

ఇంతకీ త్రివర్ణపతాకం – అదే మన జెండాని ఎవరుకనిపెట్టారో తెలుసా? అడిగాడు

అదీ అంటూ తలగోక్కున్నాడు ఎస్ ఐ సుందర్రావ్ మిగిలినవాళ్ళు కూడా మాట్లాడకపోయేసరికి దీనదయాళ్ గట్టిగా నవ్వేస్తూ

పింగళి వెంకయ్యగారు' అన్నాడు

ఓ చేత్తో స్టీరింగ్ కంట్రోల్‌చేస్తూ మరోచేత్తో మెళ్ళోని దండని ఆప్యాయంగా వాసన చూసాడు ఆ వాసన ఆయన్ని ఏవో లోకాలకి తీసుకుపోగా

> జరిగిన కథ–2 రాకా గురించి అత్యున్నత పోలీసు అధికారులు చర్చిస్తుంటారు రాకా ప్రభుత్వానికి, పోలీసులకు సింహ స్వప్నంగా మారి, ప్రకటించి మరీ నేరాలు చేస్తుంటాడు రాకాను జస్టిస్ సీతాదేవి కూతురు దేదీప్య అభిమానిస్తుంది హోటల్ బ్లూనైల్‌లో రాకా దేదీప్యకు విచిత్రంగా పరిచయమవుతాడు దీనదయాళ్‌కు రాకా నుంచి చంపుతానని బెదిరిస్తూ ఉత్తరం వస్తుంది మృత్యువు ఏ రూపంలో రాబోతోందో దీనదయాళ్ ఊహకందదు

కారు స్పీడ్ పెంచాడు

అయితే తననింతగా యింప్రెస్ చేసిన ఆ దండ వేసిన వ్యక్తి రాకా అనీ ఆ దండే అతని ప్రాణాల్ని తియ్యడానికి సుప్తభుజంగంలా కాచుకుందనీ ఆ పూలలో రాకా కలిపిన ఓ మత్తుపదార్థమే తనలోని ఈ ఉత్సాహానికీ మత్తుకీ కారణం అని తెలుసుకోని దీనదయాళ్ మళ్ళీ వాసనచూసాడు

అబ్బ డ్రైవింగ్‌లో మీకు మీరేసాటి' అన్న రత్నగిరి మాటలకి టర్నింగ్‌లో కూడా స్పీడ్ తగ్గించకుండా స్టీరింగ్ విసురుగా తిప్పాడు యింతలో ఎదురుగా వస్తున్న మిలటరీట్రక్ భూతంలా కన్పించింది కళ్ళు మసకబారి స్టీరింగ్ కంట్రోల్ తప్పింది

అంతే! పెద్దగా శబ్దం చేస్తూ ట్రక్‌ని ఢీకొంది కారు మరుక్షణం దీనదయాళ్ ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి

★ ★ ★ ★

రాత్రి ఒంటిగంట!

పోలీస్ కమీషనర్ చక్రవర్తి యిల్లు –

ఉన్నతస్థాయి పోలీస్ అధికారుల యిళ్ళముందు సాంప్రదాయకంగా హోదాకోసం సెక్యూరిటీగార్డ్సు వుంటారు తప్ప నిజంగా ఆ అధికారులకు ప్రాణభయం వుందని కాదు రొటీన్‌గా కాపలావుండే జవాన్లు బోర్‌గా పీలవుతూ గేటుముందు కాలంగడుపుతారు అలాగే కమీషనర్ బంగళాగేటు దగ్గరున్న సెక్యూరిటీగార్డ్సు మీద మేషాలు లెక్కిస్తూ కూర్చుని వున్నాడు రోడ్డుమీద జన సంచారం లేదు అప్పుడప్పుడూ వెళుతోన్న వెహికల్స్‌తప్ప ఆవలిస్తూ టైం చూసుకున్నాడు సెక్యూరిటీగార్డ్సు

ఒంటిగంట పదినిముషాలు

ఇంతలో ఓ మోటార్‌సైకిల్ తమ గేటు ముందు స్లో అయ్యేసరికి ఎలర్ట్ అయ్యాడు సెంట్రీ ఎవరో యువకుడు బాగా ఎత్తుగా బలంగా వున్నాడు యింజన్ ఆపకుండానే –

బాయీసాబ్! అగ్గిపెట్టివుందా? అనడిగాడు కాస్త పెద్దగా

సెంట్రీకి నవ్వొచ్చింది ఈ స్టూడెంట్సు యువరాజుల్లా తిరుగుతారు – ఖర్చుపెడతారుగానీ అగ్గిపెట్టిమాత్రం కొనుక్కోరు అనుకుంటూ జేబులోంచి అగ్గిపెట్టి తీసియిచ్చాడు అతని ఆలోచన గ్రహించినవాడిలా సన్నగా నవ్వేసిన ఆ యువకుడు –

నేను అగ్గిపెట్టి ఎందుకు మెయింటెయిన్ చెయ్యనో తెలుసా బాయీసాబ్'

అనడిగాడు బండిని కాస్త దూరంలో వున్న చెట్టునీడలో పెడుతూ

తెలీదే అయినా అలాంటి వాటిక్కూడా కారణాలుంటాయా'

వైనాట్'' సహాబ్ నాకో గర్ల్‌ఫ్రెండ్ వుండేదనుకోండి ఆ అమ్మాయికి తెలుగు సినిమాలు బాగా చూసే అలవాటుందనుకోండి వారాత్తుగా నా పుట్టిన రోజంటూ నేనామెకి పార్టీ యిస్తాననుకోండి

ఆ యువకుడి మాటల్ని మధ్యలోనే కట్‌చేస్తూ –

అబ్బ నీ పుట్టినరోజు పార్టీకీ – అగ్గిపెట్టికీ సంబంధమేమిటయా''

అన్నాడు సెంట్రీ ఆ టాపిక్‌పట్ల సరదాపడిపోతూ

అదే చెప్తున్నా!' అంటూ సిగరెట్ వెలిగించుకుని సెంట్రీకి ఓ సిగరెట్ యిచ్చి మగపిల్లలు ఆడపిల్లలకి బహుమతిగా యివ్వదగిన వస్తువులు చాలా వుంటాయ్ – అదే అమ్మాయిలు అబ్బాయిలకి ఏదైనా గిఫ్ట్ యివ్వాలంటే ఏమివ్వాలో తెలీక నానా అవస్థపడతారు అందుకే నా స్నేహితురాలికి అలాంటి యిబ్బంది లేకుండా నా దగ్గర సిగరెట్ లైటర్ లేదనే విషయం అనేకసార్లు ఎస్టాబ్లిష్ చేసేస్తాను అప్పుడు వెంటనే ఆమె బుర్రలో లైటర్ కొనివ్వాలనే ఐడియా ఫ్లాష్‌లా వెలుగుతుంది నా పుట్టినరోజుకి ఓ గొప్ప బహుమతి –

హెత్రీ హోం ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్, సికింద్రాబాద్ సమర్పిస్తున్న స్పెషల్ సీరియల్

అమృతాంజన్
గ్రైప్ వాటర్




పాప ఆరోగ్యానికి,
సంతోషానికి దివ్యామృతం

అజీర్ణం, వాయువు, కలతనిద్ర, వాంతులు, విరేచనాలవంటి బాధలు వెంటనే తగ్గిపోతాయి.

ఆకలి, జీర్ణశక్తి బాగా వుంటాయి పాపాయి ఆరోగ్యం బాగుపడుతుంది.

అమృతాంజన్ లిమిటెడ్
42-45, లజ్ చర్చ్ రోడ్డు,
మద్రాసు 600 004

Amrutanjan Limited



పవిత్రపాపి

యిప్పటివరకూ నేను వాడని ఓ మంచి వస్తువుని యిస్తున్న ఫీలింగ్‌తో ఆమె నాకు లైటర్ బహుమతిగా కొనిస్తుందన్నమాట' అంటూ ముగించాడా యువకుడు

ఆ మాటలు విన్న సెంట్రీకి యిరవైఏళ్ళ క్రితం తను వదిలేసిన కాలేజి రోజులు గుర్తొచ్చాయ్ ఆ రోజుల్లో అమ్మాయిలో మాట్లాడాలంటే తాము ఎంతో భయపడి చచ్చిపోయేవాళ్ళు కానీ, యిప్పటి కుర్రకారు ఎంత అడ్వాన్స్ అయిపోయారు? అనుకున్నాడు – స్టయిల్‌గా సిగరెట్ పొగ వదుల్తున్న ఆ యువకుడిని ముచ్చటగా చూస్తూ–

ఏం బాబూ యింతకీ నువ్వు ఆ గర్ల్‌ఫ్రెండ్ అదే అభిమానవతురాలి' దగ్గరకే వెళ్తొస్తున్నావా? అనడిగాడు

అబ్బే లేదండి' ఫ్రెండ్స్‌తో కలిసి సెకెండ్‌షోకి వెళ్ళి – సరదాగా అలా కాలక్షేపం చేసి యింటికెళ్తున్నాను రాత్రంతా మీరు యిలా వుండాల్సిం దేనా? అన్నాడా యువకుడు చనువుగా

తప్పదుకదుబాబూ' సెక్యూరిటీగార్డులు మేల్కొనివుండడం? అన్నాడు సెంట్రీ ఆ యువకుడి మెడలో మెరుస్తున్న బంగారు గొలుసుని చూస్తూ

ఓకే గార్డుగారూ' థాంక్యూ' అంటూ మరో సిగరెట్ అతనికిచ్చి ముందుకు కదిలాడా యువకుడు సెంట్రీ సిగరెట్ వెలిగించుకోవడానికి అగ్గిపుల్ల తీసి ముందుకు వంగాడు

అంతే' –

ఏం జరిగిందో తెలుసుకునేలోగా అతని తలమీద బరువైన దెబ్బ పడింది కిక్కురుమనకుండా ఒరిగిపోతున్న సెంట్రీని ఒడుపుగా పట్టుకుని గార్డ్ క్యాబిన్‌లో పడుకోబెట్టాడా యువకుడు

తర్వాత చకచకా కమీషనర్ బంగళాముందు గది వేపు వేగంగా చప్పుడు చెయ్యకుండా నడిచాడు

ఎంట్రన్స్‌లో వున్న ఆఫీస్ రూంలో ఓ స్పెషల్‌బ్రాంచి ఎస్ ఐ టేబుల్ ముందు కుర్చీలో కూర్చుని ఏదో రాసుకుంటున్నాడు అతనిముందు కూర్చున్న ఓ సార్జంట్ ఏదో నవల చదువుకుంటున్నాడు ఆ గదిలో వున్న పెట్రోలింగ్ రిసీవర్‌సెట్టు గందరగోళంగా మోగుతోంది

అడుగుల చప్పుడు విని తలెత్తి చూసిన యిన్‌స్పెక్టర్ గది గుమ్మం ముందు నిల్చున్న అగంతకుణ్ణి చూసి నిశ్చేష్టుడయ్యాడు తల వెనక్కి తిప్పిన సార్జంట్ నవల మూసి లేవబోయాడు

ఒక్కక్షణం

ఎస్సై ముఖాన్ని ఆ యువకుడి చెయ్యి బలంగా తాకింది అదే క్షణంలో లేవబోతున్న సార్జంట్ మెడనరం మీద ఆ యువకుడి బూటుకాలి బలమైన దెబ్బపడింది కిక్కురు మనకుండా కుప్పకూలిపోయారిద్దరూ

క్షణం ఆలస్యం చెయ్యకుండా ఆ యువకుడు ముందుకి నడిచి కాలింగ్‌బెల్ నొక్కిపట్టి అలాగే వుంచాడు ఏకదాటిగా మోగుతున్న కాలింగ్‌బెల్ మోతవిని పోలీస్ కమీషనర్ చక్రవర్తి నైట్‌డ్రస్‌లోనే కంగారుగా హాల్లో లైట్‌వేస్తూ ఎవరూ? అన్నాడు

"సారీ టు డిస్టర్బ్‌యుసర్' అర్జంట్ మెసేజ్' మీ జ్యూరిస్ డిక్షన్‌లో వున్న ఒక బ్యాంక్‌లో మరో 36 గంటల్లో దోపిడీ జరగబోతోంది వీలయితే ఆపండి'"

కలో నిజమో తెలీక నిద్రమత్తులో వున్న కమీషనర్

"ఏ బ్యాంక్?? ఎవరు చేస్తున్నారు దోపిడీ?" అన్నాడు అనాలోచితంగా

ఏ బ్యాంకో మీరే కనుక్కోవాలి' పోతే దోపిడీ చెయ్యబోతున్నవాడు 'రాకా అది నేనే'' అనేసి–

చటుక్కున వెనక్కి తిరిగాడు ఆ యువకుడు

తుళ్ళిపడ్డాడు పోలీస్ కమీషనర్' ఆయన శిక్షణ పొందిన అధికారి' క్షణంలో తేరుకుని ఒక్క అంగలో వెళ్ళి తన సర్వీస్ రివాల్వర్ అందుకుని తలుపు తీసుకుని స్టాప్ ఐవిల్ షూట్‌యూ'" అని అరుస్తూ తలుపు తీసి పరుగెడుతూ,

బయటికొచ్చాడు

చీకట్లో ఉన్న చెట్లు దెయ్యాల్లా ఊగుతూ ఆయన్ని వెక్కిరించాయి!

ఎక్కడా మనిషి జాడలేదు ఆయన వెంటనే తన ఆఫీసర్లుండే గదికి పరుగెత్తాడు యిద్దరూ స్పృహ తప్పి పడివున్నారు జరిగిందేమిటో క్షణంలో అంచనా వేసింది ఆయన మెదడు

యింతలో –

దూరంగా మోటార్‌సైకిల్ స్టార్ట్ చేసిన శబ్దం వినిపించింది ఆలస్యం చెయ్యకుండా ఫోన్ దగ్గరికి పరుగెత్తాడు కమీషనర్ చక్రవర్తి

* * * * *

జస్టిస్ సీతాదేవి తన ప్రొఫెషన్‌లోనే కాదు– జీవితంలో కూడా చాలా డిసిప్లిన్డ్ లేడీ!

జీవితం మీద– మనుషుల మీద– వాళ్ళ బలహీనతల మీద– ఆమెకి ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయి ఆమె రూల్స్ అన్నీ గిరగీసినట్లుంటాయి ఆ పరిధిని ఎవరు అతిక్రమించినా ఆమె సహించదు

మొగుడైనా– యముడైనా– ఒక పద్ధతి ప్రకారం నడవాల్సిందే! నిజాయితీయే ఊపిరిగా– క్రమశిక్షణే జీవితంగా బతుకుతోందామె ఒంటరితనాన్ని మించిన నేస్తం లేదామెకి

ఆ రోజు–

ఉదయం తొమ్మిది గంటల పదినిముషాలవుతోంది జస్టిస్ సీతాదేవి తన రూపంలో కూర్చుని ఆ రోజు కోర్టులో చెప్పవలసిన జడ్జిమెంట్ ఫైనల్ నోట్స్‌ని ఓసారి తిరగేస్తోంది ఆ టైంలో ఆమె నెవరూ డిస్టర్బ్ చెయ్యరు నౌకర్లు– చాకర్లు ఆఖరికి ఆమె ఏకైక సంతానం– ముద్దుల కూతురు అయిన దేదీప్య కూడా కాలుకాలిన పిల్లిలా తచ్చాడాల్సిందే!

పాడిదగ్గు వినిపించడంతో తలెత్తి చూసింది జస్టిస్ సీతాదేవి ఎదురుగా చిరునవ్వుతో నిలబడి వుంది కూతురు

'హలో మమ్మీ !'' అంది దేదీప్య లోపలికి అడుగు పెడుతూ

ఏదో పనివుంటే తప్ప ఈ టైంలో తనని డిస్టర్బ్ చెయ్యదని తెలుసు అలాగే ఆ పనేమిటో కూడా తెలుసు అయినా ఏమీ తెలీనట్లు–

''యస్ బేబీ!'' అంది సీతాదేవి గంభీరంగా

''మమ్మీ '' అంటూ వంకరగా నిలబడి తల్లి సూటిన చూపులకి బయపడుతూ సర్దుకుని తిన్నగా నిలబడింది దేదీప్య

''హార్లిక్స్ తాగావా ?''

దేదీప్య తలూపింది

''పేపర్ చదివావా ?''

మళ్ళీ తలూపింది దేదీప్య

''గుడ్!'' అని తన పనిలో మునిగి పోయింది సీతాదేవి

దేదీప్య కదల్లేదు తలెత్తి కూతుర్ని పరిశీలనగా చూస్తూ

''డబ్బులు కావాలా?'' అనడిగింది సీతాదేవి

''కాదుమమ్మీ ఈ రోజు నీ డిసిషన్ చెబుతానన్నావుగా?''

గబగబా అడిగేసింది దేదీప్య

''డెసిషనా?''

''అదే మమ్మీ పిక్నిక్ ప్రోగ్రాం గురించి ''

''చూడు దీపా '' అంటూ ఏదో చెప్పబోయింది సీతాదేవి

''మమ్మీ ప్లీజ్ మమ్మీ పిక్నిక్ కెళ్ళడం వల్ల ఆడపిల్లలకి ఎలాంటి కష్టాలూ రావు ఒక్కసారి ఒకేఒకసారి వెళ్తాను ''

''అది కాదు దీపా ''

''అబ్బా నువ్ చెప్పేవన్నీ సెంట్ పర్సెంట్ కరెక్ట్ అని ఒప్పుకుంటున్నాను ప్లీజ్ మమ్మీ '' అంది దీనాతి దీనంగా ముఖం పెట్టేసి

కూతుర్ని చూస్తే నవ్వొచ్చింది సీతాదేవికి నవ్వుని దాచుకుంటూ–

''ఆలోచిస్తాను నువ్ కాలేజీకెళ్ళు '' అంది సీరియస్‌గా

''ఆలోచించు మమ్మీ కానీ వద్దని మాత్రం చెప్పకు అసలు ప్రోగ్రాం వేసిన నేనే వెళ్ళకపోతే బావుండదు కదమమ్మీ '' అని సీతాదేవి ఊహించని విధంగా దేదీప్య ముందుకొచ్చి తల్లిని ముద్దు పెట్టుకుని–

''ఒప్పుకున్నావ్ కదూ మమ్మీ థాంక్యూ '' అనేసి క్షణంలో మాయమయ్యింది



పవిత్ర పాపి

"నాటీ గర్ల్!" అనుకుంటూ చెంపని చేత్తో రాసుకున్నంతలో పక్కనే వున్న టెలిఫోన్ మోగింది

★ ★ ★ ★ ★ ★ ★

"అనుమానాస్పద పరిస్థితుల్లో మంత్రి మృతి" తాలూకు హెడ్‌లైన్ మీద డి జి పి కళ్యాన్‌రాం దృష్టి పడింది


అప్రయత్నంగా అతని పెదవులు 'రాకా' అన్న పేరుని సన్నగా గొణిగాయ్

రాకా అతని జీవితమే ఒక ప్రమాదాల ప్రహేళికగా చెప్పి చేస్తాడు. చేసి చూపిస్తాడు అడుగడుగునా ఎదురయ్యే ప్రమాదాల్ని ఛేదిస్తూ- అనుకున్నది సాధించడంలో అతనికతనే సాటి! అద్భుతమైన తెలివి తేటలతో పాటు అపారమైన శక్తి సామర్థ్యాలున్నాయతనికి అతని విషయంలో పోలీసులు ఎన్నోసార్లు పొరపాట్లు చేసి అబాసుపాలయ్యారు

రాకా ఏ పని చేసినా- ఏ అఘాయిత్యానికి తలపడ్డా దానివెనక ఏదో ఆశయం ఉన్నట్లే కనిపిస్తుంది సంక్షేమ శాఖామంత్రి చనిపోయాడనే వార్త తెలిసిన వెంటనే రాష్ట్రంలో వివిధ హాస్టళ్ళలో వుంటున్న అనాదలైన అమ్మాయిలంతా కలిసి ముఖ్య మంత్రికి ఒక నివేదిక పంపారు దాన్లో- ఆ మంత్రి వాళ్ళతో ఎంత

గడుసులోకం

—బాబు



నీచమైన పనులు చేయించిందీ- ఎంత మందిని దారుణంగా మానభంగం చేసిందీ- ఎందరిని అరబ్ దేశాలకి పంపిందీ లాంటి వివరాలన్నీ ధైర్యంగా రాసారు గతంలో రాకా చేసిన ప్రతి సాహసం వెనకా- యిలాంటి కథలే వున్నాయి

బ్లాక్ మార్కెట్- స్మగ్లర్లు- మరానా పెద్ద మనుషులు- వీళ్ల బరతం పట్టడమేగాని- సామాన్య ప్రజల జోలికి అతనెప్పుడూ వెళ్లలేదు దనికుల గుండెల్లో రాకా బాంబులు పేలుస్తున్నాడు బడా రాజకీయ నాయకుల గుట్టు రట్టు చేస్తున్నాడు! దొంగ వ్యాపారస్తుల్ని దివాళా తీయిస్తున్నాడు

అయినా-

ఎవరూ అతన్ని పట్టుకోలేకపోతున్నారు 'రాకా' అంటే ఒక ముఠానా- ఒక వ్యక్తా? అన్న అనుమానం తనని మొన్నటిదాకా వేదిస్తూ వుండేది అతని ఏ ఆపరేషన్‌లోనూ మరో వ్యక్తి పాత్ర వున్నట్టుగా కన్పించదు నిజానికి ఒక ముఠానే అయితే ఏదో ఒక రోజు ఎవడో ఒకడు పట్టుబడి వుండేవాడు అలాగే అతని వెనక ఏదైనా రాజకీయ వర్గముందేమోననే అనుమానం కూడా పటాపంచలైపోయింది కారణం- అతను దెబ్బతీసిన రాజకీయ నాయకులంతా ఒక వర్గంలోని వాళ్ళు కాకపోవడమే!

తామెన్ని జాగ్రత్తలు వహించినా - ఊహించని రీతిలో అతను నిర్విఘ్నంగా తన ఆపరేషన్స్ కొనసాగిస్తున్నాడు బహుశా అతనికి ప్రజల మద్దతు వుండి వుంటుంది అందుకే పట్టుపడడంలేదు యింటలిజెన్స్ శాఖకి తలనొప్పిగా క్రయిం బ్రాంచికి ఒక సవాల్‌గా తయారయిన రాకా నేరస్తుడా కాదా అన్న విషయంపై డి జిపి కళ్యాణ్ రాంకి స్వంత అభిప్రాయాలున్నాయ్ అతని వెనక ఎంత గొప్ప ఆశయమున్నా- అతను చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడు!

చట్టానికి వ్యతిరేకి అయిన వాడెవడైనాసరే పట్టుకుని చట్టం చట్రంలో బంధించాలన్నదే డి జి పి ధ్యేయం అందుకే రాకా ప్రతి చర్యనూ నిశితంగా పరిశీలిస్తూ- అతని పద్ధతులను ఆకళింపు చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు

యిక పోతే-

ఈ బ్యాంక్ దోపిడీ హెచ్చరిక డి జి పి కళ్యాణ్‌రాంకి వింతగా అన్పించింది సాధారణంగా రాకా బ్యాంక్ దోపిడీలు- దారి దోపిడీల వంటి రిస్కీ ఆపరేషన్స్ చెయ్యడు సింగిల్ హేండెడ్‌గా చేసే ఏ నేరస్తుడూ యిటువంటి రిస్కీ పనులకు పూనుకోడు ఒకవేళ పూనుకున్నా పోలీస్ కమీషనర్‌కి వార్నింగ్ యివ్వడు మరి అతని ఉద్దేశమేమయి వుంటుంది?

లేదా ఏ దొంగల ముఠానో అతని పేరుని వాడుకోవడంలేదు కదా" ఏమో నేరం జరగక ముందు యిటువంటి విషయాలు తెలుసుకోవడం కష్టం

నేరస్తులు సహజంగా విచిత్రమైన మనః ప్రకృతిలో వుంటారు దనికుల మీద కసితోనో- ద్వేషంతోనో నేరస్తుడిగా మారి- వాళ్ళని దోచుకోవడం ద్వారా తామేదో ఘనకార్యం చేస్తున్నట్లు ఫీలవుతారు అంతేకాదు- రెండు మూడు ఆపరేషన్స్ అయిన తర్వాత యిక తమంతటివాడు లేడన్న యిగో కలుగుతుంది ఆ యిగోతోనే హీరోలా ఫీలయి హెచ్చరికలు చాలెంజ్‌లు చెయ్యడం మొదలవుతుంది అప్పుడే నేరస్తుడి ఆటలకు తెరపడే అవకాశం కలుగుతుంది త్వరలోనే రాకా ఆటలు కట్టే రోజులు దగ్గర పడ్డాయ్ అనుకున్న డి జి . కళ్యాణ్‌రాం బ్యాంక్ దోపిడీ వార్నింగ్‌ను ఎదుర్కోడానికి పోలీస్ కమీషనర్ తీసుకుంటున్న చర్యలు- ప్రికాషన్స్- ఫైనల్ కాపీని చూసాడు

అన్ని బ్యాంకుల దగ్గరా పటిష్ఠమైన స్పెషల్ పోలీస్ బెటాలియన్స్‌ని కాపలా వుంచుతున్నారు

సాదారణంగా బ్యాంక్ దోపిడీ చేసే ముఠాలు తాము వాడే జీపులు, వ్యాన్లు కార్లకీ నంబర్లు మార్చి, ఏవో కంపెనీ పేర్లు ముద్రించి వాడుతుంటారు అందుకే ముందు జాగ్రత్త కోసం ఎలాంటి వెహికల్స్‌నూ బ్యాంక్ దరిదాపులకు రానీయరు

తప్పనిసరైతే పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించే వరకూ కదలనివ్వరు

అంతా బాగానే వుంది కానీ డి జి పి కి నచ్చని అంశం ఒక్కటే అది బ్యాంక్ కస్టమర్లను ఒక్కొక్కరినే లోపలకు పంపడం దానివల్ల బ్యాంక్‌లోకి దుండగులు ప్రవేశించగానే లోపల పొంచివున్న పోలీసులు సులభంగా దుండగుల మీద దాడి చేసే అవకాశముంటుంది

కానీ ఇలా నగరంలోని అన్ని బ్యాంకుల్లోనూ ఒక్కొక్క కస్టమర్నే పంపిస్తూపోతే, పబ్లిక్‌లో అసహనం పెరిగిపోవడంతో పాటు ట్రాన్సాక్షన్స్ స్థంబించిపోతాయి అయినా తప్పదు మరి కొందరు నేరస్తుల్ని పట్టుకోవడం కోసం పబ్లిక్ ప్రభుత్వంతో సహకరించాలి ఈ విషయంలో ఎదురయ్యే లీగల్ సమస్యల గురించి కమీషనర్‌ని కనుక్కోమన్నాడు తను

ప్రతి బ్యాంక్ గుమ్మం ముందు మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు ఈ ఏర్పాట్లన్నీ హోం సెక్రటరీకి హోం మినిస్టర్‌కీ కూడా తెలియ జేశారు

ఆయా ఏరియాల్లో పోలీస్ బందోబస్తు కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి చర్చించడానికి నగరంలోని ఎ సి పి, డి సి పి స్థాయి పోలీస్ అధికారుల మీటింగ్ ఏర్పాటు చేశాడు దానికి హోం మినిష్టర్ కూడా అటెండ్ అవుతున్నాడు

ఒక్కసారి పోలీస్‌శాఖ చేసిన ఏర్పాట్లను మననం చేసుకుని మీటింగ్‌కి బయల్దేరాడు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్‌రాం!

* * * * *

ఫోన్‌లో మాట్లాడి డిస్ కనెక్ట్ చేసిన తర్వాత "రంగన్నా!" అని పిలిచింది జస్టిస్ సీతాదేవి

రంగన్న పరుగెత్తుకుంటూ వచ్చాడు

'పోలీస్ కమీషనర్ చక్రవర్తిగారు వస్తారు ఆయన రాగానే కూర్చోబెట్టి నాకు చెప్పు!'" అని చెప్పింది

రంగన్న తలూపి వెళ్ళబోతుంటగా–

దీప ఎక్కడుంది?" అనడిగింది

క్షణం తటపటాయించి–

'అయ్యగారి గదిలో ఉన్నారమ్మా!" అని చెప్పాడు రంగన్న

నిట్టూర్చింది సీతాదేవి దీప తన తండ్రిఫొటో ముందు నిలబడి ఏం చెబుతుందో ఆమెకి తెలుసు

"నాన్నా! నువ్ నేరస్తుడివికావు అహర్నిశలూ సమాజం కోసం శ్రమపడ్డావు అమ్మే నిన్ను నేరస్తుడిగా ముద్ర వేసింది అన్యాయంగా జీవితాన్ని బుగ్గిపాలు చేసుకున్న హీరోవి' ' అని

కానీ ఆ చిన్నారి మనసుకేం తెలుసు? తన గుండెలోపలి పొరల్లో బద్దలౌతున్న అగ్ని పర్వతాలు? ఆ పసిదానికేం తెలుసు? తన మనసులో రగులుతున్న దావాగ్ని జ్వాలలు? హృదయంలోంచి ఉబికి కన్నీళ్ళగా జారబోతున్న ఆవేదనని బలవంతంగా అణుచుకుంది సీతాదేవి

తల్లి ఊహించినట్లే– తండ్రి ఫొటో ముందు నిలబడి నిశ్చలమైన అయన కళ్ళలోకి తదేకంగా కొంతసేపు చూసి– మూగగా కాస్సేపు మాట్లాడి కన్నీళ్ళు తుడుచుకుంటూ తన స్టడీ రూంలో కెళ్ళి పుస్తకాలు సర్దుకోసాగింది దేదీప్య


అంతలో –

హాల్లో వినిపించిన అలికిడికి తలెత్తి చూసింది

పోలీస్ కమీషనర్ చక్రవర్తి తల్లికి విష్ చేస్తూ కన్పించాడు అయన దేదీప్యకి బాగా తెలుసు ఏదో ముఖ్యమైన పనిమీద వచ్చినట్టుగా టెన్సగా వున్న అతని ముఖమే చెప్తోంది వాళ్ళ మాటలు స్టడీరూంలోకి స్పష్టంగా వినిపిస్తున్నాయ్

'అతని వార్నింగ్ వమ్ము చెయ్యడానికి బ్యాంక్ కస్టమర్లని యిబ్బంది పెట్టవలసి వస్తుంది మేడమ్! పైగా 'రాకా' వార్నింగ్ యిచ్చాడంటే అన్నంత పని చేస్తాడని ఆందోళనగా వుంది!" అంటున్నాడు చక్రవర్తి

'రాకా' పేరు వినగానే దేదీప్య ఎలర్టయింది — (ఇంకా ఉంది)




విచిత్రయదార్థగాథలు

పులిగడ్డ విశ్వనాథరావు

ఇన్స్పెక్టర్ రామ్‌లాల్ పోలీస్ స్టేషన్‌లో కూర్చుని వేడి వేడి చాయ్ త్రాగుతున్నాడు. చలికాలం గదా, చాయ్ తాగుతుంటే వెచ్చగా, కమ్మగా ఉంది. బైట కానిస్టేబుల్స్ ఎండలో కూర్చుని గప్పాలు కొట్టుకుంటున్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉంది.

అప్పటిలో బ్రిటిష్ పరిపాలనకు నూకలు చెల్లడానికి చాలా వ్యవధి ఉంది. ఎర్రతలపాగా అంటే ప్రజలు అమిత భయభక్తులు ప్రదర్శించే రోజులవి. ఉత్తరప్రదేశ్‌లో గురలానా అనే గ్రామంలోనికి బదిలీ అయి మూడు ఏళ్ళు గడుస్తున్నా రామ్‌లాల్‌కు మెదడుకు మేత కల్పించే ఒక కేసుకూడా రాలేదు. కొట్లుకోవడాలు, దొంగతనాలు, దోపిడీలు అప్పుడప్పుడు ఖూనీ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కాని



నేరస్థులు ఇట్టే పట్టుబడి పోతున్నారు. ఖూనీ కేసుల్లో నేరస్థులు తమంతట తామే లొంగిపోవడమో లేక పారిపోబోయి పట్టుబడి పోవడమో జరిగిపోతోంది.

రామ్‌లాల్‌కి ఇటువంటి కేసుల్లో ఏమీ థ్రిల్ కనిపించదు. అతి కష్ట సాధ్యమైన కేసుల్లో రాత్రింబవళ్ళు శ్రమించి నేరస్థుల్ని పట్టి శిక్ష విధించడమంటే అతడికి చాలా సరదా. అతడు ఇది వరకు పని చేసిన పోలీసుస్టేషన్లలో కొన్ని ఆసక్తికరమైన కేసులు చేపట్టకపోలేదు. కాని డిటెక్టివ్ నవల్లో కేసులాంటిది ఒకటైనా వస్తే ఎంత బాగుండునని అతడు అనుకుంటూ ఉంటాడు. అలా అనుకుని ఒక చిరునవ్వు నవ్వాడు రామ్‌లాల్.

చాయ్‌గ్లాసు ఖాళీ చేసి, మీసాలు మెలివేశాడు రామ్‌లాల్. ఇంతలో పట్‌వారి (గ్రామ మున్సబు) గారుగా వచ్చాడు. రామ్‌లాల్ అతడివైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"అయ్యా, క్రిందటి రాత్రి చాలా పెద్ద ఘాయిత్యం జరిగిపోయింది," అన్నాడు అతడు.

"ఏమిటది??"

"ఎవరో లాల్‌చంద్ కొడుకు నరేష్‌ని గొంతుక కోసి హత్య చేశారు."

"ఐతే నేను వెంటనే వస్తున్నాను." అని చెప్పి బైలుదేరాడు రామ్‌లాల్. ఏదో దుస్సంఘటన జరిగిందని పసికట్టిన కానిస్టేబుల్సు గప్పాలుమాని కుతూహలంగా లేచి నిల్చున్నారు.

"లాల్‌చంద్ ఇంట్లో హత్య జరిగిందట. మీరిద్దరూ నా వెంట రండి,' అని రామ్‌లాల్ బైటకువచ్చి ఇద్దరు కానిస్టేబుల్స్‌కి సౌజ్ఞ చేశారు. వాళ్ళు కూడా తోడు బైలుదేరారు. రామ్‌లాల్ నడుస్తూ లాల్‌చంద్, అతడి తమ్ముడు మామ్‌చంద్, వాళ్ళ కొడుకులు, ఆ పసుపుపచ్చని ఆకాశరామన్న ఉత్తరాల గురించి ఆలోచించసాగాడు.

లాల్‌చంద్, మామ్‌చంద్ ఆ గ్రామంలో కల్గా సంపన్న కామందులు. వారికి బోలెడన్ని పొలాలు, లంకంత ఇల్లు ఉన్నాయి. వారిది సమిష్టి కుటుంబం. అన్నదమ్ములిద్దరూ అన్యోన్యంగా ఉంటున్నారు. లాల్‌చంద్‌కి సుభాష్, నరేష్, సురేష్, రాజేష్ అనే నలుగురు కొడుకులు, మామ్‌చంద్‌కి అజయ్, రవి, దినేష్ అనే ముగ్గురు కొడుకులు ఉన్నారు. వీరంతా వ్యవసాయం చేసేవారు కాని మామ్‌చంద్ కొడుకులు అక్రమ వ్యాపకాల ద్వారా కూడా ధనార్జన చేసేవారు. ఐతే వాళ్ళ పెత్తండ్రి, తండ్రుల ఐకమత్యం వాళ్ళకు శ్రీరామ రక్షగా నిలిచేది. లాల్‌చంద్, మామ్‌చంద్ కూడ బలుక్కుని, గ్రామవాసుల్లో తమ పలుకుబడిని వినియోగించి కేసులను అణిచివేసేవారు. అప్పటికీ కొన్ని కేసుల్లో తప్పించుకోలేక పోయారు. ఈ కేసుల్లో సహకరించింది పసుపుపచ్చని ఆకాశరామన్న ఉత్తరాలు. ఈ ఉత్తరాలపై గుర్నాలా గ్రామానికి 15 మైళ్ళ దూరంలో నున్న విజయపుర్ అనే ఊరి నుంచి పోస్టు చేసిన గుర్తు ఉంటోంది. ఆ పోస్టు చేస్తున్నది ఎవరోకాని చాలా ఖచ్చితమైన సమాచారమే అందిస్తున్నారు.

రెండు నెలల క్రితమే రామ్‌లాల్‌కి ఒక పసుపుపచ్చని ఉత్తరం అందింది. దాన్ని విప్పి చూశాడు. దాంట్లో ఒక మాసిన కాగితంపై వంకర టింకర హిందీ అక్షరాల్లో "మద్యం తయారు చేసే పొయ్యి కాలువ అవల మామిడి తోటలోకి మారింది. మద్యం కుండలను శుక్రవారం బైటకు తీస్తారు" అని ఉంది.

ఆ రోజే శుక్రవారం. రామ్‌లాల్ వెంటనే ఏ. ఎస్. ఐ. ఇందర్‌సింగ్‌ని పిలిచి ఆ రాత్రి దాడిగురించి పథకం వేసాడు. రాత్రి రామ్‌లాల్, అతడి ఏ. ఎస్. ఐ. ఇందర్‌సింగ్, ముగ్గురు కానిస్టేబుల్స్ చప్పుడు చేయకుండా మామిడితోటలోకి ప్రవేశించారు. తోట మధ్య ఖాళీ జాగాలో నలుగురు మనుషులు అక్రమ మద్యం తయారు చేస్తున్నారు. ఒక పెద్ద పొయ్యిపై పెద్ద ముంత పెట్టి ఉంది. చుట్టు టిన్ను డబ్బాలు, ఖాళీ సీసాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. రామ్‌లాల్ పిస్టలు తీసి ఎవర్నీ కదలవద్దని హెచ్చరించాడు. నలుగురు మనుషులు భయంతో అతడి వైపు చూడసాగారు. వాళ్ళలో ఒకడు పారిపోతుండగా రామ్‌లాల్ పిస్టలు కాల్చాడు. అతడి కాలికి గుండు తగిలింది. కాని అతడు ఆగిపోకుండా పారిపోసాగాడు. ఇందర్‌సింగ్, ఇద్దరు కానిస్టేబుల్స్ అతణ్ణి పట్టుకు తీసుకువచ్చారు. అతడు మామ్‌చంద్ పెద్ద కొడుకు అజయ్. వారందరిని అరస్టు చేసి కేసు పెట్టాడు రామ్‌లాల్. రామ్‌లాల్ అజయ్‌ను అక్రమ మద్యం తయారు చేస్తూండగా పట్టుకోవడం ఇది మూడవసారి. ఇలాగే ఇదివరకు కూడా పసుపు పచ్చని ఆకాశరామన్న ఉత్తరాలు అందాయి. ఈ సంఘటన తర్వాత అన్నదమ్ముల కుటుంబాలు ఒకర్నొకరు అనుమానిస్తున్నట్టు, వాళ్ళలో స్పర్థలకు సందేహం కలిగింది. ఒక రోజు లాల్‌చంద్ కొడుకు



నరేష్ మామ్‌చంద్ కొడుకు రవి తలలపై కట్లు కట్టి ఉన్నట్టు తెలియవచ్చింది ఐతే వాళ్ల కొట్లాటను రచ్చకెక్కకుండా పెద్దలు సర్దేసినట్టు ఉంది

కొద్ది రోజులకు మరొక పసుపువచ్చుని కవరు అందింది ఈ సారి దాంట్లో సమాచారం లాల్‌చంద్‌కు సంబంధించింది పోలీసు కస్టడీ నుంచి తప్పించుకు పారిపోయిన జాఖర్ అనే అపఖ్యాతి గాంచిన ఒక దోపిడి దొంగ లాల్‌చంద్ ఇంట్లో తలదాచుకున్నట్టు దాంట్లో బోగట్టా ఉంది

రామ్‌లాల్ ఆలస్యం చేయకుండా లాల్‌చంద్ ఇంటిపై మెరుపుదాడి జరిపాడు లాల్‌చంద్ అప్పుడు ఇంట్లో లేడు అతడు ఉంటే ఖూనీలు అవడం ఖాయం జాఖర్ చుట్టూ పోలీసుల్ని చూసి తనవద్ద నున్న ఆయుధాల్ని పారేసి లొంగిపోయాడు ఇది జరిగిన వారం రోజులకె లాల్‌చంద్ ఇంట్లో ఈ హత్య జరిగింది

రామ్‌లాల్ లాల్‌చంద్ ఇల్లు చేరాడు ముందు జనం గుమిగూడి ఉన్నారు లోపల ఆడవా ఎలుగెత్తి ఏడుస్తున్నారు రామ్‌లాల్ ఇంటి ప్రవేశించి అంతా పరికించాడు నరేష శవం మం వద్ద పడిఉంది అతడి గొంతుక నుంచి ర ధారగా కారి క్రింప మడుగుకట్టి ఉంది గ కిటికీలేదు ఒక ద్వారం మాత్రమే ఉంది రామ్ కుటుంబ సభ్యులను ప్రశ్నించసాగాడు

నరేష్ వదినగారు అనగా లాల్‌చంద్ పెద్ద కొ సుభాష్ బార్య షీలా నరేష్ శవాన్ని అందరి ముందుగా చూసిందట నరేష్ ఉదయం ఎప లేవలేకపోయేసరికి ఆమె అతని గదిలోకి వెళ్లి గది తలుపు లోనుంచి గడియపెట్టిలేదు అ మంచం దగ్గర నేలపై రక్తం మడుగులో ఉన్నాడు ఎవరో అతని గొంతుకను చా కోసేసనట్టు ఆమె గమనించి ఈ సంగతి అం తెలియ జేసింది ఆమెకు 20–22 ఏళ్లు ఉంట చూడడానికి సంసారపక్షంగా ఉంది

'నువ్వు ఎఫ్ ఐ ఆర్‌లో ఎవరిపైనా సం ఉన్నట్టు రాయించదలిచావా?'' అని రామ్ లాల్‌చంద్‌ని అడిగాడు అతడు వెం 'రాసుకోండి, సార్ మామ్‌చంద్, అజయ్, దినేష్'' దాంతో పెద్ద గందరగోళం చెలరే దాయాదులు ఒకరొకరు తిట్టుకుంటూ కోట్లా దిగారు మామ్‌చంద్ కొడుకు అజయ్, 'పెద్దన నీకు మతిపోయిందా? అంటూ అరు లాల్‌చంద్ పైకి వెళ్లాడు లాల్ పెద్దకొడుకులు సుబాష్ రాజేష్‌లు అ కలియబడ్డారు ఇది గమనించి రామ్‌లాల్ కానిస్టేబుల్స్‌కి సౌజ్ఞ చేశాడు వాళ్లు వె వాళ్లని విడిపించి శాంత పరిచాడు



ఇది జరిగిన కొద్ది కాలానికి లాల్ మామ్‌చంద్ తమ ఆస్తిని పంచేసుకున వారిద్దరి కుటుంబాల మధ్య కక్ష పెరగసాగింది పంపకంలో లాల్‌చంద్‌కు కాస్త అన్యాయం జ ంటితో పాటు రొక్కంలో ఎక్కువ

మామ్‌చంద్‌కే దక్కింది లాల్‌చంద్ వంతుకు అప్పులు ఎక్కువగా వచ్చాయి నరేష్ హత్య కేసులో మామ్‌చంద్ కొడుకులను నిర్బంలోకి తీసుకోలేదని రామ్‌లాల్ వారి నుంచి లంచం తీసుకున్నాడని లాల్‌చంద్ కొడుకులు రామ్‌లాల్‌పై అబాండాలు వెయసాగారు

ఐతే రామ్‌లాల్ మాత్రం ఏం చేయగలడు? కొద్దిపాటైనా రుజువు ఉంటేనేగదా వారిని నిర్బంధంలోక తీసుకోవచ్చు రాత్రి పదకొండు నుంచి ఒంటి గంట లోపల హత్య జరిగినట్టు శవపరీక్ష రిపోర్టు పేర్కొంది ఆ సమయంలో మామ్‌చంద్ అతడి పెద్ద కొడుకు అజయ్‌కు ఒక కోర్టు కేసులో పట్టణంలో ఉన్నారు మామ్‌చంద్ రెండవ కొడుకు రవి దినేష్‌లు అప్పుడు గ్రామంలో ఒక వివాహంలో పాల్గొంటున్నారు ఐతే నరేష్ రవిల మద్య రాత్రి వాగ్యుద్ధం జరిగిందని నరేష్ వదిన షీలా ఇన్స్‌పెక్టర్ రామ్‌లాల్‌కి చెప్పింది కాని రవి పెళ్లి పందిటిలో ఉన్నట్టు గ్రామవాసులు సాక్ష్యం చెప్పారు మరి షీలా విన్న వాగ్యుద్ధం మాట ఏమిటి?? ఆ మనిషి మరెవరో అయి ఉండొచ్చు కదా లేదా తన భర్త మరదల వైరి అయిన రవిని కక్షకొద్ది ఇరికించడానికి అలా చెప్పి ఉండొచ్చుకదా

ఆకాశరామన్న ఉత్తరాలు ఆ వ్యక్తి లాల్‌చంద్, మామ్‌చంద్‌ల బద్ధ విరోధి అని ఇన్స్‌పెక్టర్ రామ్‌లాల్‌కి తెలుసు అతడే ఈ హత్య చేయించి ఉండవచ్చు కాని ఆ వ్యక్తి ఎవరో తెలియనంత వరకు ఈ విషయం రహస్యంగానే ఉండాలి రామ్‌లాల్ రెండు నెలలుగా దర్యాప్తు చేసి లాల్‌చంద్, మామ్‌చంద్‌లకు గ్రామంతో అంత కక్షగల శత్రువు లేదని తెలుసుకున్నాడు

రామ్‌లాల్‌కు ఈ లోగా ఒక బోగట్టా తెలిసింది మామ్‌చంద్ ఇంట్లో ప్రమీల అనే అందమైన పని మనిషి ఉండేది ఆమెకు ఇద్దరు పిల్లలు ఆమె భర్త గాపీ మేస్త్రీ గ్రామంలో బ్రహ్మచారి యువకులున్న ఇంటిలో ఒక అందమైన యువతి ఉనికి ఎన్నో రహస్య కార్య– కలాపాలకు దారి తీయవచ్చు కదా ఆ కార్యకలాపాలను తెలుసుకోవాలనే యోచనతో రామ్‌లాల్ గంగా అనే మంత్రసాన్ని విచారించాడు

ప్రమీల పేరు వినగానే ఆమె కళ్ళు మెరిశాయి ఆమె రహస్యంగా, "ప్రమీల మొగుడు వృత్తి రీత్యా బారిబైటే ఉంటాడు నరేష్‌కి, ఆమెకి అక్రమ సంబంధం ఉండేది, బాబు," అని రామ్‌లాల్‌కి చెప్పింది

రామ్‌లాల్ గంగాను పిలిచి ప్రమీలను ప్రశ్నించడానికి బైలుదేరాడు ఈలోగా హతుడు నరేష్ తమ్ముడు, సురేష్ వచ్చి, "సార్, రాత్రంతా మా ఇంటిలో ఎవరో తచ్చట్లాడుతూ ఉంటారు నేను నిన్న రాత్రి మేడ మీద గదిలో పడుకుని ఉన్నాను ఎవరో కొంత సేపు ద్వారం వద్ద నున్న కిటికీని ఆడించారు కాని అది లోనుంచి గడియ వేసుంది కాబట్టి తెరుచుకోలేదు గాని డాబాపై ఎవరో నడుస్తున్న సవ్వడి కూడా అయింది" అని బయంతో చెప్పాడు

'ఇది వరకు ఎప్పుడైనా ఇలా జరిగిందా?' అని రామ్‌లాల్ ప్రశ్నించాడు

"ఇంది సార్ మొన్న రాత్రి అదే చప్పుడు వినిపించింది నేను బైటకు వెళ్ళి చూడగా ఏమీ కానరాలేదు" అని బదులు చెప్పాడు

రామ్‌లాల్ ఆలోచనలో పడ్డాడు ఐతే ఆ హంతకుడు సురేష్‌ను కూడా వెంటాడుతున్నాడా? ఇన్నాళ్లకు తాను కోరుకున్న డిటెక్టివ్ నవలలో మాదిరి కేసు తనకు తగిలినట్టు ఉంది థ్రిల్ ఐతే ఉంది కాని తీరా ఆ హంతకుడు కనుపించక పోతే తనకు ఎంత నిరాశ, తలవంపు కలుగవచ్చు

ఎదురుగా సురేష్ నిల్చుని ఉన్నాడు "పడుకునే ముందు తలుపులు జాగ్రత్తగా లోనుంచి గడియ పెట్టుకో అన్ని జాగ్రత్తలు పాటించు అట్టి ప్రమాదమైతే మీ ఇంటికి కాపలా ఏర్పాటు చేస్తాను,' అని రామ్‌లాల్ బదులు చెప్పాడు

సురేష్ బయపడి పోవడం గమనించి రామ్‌లాల్ మందహాసం చేసి, "యువకుడివి దృఢకాయుడివి అలా కంగారు పడితే ఎలా" అని నచ్చజెప్పి పంపేశాడు

కాని సురేష్‌ను తాను తుదిసారిగా చూస్తున్నానని రామ్‌లాల్‌కు తెలియదు

లాల్‌చంద్ మూడవ కొడుకు సురేష్ రాత్రి ఎవరో తన గది డాబాపై నడుస్తున్న అడుగుల చప్పుడు వినిపిస్తోందని బయం వ్యక్తం చేసి వెళ్ళిపోయాక ఇన్స్పెక్టర్ రామ్‌లాల్ మామ్‌చంద్ ఇంటికి వెళ్ళి వాళ్ళింటిలో పని చేసే ప్రమీలని పిలిచి ప్రశ్నించాడు

ప్రమీల అందమైన పాతికేళ్ల యువతి హత్య జరిగిన రోజు తాను మామ్‌చంద్ ఇంటిలోనే ఉన్నట్టు చెప్పింది పని ఎక్కువగా ఉంటే ఆమె అక్కడే పడుకునేదట ఆమె ఇద్దరి పిల్లల్ని ఆమె అత్తగారు, ఆడబిడ్డలు చూసుకునేవారట పెద్దవాడు పన్నెండేళ్లవాడు 'హతుడు నరేష్ గురించి నీకు ఏమి తెలుసు' అని రామ్‌లాల్ ప్రశ్నించగా ఆమె బయభ్రాంతులతో "అతడు నాకు అన్నతో సమానం" అని చెప్పింది రామ్‌లాల్ వాళ్ళిద్దరి మద్య ఎటువంటి సంబందం ఉండేదో అడిగితే ఆమె తనంతట తానే తనకు హతుడికి మద్య అక్రమ సంబందం ఉన్నట్టు వెల్లడి చేసింది ఐతే హత్యకు సంబందించి ఏ సమాచారమూ ఇవ్వలేక పోయింది

అక్కడ నుంచి రామ్‌లాల్ లాల్‌చంద్ క్రొత్త ఇంటికి వెళ్ళాడు ఆస్తి పంపకం తర్వాత లాల్‌చంద్ క్రొత్త ఇల్లు కట్టుకొని అక్కడికి మారిపోయాడు లాల్‌చంద్ ఇంటిలో లేడు అతడి పెద్ద కొడుకు సుబాష్ సుబాష్ బార్య షీలా ఉన్నారు షీలా చాలా తెలివైనది చురుకైనది రామ్‌లాల్ ఆమెను ప్రమిల నరేష్‌ల అక్రమ సంబందం గురించి ప్రశ్నించాడు ఆమె ముందు సంకోచించింది కాని రామ్‌లాల్ ప్రశ్నల ఉద్దేశం తెలుసుకుని అతి ముఖ్యమైన సమాచారం అందించింది

హత్యకు కొద్ది రోజులు ముందుగా ప్రమిలను ఆమె భర్త చితకకొట్టి పిల్లల్ని తనవద్ద నుంచుకుని ఆమెను విడిచిపెట్టేస్తానని బెదిరించాడట నా మరిది నరేషను ఆమె వశపరచుకున్న మాట నిజమే," అని ఆమె చెప్పింది ఐతే తన కాపరాన్ని నిలబెట్టుకోవడానికి ప్రమీల ఈ హత్య చేసి ఉండొచ్చు కాని ఆమె ఒకర్తె ఈ హత్య చేయగలిగిందా?" అసంభవం ఆమె భర్త సహకరించి ఉండొచ్చుగా లేదా అతడు ఒక్కడే చేసి ఉండొచ్చుగా ఈ విధంగా ఆలోచిస్తూ రామ్‌లాల్ పోలీసు స్టేషనుకు తిరిగివచ్చాడు

పోలీసుస్టేషనులో లాల్‌చంద్ కోసం వేచి ఉన్నాడు ఇహ ఆ పసుపుపచ్చని ఉత్తరాల రహస్యం వెల్లడి చేయడమే శ్రేయస్కరమని ఆ ఆకాశరామన్న ఉత్తరాల గురించి వివరంగా చెప్పి, "మీ అన్నదమ్ముల శత్రువులెవరో ఈ పనులు చేయిస్తున్నట్టు ఉంది, అని తన అనుమానం వెలిబుచ్చాడు రామ్‌లాల్

"మాకు అటువంటి శత్రువు ఎవడూ లేడే," అని లాల్‌చంద్ అన్నాడు అప్పుడు రామ్‌లాల్ ప్రమీల ఆమె భర్తల గురించి చెప్పాడు "సార్, దీంట్లో ప్రమీల ప్రమేయం ఉండొచ్చు కాని అది కూడ మామ్‌చంద్ ఆడినట్టే ఆడి ఉంటుంది" అని అన్నాడు లాల్‌చంద్‌కు నచ్చ జెప్పడం అసాధ్యమని రామ్‌లాల్ తెలుసుకుని "ఏ పనిమీద వచ్చావు, లాల్‌చంద్" అని అడిగాడు రామ్‌లాల్

"నా కొడుకుల ప్రాణాలకు ఏమైనా అపాయం వాటిల్ల వచ్చునని అనిపిస్తోంది సురేష్ తన గది కిటికీ ఎవరో తెరవడానికి ప్రయత్నించినట్టు మీకు చెప్పాడుగా మా ఇంటికి ఇద్దరు పోలీసులను కాపలా పెడితే మాకు ధైర్యంగా ఉంటుంది," అన్నాడు

"సరే అలాగే చేస్తాను," అని రామ్‌లాల్ ఇద్దరు పోలీసుల్ని లాల్‌చంద్ ఇంటి చుట్టు కాపలా పెట్టాడు (ముగింపు పై వారం)

పల్లె – పట్నం

నగరం నిద్రలేచింది
పాలకై
పసిపాపలా ఏడుస్తోంది'
పల్లె నిద్రలేచింది
తల్లాయి
పాపకు పాలు అందిస్తోంది'

–అడిగోపుల వెంకటరత్నమ్

వ్యక్తిగతం

జైల్‌సింగ్ స్మృతుల్లో వెలువడుతున్న నిజాలు!

మాజీ రాష్ట్రపతి మరొక తాజా వివాదానికి కారకులయ్యారు. కలకత్తా నుంచి వెలువడే ఒక ఇంగ్లీషు వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కొన్ని విచిత్రమైన విషయాలు వెల్లడించారు. తాము రెండోసారి



రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని మిత్రులు కోరారని, ఆ మిత్రులలో మాజీ మంత్రులు, తదితరులు ఉన్నారని ఆయన అన్నారు. వారు తమకు రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా పోటీ ఖర్చులకు అవసరమైతే 30-40 కోట్లు ఇస్తామన్నారని ఆయన అన్నారు. ఈ విషయం మీద లోక్‌సభలో పత్రికలలో పెద్ద దుమారం చెలరేగింది. విచారణ జరిపిస్తామని ప్రధాన మంత్రి అన్నారు. శ్రీ జైల్‌సింగ్ కూడా తన మొదటి ప్రకటనను వివరిస్తూ మరొక ప్రకటన చేశారు...

నంబర్ జీరో స్టెఫీ గ్రాఫ్!

టెన్నిస్‌లో ఎదురాడిన వారందరినీ ఓడిస్తూ నంబర్ వన్‌గా ప్రఖ్యాతి పొందిన స్టెఫీ గ్రాఫ్ ఇదే విధంగా ఆడుతూ పోతే ఆమెను ఇక ముందు 'నంబర్ జీరో'గా పిలవాలని జాన్ మెక్‌న్రో వ్యాఖ్యానించారు. న్యూయార్క్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మకమైన మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఈ మధ్య ఆమె విజయం సాధించింది. అమెరికాలో ఫ్రాలీన్ ఫోర్‌హాండ్ అని



అభిమానంతో పిలవబడే గ్రాఫ్ ఈ గెలుపుతో తన మొదటి స్థానాన్ని పదిలపరచుకుంది. న్యూయార్క్‌లో 18,000 మంది ప్రేక్షకులు ఆమె వేగాన్ని, కోర్టు మీద ఆమె కనబరిచే సౌలభ్యాన్ని ప్రశంసించారు. 1987లో గ్రాఫ్ ఆడిన 76 ఆటల్లో 74 గింటిలో విజయం సాధించారు. వీటిలో పది టోర్నమెంట్ విజయాలు. ఈ 18 సంవత్సరాల యువ క్రీడాకారిణి 1987లో మొత్తం బహుమతులుగా పదిలక్షల డాలర్లపైగా సంపాదించింది...

తమిళ ప్రహసనంలో కొత్త పాత్ర!

తమిళనాడు ముఖ్యమంత్రిత్వం కోసం, అన్నాడి. ఎం. కె. పార్టీ నాయకత్వం కోసం జరుగుతున్న రభసలో ఒక కొత్త కోణం వెలికి వచ్చింది. ఎం. జి. ఆర్. అన్న శ్రీ చక్రపాణి కుమార్తె లీలావతి రవీంద్రనాథ్ రాజకీయరంగంలో ప్రవేశించి జానకిని ఎదుర్కోనున్నారు. ఎం. జి. ఆర్. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయనకి తన మూత్రపిండం ఇచ్చిన దాతగా లీలావతి పట్ల ఎం. జి. ఆర్. అభిమానులలో గౌరవాభిమానాలున్నాయి. అవే పెట్టుబడిగా లీలావతి ఎం. జి. ఆర్. శాసన సభా నియోజకవర్గమైన ఆండిపెట్టిలో జానకిపై పోటీ చేయాలని ఆలోచిస్తున్నారు. కేరళలోని తిరుచ్చి జిల్లాలో ఒక గ్రామంలో డాక్టర్ రవీంద్రనాథ్‌తో ప్రశాంతంగా కాపురం చేసుకుంటున్న ఈ ఇద్దరు బిడ్డల తల్లి రాజకీయరంగంలోకి రావడానికి తండ్రి ప్రోత్సాహం ఉంది. ఎం. జి. ఆర్. సోదరుడు శ్రీ చక్రపాణి గతంలో తన కుటుంబంపట్ల జానకి ప్రవర్తించిన తీరుకు ఇప్పుడు ప్రతీకారం తీర్చుకుంటున్నారని ఎంతో మంది అనుకుంటున్నారు.....



సమాచార వ్యవస్థ అభివృద్ధిలో సామ్ పిట్రోడా

భారత సమాజాన్ని ఇరవై ఒకటో శతాబ్దంలోకి తీసుకు పోదలచుకున్న ప్రధానికి ఆకృషిలో సహకరిస్తున్న బృందం పెద్దదే. ఆ బృందంలో ముఖ్యుడు సత్యేన్ గంగారామ్ పిట్రోడా



ఆయన ఇప్పుడు ఐదు సాంకేతిక శాఖల బాధ్యుడుగా, ప్రధానికి సలహాదారుగా సహాయ మంత్రి హోదాలో ఉన్నారు. ఇంత పై స్థాయికి ఎదిగిన పిట్రోడా అట్టడుగు నుంచి ప్రారంభించి పైకి వచ్చారు. గుజరాత్ నుంచి ఒరిస్సాకి వలస వెళ్ళి స్థిరపడిన వడ్రంగి కుటుంబంలో మూడో వాడైన పిట్రోడా 1964లో అమెరికా వెళ్ళి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అధ్యయన చేశాడు. జనరల్ టెలిఫోన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ వంటి ప్రతిష్ఠాత్మ సంస్థలలో పెద్ద ఉద్యోగాలు చేసాడు. టెలికమ్యూనికేషన్స్ రంగంలో 9 నూతన అన్వేషణలు సాధించి పేటెం హక్కులు పొందాడు. స్వయంగా ఒ పరిశ్రమ స్థాపించి కోట్లకు పడగెత్తాడు. ఈ హోదాను, సంపదన వదులుకొని స్వదేశంలో , సమాచా వ్యవస్థని అభివృద్ధి చేసే లక్ష్యంతో భారత దేశానికి వచ్చారు. 1982 లో శ్రీమతి ఇందిరా గాంధీ ఆదరణతో ప్రారంభమైన ఈ కృషి రాజీవ్ గాంధీ హయాంలో మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. □

[illegible]

[illegible]

(గత సంచిక తరువాయి)

ఆనంద్ ఆదుర్దాగా ఆయన దగ్గరకు వచ్చాడు. ఆయన కొడిగట్టిన దీపంలా ఉన్నారు. ఆనంద్‌లోని మానవత్వం మేల్కొంది. మత్తు దిగి పోయింది. ఆమె మాట మర్చి పోయాడు.

"ఫాదర్!" ఆత్రుతగా ఆయన్ని పిలిచాడు.

ఆయన పలకలేక పోయారు. ఆయనకు తక్షణం వైద్యం అవసరం అని గ్రహించాడు. మత ధర్మం మాట ఏమో కానీ మానవతా ధర్మం నిలపడానికి కంకణం కట్టుకున్న ఆ పూజ్యుడు మరణించ కూడదు. అదీ తన కామ ఫలితంగా అనిపించింది.

ఆయన్ని లేపి భుజాన వేసుకున్నాడు. ముందుకు కదిలాడు.

ఆమె సంగతి ఏమిటా? అని వెనక్కి చూసాడు.

నగ్న శరీరంపై తెల్లటి గౌను కప్పుకుని ఆమె సముద్రంలోకి వెళ్ళిపోతోంది.

ఆనంద్ పెద్ద కేక పెట్టాడు. కానీ అప్పటికే ఆమె సాగరంలో మునిగి పోయింది. ఆనంద్ గుండె వేగంగా కొట్టుకుంది. ఇటు ఫాదర్ మరణావస్థలో ఉన్నారు. అటు ఆమె నీటిలో మునిగి పోయింది. తనకు ఈత రాదు కాబట్టి ఆమెను ఎలానూ రక్షించలేడు. కనీసం ఫాదర్‌ను అయినా రక్షించాలి అనిపించింది.

ఆయన్ని భుజాన వేసుకుని ఇసుకలో కూరుకు పోతున్న పాదాలను శక్తి కొద్దీ ఈడుస్తూ వేగంగా జనం మధ్యకు వచ్చాడు.

అందరూ ఆనంద్ చుట్టూ మూగారు. "ప్లీజ్! ఎవరైనా వెహికల్ ఇచ్చి ఆయన ప్రాణం కాపాడండి" ఆనంద్ అందర్నీ అర్థించాడు.

అందరూ గుంపుగా నిలబడి ఉన్నారు. గుంపులో నుండి ఒక వ్యక్తి అందర్నీ తోసుకుంటూ ముందుకు వచ్చాడు. అతను వైజాగ్‌లో డాక్టర్. ఆయన ఫాదర్‌కు ఫస్ట్ ఎయిడ్ చేసాడు.

అందరూ ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. ఒక పావు గంటకు ఆ డాక్టర్ శ్రమ ఫలించింది. డాక్టర్ కళ్ళు మెరిసాయి.

ఫాదర్ గుండెలో కొడిగట్టబోతున్న చైతన్యం పురి విప్పింది.

ఆయనకు గాలి అందింది.

"ప్రాణం దక్కింది. కానీ ఈయనకు వెంటనే ట్రీట్‌మెంట్ అవసరం. ఇంకా ఆక్సిజన్ బాగా అందాలి" అన్నాడు డాక్టర్.

చాలా మంది వెహికల్స్‌లో తీసుకు వెళ్ళటానికి అంగీకరించారు. అయినా ఆనంద్ ఆ డాక్టర్‌నే రిక్వెస్ట్ చేసి ఆయన పర్మిషన్‌తో ఫాదర్‌ను ఆయన కారులో వెనుక సీట్లో పడుకోబెట్టాడు.

ఆ డాక్టర్ వచ్చి డ్రైవింగ్ సీట్ ముందు కూర్చున్నాడు. కారు వేగంగా వైజాగ్ దారి పట్టించాడు. పేషెంట్ కండిషన్ బాగులేనందున మొదట ఆయనకి ట్రీట్‌మెంట్ అవసరం కాబట్టి అదే ఆలోచనలో ఉన్న డాక్టర్ ఆనంద్‌ను ఏమీ ప్రశ్నించ లేదు.

ఆనంద్ మస్తిష్కంలో వేల ప్రశ్నలు విస్తరించాయి. ఫాదర్‌ను గట్టిగా బంధించిన తన ముగ్గురు మిత్రులూ ఆయన్ని ఎందుకిలా చేసారు? వాళ్ళు భయపడి పారి పోయారా? అక్కడే ఉన్నారా?

ఆమె ఈపాటికి చచ్చిపోయే ఉంటుంది. ఫాదర్ ప్రాణాలు కాపాడే ఆత్రుతలో తను ఆమె సంగతి మర్చి పోయాడు. కనీసం ఎవరితో నైనా చెప్పినా ఆమెను కాపాడే వారేమో. రేపటికి ఆమె చావు లోకం అంతా తెలిసి పోతుంది. తను హంతకుడు. ఉరికంబం ఎక్కుతాడేమో! లేదా కటకటాల వెనుక ఉంటాడేమో. తను చేసిన ఘాతుకానికి ప్రత్యక్ష సాక్షి ఈ ఫాదరే. అయినా తను ఫాదర్ మరణం ఏ మాత్రం కోరుకోవడం లేదు. తాగిన మైకంలో ఆడది కనబడే సరికి తనలోని కామ పశువు విజృంభించింది. అంతే! తాను హత్యలు చేసే కసాయివాడు కాదు అనుకున్నాడు.

అతని శరీరంలోని రక్తం గడ్డకడుతున్నట్టుగా ఉంది.

కారు సిటీ లిమిట్స్‌లోకి వచ్చేసింది. డాక్టర్ కారు తన డిస్పెన్సరీ ముందు ఆపాడు.

చకచకా నర్సులు పరిగెత్తసాగారు. రెండు గంటల ప్రయత్నం మీద డాక్టర్ ఫాదర్ ప్రాణాలు ఈ లోకంలోకి లాక్కు వచ్చాడు. ఆయనకు స్పృహ లేదు. ఆనంద్ ఆ రాత్రంతా ఫాదర్ గది ముందే కూర్చున్నాడు.

"మిష్టర్! ఆ ఫాదర్ ప్రాణాలకేం ఫరవాలేదు. పక్కవాడిని కత్తితో పొడిచేస్తున్నా నాకెందుకులే అని తల తిప్పుకు పోయే ఈ కాలంలో మీరు రిస్క్ తీసుకుని ఫాదర్‌కు సాయం చేసినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను" డాక్టర్ చైతన్య ప్రసంశగా ఆనంద్‌ను చూస్తూ అన్నాడు.

ఛెళ్ళున కొరడాతో కొట్టినట్టుగా ఉలిక్కి పడ్డాడు ఆనంద్. తనకు అభినందనలా! తను చేసిన ఘోరానికి ఎంత అసహ్యించుకున్నా పాపం లేదు. ఒక పవిత్ర మూర్తి చావుకు కారణం అయాడు.

ఉదయం ఫాదర్‌కు స్పృహ వస్తుంది. అప్పుడు తన చేతులకు సంకెళ్ళు తప్పవు.

"చూడు మిష్టర్! నువ్వు ఆయన పక్క బెడ్ మీద ఈ నైట్ పడుకోవచ్చు. నేను

జరిగిన కథ–3: ఆనంద్ సారధి స్నేహితులు. ఆనంద్‌కు తాగడం వంటి అలవాట్లుంటాయి. మధ్యతరగతి నుంచి వచ్చిన సారధి ఒబ్బిడిగా ఉంటాడు. సారధికి ఆనంద్ ఒకరోజు తాగి మత్తుగా పడి ఉండగా పరిచయమవుతాడు. ఆ పరిచయం సాన్నిహిత్యంగా మారి, ఆనంద్ సారధి ఇంట్లో మనిషిలా మసలుతుంటాడు. ఆనంద్‌తో కలసి వాళ్ల ఊరు వెళ్ళిన సారధిని ఆనంద్ తల్లి,తండ్రులు ప్రేమగా చూసారు. ఆనంద్ స్నేహితులతో పార్టీ చేసుకోవడానికి భీమిలీ వెళ్ళాడు. తాగిన మైకంలో ఆనంద్ ఒక పవిత్రమూర్తిని మలినం చేస్తాడు. కొన ఊపిరితో ఇసుకలో పడి ఉన్న ఫాదర్‌ని చూస్తాడు ఆనంద్.

మార్నింగ్ వస్తాను" అంటూ డాక్టర్ చైతన్య వెళ్ళిపోయాడు

హాస్పటల్ అంతటా నిశ్శబ్దం అలముకుంది ఆనంద్ వాచీ చూసాడు పన్నెండు దాటుతోంది. ఫాదర్ బెడ్ దగ్గర నిలబడ్డాడు ఆయన మొహం ప్రశాంతంగా ఉంది. పక్క బెడ్ మీద కూలబడ్డాడు

అతని మనసూ, శరీరం పోరాటంలో అలసి పోయాయి ఈ రోజు ఎంత భయంకరంగా జరిగి పోయింది తన అలవాట్లే తనని ఇలా అధఃపాతాళం లోకి విసిరేసాయి. మైగాడ్! రేపీపాటికి తను జైల్‌లో ఉంటాడు తన మీద ఎంతో ప్రేమ పెంచుకున్న తల్లీ, తండ్రీ ఇది తెలుసుకుని క్రుంగి పోతారు తను చేసిన ఈ పనుల ప్రభావంగా తన చెల్లెలు జ్యోతి పెళ్ళి కాదు

హఠాత్తుగా సారథి గుర్తు వచ్చాడు సారది ఈ తాగుడు మాన్పించాలని ఎంతో ప్రయత్నం చేసాడు. కానీ తనే మూర్ఖంగా ప్రవర్తించాడు ఈ రోజు తనతో సారధి భీమిలీకి వస్తే ఇంత అకృత్యం జరిగేది కాదు తన జీవితం ఇలా కత్తుల బోనులో చిక్కేది కాదు. అతనుంటే కామ్‌గా తాగి ఇవతలకు వచ్చేసే వాళ్ళు సారథీ! నీ మాట విననందుకు నాకు తగిన శాస్తి జరిగింది చేతులారా నా జీవితం నేనే కాల్చేసు కున్నాను ఆనంద్ కళ్ళ వెంట జలజలా కన్నీరు రాలింది అతని గుండెలోని ఉద్వేగం బైటకు తన్ను కొచ్చింది సాయంత్రం నుండి గుండెలో బిగబట్టిన దుఃఖం ఎగిసి పడింది. అడదానిలా మౌనంగా ఏడుస్తూ ఉండి పోయాడు

ఆ రాత్రి ఆనంద్ జీవితంలో కాళరాత్రి అయింది కంటి మీదకు నిద్ర అనేది రాలేదు

తెల్లవారేసరికి ఫాదర్ కాదు అతనే పేషెంట్‌లా అయిపోయాడు

సారథికి ఫోన్ చేద్దాం అనుకున్నాడు కానీ సారథి తనని అసహ్యించుకుంటాడు అది తను భరించలేడు ఎవరికీ తెలీకుండానే తన చరిత్ర ఇలా అంతం అవాలి. తను చేసిన తప్పుకు తనే శిక్ష అనుభవించాలి గుండె రాయి చేసుకున్నాడు

తొమ్మిది గంటలు అయింది హాస్పటల్‌లో కలకలం పెరుగుతోంది ఆనంద్ కనీసం కాఫీ కూడా తాగకుండా ఫాదర్ బెడ్ పక్కనే కూర్చుని ఆయనకు మెలకువ రావటం కోసం ఎదురు చూస్తున్నాడు

ఫాదర్‌కు స్పృహ వస్తేగానీ ఆనంద్ మనసుకు స్థిమితం చిక్కేలా లేదు కనీసం ఈయన ప్రాణం అయినా దక్కితే చాలని అతని మనస ఆరాటపడుతోంది

• ఆనంద్ ఆశ ఫలించింది ఫాదర్ కళ్ళు విప్పి చూసారు మెల్లగా

ఆనంద్ మనసు సంతోషంతో పొంగింది

'ఫాదర్' ఆప్యాయంగా పిలిచాడు

తల తిప్పి ఆనంద్‌ను చూసిన ఆయన కళ్ళు ఆశ్చర్యంతో వెడల్పు అయాయి ఆ కళ్ళలోని విస్మయం గ్రహించాడు ఆనంద్ అతని కళ్ళ వెంట నీరు తిరిగింది

చప్పున ఫాదర్ పాదాలు పట్టుకున్నాడు కన్నీళ్ళతో ఆ పాదాలు తడిపేసాడు అతనిలో పశ్చాత్తాపం రగిలి పోయింది

బాబూ! ఆమె ఏది? ఫాదర్ ఆనంద్‌ను గుర్తించి హీనస్వరంతో అడిగారు

'ఫాదర్ ఈ ద్రోహిని చట్టానికి అప్పగించండి ఉరికంబం ఎక్కించండి అప్పుడు కానీ నా పాపంకి శిక్ష సరిపోదు ఆమె సముద్రంలో మునిగి చనిపోయింద ఫాదర్' కంపిస్తున్న స్వరంతో చెప్పాడు

మైగాడ్!' ఆయన మొహం పాలిపోయింది

మారు మాట్లాడకుండా అలా పడుకునే కళ్ళు మూసుకుని దైవ ప్రార్థన చేసుకోసాగారు

ఆనంద్ మౌనంగా అలానే నిలబడి పోయాడు.

మరో పావు గంటకు డాక్టర్ చైతన్య అతని వెనుక ఒక యస్ ఐ ఇద్దరు పోలీసులు లోపలకు వచ్చారు

పోలీసులను చూడగానే ఆనంద్ రక్తం గడ్డ కట్టింది

అయిపోయింది ఈ రోజుతో తన జీవితానికి జైలు గోడ పునాది పడిపోయింది

పాదర్! ఎలా ఉంది? చైతన్య అడుగుతూ ఆయన్ని సమీపించి పరీ చేసాడు



విజ్ఞానం – వినోదం

–బాబ్‌బ్రౌన్



సమస్య

నలుచదరపు బుడగ వస్తుందా?

అవసరం

ఒక తీగ, కొద్దిగా పాత్రలు తోముకునే డిటర్జెంట్.

ఈ విధంగా చేయండి

తీగను బొమ్మలో చూపిన విధంగా నలుచదరంగా చేతి పిడి ఉండేటట్టుగా వంచండి. దీనిని సబ్బు నీళ్ళలో ముంచి తీయండి. రంధ్రం పలుచని సబ్బు పొరతో నిండుతుంది. ఈ పొరను ఊదండి. బుడగ చదరంగా కాక గోళాకారంలో వస్తుంది.

ఎందుకని?

ఉపరి భాగంలోని బిగువు (బుడగలోని అణువుల పరస్పర ఆకర్షణ) వలన బుడగ చదరంగా కాక గోళాకారంలో వస్తుంది. అన్ని ఆకారాలలోకి గోళాకారానికి తక్కువ ఉపరితల వైశాల్యం ఉంటుంది. కాబట్టి అణువులు వాటంతట అవే గోళాకారంగా ఏర్పడుతాయి. నలుచదరంగా రాదు.

మరో మలుపు

ఫాదర్ ఏదో అనబోయారు. కానీ ఆయన కళ్ళ నుండి కన్నీరు పక్కలకు జారిపోయింది.

అది చూసిన ఆనంద్ గుండె పిండినట్లయింది.

"ఫాదర్ వాట్ హాపెండ్? మీ బాధ ఏమిటి?" చైతన్య ప్రశ్నించాడు.

ఏమీ లేదన్నట్టుగా ఆయన కళ్ళతోనే సంజ్ఞ చేసి చెప్పారు.

"ఫాదర్! మీతో నిన్న భీమిలీకి రోజీ అన్న మీ శిష్యురాలు ఒకామె వచ్చింది కదూ?" యస్. ఐ. ప్రశ్నించాడు.

ఆనంద్ గుండె దడదడలాడింది.

ఫాదర్ అవునన్నట్టుగా తలూపారు.

"ఆమె భీమిలీ ఒడ్డున మృతదేహంగా దొరికింది. ఆమెను ఎవరో రేప్ చేసారు. ఆ విషయం మీకు తెలుసా?" తిరిగి ప్రశ్నించాడు.

ఫాదర్ చూపు శూన్యంలోకి చిక్కుకుపోయింది.

ఆనంద్‌కు ఫాదర్ మౌనం అసహనంగా ఉండిపోయింది. యస్. ఐ. ప్రశ్నకు తను సమాధానం చెప్పాలనుకున్నాడు. కానీ తనని శిక్షించే అధికారం ఒక్క ఫాదర్‌కే ఉంది. అందుకే ఆ ప్రశ్నకు బదులు ఫాదరే చెప్పాలని ఆశించాడు.

యస్. ఐ., చైతన్య ఊపిరి బిగబట్టి ఫాదర్ వేపు చూస్తున్నారు.

ఫాదర్ నోరు విప్పారు. ఒకసారి ఆనంద్ వేపు చూసి చెప్పసాగారు.

ఆనంద్ వళ్ళంతా చల్లబడిపోయింది.

"రోజీ అసలు పేరు రోజ్ మేరీ. ఆమె దాదాపు పది సంవత్సరాలుగా నా దగ్గరే ఉంది. ఆమె స్వభావం చాలా మంచిది. పవిత్రంగా దేవునికి అంకితం కావాలనుకునేది.

"నిన్న నేను వైజాగ్ నుంచి భీమిలీ వచ్చాను. అక్కడ ఉన్న నా ఫ్రెండ్స్ నన్ను రిసీవ్ చేసుకున్నారు. అంతకు రెండు రోజుల క్రితమే రోజీని నేను భీమిలీ పంపించాను. సాయంత్రం చల్లగాలి కోసం మేమిద్దరం బీచ్‌కు వెళ్ళాం" ఫాదర్ ఆయాసంతో ఆగారు.

"ఆ తరువాత?" యస్. ఐ. ఆత్రుతగా ప్రశ్నించాడు.

ఆనంద్ కళ్ళు భయంతో వెడల్పు అయాయి.

"ఆ క్షణంలో ఆమెను ఏ దురదృష్ట దేవత వరించిందో నాకు తెలీదు. ఆమె సున్నిత స్త్రీ హృదయంలో కామం ప్రకోపించింది. తాను కోరికతో తపించిపోతున్నానని దయచేసి ఆ కోరిక నన్నే తీర్చమంటూ నన్ను కోరింది." వింటున్న అందరూ ఆశ్చర్యపోయారు.

"అయితే మీరేం చేసారు?" యస్. ఐ. అడిగాడు.

"ఆ క్షణంలో నేను కూడా విచక్షణ కోల్పోయాను. అలా ఇద్దరం ఒకటి అయ్యాం" చెప్తున్న ఫాదర్ కళ్ళ నుండి కన్నీరు బైటకు ఉరికింది.

శ్రోతలంతా అప్రతిభులైపోయారు.

ఆనంద్‌కు తను వింటున్నది నిజంగానేనా, లేక కలలోనా అన్న సందిగ్ధం ఏర్పడింది.

"అవును బాబూ! ఏదో అలా ఇద్దరి ఇష్టం మీదా జరిగిపోయింది."

"ఇద్దరం ఈ లోకంలోకి రాగానే దేవుడు గుర్తు వచ్చారు. దాంతో పశ్చాత్తాపంతో రగిలిపోయాం. రోజీకి కూడా తెలివి కలిగింది. నేను పాపిని. నా పాపానికి చావు ఒక్కటే నిష్కృతి అంటూ నేను వారిస్తున్నా వినక సముద్రంలో కలసిపోయింది. జరిగిన దానిలో నాకూ బాధ్యత ఉంది కాబట్టి నేను కూడా మరణంతో నా పాపాన్ని కడుక్కోవాలనుకున్నాను. అందుకే నేను నా కర్చీఫ్‌తో నా ఊపిరి బిగబట్టి అలా మరణించాలనుకుని ప్రయత్నం చేసాను. కాసేపటికి నాకు వత్తిడికి స్పృహ తప్పింది. ఆ తరువాత ఏమయిందో నాకు తెలీదు. తిరిగి ఇప్పుడే నాకు స్పృహ వచ్చింది" హీనస్వరంతో చెప్పారు ఫాదర్.

ఫాదర్ మానవతా హృదయానికి ఆనంద్ గుండె నీరయింది. ఆయన నేరం అంతా తన మీదే వేసుకున్నారు. ఇంత విశాల హృదయం ఈ లోకంలో ఎవరికీ ఉండదు. అతను ఫాదర్ వేపు చూసాడు.

"తొందర పడద్దు" అన్న భావం అతనికి ఫాదర్ కళ్ళలో కనిపించింది. దాంతో ఇక నోరు విప్పలేక పోయాడు. కెరటాల్లా చెలరేగే భావాలన్నీ మనసులోనే అదిమిపెట్టాడు.

యస్. ఐ. పెద్ద చిక్కుల్లో పడ్డాడు. స్త్రీ, పురుష కలయిక ఇష్టంతో జరిగినపుడు అది నేరం కాదు. అది పాపం అని తలచి ఆమె ఆత్మహత్య చేసుకుంది. అది ఫాదర్ నేరం కాదు. పైగా ఆయన కూడా మృత్యు ముఖంలోకి వెళ్ళి వచ్చారు. అందుకు సాక్ష్యం డాక్టర్ చైతన్య.

"డాక్టర్! ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఫాదర్‌ని మీ దగ్గరకు తీసుకు వచ్చిన వ్యక్తి ఎవరు?" ఫాదర్ కాళ్ళ దగ్గర నిలబడి ఉన్న ఆనంద్‌ను పరీక్షగా చూస్తూ అడిగాడు యస్. ఐ.

"ఇతనే" అంటూ ఆనంద్‌ను పరిచయం చేసాడు చైతన్య.

"మీరు చెప్పండి ఏం జరిగింది?"

ఆనంద్ ఫాదర్ వేపు చూసాడు. ఆయన కళ్ళలో చల్లని రక్షణ కనబడింది. దుఃఖంతో బొంగురుపోతున్న కంఠం సవరించుకుని చెప్పసాగాడు.

"నేను భీమిలీ వెళ్ళాను, ప్రశాంతత కోసం. నిశ్శబ్దంగా ఉన్న చోటుకు వెళ్ళాను. నేను అలా నడుస్తుండగా ఫాదర్ కిందపడి ఉన్నారు. ఎవరా? అని వంగి చూసాను. ఆయన పరిస్థితి గమనించాను. వెంటనే ఆయన్ని తీసుకుని చైతన్య గారి దగ్గరకు తీసుకు వచ్చాను."

"యస్!" చైతన్య బలపరిచాడు.


యస్. ఐ. రిపోర్ట్ రాసుకుని వెళ్ళిపోయాడు.

నర్స్ తెచ్చిన ట్రే నుండి ఇంజెక్షన్ తీసి ఫాదర్‌కు చేసి చైతన్య కూడా వెళ్ళిపోయాడు.

"ఫాదర్! మీరు మనషులు కారు" అంటూ ఆనంద్ ఫాదర్ కాళ్ళు పట్టుకుని కళ్ళు కద్దుకున్నాడు.

డాక్టర్ సలహాలు

డా. కె. వెంకటేశ్వరరావు



వి. ఆర్. – నెల్లూరు

మేము నెల్లూరులో వుంటున్నాము. మా అమ్మాయికి రెండవ సంవత్సరములో స్మాల్ పాక్సు వచ్చింది. బాగా గుంటలు పడలేదుగాని కొద్దిగా మచ్చలు పడ్డాయి. మద్రాసులో ప్లాస్టిక్ సర్జరీ ఎవరి దగ్గర చేయించాలో అడ్రస్ చెబుతారని, సరియైన సలహా ఇస్తారని ఆశిస్తూ ఉత్తరం వ్రాస్తున్నాను.

మీరు మద్రాసు మెడికల్ కాలేజీలో గాని, స్టాన్లీ మెడికల్ కాలేజీలో గానీ పాస్టిక్ సర్జరీ విభాగంలో చూపించండి.

ఆర్. ఎ. – జలదుర్గం

నేను ఒక ఆర్ట్స్ గ్రాడ్యుయేట్ని. ప్రస్తుతం నిరుద్యోగిని. నాకు సం. క్రిందట మేనరికముతో పెళ్ళి జరిగింది. ముఖ్యంగా నాకు కొన్ని రోజుల నించి పొట్టకు ఎడమ భాగాన బక్కెముల క్రింద నొప్పిగా ఉండేది, కాని అది అంతగా నెప్పి చేయటం లేదు. ప్రస్తుతం నాకు రొమ్ము భాగము ఎముకలలో నొప్పి ఉంటుంది. ఒత్తితే మెత్తగా అగుపడతాయి. రొమ్ములో నొప్పి ఉంటే పొట్టలో నెప్పి ఉండదు. అలాగే కడుపులో నెప్పి ఉంటే రొమ్ములో నొప్పి ఉండదు. రొమ్ము నొప్పి వలన నాకు గొంతుకు ఇరు వైపుల నొప్పి ఉంటుంది. భుజాల మీది కండరాలు కూడా నొప్పిగా ఉంటాయి. నాకు పొగ త్రాగే అలవాటు లేదు. రోజుకు 2, 3 సార్లు మల విసర్జన జరుగుతుంది. మలంలో నులి పురుగులు వస్తుంటాయి. ఎయిడ్స్ వ్యాధేమో అని భయంగా ఉన్నది.

మీ ఊళ్ళోగాని, ప్రక్కన ఉన్న పెద్ద పట్టణాలలో గాని ఉన్న నిపుణులైన ఫిజీషియన్లకి చూపించండి. ఇటు వంటి వాటికి నేరుగా పరీక్షించందే రోగ నిర్ధారణ చెయ్యటం కష్టం.

యం. బి. – ఆకివీడు

నావయస్సు 50 సం. బి. పి. ఉంది. నాకు 4 సం. నుంచి ఎడం చెయ్యి నెప్పిగా ఉంటున్నది. ఆ నెప్పి ఎక్కువ సేపు ఉండదు, రోజూ ఉండదు. అప్పుడప్పుడు వస్తుంది. ఆ నెప్పి వచ్చినప్పుడు భరించ లేనంత బాధ కల్గుతుంది. దానితో పాటు ఆ చెయ్యి మెడప్రక్క నరం కూడా నెప్పి వస్తు ఉంటుంది. ఈ చెయ్యి నెప్పి ఎంతో మంది డాక్టర్స్కి చూపించినాను. ఇ. సి. జి. ఎక్స్రేలు తీసి మందులు, ఇంజక్షన్స్ ఇచ్చారు. కాని ఇప్పటి వరకు ఏమి తగ్గలేదు. తరచు గుండె నెప్పి కూడా వస్తుంది. చెయ్యి నెప్పి తగ్గాలంటే ఏమి చెయ్యాలి?

ఆర్థోపీడిక్ వైద్యుల సలహా పొందటం మీకు చాలా మంచిది. పెరీ ఆర్థ్రైటిస్ వల్లగాని, ఆస్టియో ఆర్థ్రైటిస్ వల్లగాని ఇలా నెప్పి వచ్చే అవకాశం ఉంటుంది.

"గుండె నెప్పి"కి ఫిజీషియన్లకి చూపించటం చాలా అవసరం.

కె. యమ్. – దేవారాపల్లి

నా వయస్సు 18 సం.లు. నాకు రెండు సం. ల నుంచి తెలుపు అవుతున్నది. ఇది తగ్గటానికి ఏ మందులు వాడాలో తెలపగలరు. నేను చాల బలహీనంగా ఉంటాను. నేను లావు అవ్వటానికి ఏ ఆహారం తీసుకోవాలి

ఆతెల్ల డిశ్చార్జిని వైద్యులు మైక్రోస్కోప్తో పరీక్షించి రోగ నిర్ధారణ చేస్తారు. వ్యక్తులను లేడీ డాక్టర్లు పరీక్షించటం కూడా అవసరం. ఫలితాన్ని బట్టి చికిత్స చెయ్య వలసి ఉంటుంది.

మామూలుగా తెల్ల డిశ్చార్జి అవటం కొంత వరకు ప్రకృతి సిద్ధమే. ప్రతివారూ తమకి డిశ్చార్చి అధికం అనుకుంటూ ఉంటారు. నెప్పి, దుర్వాసన, దురద, జ్వరం, మంట మొదలయిన లక్షణాలేవీ లేనప్పుడు పెద్దగా పట్టించుకో వలసిన అవసరం ఉండదు. □

మరో మలుపు

"బాబూ! లేత వయసు నీది. చూసావా! నీ చెడు అలవాటే నీ కెంత ద్రోహం చేసిందో? నీ వ్యసనాలే నీకు శత్రువులు. పోయిన ఆమె ప్రాణంతో పాటు బ్రతికున్న నీ జీవితం కూడా నాశనం చేయాలని పించలేదు. అందుకే అలా మొదటిసారిగా నేను అబద్ధం చెప్పాను. నేను మంచి పనికే ఇలా అసత్యాలు చెప్పాను కాబట్టి ఆ దేవుడు నన్ను క్షమిస్తాడు. రోజీ ఆత్మ కూడా నన్ను మన్నిస్తుంది" ఫాదర్ మెల్లగా అన్నారు.

"ఫాదర్! మీ పాదాల మీద ప్రమాణం చేసి చెప్తున్నాను. ఈ రోజు నుండి నేను తాగను ఫాదర్!" ఆనంద్ ఆవేశంతో అన్నాడు.

"అలాగే బాబూ! వెళ్ళు. నీ ఫ్రెండ్స్ ఎంత మధన పడుతున్నారో! వాళ్ళతో చెప్పు."

"ఫాదర్! మా జీవితాలకు వెలుగు చూపిన పుణ్యమూర్తులు మీరు" ఆనంద్ గద్గద స్వరంతో అంటుండగా డాక్టర్ చైతన్య వెంట కొంత మంది ఫాదర్స్, సిస్టర్స్ వచ్చారు.

"ఫాదర్! ఇంత ఘోరం జరిగితే మా కెందుకు ఫోన్ చేయలేదు. మాకు యస్. ఐ. ఫోన్ చేసారు" అంటూ అందరూ ప్రశ్నలతో ఆయన్ని ఉక్కిరి బిక్కిరి చేసారు.

ఫాదర్ శుష్కంగా నవ్వారు. "బాబూ! నువ్వు వెళ్ళు" ఆనంద్తో చెప్పారు.

ఆనంద్ మరోసారి ఫాదర్ కాళ్ళకు నమస్కారం చేసి డాక్టర్ చైతన్యతో చెప్పి బైటకు వచ్చేసాడు.

★ ★ ★ ★ ★ ★

జరిగినదంతా హాస్టల్లో స్నేహితులతో రహస్యంగా చెప్పాడు. వాళ్ళు గండం గట్టెక్కి నందుకు సంతోషించారు. ఫాదర్ అలా పడిపోవటంతో భయం వేసి ఆనంద్ను వంటరిగా వదిలేసి వచ్చాం అని చెప్పారు.

ఆపద తప్పిన సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసుకుందాం అన్నారు వాళ్ళు.

ఇంత జరిగినా బుద్ధి తెచ్చుకోని వాళ్ళ మీద చాలా అసహ్యం కలిగింది.

"లేదురా! నేను మరెప్పుడూ తాగను. గుడ్బై" అంటూ వచ్చేసాడు.

సారథిని కలుసుకుని అంతా చెప్పాడు. సారథి హడలి పోయాడు.

"ఒరేయ్! ఆ ఫాదర్ నీ పాలిట దేవుడురా! ఆయన అలా చెప్పక పోతే నువ్వీపాటికి జైల్లో ఉండేవాడివి" సారథి అన్నాడు.

"నిజమేరా! నాకు బాగా బుద్ధి వచ్చింది."

★ ★ ★ ★ ★ ★

ఆ తరువాత ఫాదర్ దగ్గరకు సారథిని తీసుకు వెళ్ళాడు.

ఆయనకున్న అంగబలం వల్ల యస్. ఐ. కేస్ పైకి రానివ్వ లేదు. ఆనంద్, అతని స్నేహితుల విషయం ఫాదర్ నోటి నుండి వెలువడ లేదు.

ఫాదర్ ఆరోగ్యం చక్క బడింది. ఆయన హాస్పటల్ నుండి వెళ్ళి పోయారు.

అప్పటి నుండి ఆనంద్ జీవిత చక్రం మారి పోయింది. అతనిప్పుడు కనీసం సిగరెట్ కూడా ముట్టడం లేదు. అతని మార్పుకు సారథి చాలా సంతోషించాడు. ఆనంద్ చదువులో, మార్కుల్లో సారథిని వెనక్కి నెట్టేస్తున్నాడు. అయినా సారథికి ఏ మాత్రం బాధ అనిపించ లేదు. స్నేహితుడి బుద్ధి మారి బాగా చదవ గలుగు తున్నందుకు గర్వ పడ్డాడు.

(ఇంకాఉంది)

లిప్టన్ టాప్ స్టార్ టీ
దీని యదార్థమైన శక్తి
దీని రుచే



లిప్టన్ టాప్ స్టార్.
రుచే ఎప్పుడూ దాని గొప్ప బలిమి.
ఇప్పుడు అది మరింత మెరుగైంది.
ఎందుకంటే ఇప్పుడు క్రొత్త
లిప్టన్ టాప్ స్టార్ మెప్పించగల
దిగ్విజయమైన మిశ్రమాల
సమ్మిళితాన్ని అందిస్తున్నది. అవే ఎక్కువ రుచి, ఎక్కువ స్ట్రాంగ్.
ఆ కోవలోని ఏ టీతో పోల్చినా అది ఎక్కువ రుచిగాను ... స్ట్రాంగ్‌గాను
ఉంటుంది. ప్రయత్నించి చూడండి అందులోని వ్యత్యాసమేమిటో
మీకే తెలుస్తుంది. క్రొత్త లిప్టన్ టాప్ స్టార్ ఇప్పుడు ఆకర్షణీయమైన సరిక్రొత్త
ప్యాక్‌లో వస్తున్నది.



జయప్రదమైన రుచి మరియు శక్తుల మేళవింపు



"అత్త మెచ్చిన అల్లుడు"లో భానుమతి, కృష్ణ

"మా తెలుగు తల్లి" చివరి షెడ్యూల్

"మొదటి షెడ్యూల్ అమరావతి, గుంటూరు పరిసరాలలో 18 రోజుల పాటు జరిగింది. కొత్త గీత రచయితలకు, 32 మంది రంగస్థల కళాకారులకు ఈ చిత్రంలో అవకాశమిస్తున్నాం. చివరి షెడ్యూల్ ఏప్రిల్ 5 నుంచి ఇరవై రోజుల పాటు జరుగుతుంది," అన్నారు పరుచూరి సోదరులు. వీరి రచన, దర్శకత్వంలో జాగర్లమూడి మురళీమోహన్ నిర్మిస్తున్న శ్రీ నాథ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో శారద, దగ్గుబాటి రాజా, మురళీ మోహన్, శివకృష్ణ, శ్రీనివాసరాజా, రంగనాథ్, నూతన్ ప్రసాద్, అల్లు రామలింగయ్యతో పాటు పరుచూరి వెంకటేశ్వర రావు, పరుచూరి గోపాలకృష్ణ కూడా నటిస్తున్నారు. సంగీతం : చక్రవర్తి, ఛాయ : మహీధర్. నిర్మాణ సారథ్యం : ఎస్. పి. శివలింగేశ్వరరావు. సమర్పణ : ఆలపాటి రంగారావు.

దాసరి, కృష్ణల ప్రజా ప్రతినిధి" మే 1న విడుదల

"ఎస్. పి. కృష్ణ చైతన్యగా సూపర్‌స్టార్ కృష్ణ ఒక డైనమిక్ పాత్రలో కనిపిస్తారు. ఏ ఉన్నతోద్యోగి అయినా తలచుకుంటే ప్రజా ప్రతినిధి కాగలడు గాని, ప్రజా ప్రతినిధి ఎవరైనా అధికారి కాలేడు. ఐతే ప్రజాసేవ చేద్దామనుకునే ప్రజా ప్రతినిధికి రాజకీయ శక్తులు అడ్డుపడుతున్నాయనే అసహాయతను వెలిబుచ్చే కంటే, రాజీనామా చేసి, ప్రజా ప్రతినిధియై ప్రజలకు సేవ చేయొచ్చనే సందేశాత్మక చిత్రం. ఇది ఇప్పటి రాజకీయాలకు గాని, రాజకీయ వ్యక్తులకు గాని ఏ మాత్రం సంబంధం లేని చిత్రం. మేడే నాడు విడుదల," అన్నారు కళా ప్రపూర్ణ డా. దాసరినారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం వహించిన చిత్ర సౌభాగ్య చిత్ర వారి "ప్రజా ప్రతినిధి"లో కృష్ణ, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, కోట శ్రీనివాసరావు, పి. ఎల్. కృష్ణమూర్తి, త్యాగరాజు, వీరభద్రరావు, నగేష్‌బాబు, టెలిఫోన్ సత్యనారాయణ, జయసుధ, శోభన, షావుకారు జానకి, కుట్టి పద్మిని, శ్యామల, శ్రీలక్ష్మి, బేబీ అను నటించారు. చక్రవర్తి సంగీతం, శరత్‌బాబు ఛాయ, సలీమ్ నృత్యాలు, జూడో రత్నం సాహసాలు, బి. కృష్ణంరాజు కూర్పు నిర్వహించారు.

"మహారాజశ్రీ మాయగాడు" మూడో షెడ్యూల్

"మార్చి 21 నుండి జరిగిన షెడ్యూల్‌తో రెండు పాటలు మినహా మిగతా చిత్రమంతా పూర్తయింది. మే విడుదల", అన్నారు అట్లూరి రాధాకృష్ణ మూర్తి. ఈయనా, కొమ్మన నారాయణరావు కలిసి నిర్మిస్తున్న శ్రీనివాసా ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో కృష్ణ, శ్రీదేవి, నూతన్‌ప్రసాద్, బాలయ్య, రాజ్‌భరత్, శుభలేఖ సుధాకర్, బ్రహ్మానందం, గౌరవ పాత్రలో సత్యనారాయణ నటించారు. కాశీవిశ్వనాథ్ మాటలు; బాబూరావు రచనా సహకారం అందజేశారు. వేటూరి, భువనచంద్ర గీతాలకు రాజ్‌కోటి బాణీలు కూర్చారు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ. దిలీప్ సింగ్ శిల్పం, తార నృత్యాలు. ఫణిబాబు – కామేశ్వరరావు సహాయ దర్శకత్వం, నరేష్ కృష్ణ చౌదరి సహకార దర్శకత్వం, రవీంద్రబాబు సంయుక్త దర్శకత్వంతో శ్రీనివాస బాబు సమర్పించే ఈ చిత్రానికి కె. ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ కంట్రోలర్. పి. వి. రమణమూర్తి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : విజయబాపినీడు.

"గర్జించిన గంగ"లో జయసుధ, శరత్‌బాబు



వెంకటేశ్ – రవిరాజా కాంబినేషన్‌లో "వారసుడొచ్చాడు"

"కలైమణి సమకూర్చిన విశిష్టమైన కథ", అన్నారు వేమూరి సత్యనారాయణ. ఈయన ప్రొడక్షన్ డిజైనర్‌గా రవికిశోర్ సమర్పించే స్రవంతి మూవీస్ వారి పై చిత్రంలో వెంకటేశ్ సరసన రాధ నాయిక. గొల్లపూడి మారుతీరావు, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, మల్లికార్జునరావు, నిర్మల, రమాప్రభ, ఒక విశిష్టమైన పాత్రలో మోహన్‌బాబు నటిస్తున్నారు. తనికెళ్ళ భరణి మాటలు, వెన్నెల కంటి పాటలు, ఇళయరాజా సంగీతం, శరత్ ఛాయ, వెళ్ళస్వామి కూర్పు, రాంచంద్రసింగ్ శిల్పం, కాపుగంటి రాజేంద్రసంయుక్త దర్శకత్వం, రామకృష్ణరాజు సహకార దర్శకత్వం, తార – ప్రకాష్ – శివశంకర్ నృత్యాలు, తమ్ముడు సత్యం నిర్వహణతో కె. శారదాదేవి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవిరాజా పినిశెట్టి దర్శకుడు.


"భార్యాభర్తలు"లో సుహాసిని, శోభన్‌బాబు, రాధ

సంగీత దర్శకుడు జి. ఆనంద్ నిర్మించే "బాబా సాహెబ్ అంబేద్కర్

"ఈ హ్రస్వ చిత్రం భారత జాతి భాస్కరుడు, భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినమైన ఏప్రిల్ 14న విడుదల చేస్తాం." అన్నారు మధుర గాయకుడు, సంగీత దర్శకుడు జి. ఆనంద్. ఈయన ప్రియా మూవీస్ పతాకంలో నిర్మిస్తున్న పై చిత్రంలో డాక్టర్ శివప్రసాద్, మాస్టర్ జి. అరవింద్, విన్నీ బండారు, గాంధీజీగా ఎ. వి. రమణారావు, ఇంకా స్వరూప, పద్మ, గోవిందరావు, దేవానంద్, 50 మంది రంగస్థల కళాకారులు పాల్గొన్నారు. భరత్ కుమార్ మాటలు, ఎం. శివగణేశ్ బాబు పాటలు, బషీర్ అహ్మద్ ఛాయ, గంగాధర్ శిల్పం, అంకిరెడ్డి కూర్పు, ఉమామహేష్ సహకార దర్శకత్వం, జి. ఎ. గాంధి నిర్వహణతో ఉదయకుమార్ దర్శకుడు.

మహేశ్వరీ మూవీస్ "చిక్కడు – దొరకడు"

"ఏప్రిల్ 11–23, మే 13–25, జూన్‌లో 5 రోజుల షెడ్యూల్స్‌తో మొత్తం షూటింగ్ పూర్తయిపోతుంది. రాజేంద్ర ప్రసాద్ ద్విపాత్రాభినయం విశేషాకర్షణ", అన్నారు మహేశ్వరీ మూవీస్ ఎస్. వి. వెంకన్నబాబు. ఈయన నిర్మిస్తున్న పై చిత్రంలో రజని నాయిక. సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, వేలు, వీరభద్రరావు, రాళ్ళపల్లి, బ్రహ్మానందం, జ్యోతి, నిర్మల, వై. విజయ ఇతర పాత్ర ధారులు. సత్యానంద్ కథ, మాటలు రాశారు. రాజ్ కోటి సంగీతం, సాయికుమార్ శిల్పం, నందం హరిశ్చంద్రరావు సంయుక్త దర్శకత్వం, కె. రాజేంద్రప్రసాద్ సహకార దర్శకత్వం, డి. రాజగోపాల్ కూర్పుతో రేలంగి నరసింహారావు దర్శకుడు.

"మురళీకృష్ణుడు"లో కుయిలి, నాగార్జున


బాలకృష్ణ 'తిరగబడ్డ తెలుగు బిడ్డ

"న్యాయాన్ని అన్యాయంతో, రాజకీయాన్ని అరాచకంగా, మానవత్వాన్ని అమానుషంగా మార్చే దుష్టశక్తులపై తిరగబడే పాత్రలో బాలకృష్ణ, విజృంభించారు," అన్నారు. ఎ. కోదండరామిరెడ్డి. ఈయన దర్శకత్వం వహించిన తేజస్వి వారి పై చిత్రంలో భానుప్రియ నాయిక. జగ్గయ్య, రావుగోపాలరావు, గిరిబాబు, నూతన్‌ప్రసాద్, రాజేష్, పి. ఎల్. నారాయణ, జీవిత, వరలక్ష్మి, అనిత, నిర్మల పాత్రధారులు. కథ, సంభాషణలను పరుచూరి సోదరులు సమకూర్చారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయ, సలీమ్ నృత్యాలు, శ్రీనివాసరాజు శిల్పం, జి. కనకేశ్వరరావు సంయుక్త దర్శకత్వం, మాధవరావు–మనోహర్ ప్రొడక్షన్, వేమూరి రవి కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించిన ఎన్. హరికృష్ణ "ఏప్రిల్ చివరి వారంలో విడుదల." అన్నారు.



"మన్మధ సామ్రాజ్యం"లో శ్రీదుర్గ

"మన్మథ సామ్రాజ్యం"లో నకిలీ స్వామీజీ

గుడిలో స్వామీజీ (రఘు), ఛాయ (శ్రీ దుర్గ), కొందరు భక్తులు ఉన్నారు. హఠాత్తుగా సామీజీ "శ్రీరామచంద్రా!! నిన్ను చూసి వారం అయింది కదయ్యా. ఎంత దివ్యంగా ఉన్నావు. స్వామీ!!" అన్నాడు.

భక్తులలో ఒకడు విగ్రహాల వంకే చూస్తూ, "రేయ్!! శ్రీరాముడు వచ్చాడట. చూడు చూడు." అన్నాడు పక్కనున్న వ్యక్తి "నేను చూడను. మన అన్న ఎన్. టి. ఆర్. కన్నా అందంగా ఉంటాడా?" అన్నాడు.

స్వామీజీ మాత్రం అరమోడ్పుకనులతో "ఏమిటి స్వామీ... ఛాయ– ఛాయ నా పక్కనే ఉంది. ఛాయా! శ్రీరామచంద్రుడు నిన్ను పిలుస్తున్నాడు. నమస్కరించు.... కనబడుతున్నాడా?" అడిగాడు.

"ఆ! కనబడుతున్నాడు. అంతే కాదు. స్వామి సుందర దరహాసంతో ఆశీర్వదిస్తున్నాడు." అంది ఛాయ.

స్వామీజీ విగ్రహాలవంకే తదేకంగా చూస్తూ; "ఆహా! ఏమిటి స్వామీ నువ్వనేది? ద్వాపర యుగంలో రాధకు నేనిచ్చిన మాట ప్రకారం ఈ యుగంలో రాధ అవతారమైన ఛాయను నన్ను వివాహం చేసుకోమంటావా?? అలా చేయకపోతే, లోకంలో ప్రకృతి బీభత్సాలు, కరువు కాటకాలు సంభవిస్తాయా?? సరే స్వామీ సరే. మీ ఆజ్ఞ ప్రకారమే లోక కల్యాణం కోసం ఛాయను వివాహం చేసుకుంటాను." అంటూ ఛాయ తల్లి లలితాంబ వంక చూడగా ఆమె సరేనంది.

తమ్మారెడ్డి దర్శకత్వంలో సూరెడ్డి వెంకటేశ్వరరావు నిర్మించిన శ్రీ చరిత చిత్ర వారి "మన్మధ సామ్రాజ్యం" చిత్రం త్వరలో విడుదల.

శ్రీ విజయ కల్యాణ్ మూవీస్ చిత్రంలో కృష్ణ, కోడి రామకృష్ణ


"మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 21 నుండి మే 10 వరకు ఊటీలో జరుగుతుంది. జూన్ 9 నుండి 17 వరకు మద్రాసులో జరిగే రెండో షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు కోడిరామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డి. మురళి, సి. హెచ్. గాంధి నిర్మించే శ్రీ విజయ కల్యాణీ మూవీస్ చిత్రంలో కృష్ణ సరసన భానుప్రియ నాయిక. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, బత్తుల నాగేశ్వరరావు ప్రొడక్షన్, తాతా సురేష్ కూర్పుతో ఎం. నరసింహారావు నిర్మాణ సారధి.

శారద, విశులతో స్వాతి ఫిలిమ్స్ చిత్రం

"తమిళంలో విజయవంతమైన 'వీడు, మనైవి, మక్కళ్' (ఇల్లు, ఇల్లాలు, ప్రజలు) చిత్రాన్ని జూన్ నెల నుంచి తెలుగులో పునర్నిర్మిస్తున్నాం." అన్నారు ఎన్. ఎన్. భట్. ఈయన సమర్పించే స్వాతి ఫిలిమ్స్ వారి చిత్రంలో శారద, విశు ప్రధాన పాత్రధారులు. విశు దర్శకుడు. పుష్పాభట్ నిర్మాత.

ఈతరం ఫిలిమ్స్ "నవభారతం"

"మే నెలాఖరులో పాటలు రికార్డ్ చేసి, జూన్ 15 నుంచి ఔట్‌డోర్‌లోనే షూటింగ్ పూర్తి చేస్తాం." అన్నారు పోకూరి బాబూరావు. ఈయన సమర్పణలో "ప్రజాస్వామ్యం" అనంతరం పోకూరి వెంకటేశ్వరరావు నిర్మించే పై చిత్రంలో రాజశేఖర్ హీరో ఎం. ఎ. ఎస్. హరనాధరావు సోదరుడు రాజా సంభాషణలకర్త. ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.



ఆమెకి కూడా సంరక్షణ కావాలి!

ఉదయం టిఫిన్ చేయడం, పిల్లలను బడికి పంపడానికి తయారు చేయడం, మధ్యాహ్నం వంట, బజారుకు వెళ్ళి సరుకులు తేవడం, యిల్లు సర్దుకోవడం, కుటుంబంవారి మంచి చెడూ చూసుకోవడం.... ఇలా నాకు లేచింది మొదలు పడుకునేవరకు పనే.


హార్లిక్స్‌కి పోషణ శక్తి ఉండటంవల్ల మా డాక్టరు దీనిని సిఫార్సు చేశారు. హార్లిక్స్ రోజంతా నాకు కావలసిన శక్తి సత్తువ యిస్తుంది. అందుకే సాయంకాలాలు కూడా నా కుటుంబ సభ్యులతో ఆ విలువైన సమయాలు ఆనందంగా గడపడానికి తగిన ఉత్సాహంతో ఉండగలుగుతున్నాను.



గృహిణికి శక్తినిచ్చే పానీయం

హార్లిక్స్‌లో కీలకమైన సహజపోషకాలు- మాంసకృత్తులు, విటమినులు, ఖనిజాలు, పిండిపదార్థాలు, సమృద్ధంగా ఉన్నాయి. అవి రోజంతా బలం, జీవశక్తి సమకూరుస్తాయి.

కుటుంబానికంతటికీ పోషక శక్తి సమకూర్చేదిగా రుజువుకావడంవల్ల ప్రపంచమంతటా డాక్టర్లు హార్లిక్స్‌ని సిఫార్సుచేయడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు.



మంచి పుష్టికరమైనది

HTA 5817 TEL



"ఊరేగింపు"లో శివకృష్ణ, డా. ప్రభాకరరెడ్డి, టెలిఫోన్ సత్యనారాయణ

సినిమా

కృష్ణ దర్శకత్వంలో "ముగ్గురు కొడుకులు"

"ఏప్రిల్ 4న షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది." రెగులర్ షూటింగ్ మే 11 నుండి ఊటీలో జరుగుతుంది. జూన్ 15 నుండి జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు కృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో తయారవుతున్న పై నాల్గవ చిత్రాన్ని పద్మాలయా మూవీస్ సమర్పణలో రత్నా మూవీస్ నిర్మిస్తోంది. కృష్ణ, రమేష్‌బాబు, మహేష్‌బాబు అన్నదమ్ములుగా నటిస్తున్నారు. మరో ముఖ్య పాత్రలో బేబీ ప్రియ నటిస్తోంది. కృష్ణ సరసన రాధ, రమేష్‌బాబు సరసన సోనమ్ నాయికలు. సత్యనారాయణ, గుమ్మడి, నూతన్ ప్రసాద్, కోట శ్రీనివాసరావు, అన్నపూర్ణ ఇతర పాత్రధారులు. పి. సి. రెడ్డి కథల భీశెట్టి లక్ష్మణరావు తెరకథకుడు. పరుచూరి సోదరుల మాటలు, చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, విజయన్ సాహసాలతో ఘట్టమనేని నాగరత్నమ్మ నిర్మాత.

"సాహసం సేయరా డింభకా!"లో రాజేంద్రప్రసాద్, కోట శ్రీనివాసరావు



కృష్ణ, కోడి రామకృష్ణలతో శ్రీ విజయలక్ష్మి ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రం

"ఏప్రిల్ 11న షూటింగ్ ప్రారంభోత్సవం జరిపాం. మేలో 2 పాటలను ఊటీలో పిక్చరైజ్ చేస్తాం. జూలైకు షూటింగ్ పూర్తయిపోతుంది." అన్నారు జి. శివరామరాజు. ఈయనా, సి. వెంకటరాజు కలిసి నిర్మిస్తున్న శ్రీ విజయలక్ష్మి ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రంలో కృష్ణ, విజయశాంతి, శారద, గొల్లపూడి మారుతీరావు, నూతన్‌ప్రసాద్, వేలు, గిరిబాబు, వై. విజయ పాత్రధారులు. రాజ్‌కోటి సంగీత దర్శకులు. కోడి రామకృష్ణ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే ఈ చిత్రానికి ఈయన సోదరుడు కోడి లక్ష్మణరావు నాయకుడు.



భగవంతుడా! ఆ మంత్రిగారి రికమెండేషనువల్ల నాకు సినిమాలో చిన్న వేషం వచ్చింది – ఆ సినిమా పూర్తి అయ్యే వరకు ఆయన్ని ఆ పదవిలో వుంచు స్వామీ!

కోడి రామకృష్ణ దర్శకత్వంలో "భారత్ బంద్"

"రాజకీయ నాయకులకు సైతం అవగాహన అయ్యే రీతిలో ప్రజల సమస్యలను ప్రతిబింబింప చేసే ఇతివృత్తం. నిజాయితీకి ప్రతీకగా నిలబడే పోలీసు అధికారి రాజశేఖర్. నాయికగా కొత్త నటిని పరిచయం చేయాలని ఉంది. అక్టోబర్‌కు షూటింగ్ పూర్తయి పోతుంది," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎ. సుభాష్ నిర్మించే హేమనాథ్ క్రియేషన్స్ వారి పై చిత్రానికి టి. శ్రీధర్ నిర్మాణసారథి. ఆలూరి సరోజిని సమర్పణ. □

కాసుల మహేశ్వరి, శ్రీహరికోట

ప్రః కాగితం ధర ఇలా విపరీతంగా పెరిగిపోవడానికి కారణ మేమిటి, లతక్కయ్యా?

జః బహుశా నా లాంటి తార కూడా ఇలా జర్నలిస్టు అవడం వల్లనేమో!

శ్రీ వెంకటశ్రీ, అలంపురం

ప్రః మానవునిలో "ఆశ" అనేది లేకుండా ఉంటే. ..?

జః నాగరికత, విజ్ఞానశాస్త్రం ఇంతగా అభివృద్ధి చెంది ఉండేవి కావు.

ఎం: బాలగంగాధరరావు, మల్కాజిగిరి

ప్రః మీకు అధికంగా ఆనందం కలిగేదెప్పుడు?

జః మాంచి మండు టెండలో ఔట్‌డోర్ షూటింగ్‌లో పాల్గొన్న తర్వాత కాస్త నీడకు వచ్చినప్పుడు చల్లగాలి వీస్తుంటే కలిగే ఆనందం ఇంతా అంతా కాదు.

సి. జయప్రకాశ్, ఆదోని

ప్రః ఎవరైనా అమ్మాయి ఎదురుగా కెమెరా క్లిక్ మంటే, ఫొటో పడుతుంది కన్ను క్లిక్‌మనిపిస్తే .. ?

జః తెలియని దేముంది? లెంపకాయ పడుతుంది.

బదిలీ వీరాస్వామి, కాజీపేట

ప్రః సత్యం చెబితే జనం అంత ఇదిగా నమ్మరు అసత్యం చెబితే ఇట్టే నమ్మేస్తారు కదండీ?

జః మీరు చెప్పినది నమ్మదగిన సత్యం.

కందా రామలక్ష్మి, ఆకివీడు

ప్రః ఓ ఉత్తమ నటీమణిగారూ! ఆనంద బాష్పాలకు, దుఃఖాశ్రువులకు తేడా ఏమిటండీ?

జః ఆనంద బాష్పాలు కళ్ళను శుచి చేస్తే, దుఃఖాశ్రువులు మనసును శుచి చేస్తాయి.

కలవల నాగేశ్వరరావు, నిడదవోలు

ప్రః వచ్చే జన్మలో కూడా మీ రిలాగ మా ప్రశ్నలకు జవాబులిస్తుంటే... ?

జః అప్పుడు కూడా ఇలాంటి ప్రశ్నే రావొచ్చు.

ఎస్. మహమ్మద్ అలీ, పేరాల

ప్ర : నవ్వుతూ బ్రతకాలి, నవ్వుతూ బ్రతకాలి అంటారు అయితే, ఏడుస్తూ ఏం చేయాలి?

జ : కన్నీళ్ళు తుడుచుకోవాలి.

కొండపల్లి వీర్రాజు, టంగుటూరు

ప్ర · మా అమ్మ వారానికి ఒక సినిమా చూడొచ్చుంటుంది మా నాన్నేమో నెలకొక్క సినిమాయే చూడమంటారు. ఇద్దరిలో ఎవరి మాట వినాలి?

జ : ఇద్దరి మాటలూ వినండి. నెలకు చక్కా అయిదు సినిమాలు చూడొచ్చు.



కె. సుగుణ, ద్వారపూడి

ప్ర : భార్య భర్తను పరీక్షిస్తుంది. ఉపాధ్యాయుడు విద్యార్థులను పరీక్షిస్తాడు. మరి.. సుమలతను?

జ : సుగుణ.

జి. అభిషేక్, గోపాలపురం

ప్ర . ఆఫీసుకు గుమాస్తాలు ఆలస్యంగా వస్తే, మేనేజర్ సంజాయిషీ అడుగుతారు. ఆయనే ఆలస్యంగా వస్తే ఎవ్వరూ అడగరేం?

జ : ఎందుకడుగరు? ఆలస్యంగా ఇంటికి చేరుకుంటే, అమ్మగారు అడుగుతారు. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు


ప్రశ్న..

....

....

పంపినవారి పేరు..


పూర్తి చిరునామా...



ఈ కాలం పెళ్లిళ్లు

వరకట్నం సాంఘిక దురాచారం

సంఘ జీవి మానవుడు ఈ సంఘంలో కొందరి వ్యక్తుల, వర్గాల, అలవాట్లు ఆచారాలు ఇతరులను పీడించేవిగా, ప్రతినిరోధకంగా తయారయినప్పుడు అవి దురాచారాలుగా భావింపబడతాయి ఇటువంటి దురాచారమే భారతీయ



సమాజాన్ని రక్కసిలా పట్టి పీడిస్తున్న ఈ వరకట్నం

ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలలో, ఉద్యోగం చేస్తూ, జీవనాన్ని గడుపుతున్న కుటుంబాలు, ఆదాయంకన్నా ఆచారాలే ఎక్కువ అని మక్కువ చూపుతున్న కుటుంబాలలో ఈ వరకట్న పిశాచ రక్కసి మహమ్మారిలా విజృంభిస్తున్నది ఆచార సంప్రదాయాలు, చాదస్తపు భావనా బలాలు, శాఖాభేదపు పట్టింపులు, కొన్ని వేలమంది ఆడపిల్లల జీవితాల్ని కన్నెలుగానే మిగిలి పోయేట్టు చేస్తున్నాయి ఈ ఆచారాలు ఎంత వరకు హేతుబద్ధమో ఆలోచించరు

ఆడపిల్లల జననం నష్టంగా మగపిల్లల జననం లాభంగా పరిగణిస్తున్న కుటుంబాలు ఎన్నో

వరకట్నం ఇవ్వడానికి ఆడపిల్లల తండ్రి ఎంత బాధ పడుతున్నా అదే బాధను తన కొడుకుల వివాహం చేసేటప్పుడు ఆడపిల్లల తండ్రులకు కలిగించడానికి వెనుకాడరు చాలీ చాలని వారికి వరకట్నం కర్కశంగా పీడిస్తున్నది ఎంత కట్నం తీసుకుంటే అంత హోదా అన్నట్లుగా చాలమంది భావిస్తున్నారు ఏ యువకుడైనా విశాల హృదయంతో కట్నం తీసుకోను అంటే ఆ యువకుడిలో ఏదో లోపం ఉంది కాబోలు అని, అతడ్ని ఒక వింత జంతువుగా చూస్తారు వరకట్నం కేవలం డబ్బు రూపేణా మాత్రమే కాదు లాంచన రూపేణా ఎన్నో రూపాలను దరిస్తుంది

ఇచ్చిన కానుకలు చాలలేదని, ఇంకా, ఇంకా లాంచనాలు తెమ్మని వివాహం అయినప్పటి నుండి వదువును మూర్ఖంగా కొట్టి, చిత్రహింసలకు గురిచేసి, తగులబెట్టున్న అత్తింటి బాగోతాలు రోజు దినపత్రికల్లో మనం చూస్తూనే ఉన్నాం నీతిని విస్మరించి భార్యచేత ఇన్సూరెన్సు లక్షల్లో కట్టించి, ఆ భార్యను కిరసనాయిలు పోసి చంపి, యాక్సిడెంటల్‌గా మరణించినట్టు వాగ్మూలం సృష్టించి, లక్షల్లో ఇన్సూరెన్సు సొమ్ము చేజిక్కించుకొని, మరల వివాహానికి రెడీగా ఉన్న ప్రబుద్ధులు ఎందరో!! సంతలో పశువులా స్త్రీ తయారు కావడం శోచనీయం వరుని తల్లి- తండ్రులు మిగతా విషయాలకు ప్రాధాన్యత నీయక డబ్బుకే తమ కొడుకులను అమ్ముతున్నారు

ఆడపిల్లలు చదివితే ఒక తంటా, చదవక పోతే మరొక తంటా చదువు, అందం, ఐశ్వర్యం, ఉద్యోగం కావాలి అని పట్టుబట్టేది కొందరైతే, చదువు లేకున్నా అందంతో పాటు పొలం, క్యాష్, ఒంటినిండా బంగారం ఉంటే చాలండి! అనే ప్రబుద్ధులు మరి కొందరు నీతి-నియమాలు సన్నగిల్లాయి ఈ కట్నం మోజులో ఎందరో పడచులు ఆత్మాహుతి చేసుకుంటున్నారు

వరకట్నాన్ని ఇవ్వడం, పుచ్చుకోవడం నేరంగా పరిగణిస్తూ ఎన్నో చట్టాలు, చేయబడ్డాయి ఏ చట్టం బలం, దాని ప్రభావం ఆ చట్టాలను చేసే వారి నైతిక శక్తిపై ఆధారపడి ఉంటాయి

యువతీ యువకుల మానసిక స్థాయిలో, వారి ఆచరణలో మార్పు వచ్చినప్పుడే ఈ వరకట్న దురాచారం పోతుంది

ప్రేమకు, అవగాహనకు, నైతిక వర్తనకు తగిన స్థానం ఉన్నప్పుడే వరకట్న సమస్యకు కాలం తీరుతుంది

ఆచరణ శూన్యం కారాదు- అభ్యుదయం పండని మాన్యం- కారాదు

యమ్. గిరిజాకుమారి,
అమరావతి

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్లిళ్లు

పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్ కోడ్


శనివారం వస్తోందంటే భయం!

మా ఇల్లొక సంతయి పోతుంది.

దానిక్కారణం ఈ మధ్య మేమొక అద్భుతం చేసినట్టుగా, మాకే హోదాలు, దర్పాలు ఉన్నట్టు అభిజాత్యం ప్రదర్శిస్తూ మాకు వేలంబం కావాలనో, లేక డబ్బుంది కదా మురగ బెట్టుకుంటామా అన్న ధీమా అనుకోండి మొత్తానికి ఎలాగయితేనేం మా ఊరికి మొట్ట మొదట టి. వి. ఓనర్‌ని నేనే అయినందుకు మొనగాడిలా మీసం మెలేసిన మాట నిజం.

మా డాబా మీద త్రివర్ణ పతాకంలా ఏంటిన్నా నిలబెట్టినపుడు నాకంతా ఇంతా ఆనందం కాదు. ఎవరెస్టు శిఖరం అధిరోహించినప్పుడు అతన్ని అంతా కలసి అభినందిస్తూ ఎట్లా చూపులు విసిరారో- మా డాబా మీద ఎక్కి ఏంటిన్నా బిగిస్తుంటే అచ్చం నన్ను అట్లానే చూశారంతా.

వీటన్నిటికీ కారణం మా ఆవిడ భారతి.



పట్నంలో పెరిగి, పట్నంలో చదివిన పిల్ల నా భార్య కావటం నే చేసిన నేరమేమో అనిపిస్తుంది. ప్రతీ దానికీ పట్నంతో ఈసుపెడుతుంది.

అదిగో అట్లాగ ఈసుపెట్టింది కాబట్టే టి. వి. ని కొనేయటం జరిగింది.

"ఏమండీ! తెలుగు కార్యక్రమాలు ప్రారంభించి పది రోజులు దాటి పోయింది. మనం విజయనగరం కూడా వెళ్లవలసిన పని లేకుండా ఎంచక్కా వారానికి బోలెడు సినిమాలు.... రామాయణం కూడా మొదలవుతుందట......" అంటూ ఏకబిగిన ఈ మధ్య కాలమంతా తను చూసిన కార్యక్రమాల జాబితా వల్లించేసింది.

ఆ పోరు పడలేకో, నాకు ఇంట్రస్టు పుట్టో చెప్పలేను కాని మొత్తానికి ఓ శుభ ముహూర్తాన టి. వి. కొని ఇంట్లో పెట్టాను.

"మీరు టి. వి. కొన్నార్ట" అంటూ మా ఊళ్లో వాళ్లే కాక చుట్టు ప్రక్కల వాళ్లు సైతం, అక్కడా- ఇక్కడా అనకుండా -కనిపించిన ప్రతీ వారూ అడిగిన ప్రశ్నలకి సమాధానంగా కొన్నానండీ అని చెప్పడానికి నా గొంతు వాచిపోయింది.

ప్రతీ చోట నన్ను క్రొత్త మనిషిలా, వింత మృగంలా చూడ్డం నాకేదో హోదాని కలిగించినట్లుగా మాట్లాడటం వరుస వరుసగా ప్రాప్తించాయి.

కొంతమంది ఆ ప్రశ్నలతోటే వదిలి పెట్టకుండా- ఎన్ని ఛానల్స్ ఉంటాయని, ఎన్ని రిలే కేంద్రాలు ప్రసారం అవుతున్నాయని.... ట్యూన్ చేయడం ఎట్లాగని..... ఏ. సి. ఆర్. కనెక్షన్ ఎలా తగిలిస్తారని రకరకాల ప్రశ్నలు వేయటమే కాకుండా నాచేత ప్రాక్టికల్స్ చేయించి చంపేసి, ఆ వేడికి నా బుర్రమీద వెంట్రుకలు ఊడబీకాలని నడుం కట్టారు.

టి. వి. వచ్చిన దగ్గరనుంచీ ఎప్పుడూ నన్ను మాట మాత్రంగా నయినా పలుకరించని ప్రతి అడ్డగాడిదా నా వెనుక తోకలా తిరగటం మొదలు పెట్టారు. ఇంక మా ఆవిడ సంగతి సరేసరి. ప్రతీ పేరంటానికీ పిల్ల ల పేరుతో టి.వి. చూడ్డానికి రావటం – అక్కడే సెటిలై పోవటాలు ప్రారంభం.

ఇదిలా ఉంచండి. మళ్లా ప్రస్తుతానికి వద్దాం.

ముఖ్యంగా శనివారం వెంకటేశ్వర స్వామి గుడిలో యాత్ర ఎలా ఉంటుందో మా ఇంటికి సైతం రద్దీ తప్పనిసరైంది.

పోనీకదాని టి. వి. కొన్న మొదటివారం ఎవర్నీ పిలవకపోతే ఎవరికి కోపాలు వస్తాయేమోనని భయంతోటో, గౌరవం కొద్దో ఆహ్వానించాం.

అంతే పోలోమని మా వీధి వీధంతా వచ్చి మా ఇంటపడ్డారు. మట్టి మట్టి వదిలారు.

లోపల ముద్దుగా అలంకరించుకున్న గదిలో మాకే పరిమితంగా చూసుకోవాలని ఉంచిన టి. వి. -"బయట పెట్టేయ కూడదూ! అందరికీ కనిపిస్తుంది" అని ఎవరో పారేసిన బోడి సలహాతో మా ముద్దుల టి. వి. స్థానభ్రంశం చెంది వీధినపడింది. పందిరిలో ఆరు బయటనైతే గాలాడుతుందని పెట్టాం.

అంతే..... అక్కడే కిక్కీ ఉమ్ములు..... పిల్లల ఉచ్చులు... దొడ్లు, "ఆహాలు" "ఓహోలు" "ఏం రంగులండీ" అని ఒకరు... "ఏం క్లారిటీ" అని మరొకరు.

ఎనౌన్సర్ రాగానే "ఆహా! ఆ చీర ఎంత బాగుందండీ అని ఒకరు పొగిడితే, "అది కోటాశారీ" "లేదు చందేరి శారీ" అని, ఒకరితో ఒకరు వాదించుకోవటాలు....

ఈ వాగ్వివాదంలో కొట్టుకు పోతున్న సినిమా డైలాగులు.... 'వినిపించటం లేదు.... గోల చెయ్యొద్దు' అని హెచ్చరించే నాయకులే ఎక్కువవటంతో నిశ్శబ్ద భంగం అవుతున్న సంఘటనలు.....

సినిమా అంతా అయిపోగానే వచ్చే వారం సినిమా ఏమిటోనన్న ఉత్కంఠ..... ఆసినిమా ఛండాల మయిందయితే దూరదర్శన్ కేంద్రం వారిని తిట్టిపోయటాలు.

ఇహ ఒకటేమిటి... మా పీకల మీదికి ఎన్నో .... ఎన్నెన్నో 'పోనీ ఈ ఒక్కరోజు అంటే ఏదో బాగోదని ఊరుకోగలం! కాని జీవితాంతం ఈ ఈతిబాధ ఎలా భరించాలో అర్థం కాక నా కెన్నడూ లేని తలనొప్పి క్రొత్తగా తయారైంది.

ఎవర్నీ పొమ్మన లేని మెతకతనం ఏర్పడి పోయింది నాలో.

ఒకవైపు టి. వి. కొన్న సందర్భంగా దూర తీరాల నుండి చుట్టాలు వచ్చి -"టి. వి. కొన్నారని తెలిసింది. అందుకే ఓవారం సర్దాగా-" అని ఓనెలకు సరిపడా బట్టలు సర్దుకొని, దిగబడిన (చుట్టాలని) పొమ్మన లేక, ఇంట్లోకి రమ్మనలేక నానా అవస్థలు పడుతున్నా వాటి ముఖబింబం మీద ప్రతిబింబించకుండా జాగ్రత్త పడ్డాం!!!

చుట్టాల టి. వి. సరదా మాకు నెల చివరి ఖర్చుతో తీరిపోయేది.

టి. వి. కొన్న మొదట్లో. టి. వి.కో గది ప్రత్యేకించి అలంకరించాలని ఎదురుగా సోఫాలో కూర్చుని తగినంత వెలుతురులో ప్రతీ కార్యక్రమాన్ని తిలకిస్తూ ఆనందించాలని ఉవ్విళ్ళూరాం.... కానీ ఏదీ? అన్నీ నీటి బుడగలే అయ్యాయి.

పోనీ మా ఇబ్బందిని అర్థం చేసుకున్న వారెవరయినా ఉన్నారా అంటే.... ఒక్కరు.... ఒక్కరు లేరే! నా కిష్టం లేక పోయినా ప్రక్కింటి జంగయ్య గారి అబ్బాయి క్షుద్రమూర్తి క్రికెట్ పిచ్చని మూడు రోజుల పాటు ఆ జులపాల జుత్తు వెధవ కోసం ఇరవై నాలుగ్గంటలూ టి. వి. ఆన్ చేసి ఉంచవలసిందే.

ఆ టైంలో వాడికి టీలు, కాఫీలు కూడా మా ఇంట్లోనే. పళ్ళు రాలగొట్టాలనిపించేది.

వ్యవసాయ దారుల కార్యక్రమం కోసం మా ఊరి రైతాంగం (వ్యవసాయాభివృద్ధి అధికార్లని కలిసే బాధ ఉండదని కాబోలు) వ్యవసాయం సాగులోని మెళకువలు గ్రహించాలని పొలం నుండి ఆ చెమటకంపుతోనే ఏడు గంటలకల్లా సిద్ధం!!

సోమవారం (రెండు వారాల కోసారి) 9-50కి వచ్చే చిత్రమాలలో ఒకే ఒక్క తెలుగు పాట (వస్తుందో, రాదో గ్యారంటీ లేదు) కోసం కుక్కల్లా కాచుకుని మాకు ఏకాంతం లేకుండా చేసేవారు కొందరైతే – శుక్రవారం రాత్రి మధ్యలో తలుపులు బాదటం, గాఢనిద్రలో ఉన్నమేం కొంపలంటుకు పోయినట్లుగా తలుపులు విరిచేస్తున్న శాల్తలను ఏమిటని ప్రశ్నిస్తే అదేమిటండీ మీకు తెలీదా, శుక్రవారం రాత్రి సినిమా ఇస్తున్నారటగా, అదైనా పెద్దలకే సుమండీ. ఈ రోజు రష్యన్ సిన్మా... పదండి.... వేయండి.... మీకంతగా నిద్రొస్తే టి. వి. ఆన్ చేసి నిద్రపోండి." అని, మా సహనానికి పరీక్షలు

పెట్టిన బడాబాబులు కొందరు

ఇలా ఒకటేమిటి – జాబులు – జవాబులు కి ఉత్తరాలు వ్రాసి తమ పేరు వస్తుందో రాదోనని ఎదురు చూసి చికాకుపెట్టే వాళ్ళు, ఉర్దూ కార్యక్రమం సోమవారం వస్తుందని (నయీ మంజిల్స్) తెలిసి నన్ను సతాయించే ఉర్దూ ముసలాడు బాల రామాయణం కోసం పిల్లలు హిందీ రామాయణం కోసం ముసలి – ముతక

బందుమిత్ర సపరివార సమేతంగా మా ఇంటి మీదికి దండయాత్ర ప్రకటిస్తూ వచ్చినప్పటికీ మేం చచ్చినట్టు మర్యాదగానే పడి ఉన్నాం

కానీ ఇంక సహించలేని స్థితి వచ్చింది

ఆనాడు స్వేచ్ఛ కోల్పోయి తెల్లదొరల ఉక్కు సంకెళ్ళలో బిగిసి పోబట్టే కదా ఎదురుతిరగాల్సి వచ్చింది

ఈనాడూ అంతే ఈ టి వి ని చూసే స్వేచ్ఛ సంపాదించాలనే విప్లవంతో బాగంగా ఆరోజు స్కూల్లో పెద్ద ప్లాన్ ఆలోచిస్తూ ఇంటికి చేరాను

మా ఆవిడ మొహం మొటమొట లాడిస్తూ ఎదురుగా వచ్చింది విషయం ఏమిటని నుదురు కదిలించాను

ఘోరం జరిగిపోయిందండీ! మన టి వి ని అని అర్ధాంతరంగా ఆగిపోయింది

ఆఁ కొంపదీసి బ్రద్దలు కొట్టేశారా! ఏమిటి? అని కంగారుగా లోపలికి పరుగెట్టాను

అది జరిగినా బాగుండెది పీడా పోయె కానీ అది కాదండీ! ప్రక్కింటి క్షుద్రమూర్తి ఆదేనండి జులపాల వెదవ నన్ను అడక్కుండా లొడక్కుండా టి వి ని ఆన్ చేసి కూర్చున్నాడు కనీసం ఇలా చేసనట్టు నాతో అననైనాలేదు వన్‌డే క్రికెట్ మేచ్ అయిపోతూంగిట అని చిరచిర లాడింది

అమ్మో ఇంక లాబం లేదు

ఆనాడు బ్రిటిష్ వాళ్ళు బారతీయుల అహం మీద ఇలాగే దెబ్బ కొట్టి ఉంటారు ఇక స్వేచ్ఛా పోరాటం తప్పదు


ఏం చేద్దాం? ఇరువురిలో ఒకటే ప్రశ్న

బారతీ! నాకో మంచి అయిడియా? మనం టి వి ని పరోపకారార్థం కొన్నట్టే అయ్యింది కాని ఒక్క నాడూ మనకు మనంగా ఫ్రీగా చూడ్డం జరగలేదు ఈ జనానికి మన టి వి మిదెంత ప్రేమో కాని చెత్తా – నెదారం అనకుండా ప్రతీ కార్యక్రమానికి తగలడుతున్నారు అందుకే రేపు శనివారం నుండి అందరికో గుడ్‌బై కొట్టేయాలి నిర్మోహమాటంగా ప్రవర్తించాలి అని నా ప్లాన్ చెవిలో ఊదేశాను

తనకూ నచ్చిందంటూ హుర్రే అనలేదు కాని బుర్ర మాత్రం అటూ ఇటూ పదిసార్లయినా ఆడించింది

ఆ సాయంత్రమే కోటిగాడిని పిలిచి మాట్లాడాం

పట్టపగలు చూస్తే జడుసుకుని ఆరువిరేచనాలు చేసుకుని, వారం పదిరోజుల దాకా లేవలేని జ్వరం



పెట్టుకునేటట్టుండే కోటిగాడిక బుర్ర మీసాలు, మొహం నిండా మూర్ఖత్వానికి నిదర్శనాలుగా ఎరిపిటి కాయలు – ఇదీ వాడి రాకాసి రూపం

మీకెందుకు దొరా! మల్లా ఈ ఇరుమైళ్ళ రాకుండా సేస్త అని త్రాగడానికి, తినడానికి కలసి ఇరవై దాకా వసూలు చేసాడు

శనివారం రానే వచ్చింది

ఆవారం ఐదుంపావుకే సినిమా

కోటిగాడు నాలుగూ నలభై అయిదుకే వీడిగుమ్మం అవతల తిష్ట వేశాడు మందుకూడా బిగించి నట్టున్నాడు నేను ముందే స్కూల్ నుంచి వచ్చినా నేనింకా రాలేనట్టు భ్రమించాలని పెరట్లోంచి మెల్లగా ఇల్లు చేరాను

ఎంచక్కా ఇంత కాలానికి మేం ఏకాంతంగా దూరదర్శనం చేసుకుంటున్నందుకు తాదాత్మ్యం పొందాం అయితే ఇలా మొదలైందో లేదో సినిమా, ఒక్కుమ్మడిగా బిలబిలమంటూ గోచీలు పెట్టుకున్న మందకు, మంద మా ముందుకి వచ్చి పీటలు వాల్చేశారు వారి వొంటి నుండి చెప్పలేని దుర్గంధం

నేను, బారతి ఆముదం త్రాగిన మొహాలు పెట్టేశాం

న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

బుదారామ్ షాపు అద్దెకు తీసుకున్నాడు సంవత్సరానికి ఐదు వేల రూపాయలకు అద్దెకు తీసుకున్నాడు కాని అద్దె సంవత్సరానికి 2500 రూపాయలని కోర్టులో వాదించాడు అద్దె చీటీ 1975 సంవత్సరం మార్చి 25 తేదీన వ్రాసుకున్నారు అద్దె చీటీ ప్రకారం సంవత్సరానికి అద్దె అయిదు వేల రూపాయలు కాని బుదారామ్ 6 మాసాలు

అద్దె చీటీ రిజిస్ట్రేషన్ చెయ్యాలి

ఉంటానన్నాడు గనుక 2500 తిరిగి ఇచ్చి వేశానన్నాడు ఇంటి యజమాని బుదారామ్ అద్దె బాకీ ఉండటం వలన షాపు ఖాళీ చెయ్యించవలెనని రెంట్ కంట్రోలర్ కోర్టులో దావా వేశాడు 1975 అక్టోబర్ నుండి 1976 మార్చి వరకు 2500 అద్దె బాకీ ఉన్నాడు 1976 ఏప్రిల్ నుండి 1977 మార్చి వరకు 5000 రూపాయలు బాకీ ఉన్నాడు 1976 జులైలో బుధారామ్ 2500 రూపాయలు చెల్లించాడు

బుధారామ్ అద్దె సంవత్సరానికి 2500 రూపాయలు అనడం సరి కాదని కోర్టు వారు తీర్పు చెప్పారు 1976 జూలైలో బుధారామ్ 2500 రూపాయలు చెల్లించినప్పటికీ 1976 మార్చి నెలకు ఇంకా 2500 బాకీ ఉన్నాడు అంతే కాకుండా మరుసటి సంవత్సరానికి కూడా బాకీ ఉన్నాడని కోర్టువారు తీర్పు చెప్తూ షాపు ఖాళీ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు బుధారామ్ సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసుకున్నాడు అద్దె చీటీ సంవత్సరానికి వ్రాసుకున్నాడు సంవత్సరం అద్దె 2500 రూపాయలుచెల్లించి వేశాడు గనుక బాకీ వున్న సంవత్సరం అద్దె 2500 రూపాయలు కాబట్టి డిక్రీ చెల్లదని బుదారామ్ వాదన రిజిస్ట్రేషన్ చట్టం (సెక్షన్ 17) మరియు ఆస్తి బదిలీ చట్టం (సెక్షన్ 107) ప్రకారం సంవత్సరానికి రాసుకున్న అద్దె చీటీ రిజిస్ట్రేషన్ కాలేదు గనుక చెల్లదని బుదారామ్ లాయర్ వాదించాడు అయితే సుప్రీమ్ కోర్టువారు అద్దె చీటీ ప్రకారం సంవత్సరానికి వ్రాసుకున్న లీజు పూర్తి అయిపోయినది గనుక బుధారామ్ నెల నెలా అద్దె చెల్లించాలని తీర్పు చెప్పారు హైకోర్టు తీర్పును ఆమోదించారు బుదారామ్ రెండు నెలల అద్దె బాకీ ఉన్నాడు గనుక కోర్టు వారు ఇచ్చిన డిక్రీ సక్రమంగా ఉన్నదని సుప్రీమ్ కోర్టువారు 1987లో తీర్పు చెప్తూ అప్పీలును కొట్టివేశారు □

బొమ్మల పెట్టె

అదేంటి ఇట్టా జరిగింది కొంపదీసి కోటిగాడు సారాకొట్టుగ్గాని చెక్కేశాడా? రక్షణ బాద్యత మరచి అని బయటకు గబగబ వెళ్లి చూద్దును గదా! ఒక్కొక్కరి దగ్గర రూపాయ చొప్పున వసూలు చేస్తూ లోపలికి వదులుతున్నాడు

నాకు అరికాలి మంట నెత్తికెక్కింది

వాడిని చెడామడా తిట్టాను

బాబూ! మీ ఈదోళ్లందరినీ తిరిగి పంపేసాను గట్టిగా కాపలా కాసినా బాబూ! కానండయ్యా! ఈల్లంతా మా పేటోళ్లు తప్పనేదయ్యా! నేనొద్దన్నా సరే రూపాయి సేతిలో బట్టినారయ్యా! అని వెదవ సంజాయిషీ ఒకటి తగలెట్టాడు నా మొహాన

ఈ పీడ ఎట్టా వదిలించుకోవాలో అర్ధం కాక పళ్లు నూరుకున్నాను వాడికెంత చెప్పినా మందు మహత్తు వలన మాటలు సరిగ్గా ఆడకుండా దిమ్మచెక్కలా వీదిలో బల్ల మీద నుంచి కదల్లేదు

చ చ వెదవ తంటా!

ఇకనేం మర్నాటి నుండీ మరల యదారాజా తదాప్రజా అయిపోయింది పరిస్థితి ప్రత్యక్షనరకం అనుభవించ సాగాను

ఈ మద్యకాలంలో తృప్తిగా నిద్రపోయి ఎన్నాళ్లయ్యిందో?

వెదవ ఎవడండీ! నిన్న మా ఇంటికి టి వి కోసం వస్తే రానీయకుండా అద్భుతాడా రాస్కెల్ అయినా మిమ్మల్నానాలి సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టు వాడి ప్రాధాపత్యం ఏంటి? మద్యన అని కోటిగాడిని నానా మాటలు ఆడుతుంటే శరాల్లా నాకే తగిలాయవి

మళ్లా జనవాహిని మామూలే

ఈ గడబిడ చూశాక నేను చాలా మందితో అననే అన్నాను ఏమండీ మీరు టి వి కొనకూడదూ! పోర్టబుల్ అయితే రెండువేలకే వస్తుంది కూడా అయినా ప్రతీవాడు ప్రస్తుతం టి. వి.ని కొనేస్తున్నారు" అని పరోక్షంగా మా ఇంటి మీద వాడి చాలించి ఇకనైనా టి వి లు కొనుక్కొని స్వతంత్రం ప్రసాదించమని ఒత్తిడి చేశాను.

అయినప్పటికీ గాడిదల్లా అర్ధంగా బుర్ర ఊపడం తప్ప కొంటామని అనడం లేదు.

పైగా - 'మాస్టారూ! ఈ ఊరికి ధర్మరాజు లాంటి మీరుండగా మాకేల టి వి లు అయినా మీ అంతస్తుకీ, హోదాకీ టి వి. కొన్నా అర్థం ఉందీకాని మాకేం తాహతుందని కొనడానికి.." అని నా ప్రయత్నం నోరు మూయించారు

మొదట్లో టి వి అంటే ఉండే అబిమానం, ఈ రంది వలన చికాకు, అసహ్యం, బయం, వికారం- ఇలా నానారకాల బావాలు మేళవించాయి నాలో

ఎంత వేగరం టి వి కార్యక్రమాలు ప్రారంభిస్తారాని వాళ్లు చూస్తే ఎంత త్వరగా అంతమవుతాయోనని నేను నిరీక్షించ సాగాను అయినా అర్ధరాత్రి దాకా ప్రోగ్రాంలిచ్చిన అదికారుల్నానాలి

కొంత కాలం గడిచింది

వేసవి సెలవలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం డివిజన్ ట్రాన్స్‌పర్ పేరుతో ఉపాధ్యాయులను తలో చోటికి విసిరేసింది. ఆ విసురుకి నేనో గిరిజన ప్రాంతంలో పడ్డాను

అయితే నా అదృష్టం కొద్దీ - అక్కడికి. టి. వి సంకేతాలు అందుతాయని తెలిసి ఉప్పొంగి పోయాను అక్కడయితే ఇక్కడుండే సమస్యలుండవు

టి వి ని స్వేచ్ఛగా - హాయిగా చూసుకోవచ్చు

రిలీజై బయలు దేరుతుంటే ఊరు ఊరంతా ఏకమై సంతాపం ప్రకటిస్తూ రాగాలు తీశారు తీరా వారి ఏడుపు మేం వెళ్లిపోతున్నందుకు కాదుట- టి వి వెళ్లిపోతున్నందుకుట! బాప్‌రే!

బదిలీ అయిన ప్రాంతానికి లారీలో వెళ్లాం

మా రాకని గమనించి చాలా మంది గిరిజనులు మమ్మల్ని చుట్టు ముట్టారు సామానులన్నీ దించాక డ్రైవర్ సీటుకి దగ్గర్లో భద్రంగా పెట్టిన టి వి ని మెల్లగా దించాం

అంతే "బొమ్మల పెట్టె బొమ్మల పెట్టె అని ఉప్పొంగే ఉత్సాహంతో చప్పట్లు - ఈలలు, కేకలు వేయటం మొదలెట్టారు

'రాజారావు మేస్ట్రు గోరు ట్రాన్స్‌పర్ అయి బొమ్మలపెట్టె ఒట్టుకు ఎల్లిపోతే ఎలాగరా బగమంతుడాని దిగులెట్టుకున్నాం. ఈ బాబు దేముడిలా ఈ బొమ్మల పెట్టె ఒట్టుకొచ్చి పున్నెం కట్టుకున్నారు" అని ఎవరో అనటం మా చెవిన పడింది

భారతీ - నేను కప్పను మింగిన పాముల్లా అలాగే ఉండిపోయాం.

మా కాళ్ల క్రింద భూమి అదురుతున్నట్టుగా అనిపించసాగింది □



సన్నీ. అందమైన శిరోజాలకు ప్రకృతి కానుకని అదిమీకు అందజేస్తుంది.

ఆర్నికా : హోమియోపతీలో ఒక ప్రధానమైన మూలిక. ఇది మీ శిరోజాలను శుభ్రపరచడమే కాక, టానిక్‌గా కూడా పనిచేస్తుంది. జుట్టు రాలిపోవడాన్ని, చుండ్రుని అదుపు చేస్తుంది — మృదువుగా, సహజంగా.

వీటన్నింటికీ మించినది ఏమిటంటే, సన్నీయొక్క కండిషనర్, వెంట్రుకలు చిక్కుబడటాన్ని తొలగిస్తుంది. మీ జుట్టుని సిల్కులాచేసి, మంచి అదుపులో ఉంచుతుంది. సన్నీకిగల ప్రత్యేకమైన ఫ్రెంచి సువాసననికూడా మీరు మెచ్చుకుంటారు!

ఉత్తమఫలితాలు ఉండేందుకు,

సన్నీ ఆర్నికా హెయిర్ ఆయిల్‌ని

బాగా తలకు అంటేలా రాయండి. 1-2 గంటలు ఆగండి.

ఆ తరువాత

సన్నీ ఆర్నికా షాంపూని

తడి జుట్టుకి పట్టించండి. నురగవచ్చేలా రుద్దుకోండి. నీళ్ళతో బాగా కడగండి.

ఉత్పత్తి చేసినవారు

బాక్సన్ హోమియో ఫార్మసీ ప్రయివేట్.లి.

121, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1

న్యూఢిల్లీ-110 020.

తెలుసుకోండి

సన్నీ

ఆర్నికా షాంపూ

తద్వారా మీ శిరోజాల

అందాన్ని తిరిగి మెచ్చుకోండి

అన్ని ప్రధాన షాపులలో దొరుకుతుంది





సన్నీ ఆర్నికా షాంపూ కండిషనర్‌తోబాటు

మృదువుగా, సహజంగా —
హోమియోపతి మూలికలకు
మాత్రమే సాధ్యమైన రీతిలో.

RK SWAMY/BHP/4927 R1-TEL



ఈకాలం పిల్లలు....

కె.నాగేశ్వరి

మళ్ళీ మొదలవుతున్న బాల్యవివాహాలు

ఇటీవల జరుగుతున్న పెళ్ళిళ్ళు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది ఇరవయి సంవత్సరాల క్రితం, పద్దెనిమిది, పదహారు సంవత్సరాల నడుమ పెళ్ళి చేసుకొంటే హాస్యంగా ఉండేది చదువు, ఉద్యోగం, ఆలోచనలలో, ఆర్ధికంగా నిలకడ రావాలి వచ్చే భార్యకు కనీసం పూలైనా తన స్వంత సంపాదనలో కొనాలి అనే ఆలోచన ఉండేది ఆడపిల్లకు కూడా, పని, ఇంటి అమరిక ఆరోగ్యం చూసుకోవడం, కొంతయినా పిల్లల పెంపకం గురించి తెలుసుకోవడం ఇవన్నీ తెలుసుకొనేవారు ఇప్పుడు స్కూలు చదువయాక చేసేవారు కూడా తయారయారు

నేటి యువత నిన్నటి యువతకు ప్రతి రూపాలు, ఆశాదీపాలు, అనే దృష్టితో వాత్సల్యపూరితంగా ఆలోచించాలి ప్రస్తుతం వీరికి లభ్యమయ్యే వనరులు తక్కువ కుటుంబనియంత్రణ గురించి తెలిసినా ఇద్దరినైనా కని పెంచాలి వీరికే సీట్లు దొరకక, ఉద్యోగాలు దొరకక ఒక చెంప బాధననుభవిస్తూ, ఈ జీవితాన్ని ఎందుకు ఆహ్వానిస్తున్నారు? అనుకొంటున్నారు కొందరు

కేవలం సినిమాలు పత్రికలు అన్నీ విప్పి చెప్పడం వలన ఉద్రేకంగా రెచ్చగొట్టబడుతున్నారా? లేక పూర్వంలా ఎక్కువ కాన్పులతో నీరసించకుండా, వేరింటి కాపురాల వలన ప్రైవసీ లభించిన పెద్దలే కారణమా? కొందరైతే పిల్లల గురించి ఆశలుఆకాశాన్ని తాకేంతగా పెట్టుకుంటున్నారు ఇంకొందరు, పిల్లల ఎలా కబుర్లాడుకున్నా, తిరిగినా పట్టించుకోరు మరీ కొందరైతే తాము పోగొట్టుకున్నదేదో పిల్లలు స్వేచ్ఛగా పొందుతున్నారని అంటారు నిగ్రహంగా క్రమశిక్షణతో పెరిగిన వారికి జీవితంలో ఏం కావాలో తెలియదనుకుంటే అవతలి వారిపై జాలి మాత్రమే మిగులుతుంది మరీ మూర్ఖులు ఎవరంటే తమ పిల్లలను ఇంకా పసితనం వీడని వారి క్రిందజాపిస్తూ, అవతలివారి పిల్లలను భూతద్దంలో చూసి హేళన చేసేవారు

వయసు మీరటంతో ఎన్ని అనర్ధాలున్నాయో, తొందరగా చేసే వివాహాల మీద కూడా అంతే ఉన్నాయి వయసు మీరిన కన్యలూ, ఉన్నత విద్యావంతులూ, ఉద్యోగినులు, పిల్లల పెంపకం, కాన్పులు ఇల్లు చూసుకోవడం, వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని చెప్తారు నిజమే! మరీ ఇరవయి ఎనిమిది దాటాక ఆడవారికీ, ముప్పయి దాటాక మగవారికీ వివాహం మంచిదికాదు

తొందరగా అంటే పద్దెనిమిది లోపు వివాహాలు జరిగితే కలిగే అనర్ధాలు కూడా చాలా ఉన్నాయి రజస్వల అవగానే సంసారంలో దింపడం వలన ఆ అమ్మాయి ఎలాగో శారీరక సుఖానికి అలవాటుపడుతుంది ప్రతీ దానికీ సర్దుకోలేదు పెద్దరికంగా మసలలేదు ఎందులోనూ సరి అయిన అవగాహన ఉండదు ఈ సమయంలో భర్త, అత్త మామ, మరిది, ఆడబడుచు మొదలగువారు సర్దుకు పోయే ఉండాలి అవతలి అబ్బాయి అదే భర్త కూడా ఇంకా ఇరవయి రెండు లోపుంటే అతనికి మాత్రం ఏం మానసిక పరిపక్వత ఉంటుంది కష్టపడి ఒక ఇంటర్వ్యూకీ, డిపార్టుమెంట్ టెస్టుని కానీ, పై చదువులు కానీ చదివేంత ఏకాగ్రత లోపిస్తుంది

అందుకే పెద్దవారు కూడా, పిల్లలకు ప్రైమరీ స్టేజి నుండి దొనేషన్లు కట్టగానే సరికాదు యూనిఫారమ్స్ కుట్టించి, స్కూలుకు వెహికల్ లేదా రిక్షా, వ్యానులలో పంపగానే బాధ్యతలు తీరిపోవు ముఖ్యంగా డబ్బు పోసి, చదువు, ఉద్యోగం, కొనుక్కోగాలేంది, స్లీపింగ్ పార్టనర్‌ని కొనుక్కొంటే తప్పేమిటి అనే పక్క దారి ఆలోచనలలో రానివ్వకూడదు అతి సదుపాయాలు కూడా కొన్ని చోట్ల ప్రమాదకరమే! (ఈ మాట చేదుగా కొందరికి తోచవచ్చు) ఒకప్పుడు పెద్ద కుటుంబాలలో పుట్టి, వెనకవారి కోసం ఎన్నో వదులుకొన్న వారికి ఎంత బాధ మిగిలిందో పై విధంగా పెంచిన వారి వల్ల కూడా అదే బాధను ఎదుర్కొంటున్నారు

ఆడపిల్లలు పెళ్ళి పేరుతో అమిరేచీరల నగలపై దృష్టి పెట్టుకోవడం, మగపిల్లలు పెళ్ళాం తెచ్చే కట్నం సొమ్ము అది ఎఫ్ డి ఆర్ వేస్తే వడ్డీ వస్తుంది లేదా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కి డిపాజిట్టు చేయవచ్చు అనుకొనే రోజులొచ్చాయి తీరా ఆచరణలోకొచ్చాక మిగిలేవి నిరాదరణలూ, హత్యలూ ఆత్మహత్యలూను

యువత నిగ్రహం యొక్క అవసరం గుర్తించాలి రెచ్చగొట్టే వాటికి దూరంగా ఉండే, ప్రతిదీ ఒక ఎడ్యుకేషన్ క్రింద భావించాలి పెద్దవారు కూడా పిల్లలు కొంచెం హద్దు మీరితే నాలుగు తన్ని పెళ్ళి చేసేద్దాం అని ముందే నిర్లక్ష్యం చెయ్యకూడదు తాము వయసులో కోరిక చెలరేగినప్పుడు ఎలా ప్రవర్తించామో విమర్శించుకోవాలి కొంచెం సోషల్‌గా ఉండే తమను అందరూ ఎలా ఏడిపించారు ఈ రోజు మన పిల్లలు అదే ఎదుర్కొంటూంటే మనం చదువుకుని ఓ మెట్టు పైకెళ్ళి ఆలోచించాలా స్థాయి దిగజార్చుకోవాలో అనే విచక్షణతో ఉండాలి ఎక్కడ లేకపోయినా వివాహమనే న్యాయస్థానంలో న్యాయదేవతకు కళ్ళుంటాయి అవి అన్యాయాన్ని చూడవు న్యాయాన్నే ఓ కంట కనిపెడుతూ ఉంటాయి ఓర్పు, నేర్పు, నిగ్రహం ఉన్న వారిపై ఆమె దృష్టి పడి అంతిమ విజయం వారికే లభిస్తుంది అందులోనూ గడిచిన తరం వారికి ఉద్యోగాలలో చదువులలో కొంచెం అవకాశాలున్నా, పెద్ద కుటుంబాల వలన ఎన్నో సరదాలు చంపుకొనేవారు ఈ తరంకి ఆ సమస్య కొంచెం తక్కువ పందొమ్మిది దాటాక, ప్రేమలో గానీ లేదా పెద్దలు కుదిర్చిన దానిలో గానీ ఓ విధమైన ఇష్టం, నమ్మకం, అదృష్టవాలనే వివేకం వీటితో వివాహానికి సిద్ధపడాలి చివరి వరకూ ఇష్టాన్ని నిలుపుకోడానికి కావలసిన ఎడ్యుకేషన్ సెక్స్ పరంగానైనా మంచిదే! ఆవేశానికీ, ఉద్రేకానికీ, తొందరపాటుకీ పెళ్ళి వేదిక కాదు ఇది పిల్లలు నేర్చుకోవలసింది □



నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500482 ఫోన్: 37389/224445

డిపాజిట్ల స్వీకరణ/పునరుద్ధరణ

స్కీము 1	కాల వ్యవధి	కనీస డిపాజిట్లు	వడ్డీ రేటు	వార్షికాదాయము *
నెలసరి ఆదాయ పథకం	1 సంవత్సరం	రూ. 10,000	14%	14.90
	2 సంవత్సరాలు	రూ. 8,000	14%	16.00%
	3 సంవత్సరాలు	రూ. 5,000	14%	17.25%

* అదనపు సొమ్ము రూ 1000 – గుణిజములలో ఉండాలి * డిపాజిట్ చేయబడిన తేదీ నుండి మార్చినెల వరకు గల కాలవ్యవధికి గాను ఎక్స్‌ట్రా డిపాజిట్ రశీదుతో పాటు మొదటి సంవత్సరపు వడ్డీ వారెంట్లు ఇవ్వబడతాయి * సంబంధిత ఆర్థిక సంవత్సరాలకు (ఏప్రిల్ – మార్చి) గాను పన్నెండు నెలసరి వడ్డీ వారెంట్లు ఆ ఆర్థిక సంవత్సర ప్రారంభమునందు ఇవ్వబడతాయి

స్కీము 11	కాల వ్యవధి	కనీస డిపాజిట్లు	వడ్డీ రేటు	వార్షికాదాయము *
త్రైమాసిక ఆదాయ పథకం	1 సంవత్సరం	రూ. 3,000	14%	14.75
	2 సంవత్సరాలు	రూ. 3,000	14	15.85
	3 సంవత్సరాలు	రూ. 3,000	14%	17.00%

* అదనపు సొమ్ము రూ 1000/- గుణిజములలో ఉండాలి * డిపాజిట్ చేయబడిన తేదీ నుండి మార్చినెల వరకు గల కాలవ్యవధికి గాను ఎక్స్‌ట్రా డిపాజిట్ రశీదుతో పాటు మొదటి సంవత్సరపు వడ్డీ వారెంట్లు ఇవ్వబడతాయి * పూర్తి ఆర్థిక సంవత్సరానికి (జూన్/సెప్టెంబర్/డిసెంబర్/మార్చి) గాను నాలుగు త్రైమాసిక వడ్డీ వారెంట్లు ముందుగా ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభములో ఇవ్వబడతాయి

స్కీము 111	కాల వ్యవధి	కనీస డిపాజిట్లు	మెచ్యూరిటీ సమయం నందు చెల్లింపబడు మొత్తం	వార్షిక ఆదాయము *
కుమ్యులేటివ్ డిపాజిట్ల పథకం	6 నెలలు	రూ. 25,000	రూ. 26,735	14
	1 సంవత్సరం	రూ. 2,000	రూ. 2,300	15
	2 సంవత్సరాలు	రూ. 2,000	రూ. 2,640	16
	3 సంవత్సరాలు	రూ. 2,000	రూ. 3,036	17.26

* అదనపు సొమ్ము రూ 1000/- గుణిజాలలో ఉండాలి వడ్డీ ప్రతి నెల కలుపబడుతుంది

రీ – ఇన్వెస్ట్‌మెంట్ మీద సంవత్సరానికి 14% వడ్డీ ఉద్దేశించ బడినది

అన్ని స్కీములకు వర్తించు అంశాలు * కంప్యూటరైజ్డ్ ఎంబిసిఆర్ వడ్డీ వారెంట్లు ఇండియాలో 7 000 పైగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అన్ని శాఖలలో ఒకే సారి చెల్లింపబడతాయి * ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా రూ 2 500/– దాటని వడ్డీ మీద పన్ను లేదు * డిపాజిటరు ఫారం 15 హెచ్/15 ఎ నందు డిక్లరేషన్‌ను దాఖలు చేసినట్లయితే ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా రూ 2 500/– దాటిన వడ్డీ మీద కూడా పన్ను ఉండదు * అన్ని స్కీముల విషయంలో కూడా మెచ్యూరిటీ సమయమునందు డిమాండ్ డ్రాఫ్ట్‌ల ద్వారా సకాలంలో ఖచ్చితమైన చెల్లింపులు జరుపబడతాయి

నాన్ – బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మరియు మిస్లేనియస్ నాన్ – బ్యాంకింగ్ కంపెనీల (ప్రకటనలు) సవరించబడిన 1977 నిబంధనల ప్రకారం వివరాలు

ఎ	కంపెనీ పేరు	నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్
బి	ఏర్పాటు చేసిన తేదీ	24-3-1982
సి	కంపెనీ ద్వారా నిర్వహించిన వ్యాపారం మరియు శాఖల యొక్క వివరాలతో పాటు దీని యొక్క సబ్సిడరీలు	హైర్ పర్చేజ్ ఫైనాన్సింగ్ ఎక్విప్‌మెంట్ లీజిచ్చుట పెట్టుబడులు మరియు పారిశ్రామిక ఆర్థిక సహాయం ఈ కంపెనీ ఎటువంటి సబ్సిడరీలు కలిగి లేదు ఈ కంపెనీ యొక్క శాఖలు/కార్యాలయాలు బొంబాయి మద్రాసు మధురై తిరుచ్చి వైజాగ్ విజయవాడ మరియు కొయంబత్తూరుల్లో ఉన్నవి
డి	కంపెనీ నిర్వహణ యొక్క సంక్షిప్త వివరాలు	అర్హత మరియు అనుభవం కలిగిన ప్రొఫెషనల్స్ యొక్క టీమ్ చేత సహాయ్య చేయబడిన డైరెక్టర్ల బోర్డుచే ఈ కంపెనీ నిర్వహించ బడుచున్నది

ఇ డైరెక్టర్ల పేర్లు చిరునామాలు మరియు వృత్తు లు :

పేరు	చిరునామ	వృత్తి
శ్రీ ఆర్ కె తల్వార్ చైర్మన్	తిరువినయ్ 2వ అంతస్తు, 13 పెరుమాళ్ కోవిల్ స్ట్రీట్ పాండిచ్చేరి – 605 001	బ్యాంకర్
శ్రీ మినూ ఆర్ ష్రాఫ్	జె కె బిల్డింగ్ ఎన్ మొరార్జీ మార్గ్ బల్లార్డ్ ఎస్టేట్ బొంబాయి – 400 038	ఫైనాన్షియల్ కన్సల్టెంట్
శ్రీ హెచ్ పి.రానిన	కామన్‌వెల్త్ ఫ్లాట్ నెం 24 6వ అంతస్తు 181 బ్యాక్ బే రిక్లమేషన్ బొంబాయి – 400 020	అడ్వకేట్ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా
శ్రీ ఎమ్‌ఎస్ ఎన్ కంపాని	51 పెర్సిపోలిస్ అపార్ట్‌మెంట్సు 100 కుఫే పరేడ్ కొలాబా బొంబాయి – 400 005	ఫైనాన్షియల్ కన్సల్టెంట్
శ్రీ కె.ఎస్.రాజు	నెం 6 నాగార్జున హిల్స్ హైదరాబాద్ – 500 482	ఇండస్ట్రియలిస్ట్

ఎఫ్. లాభాలు మరియు లాభాంశాలు (డివిడెండ్లు)

గడువు	పన్నుకుపూర్వం లాభం (రూ లక్షలలో)	పన్ను తర్వాత లాభం (రూ లక్షలలో)	ఈక్విటీ డివిడెండ్ సొమ్ము (రూ లక్షలలో)	రేటు
30-9-87	159 42	134 27	56 06	23 x
30-9-86	143.07	133 72	56 06	23 x
30-9-85	109 55	109 55	30 00	20 x

జి ఆడిట్ చేయబడిన గత రెండు బ్యాలెన్స్ షీట్ల ప్రకారం సంగ్రహపరచబడిన కంపెనీ ఆర్థిక స్థితి

అప్పులు	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
వాటా మూలధనం	241 80	241 07
రిజర్వులు మరియు మిగులు	269 88	191 67
సెక్యూర్డ్ లోన్లు	2322.71	1508 93
అన్ సెక్యూర్డ్ లోన్లు	956.27	815 12
సప్లయర్స్ నుండి క్రెడిట్ చేయబడిన డిఫర్డ్ పేమెంట్	40 84	
ప్రస్తుత అప్పులు మరియు ప్రొవిజన్లు	1820 97	1543 69
మొత్తం	5652.47	4300 48

అస్తు లు	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
స్థిరాస్తులు	824 65	598 94
పెట్టుబడులు	37 75	37 50
ప్రస్తుత అస్తు లు ఋణాలు మరియు బయానాలు (అడ్వాన్సులు)	4731 70	3593 84
మిస్లేనియస్ ఎక్స్‌పెండిచర్	58 37	70 20
మొత్తం	5652.47	4300 48

తాత్కాలిక (కంటింజెంట్ అప్పులు)	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
I) బ్యాంకు గ్యారంటీలు సంబంధించి కౌంటరు గ్యారంటీలు	48 25	1 49
II) డిస్కౌంట్ చేయబడిన బిల్లులు	219 40	450 43
III) నిర్వహించ వలసిన మిగిలిన కాంట్రాక్టుల అంచనా చేయబడిన సొమ్ము	లేదు	5 42

హెచ్ సవరించబడిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (రిజర్వు బ్యాంక్ సూచనలు) 1977 నిబంధనల క్రింద డిపాజిట్ల ద్వారా కంపెనీ పెంచగల మొత్తం రూ 4 533 లక్షలు 30-9-1987 నాటికి నిర్వహించబడిన మొత్తం డిపాజిట్లు రూ 862 44 లక్షలు

ఐ ఈ ప్రకటన తేదీ నాటికి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు మినహా కంపెనీ ఎటువంటి ఓవర్‌డ్యూ డిపాజిట్లను కలిగిలేదు

జె కంపెనీ ఇందుమూలంగా ప్రకటించుచున్నది (డిక్లరేషన్)

I) సూచనల ప్రకారం వర్తించునటువంటి అన్ని నిబంధనలను ఈ కంపెనీ పాటిస్తు ంది

II) సూచనల ప్రకారం నిబంధనలను పాటించినంత మాత్రాన డిపాజిట్లు తిరిగి చెల్లింపునకు రిజర్వు బ్యాంకు ఎటువంటి గ్యారంటీ ఇవ్వదు

III) ఈ కంపెనీలచేత అంగీకరించబడిన డిపాజిట్లు అన్ సెక్యూర్డ్ డిపాజిట్లు మరియు ఇతర అన్ సెక్యూర్డ్ లయబిలిటీస్‌తో సమానమవుతాయి

ఈ ప్రకటన కంపెనీ డైరెక్టర్ల బోర్డుయొక్క అధికారంతో మరియు వారి పేరున జారీ చేయబడుచున్నది 30 11 87 నాడు నిర్వహించబడిన సమావేశమునందు ఈ ప్రకటన ఆమోదించబడి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా బెంగుళూరులో ఫైలు చేయబడినది

బోర్డువారి ఆజ్ఞానుసారము
నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
ఎస్.ఎ కృష్ణన్
ప్రెసిడెంట్

స్థలము బొంబాయి
తేదీ 30-11 1987

శాఖలు డిపాజిట్లు హైదరాబాద్‌లో ని కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసులోను మరియు ఈ దిగువ శాఖలలోను స్వీకరించబడతాయి **బొంబాయి :** ఫ్లాట్ నెం 44 ఫ్రీ ప్రెస్ హౌస్ 215 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్ నారిమన్ పాయింట్. **ఫోన్ : 2041622**, 2042655 2871383/2871384 మద్రాసు : రేర్ వింగ్ 3వ అంతస్తు **ఇండియా గ్యారేజ్ బిల్డింగ్** 184 అన్నాసలై ఫోన్ 862511/862566 టెలెక్స్ 041 6535 **మదురై : 57** నాయకర్ న్యూ స్ట్రీట్ (మొదటి అంతస్తు) ఫోన్ 31741/35397 **కోయంబత్తూర్ : 366** డా రాజేంద్రప్రసాద్ రోడ్డు తాతాబాద్ తిరుచ్చి మొదటి అంతస్తు ఎ-2 కాలనీ, **మెయిన్ రోడ్డు (సౌత్)** తిల్లాయ్‌నగర్ ఫోన్ 37276 **విజయవాడ, ఫ్లాట్ నెం 6, రైల్వే ఆఫీసర్స్ కాలనీ,** వెంకటేశ్వరపురం, **ఫోన్ 65440** **విశాఖపట్నం : 48-8-1** **ద్వారకానగర్, ఫోన్ :** 61994

కొత్త పద్ధతుల్లో పెరుగుదల

సీరియల్

ఆడపిల్లలు-అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

సేవింగ్స్ ఎకౌంట్:-

ఆ రాత్రి చదువుకోకుండానే పడుకున్నది శ్రీవిద్య ఈ జనాభాలో సగం మంది స్త్రీలు, ఒక్క వయసొచ్చిన ఆడపిల్లలే కాదు, పెళ్ళయిన వాళ్ళలో మాత్రం వయస్సుకు తగిన వక్షోజాలు లేని వాళ్ళు లేరా, వాళ్ళంతా కూడా ఇట్లాగే ప్రవర్తిస్తున్నారా? మనస్సులో బాదపడుతున్నా, కుమిలిపోయినా, భర్తల చేత ఈసడింపు మాటలు పడుతున్నా తమ బాధ తాము పడుతున్నారే గాని, ఈ విధంగా విమల మాదిరి ఎవ్వరూ ప్రవర్తించడం లేదే ఇది మానసిక జాడ్యమా, ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ వల్ల తట్టుకోలేక పోతున్నదా? లేడీ డాక్టర్నో, సైకియాట్రిస్ట్‌నో కన్సల్ట్ చెయ్యాలిగాని ఇదేం పని త్వరలోనే ఈ పిచ్చితో హోమో సెక్స్‌వల్‌గా మారబోతున్నదా? ప్రకృతి సహజమైన కోరిక ప్రతి వయసొచ్చిన ఆడపిల్లకూ ఉంటుంది అందరూ ఈ విదంగానే బయటపడుతున్నారా? ఇది ప్రకృతి కాదు, వికృతి సహజమైన కోరిక తన బీదరికాన్ని తను చేస్తున్న సహాయాన్ని సాకుగా తీసుకుని తను ఈ ఇంగిత జ్ఞానంలేని పనిచేస్తున్నదా? నోరు మూసుకుని పడి వుంటాననే నిర్ణయానికి వచ్చేసిందా? నన్నీ విదంగా టీజ్ చేసి చివరికి సాడిస్ట్‌గా మారుతుందా?

అనేక రకాలుగా ఆలోచిస్తూ పడుకుంటే రాత్రి పన్నెండు దాటింది తల్లి బాత్‌రూంకి వెళ్ళొచ్చి మళ్ళీ నిద్రలోకి జారుకోబోతున్నది

"అమ్మా" ఆవిడ లేచి కూర్చున్నది ఏమిటన్నట్లుగా చూసింది ఆవలిస్తూ

"మనిషికి వ్యక్తిత్వం ఉంటుంది గౌరవం వుంటుంది సాంప్రదాయ సిద్ధమైన కోరికలూ ఉంటయ్యి తగిన ఆరోగ్యమూ ఉంటుంది యుక్తాయుక్త విచక్షణా జ్ఞానమూ ఉంటుంది కాని బీదరికంలో పుట్టటానికి కారణం?" తల్లిని ప్రశ్నించింది

"పూర్వ జన్మ పాపం, అయినా ఈ అడ్డదిడ్డ ప్రశ్నలు ఇంత అర్ధరాత్రి వేళ అడుగుతున్నావెందుకూ"

"అడ్డదిడ్డప్రశ్నలన్నావు కదా, వాటిని అర్ధరాత్రి వేళే అడగాలి నేను వయసొచ్చిన పిల్లని, నీకు గుండెల మీద కుంపటిని, గంతకు తగిన బొంతగా ఒక అయ్య చేతుల్లో నన్ను పడేసి, కన్న తల్లిగా నువ్వు చేతులు దులుపుకొంటే నీ కంట్లో వెయ్యి ట్యూబ్‌లైట్లు, మనస్సులో లక్ష కొవొత్తుల కాంతీ కనబడుతుంది ఆడపిల్లను కన్నవారికి ఇది తీరవలసిన కోరిక"

"అవునమ్మా, ఎవర్నయినా వరుణ్ణి చూచావా"

జరిగిన కథ–11· జగదీష్ పార్టీ విజయవంతంగా ప్రారంభమవుతుంది జగదాంబ, శ్రీవిద్య జగదీష్ సహాయం అవసరం లేదంటారు జగదీష్ సావిత్రికి సహాయం చేయడానికి వెళ్తాడు జగదీష్ పార్టీ తరఫున గ్రామీణ సేవా కార్యక్రమాలు ప్రారంబిస్తాడు జగదీష్‌ను అవమానించబోయిన అబిలాష్ శార్వాణి చేతిలో అవమానానికి గురవుతాడు విమల వింత ప్రవర్తనకు షాక్ తింటుంది శ్రీవిద్య జగదీష్‌ను గురించి హేళనగా మాట్లాడిన అభిలాష్‌కు ఆమె సరైన సమాధానం చెపుతుంది

"వరులకేం తక్కువమ్మా ఎర్ర చీమల్లా, నల్ల తేళ్ళల్లా బోలెడు మంది అమ్మా నీ వయస్సు యాభై దాటింది సహజమయిన కోరికలు తీరినయ్యి కొందరాడవాళ్ళకు ప్రాప్తించే సహజమైన వైధవ్యాన్ని అనుభవిస్తున్నావు నువ్వు వంటలు చేసుకున్నా, కలవారి ఇంట్లో చాకిరీ చేసినా, నా కోసం, నా పెళ్ళి కోసమేగా నువ్వు ఇంతగా తాపత్రయపడేది"

"అవును, ఎవర్నయినా ప్రేమించావా"

"అవునమ్మా, ప్రేమ కోరేది ఒక్క అనుభవాలూ, సుఖ సంతోషాలే కాదమ్మా ప్రేమ కొందరి విషయంలో త్యాగాన్ని కూడా కోరుతుంది" ఆవిడకు అర్ధంకాలేదు నిద్ర వస్తున్నది

"త్యాగం ఏమిటే నా బొంద, కాస్త అర్ధం అయ్యేలా అఘోరించు" అన్నదావిడ కోపంగా

"నేను నిన్ను ప్రేమిస్తున్నానమ్మా నీ కోసం త్యాగం కూడా చెయ్యాలనుకుంటున్నాను నేను ఆత్మహత్య · చేసుకోడానికి దయచేసి అనుగ్రహించమ్మా" మనస్సును నిర్లిప్తత కప్పేసింది జగదాంబ అదిరిపోయింది ఒక్కసారి లేచొచ్చి శ్రీవిద్య బుజాలు పట్టుకుని ఊపుతూ "నీకేమయినా పిచ్చి పట్టిందేంటే నువ్వు నెల తప్పలేదు నాకు తెలుసు కాని ప్రేమలో పడ్డావా, చెప్పవే చెప్పు ఈ మాటలు ఎందుకంటున్నావే ఆడపిల్ల ఆత్మహత్య చేసుకొనేంత పరిస్థితి వచ్చిందంటే, దానిక్కారణం మగవాడేనే ఎవరా మోసం చేసింది చెప్పితీరాలి లేకపోతే నేనిప్పుడే వెళ్ళి సముద్రంలో దూకుతాను" అని బిగ్గరగా ఏడవసాగిందావిడ

"అమ్మా, ఏడుపు చాలించు నీ కూతురు నీకు చెప్పకుండా ఎవర్నీ ప్రేమించదు నేను కన్యనేనమ్మా, నాలో కాలుష్యం లేదు కాని చూడమ్మా, నన్ను బీదరికం ప్రేమించింది అంతటి ప్రేమకు నేను తట్టుకోలేకపోతున్నాను మరొక మాట, మనం ఇక్కడి నుంచీ తక్షణం వెళ్ళిపోవాలి గొప్పవాళ్ళు బీదవాడికి అత్యధికంగా సహాయం చేస్తున్నారంటే, దాని వెనుక ఒక మినీకథ ఉంటుందని నాకు ఇటీవలే తెలిసిందమ్మా మరో రెండు రోజుల్లోనే మనం వెళ్ళిపోవాలి" అన్నది శ్రీవిద్య

"నీ ఉద్దేశం నాకర్ధం కావటంలేదు మనం ఎక్కడికయినా వెళ్ళిపోతే ఎట్లా బ్రతకాలో ఆలోచించు"

కన్నీరు కారుస్తూ చూసిందావిడ

"అందుకనే నేను ఆత్మహత్య చేసుకుంటానన్నది పూర్వ జన్మ పాపం అన్నావుగా, ఆ పురాకృత కర్మ నుంచే బగవంతుడు నన్ను ఆత్మహత్య చేసుకోమన్నాడేమో బీదరికం పూర్వజన్మపాపం అయినప్పుడు, డబ్బుకు నిత్యం బాదపడే బీదవారు చేసే అరణ్య కార్యం ఏముంటుంది నీ విషయంలో నేను చెయ్యదల్చుకున్న పుణ్యం నేను చావటమే" అన్నది

ఆవిడ హతాశురాలయింది ఏదో పెద్ద గొడవే జరిగి ఉంటుందనీ, అది చెప్పలేకనే కూతురు ఇట్లా మాట్లాడుతున్నదనీ నిర్ణయించుకున్నదావిడ ఆ అఘాతం నుంచి బయటపడలేక, ఇంతటి అఘాయిత్యానికి పూనుకున్నదని బయపడింది వంటింట్లోకి వెళ్ళి నీళ్ళతో కళ్ళు తుడుచుకుని మంచినీళ్ళు త్రాగింది దైవ ప్రార్ధన చేసుకున్నది కాస్త నిద్ర మత్తు వదిలింది మళ్ళీ గదిలోకి వచ్చింది బెంబేలు పడిపోయి, తనూ నిరాశగా, ఏమీ చెయ్యలేని నిర్భాగ్యురాలిగా

మాట్లాడితే ఇక శ్రీవిద్య ఆత్మహత్య చేసుకుంటుందేమోననే అనుమానం పూర్తిగా కలిగింది

"నువ్వు ఏ తప్పు చెయ్యవని నాకు తెలుసు ఒకవేళ చేసినా నాకు చెప్పుక్కర్లేదు. కాని ఆత్మహత్య అన్నావు నాకన్నా కష్టాలు నువ్వేమీ పడటంలేదు నీమాదిరి నిర్ణయానికే నేను రావాలనుకుంటే ఈపాటికి నేను పదిసార్లు ఆత్మహత్య చేసుకొనేదాన్ని చచ్చి ఎవర్ని సాధిస్తాం బ్రతికి సమస్యల్ని ఎదుర్కోవాలి సంతోషం అనేది రెండు కష్టాల మధ్య వచ్చే విరామం లాంటిది మనం రెండు రోజుల్లోనే వెళ్ళిపోవాలన్నావు సరే అట్లాగే ఎక్కడికో చెప్పు రేపే వస్తాను బిడ్డల కోసం తల్లి బ్రతకటం విధాయకం తల్లి కోసం బిడ్డలు బ్రతకటం అంతకన్నా బాధ్యత, ఆచరించవలసిన, అనుసరించవలసిన సత్యం అంతే కాదు నువ్వు నీ కోసమే బ్రతకాలి నేను జీవించి ఉన్నంతవరకూ నావకు చుక్కానిలా నిన్ను కాపాడుతాను తల్లి చాటున ఉన్న ఆడపిల్లకు తీరానికి చేరిన నావకు ఉన్నంత రక్షణ ఉంటుంది నువ్వేమయినా అఘాయిత్యం చేసుకున్న రోజున స్మశానానికి చేరేది ముందు నా శవం తరువాతనే నువ్వు" లోని ఉద్రేకాన్నితట్టుకోలేక ఆవిడ పడిపోయింది మరో అరగంటకు కాని ఆవిడకు తెలివి రాలేదు ఆనాటి నుంచే ఆవిడకు బి పీ రావడం మొదలు

ఆ మర్నాడు వంట చేసి వస్తూ లాయర్‌గారి భార్య అనసూయతో అన్నది జగదాంబ

"అమ్మగారూ నెలాఖరు మూడు రోజుల్లోనే ఉన్నది మేం వెళ్ళిపోతాం" అనసూయకు కారణం తెలీలేదు

"జీతం చాలలేదా ఇక్కడ అసౌకర్యంగా ఉన్నదా? వారం రోజుల్లో కొడుకూ కోడలూ వస్తారు వాడికి ఈ విశాఖపట్నం బదిలీ అయింది జీతం అయితే మరో వంద ఎక్కువ తీసుకోండి" అన్నదావిడ

"జీతం, ఇల్లు కాదమ్మా, శ్రీవిద్య చెప్పలేని మనోవ్యధ అనుభవిస్తున్నది ప్రేమ, కడుపు, భగ్నప్రేమ, కులాంతరపు వివాహం, ఇలాంటి జాడ్యాలు కావు కాని వెళ్ళక తప్పదు" అని గట్టి నిర్ణయంతోనే అన్నదావిడ

ఈ సంభాషణ వింటూనే ఉన్నది విమల

"అమ్మా వెళ్ళటానికి నిర్ణయించుకున్న వారిని వెళ్ళనివ్వు



రచయిత జవాబులు



ప్రఖ్యాత రచయిత శ్రీ హరికిషన్ తమ సీరియల్ నవల "ఆడపిల్లలు - అనుభవాలు"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు ఈ అవకాశాన్ని వినియోగించుకో దలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ– 520003 అనే చిరునామాకి పంపవచ్చును. వాటిలో రచయిత ఎంపిక చేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారం వారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపిక చేసిన ప్రశ్నని పంపిన వారికి ఆయన రాసిన నవలలలో ఒక దానిని బహుమతిగా అంద జేయటం జరుగుతుంది. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

–సం.

ఆడపిల్లలు- అనుభవాలు

బ్రతిమాలక్కర్లేదు పరమ దరిద్రురాలికి పట్టు చీరె కట్టుకోమని ఇస్తే పమిట చెంగు ఎటో చూపించమన్నదిట అట్లా ఉన్నది వీళ్ళ మనస్తత్వం జగదాంబగారూ శ్రీవిద్యకు ఈ దుర్బుద్ధి ఎందుకు కలిగిందో నాకు తెల్సు డబ్బు పారేస్తే ఎంతమంది వంట వాళ్ళయినా వస్తారు కాని వంటావిడ కూతురికి సకల సౌకర్యాలూ ఎవ్వరూ కల్పించరు అదే నేను చేసిన గొప్ప తప్పు వెళ్ళండి, వెళ్ళిపొండి గద్గద స్వరంతో విమల అంటుంటే అనసూయకు ఏమీ అర్థం కాలేదు తన కూతురే ఏదో అభిజాత్యం వల్ల తూలనాడి ఉంటుందని నిశ్చయించుకున్నదావిడ

ఆ రోజు ఆ మర్నాడు కూడా కాలేజీకి శలవు పెట్టి ఇంటి కోసం తిరిగింది శ్రీవిద్య ఏమీ తోచక గోళ్ళు కొరుక్కుంటూ నడిచి వస్తుంటే దార్లోనే వాసు భార్య రుక్మిణి కనిపించింది పిల్లవాడిని ఎత్తుకుని షాపింగ్‌కి వెళ్ళి వస్తున్నది

"మే ఐ హెల్ప్ యూ" నవ్వు ముఖంతో అన్నది శ్రీవిద్య

"ఓ నువ్వా ఎన్నాళ్ళక్కనిపించావ్ మీ అన్నయ్య ప్రజా సేవలో నువ్వు పాల్గొంటున్నావా" అడిగింది రుక్మిణి

"లేదు మీకు అభ్యంతరం లేకపోతే ఇంటి వరకూ వస్తాను ఆ సంచీ ఇట్లా ఇవ్వండి" సంచీ తీసుకున్నది

ఐదు నిముషాల్లో ఇంటికొచ్చేశారు వాసు రాజమండ్రి వెళ్ళాడు ప్యాకింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారు

ఒక్క విమల సంగతి మినహా అన్ని విషయాలూ చెప్పింది

"నీ పరిస్థితులన్నీ చెప్పావు విన్నాను విని మనస్సుకూ పట్టించుకొన్నాను గొప్పవాడి భార్య వెరైటీని అనుభవిస్తే సొసైటీ లేడీ అంటారు మరో గొప్పింటి ఇల్లాలు పిసినారితనంగా నూలు చీరె కట్టుకొంటే చాలా సింపుల్‌గా ఉన్నదని కితాబు ఇస్తారు అదే లేనమ్మ చేస్తే ఎక్కడో కక్కుర్తి పడిందనీ, దరిద్రురాలనీ, ఈసడించుకుంటారు కడుపు తిండానికే కాదు కఠోర సత్యాన్ని ఆదరించటాని క్కూడా డబ్బు కావాలి మా ఇంట్లోనే ఒక గది అద్దె లేకుండా ఇస్తాను చదువుకో, చదువుకుంటూనే డబ్బు సంపాదించి నీ తల్లిని పోషిస్తూ నువ్వు బ్రతుకు నీ మీద ఏ అపవాదు నేను విన్నా నువ్వూ, మీ అమ్మగారూ, నీ సామానూ వీధిలోనే ఉంటయ్యి ఏ విధంగా డబ్బు సంపాదిస్తావనేది నీ ఇష్టం నీ చొరవ, తెలివితేటలు, కాసు కోసం కన్యాత్వాన్ని చెడగొట్టుకొంటే చెప్పానుగా పేవ్‌మెంట్ మీద మీరుంటారని, ఈ పరీక్ష నీక్కాదు నాకు రేపు మంచి రోజే ఇక్కడికి వచ్చెయ్యండి ఇల్లు మారటానికి ఈ యాభై వాడుకో నెల రోజుల్లోగానే బాకీ తీర్చెయ్యి" అన్నది రుక్మిణి ఏభై రూపాయలూ ఇచ్చింది

ఇంటికి వచ్చి ఈ జరిగిన సంగతంతా తల్లికి చెప్పింది శ్రీవిద్య ఆవిడ ఎక్కువ మాట్లాడనేలేదు మర్నాడు వెళ్ళే ముందు విమలకూ, అనసూయకూ చెప్పేరు వాసు వాళ్ళ ఇంట్లో ఒక గదిలో ఉండబోతున్నామని మంచిది అన్నది అనసూయ

"శ్రీవిద్యా జాగ్రత్త అసాధారణ వాతావరణం నుంచీ సాధారణ వాతావరణంలోకి వెళ్ళుతున్నావ్ విష్ యూ మెనీ హ్యాపీ సఫరింగ్స్" అన్నది విమల శ్రీవిద్యకు అర్థమైంది పెద్దవాళ్ళకు అర్థంకాలేదు వాళ్ళు వెళ్ళాక బాత్‌రూంలోకి వెళ్ళి ఒక్కసారి బావురుమని ఏడిచి ముఖం కడుక్కుని వచ్చింది విమల

ఉన్న ఒక్క గదీ కూడా ఒక్కమాదిరి పెద్దదే కావడంతో, అలమార్లు కూడా మూడు ఉండటంతో ఉన్నంతలోనే చక్కగా సర్దింది శ్రీవిద్య చిత్తు కాగితాల షెడ్డూ, బేళ్ళు కట్టలు కట్టటం తూకం, లారీలకు ఎత్తటం, గోతాల్లో చిత్తు కాగితాలు పోగు చేసిన వాళ్ళు తెచ్చి అమ్మటం, ఈ రకమైన వ్యాపారంలో ఎప్పుడూ ఆ కాంపౌండ్ సందడిగానే ఉంటుంది ఓ వారం రోజులు ఆ వాతావరణం కొత్తనిపించినా, విసుగు వేసినా అంతకన్నా మార్గంలేక సరిపెట్టుకున్నది జగదాంబ

"పిన్నిగారూ, ఈ కొత్త వాతావరణానికి అలవాటుపడ్డారా" అన్నది జగదాంబతో రుక్మిణి

"సర్వేశ్వరుని ఇచ్ఛ, మీ దయ" అన్నది జగదాంబ

రుక్మిణి నవ్వి ఊరుకున్నది రుక్మిణి కొడుకు ఆనంద్‌కు రెండేళ్ళు వెళ్ళి మూడో ఏడు వచ్చింది వాడూ "అమ్మమ్మ, అమ్మమ్మ" అంటూ జగదాంబ దగ్గరకు రావడం మొదలుపెట్టాడు

రోజూ ఉదయం నుంచీ మధ్యాహ్నం పన్నెండున్నర వరకూ పాకింగ్ వర్క్ దొరుకుతున్నప్పుడు వాసు ఉండేవాడు అతను లేనప్పుడు రుక్మిణి పనివాళ్ళకు చెప్పి చేయిస్తూ ఉండేది ఎకౌంట్స్ కూడా రుక్మిణి రాస్తుండేది పనివాళ్ళకు జీతాలూ వాళ్ళు చెప్పే మాటలూ, వారికి ఎట్లా ఏ విధంగా నచ్చ చెప్పాలో అట్లా మాట్లాట్టం ఇదంతా చూస్తుంటే జగదాంబకూ, శ్రీవిద్యకూ కూడా ఆశ్చర్యం వేసింది ఒక రోజు సాయంత్రం పనివాళ్ళు వెళ్ళాక ఈ సంగతే అడిగింది శ్రీవిద్య

"మీ దాంపత్యాన్ని చూస్తుంటే చాలా ముచ్చటగా ఉన్నది రుక్మిణిగారూ ప్రతి విషయంలోనూ మీరు మీ వారికి సహాయం చేస్తూనే ఉంటారు"

"ఈ మాటలు అనవలసింది మీ అమ్మగారు దాంపత్యం, ముచ్చటా అనేది కాస్త పెద్దరికపు భావం మర్యాద, నువ్వు అంటున్నావు కాబట్టి నీకూ దాంపత్య జీవితంలో ఇంటరెస్టు ఉన్నదనుకోవాలి వయస్సుకు తగిన బావం, సరే ఆర్థిక పరిస్థితి కాస్త చెప్పావు మీ బ్యాంక్ బాలెన్స్ ఎంత?" అన్నది రుక్మిణి

సోడా తాగాల్సినంతగా ఫీలయింది శ్రీవిద్య

చక్కగా అలంకరించుకున్నది రుక్మిణి తెల్లని కాష్మీర్ సిల్కు చీరె, లేత గులాబీ రంగు సిల్కు లంగా, లంగా మీద చక్కని చమ్కీ నక్షత్రాలు చక్కగా కనిపిస్తున్నాయి స్లీక్‌లెస్ సిల్క్ జాకెట్ క్వీన్ బ్రా కాస్మెటిక్స్ పరిమళం

మత సామరస్యానికి ప్రతీక కిశ్త్వాడ్



కిశ్త్వాడ్ గోరీలపై 'ఓం' అని రాసి ఉండటాన్ని చిత్రంలో చూడవచ్చు

జమ్మూకు 235 కి మీ దూరంలో 'కిశ్త్వాడ్' అనే పట్నణం ఉంది ఈ ప్రాంతం వెనుకబడిన జాబితాలో ఉంది దీనిని ౹బివృద్ధి పరచాలని, జిల్లా స్థాయి కల్పించాలని అక్కడ ప్రజలు ఈ మద్య చాలా అందోళన చేసారు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు అయినా ఆ పట్టణం పరిస్థితి 'ఎక్కడ వేశావు గొంగళి ' అన్నట్టే ఉంది

చరిత్ర ప్రసిద్ధి కెక్కిన ఈ నగరంలో విశేషమేమంటే ఇక్కడ గోరీలపై 'ఓం' అని రాసి వుంటుంది శ్మశాన వాటికలో శిలపలకాల మీద 'ఓం' రాసి ఉండటం చూసి ఇక్కడ ముస్లింలు హిందూ దర్మం పట్ల అసక్తి కలవారని అనుకోవచ్చు కానీ నిజానికి అవి హిందువుల గోరీలే!

ఇక్కడ హిందువులు ముస్లింలు ఒకే కుటుంబ సభ్యులులా వుంటూ వచ్చారు ఎటు తిరిగీ ఈ మద్యే ఇక్కడా సాంప్రదాయిక కొట్లాటలు ప్రారంభమయ్యాయి ప్రాచీన కాలంలో రాజపుత్ర రాజులు పరిపాలించే వారని చరిత్రకారులు చెబుతున్నారు 1681లో కీరత్‌సింహ్ అనే రాజు ఈ ప్రాంతాన్ని పరిపాలించేవాడు ఆయన మహమ్మదీయ మతం స్వీకరించాడు, ఆ తర్వాత వచ్చిన రాజులంతా సగం హిందూ పేరు, సగం ముస్లిం పేరు పెట్టుకున్నారు ఇనాయత్ అల్లాసింహ్, మొహమ్మద్ తేగ్‌సింహ్ లాంటి వారు హిందువులను ముస్లింలను సమభావంతో చూశారు హిందువులు ముస్లింలు పరస్పరం వివాహ సంబందాలు కలిగివున్నారు కానీ ఔరంగజేబు ఇది సహించ లేక హైందవుడు మహమ్మదీయ యువతిని వివాహమాడరాదని ఓ ఫర్మానా జారీ చేశాడు

ఈనగరంలో 'చౌగాన్' అనే ప్రాంతంలో హిందువుల గోరీలున్నాయి అక్కడ ప్రతి గోరీ మీద 'ఓం అనే ముద్ర ఉంది చనిపోయిన వారిని గురించి పరిచయం మాత్రం పారశీబాషలో రాయబడి ఉంది అంత మాత్రాన ఇక్కడ హిందువులను పాతి పెట్టేవారని భ్రమ పడనవసరం లేదు దహన సంస్కారమే చేసేవారు అయితే చితా బస్మంలో అర్ధబాగాన్ని శ్మశానంలో గొయ్యి తవ్వి ఉంచేవారు దానిపై గోరీ కట్టేవారు ముస్లింలు మరణించినప్పుడు ఏ మాదిరిగా రాళ్ళు పాతుతారో అలానే రాళ్ళు పాతేవారు ఆ రాళ్లపై 'ఓం' అని రాసేవారు

—అపరాజిత

లవండర్ సువాసనలను వెదజల్లుతున్నది తల్లో మల్లెపూలు, ముక్కుపుడక చెవుల దిద్దులూ రవ్వలవి కావటంతో దగ ధగమంటున్నయ్యి దివ్యసుందరిలా కూర్చుని అనంద్‌ని చిన్న కుర్చీలో కూర్చోబెట్టి వాడి చేత గోరుముద్దలు తినిపిస్తున్నది

"మా బ్యాంక్ బాలెన్స్ నూట ఎనభై రూపాయలు" క్లుప్తంగా సమాధానం చెప్పింది శ్రీవిద్య

"ఇల్లు గడిచే మార్గం"

"మా అమ్మ వంటలు చేస్తుంది నేను చిన్న పిల్లలకి ట్యూషన్లు చెపుతాను ఏదయినా పార్ట్ టైం జాబ్ ఉన్నా చేస్తాను బ్రతుకు మీద ఆశ, బ్రతకాలనే కోరికా ఉన్నది మిమ్మల్ని చూస్తుంటే ఆశ కొత్త మొగ్గలు తొడిగింది" అన్నది శ్రీవిద్య

"ఆశ ఎప్పుడూ కొత్త మొగ్గల్ని తొడుగుతూనే ఉంటుంది కోరికలు పెంచుకోటానికి డబ్బక్కర్లేదు అవి తీరడానికే డబ్బు కావాలి" అన్నది రుక్మిణి

మరో అయిదారు రోజుల్లోనే శ్రీవిద్య ఉదయం పూట, సాయంత్రం పూట, అయిదారుగురు పిల్లలకు ఒక ఇంట్లో ట్యూషన్ ఏర్పాటు చేసుకున్నది అదొక పెద్ద సత్రంలాంటి ఇల్లు పది బాగాలున్న బారుగా ఉన్న మెంగుళూరు పెంకుటిల్లు ఈ అయిదారుగురికీ కలిపి రెండు వందల రూపాయలు జీతం ఇస్తామన్నారు

జగదాంబ భగవత్ ధ్యానం చేసుకోవటం తప్ప వంటకు ఎక్కడా ఇల్లు దొరకనే లేదు, కొడుకును గురించి దిగులు కూడా ఆవిడని కొంత కృంగదీసింది

ఒక రోజున ఒక పాతిక రూపాయలు కావాల్సి పాస్ పుస్తకం తీసుకొని బ్యాంకుకు వచ్చింది శ్రీవిద్య పాతిక రూపాయలకూ విత్ డ్రాయల్ పారం రాసి, డబ్బు తీసుకున్నది ఎంట్రీలు వేసి పాస్ బుక్ ఇచ్చారు కౌంటర్లో పాస్ బుక్ తెరిచి చూసేసరికి శ్రీవిద్య గుండె ఝల్లుమన్నది నిన్నటి రోజున పాతిక వేల రూపాయలు జమపడ్డయ్యి మేనేజర్ దగ్గరకెళ్ళి పాస్ పుస్తకం చూపించి అంత డబ్బు తను జమకట్టనే లేదనీ, పాస్ పుస్తకం ప్రెజెంట్ చెయ్యనే లేదనీ, రాంగ్ ఎంట్రీయేమో చూడమనీ చెప్పింది ఓచర్ తీసి చూసేరు జమకట్టింది శ్రీవిద్య కాదు వెనకపక్కన డినామినేషన్స్ మొత్తం అన్నీ ఇరవై అయిదువేలకూ వందరూపాయల నోట్లు క్రితం రోజు సాయంత్రం సుమారు నాలుగంటలప్పుడు జమచేసినట్లుగా తేలింది ఎస్ బి ఎకౌంట్ క్రెడిట్‌పారం మీద ఎ ఎ బి బి సి సి డి డి హేమంత్ అని సంతకం ఉన్నది "ఓహో, అతనా మా పొలం కొనుక్కున్న రైతు బహుశా మా అమ్మకు చెప్పిఆ డబ్బు నా ఎకౌంట్‌లో జమకట్టి ఉంటాడు మా అమ్మ చెప్పటం మర్చిపోయింది థ్యాంక్స్ శ్రమ ఇచ్చాను" అన్నది శ్రీవిద్య అందరూ కాస్త ఊపిరి పీల్చుకున్నారు

(ఇంకా వుంది)



మధురమైన పాటలు పాడుతూ 'మధురాలు' చేస్తున్న నృత్యం

గిరిజనులు కాని గిరిజనులు 'మధురాలు'

వారి జీవనసరళి, ఆచార వ్యవహారాలు, వేషభాషలు అన్నీ గిరిజనులను పోలివుంటాయి. అయినా వారిని గిరిజనులుగా గుర్తించనంటోంది ప్రభుత్వం. ఆ 'గిరిజనులు కాని గిరిజనులు' కొండల్లో కోనల్లో చిన్నపాటి వ్యవసాయాన్ని చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. వాళ్ళు 'మధురాలు'

ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలోని అడవుల్లో, కొండల్లో ఈ మధురాలు ఎక్కువగా నివసిస్తున్నారు. అన్ని విధాలుగా 'లంబాడీ'లను పోలివున్నప్పటికీ వారికీ, వీరికీ నడుమ చాలా సామ్యం అగుపడుతుంది. సంచార జాతీయులైన ఈ మధురాలు ఉత్తరప్రదేశ్‌లోని మధుర నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చినట్లుగా కొందరు పేర్కొంటున్నప్పటికీ తాము ఈ ప్రాంతపు గిరిజనులమేనని చెప్పుకుంటారు వాళ్ళంతా.

ఆదిలాబాద్ . జిల్లాలోని ఉట్నూరు, బోత్ అడవుల్లో ఎక్కువగా కనిపించే 'మధురాల' జీవన విధానం, వేష భాషలు- భూషలు విచిత్రమనిపిస్తాయి. అందంలో గానీ, వస్త్రధారణలో గానీ మధుర జాతి స్త్రీలు ఏ ఇతర జాతి స్త్రీలకు తీసిపోరు, వారి అసమానమైన శిరోజాలంకరణ పద్ధతే ఆ విషయాన్ని ధృవ పరుస్తుంది.

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు కాలంలో వీరు సైనికులకు ఆహారాన్ని సరఫరా చేసేవారని ప్రసిద్ధ సామాజిక శాస్త్రవేత్త, గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ హెమెండార్ఫ్ చెబుతారు. ఇవాళ వీళ్ళంతా పసువుల కాపర్లుగా, వ్యవసాయదారులుగా బ్రతుకుల్ని వెళ్ళదీస్తున్నారు.

గాజు ముక్కలతో, జిగీనా రేకులతో తయారు చేసిన ఆభరణాలంటే మధురజాతి మహిళలు మక్కువ చూపుతారు. కాలి బొటనవ్రేలికి వారో ఇత్తడి ఆభరణాన్ని తప్పనిసరిగా ధరిస్తారు. దాన్ని 'గట్టి' అంటారు. అలాటివే పెద్ద పెద్ద గట్టీలను కాళ్ళకు కడియాలుగా తొడిగి పండగ దినాల్లో వాళ్ళు ఆడతారు, పాడతారు.

వీరి శిరోజాలంకరణ విచిత్రంగా వుంటుంది. సాధారణంగా అన్ని గిరిజన తెగల మహిళలు సిగ చుడితే వీరు మాత్రం పొడుగాటి కొమ్ములా వెంట్రుకల్ని బిగించి కడతారు. ఆ కారణంగా వృద్ధాప్యంలోకి అడుగెట్టేసరికి వీరికి బట్ట తల రావటం కూడా కద్దు. వెంట్రుకలు చెదిరిపోకుండా వుండటానికే తాము ఈ విధంగా సిగను చుడుతుంటామని వారు చెబుతుంటారు. మరో విశేష మేమంటే- వాళ్ళు నెలకు వొకసారి మాత్రమే జడవేసుకుంటారట! చెరువులకువెళ్ళి మహిళలే నీళ్ళుతెస్తారు. నీళ్ళ బిందెలు చంకలో పెట్టుకొని వచ్చేటప్పుడు వొక ప్రత్యేకమైన 'చోలీ' (రవిక) ధరిస్తారట.

హిందూ సమాజంలోని బ్రాహ్మణ వర్గంతో మధురాలను పోల్చవచ్చనీ, వీరు లంబాడీలకు మల్లే కనిపించినప్పటికీ, వారికీ వీరికి నడుమ ఎలాటి సంబంధముండదనీ, లంబాడీలతో, కలిసి భోజనంచేయటంగానీ, వివాహసంబంధాలు కానీ ఉండవని శ్రీ హెమెండార్ఫ్ వివరించారు, నిరుడు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ.

"అయితే ఇటీవలి కాలంలో వీరిద్దరి నడుమ

వివాహ సంబంధాలు నెలకొంటున్నాయి వీరిని ఏ కోణంలోంచి పరిశీలించినా గిరిజన తెగకు చెందినవారేనని చెప్పాల్సివస్తుంది. అయితే ప్రభుత్వం మాత్రం వీరిని వెనుకబడిన తరగతుల జాబితాలోనే వుంచటం శోచనీయం" అని కూడా చెప్పారు శ్రీ హెమెండార్ఫ్

గోకులాష్టమి అంటే వీరికెంతో ఇష్టమైన పండుగ 'లింగినా బేల్' అనే ఆటని తమ తమ గూడేల్లో ఆడుకుంటారు ఆ సమయంలో మగవారు తప్పెటల్నీ ఢోలక్‌లనూ, నగారాలని వాయిస్తుంటే మహిళలు లయబద్ధంగా చప్పట్లు చరుస్తూ అడుగులో అడుగువేస్తూ, గుండ్రంగా తిరుగుతూ కృష్ణ సంకీర్తనం అట్టహాసంగా చేస్తారు నృత్యంలో పాల్గొనటానికి మగవారికి 'హక్కు' వుండదట పదేళ్లలోపు వయసు గల బాలుడికి కృష్ణుడి వేషం వేసి తామంతా గోపికలుగా అభినయిస్తామని మధురాలు చెప్పారు

దసరా ఉగాది, సంక్రాంతి, దీపావళి హోలీ పండుగల్ని కూడ వీరు జరుపుకుంటారు అయితే ఖచ్ ఢమారన్ (కన్యల పండుగ)ను వీరు ప్రత్యేకంగా జరుపుకుంటారు ఇది తెలంగాణాలోని 'బ్రతుకమ్మ పండుగకు చాలా దగ్గరగా వున్నట్లు కన్పించినా మరో ప్రత్యేకతను సంతరించుకొని వుంటుంది

రజస్వల అయిన బాలికను నిలువెల్లా పుష్పాలతో అలంకరించి, తమ తమ వాడలకు ఆ బాలికను ఒక పూలపల్లకిలో కూర్చోబెట్టి తీసికెళ్తారు ఆ తర్వాత చెరువుకి తీసికెళ్లి స్నానం చేయించి వారం రోజులపాటు ఆ బాలికను వనదేవతగా భావించి ఏ లోటూ రాకుండా చూసుకుంటారు అలా చేస్తే ఆ అమ్మాయి భవిష్యత్తే కాకుండా గూడెంలోని అమ్మాయిలందరి భవిష్యత్తు కూడ ఉజ్వలంగా వుంటుందని వారి నమ్మిక

గోండ్లు ఇతర గిరిజనుల తెగల వారికమల్లే వీరు కూడ చిన్ని చిన్ని చక్రాలతో కూడిన ఎడ్ల బండ్లను ఉపయోగిస్తూ వ్యవసాయం చేసుకుంటారు నెలకోమారు సమీపాన వున్న గ్రామానికో పట్టణానికో వెళ్లి సరుకులు కొని తెచ్చుకుంటారు

అమాయకులైనా మధురాలు స్నేహానికి ప్రాణమిస్తారు

—వ్యాసం విద్యారణ్య

ఫొటోలు దనంజయ


శిరోజాలంకరణలో ప్రత్యేకత

దొంగ

శ్రీనామసేవ హరికృష్ణ

రాజారెడ్డికి కావాల్సిన రీతిలో పటిష్టమయిన యిల్లు తయారవుతోంది. ఎండకు గొడుగు పట్టి నిల్చుని కాంట్రాక్టరు పనులు చేయిస్తున్నాడు.

అపుడపుడూ స్వయంగా రాజారెడ్డి వచ్చి చూసి వెళుతున్నాడు. దొంగల భయం లేకండా చోర దుర్భేద్యంగా వుండాలని బాగా ఖర్చు పెట్టి కట్టిస్తున్నాడు.

శ్రేయోభిలాషి, ఆత్మీయుడూ అయిన రంగారెడ్డికి కాంట్రాక్టు యిచ్చాడు. మరొకరిని అంత సులువుగా నమ్మేవాడు కాదుమరి.

ఇన్ని రోజులూ 'కానీ' ఖర్చు చేయకుండా పోగేసిన ఆస్తి! యిప్పుడు దాన్ని దక్కించుకోవాలనే ఖర్చు పెడుతున్నాడు! అందమయిన ప్లాను అని ప్లాను ప్రకారం మూడడుగుల పిట్టగోడ మంచి డిజైనుతో చేయించాడు కాంట్రాక్టరు.

అది వద్దని అయిదు అడుగుల కాంపౌండు కట్టించాడు రాజారెడ్డి. మరుసటిరోజు కాంపౌండు సాయంతో మిద్దె పైకి ఎవరన్నా ఎగరగలరేమోనని పించింది. వెంటనే మిద్దె పైన గది ముందర ప్రత్యేకంగా 'గ్రిల్' వేయించాడు.

ఒకవేళ దొంగ వెధవ ఎవడైనా యిలా లోపలికి వస్తాడేమో... అలా ఎక్కి దూకి వెళతాడేమోనని ఎన్నో విధాల వూహిస్తూ- 'అలా సాధ్యం' అనిపించిప్పుడు- అక్కడ బందోబస్తుగా చేయమని పురమాయించాడు.

'ప్లాను మారిపోతోంది- రూపు చెడిపోతుంది' అన్నాడు కాంట్రాక్టరు.

'రూపం కాదు బందోబస్తు గావాలి!'' నిక్కచ్చిగా చెప్పాడు రాజారెడ్డి.

రాజా రెడ్డి పెద్ద ఆస్తిపరుడు. అదెలా సంపాదించాడో ఎవరికీ అంతు చిక్కని విషయం.

సారా కాంట్రాక్టరని కొందరు, స్మగ్లింగ్ చేస్తున్నాడని మరికొందరూ, ఎవరో పెద్ద సూట్‌కేస్ నిండా బంగారం తీసుకెళ్తూ ఓ లాడ్జిలో వదిలేసి పోలీసు భయంతో పారిపోగా, అక్కడ క్లీనర్‌గా పనిచేస్తున్న రాజారెడ్డికి దొరికిందని- దాన్ని మాయచేసి సొంతం చేసుకున్నాడని మరో కథా వినిపిస్తుంటారు.

మొత్తానికి దమ్మిడీ కానీ ఖర్చు చేయడు అనవసరంగా- చివరకు కొడుకుని ఎక్కువగా ప్రేమిస్తే- అదీ యిదీ కావాలంటాడేమో- డబ్బు ఖర్చయిపోతుందని కొడుకుని గాలికి వదిలేసాడు. అలా పెరిగి సంవత్సరం క్రిందట యిల్లు వదలి పారిపోయాడు- ఆ కొడుకు.

రాజారెడ్డి కాస్తంటే కాస్త బాధపడ్డాడు. చాల ఎక్కువగా భయపడ్డాడు. తన పేరు చెప్పి అప్పులు చేస్తాడేమోనని! రాజారెడ్డి భార్య మాత్రం అణుకువ కలది- రాజారెడ్డికి తెలియకుండా కొడుకుకు అవీ ఇవీ యిస్తుండేది - డబ్బు కావాలన్నప్పుడు మారాం చేయగానే యిచ్చేది. యిప్పుడు వాడూ లేడు- ఆ రోజు నుండి చిక్కి సగమైంది. ఆమె కంటి తుడుపుకు రెండు మూడుసార్లు పేపరులో, టి. వి. లో ప్రకటనలిచ్చాడు- అంతే. వాడింత వరకూ రానేలేదు.

కిటికీలకు 'గ్రిల్' వేస్తుండగా రాజారెడ్డి వచ్చి చూసాడు. కాస్సేపు కాంట్రాక్టరుతో అదీ యిదీ మాటాడి వెళ్ళిపోయాడు.

అంతలోనే తిరిగొచ్చాడు- ఏదో అనుమానం వేసి.

చిన్న కుర్రాళ్ళు ఇద్దరు, లోపల ఒకడూ బయట ఒకడూ నిల్చుని 'గ్రిల్'కు పెయింట్ చేస్తున్నారు. 'గ్రిల్' కన్నం గుండా చేయి చాచి లోపలున్న వాడి నుండి బ్రషూ, పెయింటూ తీసుకున్నాడు కిటికీ బయటి కుర్రాడు.

అది రాజారెడ్డి కళ్ళబడింది. అనుమానం దృఢమైంది.

'గ్రిల్ మార్చండి' అన్నాడు కాంట్రాక్టరుతో.

-'ఎందుకంటే ఇందులో కన్నాలు చేతులు పట్టేంతవిగా వున్నాయి. ఎవడైనా చేయి దూర్చి ఏదయినా పట్టుకెళ్ళవచ్చు. ఆడవాళ్ళ మెడలో గొలుసులు లాక్కెళ్ళవచ్చు గదా!

నేనే కిటికీ దగ్గరుంటే నా పర్సు కూడా కొట్టేయవచ్చు!' అన్నాడు మెల్లిగా.

''ఒరి నీ దొంగబుద్ధి మండ!''అనుకుని 'అయినా అదెలా సాధ్యం' అన్నాడు కాంట్రాక్టరు.

'ప్చ్. ఆదలా వుండానికి వీల్లేదు- మార్చేయాల్సిందే'నన్నాడు.

కన్నాలు చిన్నవై పోయాయి- ఖర్చులు పెరిగి పోయాయి.

పని మరింత పెరిగిపోతూనే వుంది. 'డబల్ వర్క్' చేయిస్తున్నావ్ అన్నాడు కాంట్రాక్టరు.

'అయితేమరి యిల్లు బలిష్టంగా వుండొద్దూ?

నలుగురూ నాలుగు పట్టుకెళ్ళేలా వుంటడానికా కట్టుకుంటాము?'' అన్నాడు రాజారెడ్డి.

'ఇల్లు నిముషాల్లో పూర్తవుతోందా' అన్నంత స్పీడుగా కట్టిస్తున్నాడు- త్వరలోనే ముహూర్తం కూడా నిర్ణయించాడు. ప్రస్తుతమున్న యింట్లో కునుకు పట్టటంలేదు- చోర భయం! 'ఈ డబుల్ వర్కులు లేకుంటే ఈపాటికి పూర్తయ్యేదే'' అన్నాడు కాంట్రాక్టరు.

అయినా ఫర్వాలేదు. గృహప్రవేశం పదిహేనవ తేదీ. తొమ్మిది గంటలా తొమ్మిది నిముషాలా తొమ్మిది సెకెన్లకి ముహూర్తం అద్భుతంగా వుందిట- అంటే ఎల్లుండికి పూర్తవుతే చాలు'' తృప్తిగా చెప్పాడు రాజారెడ్డి.

ఇల్లు కట్టుదిట్టంగా వుంది. గోడలు చాలా భద్రంగా వున్నాయి. పెల్లకూ పెల్లకూ మధ్య మేలు రకం సిమెంటునే వాడారు. తలుపులు సరేసరి.

స్వయానా దొంగయిపోయి ఎలా దూరగలనా? అని ఆలోచించి, దాన్ని నిరోధిస్తూ కట్టించటంతో దొంగల తాకిడి వుండదు.

గృహప్రవేశం ముందు రోజు రాజారెడ్డికి నిద్దరపట్టలేదు- ఓ నిర్ణయానికొచ్చాడు.

'గృహప్రవేశం తరువాత హాయిగా నిద్ర పోవాలంటే ఈ రాత్రి తనా యింట్లో ప్రవేశించగలడేమో చూడాలి.... దొంగలాగా! వాచ్‌మేన్ తప్ప ఎవరూ వుండరు. ఒకవేళ ఏదైనా 'వీక్ పాయింటు' కనిపిస్తే ముహూర్తం లోపల సరి చేయించాలి. లేదా ముహూర్తాన్ని వాయిదా వేయాలి' అనుకున్నాడు.

పై ముసుగు వేసుకుని రాత్రి రెండు కాగానే బయలుదేరాడు. కాళ్ళలో తత్తరపాటుండనే వుంది. అయినాసరే- యిల్లు తన వూహలకి తగ్గట్టు కట్టాడా లేదానని తేల్చుకోవాలి!

వెన్నెల్లో మిలమిల మెరుస్తుంది కొత్త యిల్లు!! దిష్టిబొమ్మ వేలాడుతూంది- 'దొంగెధవా దొంగ బుద్ధులూ' అంటున్నట్టనిపించింది.

''సరి సరి... ఆ బుద్ధుల్లేకపోతే దొంగెధవ ఎలా దూరివస్తాడో ఎలా తెలుస్తుంది? ఎలా జాగ్రత్తపడగలను? యింత పటిష్టంగా యింటి ప్లాను వేయగల వాడెవ్వడు?. అని సర్ది చెప్పుకున్నాడు రాజారెడ్డి.

పంచె పై వరకూ కట్టి కష్టపడి కాంపౌండు ఎక్కి లోనికి దూకాడు. చీకట్లో కనబడక వాచ్‌మెన్ మీదే పడ్డాడు.

చచ్చాన్రోనని లేచి కూర్చుంటూ 'ఎవడ్రా దొంగెధవ- యింకా ఎవరూ జేరకనే వచ్చిన తిక్కెధవ' పక్కనే వున్న కర్రతో రెండు దెబ్బలు చీకటిలోనే వాయించాడు వాచ్‌మెన్.

వాడికి తనెవరైందీ సర్ది చెప్పేసరికే రాజారెడ్డి తలప్రాణం అరికాళ్ళలో దూరిపోయింది. వాడి చేతిలో నోటు పెట్టి, ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని



అప్పటికప్పుడు వాడిని పర్మనెంటు వాచ్‌మెన్‌ని చేసేసాడు

రాజారెడ్డి మనసు కుదుటపడింది 'మంచి యిల్లు అంతకు తగ్గ వాచ్‌మేను ఇహ ఈ 'మేను' హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు'" అనుకున్నాడు

ఇంటికి వెళ్ళాడు తెల్లారేలోగా

తెల్లారే కొడుకు తిరిగి వచ్చాడు- దేశాంతరాలకు వెళ్ళినవాడు చిక్కి సగమయ్యాడు

కొడుకు మీది ప్రేమతో రాజారెడ్డి భార్య మాత్రం ఏడ్చింది

ఇంకోసారిలా వెళ్ళకు బాబూ అంది-

'బయట జీవితం తెలిస్తే వాడే బాగుపడతాడు నీవు ముద్దు చేస్తూ తినబెడితే కొండలైనా తక్కువ పడ్తాయి' విసురుగా అన్నాడు రాజారెడ్డి

'చాల్లెండి శుభముహూర్తాన గృహప్రవేశం చేస్తున్నాం- అల్లాంటి మాటలెందుకంటారు మన యిల్లు కట్టిన వేళా విశేషం- కొడుకు తిరిగొచ్చాడు'' అంది

రాజారెడ్డి పనుల్లో మునిగిపోయాడు

గృహప్రవేశం జరిగిపోయింది శాస్త్రిగారికి దక్షిణ అనుకున్నంత ముట్ట లేదని కాబోలు నాలుగుసార్లు నసిగారు

ముహూర్తం తొమ్మిది సెకెన్లకయిపోవాలి అంటే తొంభై సెకెన్లు లేటయిపోయింది ఒకటిన్నర నిముషం తేడాయా? అంటూ ఎంతో గుణిశారు

ఏమయితేనేం ఎందరో వచ్చారు అతిదులు యింటినీ, రాజారెడ్డి తెలివినీ పొగిడ వెళ్ళిపోయారు

ఆ సాయంత్రమే ఆ యింట్లోకి మారిపోయారు- కారణం అంతవరకున్న యింట్లో బద్రత తక్కువని రాజారెడ్డికి కునుకు పట్టకపోవటమే

రాజారెడ్డి భార్యకూ కొత్త యింట్లో చేరిపోవాలనే వుంది

– కొడుకు యిల్లు విడిచినప్పటి నుండీ ఆమెకూ కంటి రెప్ప వాలలేదు ఈ రోజు తిరిగి వచ్చాడు-

రాజారెడ్డి యింటి చుట్టూ తిరిగి వచ్చాడు వీది చివరి వరకు వెళ్ళి నడుచుకుంటూ అన్ని యిళ్ళు చూస్తూ వచ్చాడు అన్ని యిళ్ళ కంటే తమ యిల్లు అందంగా వుంది పైగా బద్రంగా కట్టించాడు- ప్రక్కనే వున్న యిల్లు అప్పుడే సిమెంటు రాలుస్తూంది'

నాలుగైదుసార్లు, నాలుగైదు యాంగిల్స్‌లో - వీది చివరి నుండి ఈ చివరి వరకూ తిరుగుతూ గమనించాడు

'ఇక గుండెల మీద చేయి వేస్కుని హాయిగా పడుకోవచ్చు' అనుకున్నాడు వెంటనే బరువంతా దిగిపోయినట్లుంది మనసంతా తేలికగా దూది పింజలా మారిపోయింది హాయిగా వూపిరి తీసుకున్నాడు చాలాకాలం తరువాత'

గేట్లో వాచ్‌మెన్ 'నమస్కారం దొరగారు అన్నాడు

వాడి చేతిలో బలమైన కర్రని చూసి తృప్తిగా తలాడిస్తూ లోపలికెళ్ళిపోయాడు

చాలా రోజుల తరువాత మొదటిసారిగా మెలకువ లేకుండా నిద్రపోయాడు ధైర్యంగా

తెల తెల్లవారుతోండగా మెలకువయ్యింది

అలవాటు ప్రకారం యినప్పెట్టె వైపు చూసాడు

గుండె 'ఝల్లు'ంది గొల్లుమని బయటికి పరుగెత్తుకెళ్ళాడు

చుట్ట నోట్లో పెట్టుకోబోతున్న వాచ్‌మెన్ రెడ్డిని చూసి చుట్ట తీసి జేబులో పెట్టుకున్నాడు

రాజారెడ్డి గొల్లుమంటూనే కోపంగా అరిచాడు

"ఒరేయ్ లమ్మీ కొడకా- నిన్ను వాచ్‌మెన్‌గా పెట్టుకున్నందుకు నా నెత్తిన బూడిద గొట్టావ్ ఇంట్లో దొంగల్పడ్డార్రా ఎదవా నిన్ను నిన్ను ' ఆవేశంగా ముందుకురికాడు రాజారెడ్డి –

వాచ్‌మెన్ ఆశ్చర్యపోతూ నాలుగడుగులు వెనక్కి వేస్తూ 'చినబాబు వూరికెళ్ళే ముందు కూడా నాను తిరుగుతూనే వున్నా బాబూ- చినబాబు వెళ్ళాక కూడా తిరిగాను ఇప్పుడే ఇలా కూకున్నా'" తెల్ల మొహం వేస్తూ చెప్పాడు రాజారెడ్డి ఆగిపోయాడు

ఏమన్నావ్ నా కొడుకు వూరెళ్లాడా"


అయితే అది వాడి పనే!'" ఝల్లగా గొణుక్కుంటూ కుప్పగా కూ ... □

చిన్నారి బాలల దీన గాథలు

చిన్నారి బాలలు దైవ స్వరూపులు. కల్ల తెరుగని మనసు వారిది. ఈ నాటి బాలలు భావి తరానికి వారసులు. కాని కొందరి బాలల దీనగాథలు విన్నప్పుడు. చూచినప్పుడు మనసు బాధతో మూల్గుతుంది. బస్టాండులో, రైల్వే స్టేషన్లలో, ఇంకా కొన్ని కొన్ని సెంటర్లలో చింపిరి జుత్తుతో దైన్యమైన చూపులతో డబ్బులు అడుక్కొనే పిల్లలు, తినుబండారాలు, సోడాలు అమ్మేవాళ్ళు, చిన్న చిన్న దొంగతనాలు చేసేవాళ్ళు అలా ఎన్నో రకాలుగా వుండే పిల్లలను మనము సమాజంలో నిత్యము చూస్తుంటాము. పాఠశాలకు పలకా బలపం తీసికొని వెళ్ళ వలసిన వయసులో రాళ్ళు మోయడానికి, పొలం కూలీలకు వెళ్ళడానికి, శ్రీమంతుల యిండ్లలో చిన్న చిన్న పనులు చేయడానికి వెళ్తున్నారంటే వీటన్నిటికి మూలకారణం ఆర్థిక లోపం. ఇంకా అజ్ఞానంగా ప్రవర్తించే తలిదండ్రులు. 'నారు పోసిన వాడు నీరు పోయడా. చెట్టుకు కాయలు బరువా' ఇలాంటి వ్యాఖ్యానాలతో అధిక సంతానం కని వారిని పోషించవలసిన బాధ్యతను విస్మరించి, వారే కొని దురలవాట్లకు లోనై సంసారాన్ని నిర్లక్ష్యం . . స్థితిలో బిడ్డలు తమ పోషణార్థము యీ విధంగా తయారవుతున్నారు. సున్నితంగా తలిదండ్రుల చాటున పెరగవలసిన పిల్లలు రాటుదేలిపోయి, సమాజం మీది కసితో నేరాలు చేసి బాల నేరస్థులౌతున్నారు. ఇక ధనిక వర్గంలో పిల్లల సంగతి చూస్తే మితి మీరిన స్వేచ్ఛతో, హై స్టైల్ నాగరికతా ప్రభావంతో త్రాగుడు లాంటి దురలవాట్లకు లోనై చెడిపోతున్నారు. అయితే సమాజంలో వారికి సానుభూతి వుండదు.

తలిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు సహకరించాలి

మరి కొంతమంది దుండగులు మత్తు ప్రభావంతో బిడ్డల నెత్తుకొనిపోయి వారిని వికలాంగులుగా చేసి భిక్షాటనకు ఉపయోగిస్తున్నారు. అదే ఆడ పిల్లలైతే వ్యభిచారులుగ తయారు చేస్తున్నారు. ఈ మధ్య పేపర్లలో ఎక్కువగా చిన్న చిన్న ఆడపిల్లల మీద అత్యాచారాలు జరుగుతున్నట్లు చూస్తున్నారు. ఇది కేవలం సినిమాల ప్రభావం. సినిమాలో కనబడే రేప్ సీనులు, అతి నైపుణ్యంగా దొంగతనాలు, సెక్సు పరమైన సన్నివేశాలు, అసభ్య వస్త్రధారణ ఇవన్నీ బిడ్డల యొక్క బుద్ధిని పెడత్రోవ పట్టించేవిగా వున్నాయి.



చిన్నారి బాలల దీనగాథలకు ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి.

వీటిపరిష్కారానికి అందరూ సహకరించాలి. ముఖ్యంగా తలిదండ్రులు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ఘాట ప్రవర్తనను అనుక్షణం కనిపెడుతూ, చెడు సావాసాల జోలికి పోనివ్వకుండా చూడాలి. ప్రభుత్వం వారు పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో పథకాలు రూపొందించారు. అయితే అవి సక్రమంగా అమలు జరిగేలా శ్రద్ధ తీసుకోవాలి. పిల్లలపై అత్యాచారాలు జరిపిన వారికి తగిన శిక్ష వేసి అలాంటి నేరాలను రూపు మాపాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులు గూడ సమాజపరమైన నీతి బోధలతో విద్యార్థులలో మంచి ఆలోచనలు ప్రేరేపించాలి. వీటన్నిటికి అందరి సహకారం పూర్తిగా వుండాలి. తలిదండ్రులు, సమాజం ఉపాధ్యాయులు సహకరిస్తే చిన్నారి బాలల దీనగాథలకు పరిష్కారం దొరుకుతుంది.

-గాలి సత్యవతి, పర్చూరు,
(ప్రకాశం) □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు


రచన పంపిన వారి పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

....

పిన్ కోడ్:



మీ సొమ్ముకు పూర్తి భద్రత మరియు మంచి రాబడుల కోసం....

ప్రభుత్వ యాజమాన్య బ్యాంకుల డిపాజిట్ పథకాలు

మీరు డబ్బును మదుపు పెట్టడానికి మిమ్మలను ప్రలోభ పెట్టే మార్గాలు ఎన్నో అయితే వీటిలో ఎన్నో మోస పూరితాలు, ఎండమావులు, నీటి మూటలు. ఇలాంటి పెట్టుబడులు మీ కష్టార్జితానికి గొడ్డలి పెట్లు.

ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులలో మీ సొమ్ముకు మంచి రాబడి—రాబడితో పాటు పూర్తిగా భద్రత.

అంతేకాదు, ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులలో అనేక లాభాలు—

- పూర్తి పూచీతోపాటు, సకాలంలో మీ సొమ్ము మీ చేతిలో ఉంటుంది.
- వడ్డీ రేటు 10% అయినా దీర్ఘకాలిక డిపాజిట్ పథకాలలో 16.8% దాకా రాబడి పొందవచ్చు.
- మీరు కావాలనుకుంటే కాలపరిమితికి ముందే సొమ్మును వాపసు తీసుకోవచ్చు.
- పన్ను రాయితీలు—వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రు. 7,000/- వరకు పన్ను రాయితీలు పొందుతుంది.
- ఇంతేకాదు, అనేక ఇతర బ్యాంకింగ్ సేవలు, సదుపాయాలు ప్రభుత్వ యాజమాన్య బ్యాంకుల నుండి మీరు పొందవచ్చు.

నెలసరి ఆదాయ ప్రణాళిక, ఫిక్స్డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్ మొదలైన ఎన్నో ఆకర్షణీయ పథకాలను ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు మీకందిస్తున్నాయి.

వేరే ఆలోచన ఎందుకు. మీకు ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు చెంతనే ఉన్నాయిగా డబ్బు దాచుకోడానికి.

ఇంకా మరిన్ని వివరాలకు, మీకు దగ్గరలోనున్న ప్రభుత్వ యాజమాన్య బ్యాంక్ శాఖను దర్శించండి.

జాయింట్ పబ్లిసిటీ కమిటీ
ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు

సెక్రెటేరియట్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్,
పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ ఆఫీస్, బొంబాయి-400 021.


ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు

-మీ దైనందిన జీవితంలో ఎడతెగని బంధం, అనుక్షణం.

28 మెంబర్ బ్యాంకులు

- అలహాబాద్ బ్యాంక్
- ఆంధ్రా బ్యాంక్
- బ్యాంక్ ఆఫ్ బరోడా
- బ్యాంక్ ఆఫ్ ఇండియా
- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
- కెనరా బ్యాంక్
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- కార్పొరేషన్ బ్యాంక్
- దేనా బ్యాంక్
- ఇండియన్ బ్యాంక్
- ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
- న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్
- పంజాబ్ నేషనల్ బ్యాంక్
- పంజాబ్ & సింద్ బ్యాంక్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనేర్ & జైపూర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కోర్
- సిండికేట్ బ్యాంక్
- యుకో బ్యాంక్
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- విజయ బ్యాంక్

నిత్య నూతన సీరియల్



పదునెనిమిదవ అధ్యాయము

(గత సంచిక తరువాయి)

"ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు వచ్చితివి? మాట అనగా ఇట్లుండ వలయును రెండు నెలలోనే వచ్చెదనని చెప్పితివి నా కేమి తెలియును' నిన్ను చూచినదే అప్పుడాయెను నీవు నిజమే చెప్పుదు వనుకొంటిని అన్న దనసూయ నా దేమియు తప్పులేదు, తప్పంతయు అరుందతిది నీ వున్నావు, నీ మఱద లున్నది ఇదిగో నా కెందుకు? అన్నాడు దర్మారావు రామేశ్వర శాస్త్రిని చంక నెత్తుకొని అరుందతి ముందునకు పోయినది దొడ్డి లోనికి వెడలిన తరువాత అనసూయారుందతులు కలిసి కొనిరి

అరుందతి ఈ ప్రయాణ మెన్ని నాళ్ళ నుండి అనుకొన్నారు?

అనసూయ నన్ను నీ వనియే అనవలయును దర్మారావు బార్య నాకు మఱదలు

అరుం అట్లయినచో నాడు బిడ్డను మన్నించ వలయును గదా!

అన అస లాడు బిడ్డలను గౌరవించుము

అరుం వారు మా యింటి కెప్పుడును రానేరారు' కనుక నిన్నే మన్నించ వలయును నిజముగానమ్మా వదినే' ఎన్ని సారులు బయలు దేఱినా మనుకుంటివి? ఎప్పుడు ఏదియో ఒక అభ్యంతరమే మీ తమ్ముడు గూటి పిచ్చుక కదలరు నేను వందసార్లు పశుపతి గారి యింటికి పోదమని చెప్పితిని వారికి వేఱె పనిలేదుగా' దేవుడు, దేవుని పెండ్లి యదియే గోల

అన ఆ దేవాలయమునకు మీరు దర్మకర్తలా?

అరుం కాదు అయినచో ఇంత యిబ్బందియె లేదు

అన మఱి యేమిటి!

అరుం దానికి వేఱె కథ ఉన్నది ఈ పిల్లవాని పేరేమిటి?

అన దర్మారావు మి యన్నగారు పోరాడి ఈ పేరు పెట్టించిరి నీ పర్వతి ఈయన కూత పెద్ద కవి కావలయునట నీ పేరు కూతునకు, మీ ఆయన పేరు కొడుకునకు పెట్టు కొన్నాము మీ యిర్వురను మా యింట వెలయించు కొన్నాము

అరుం వారిని వెలయించు కొనుట బాగుగానే ఉన్నది వారు గొప్ప వారు గనుక నేనే మున్నది, నా పేరు పెట్టుకొనుటకు?

అన అదియు నాయనను బట్టియే వచ్చిన దనుకొనుము

అరుం మీ అరుంధతి మఱి ఎచ్చట?

అన మా అరుందతి కాదు మీ అరుందతియే

అరుందతి పలకయు, పుస్తకములను పుచ్చుకొని లోనికి వచ్చినది

అన అదిగోనమ్మా మీ పిల్ల అరుందతి అరుందతిని దగ్గరకు తీసి కొనెను చిన్న పిల్ల దగ్గఱకు పోయెను

అన అవునమ్మా, మీకును మీకును క్రొత్త యేమిటి' అది సామాన్యముగా ఎవరి వద్దకును పోదు చూడు' నీ వద్దకు పిలువగానే వచ్చినది

అరుం ఇంక మేమిద్దరమును కలిసి ఎంత చేయవలయును?

అరుంధతి చిన్న యరుంధతిని బుజ్జగించుచు "ఏమమ్మా! మా ఇంటికి వచ్చెదవా తీసుకొని పోయెద"ననెను చిన్న పిల్ల తల ఊపెను

అన వచ్చును దానికేమి? అది సిద్ధముగానే ఉన్నది

అది వసంత కాలం కోకిల కుహూ కుహూ నినాదములు పెండ్లి పిలుపుల వలె వినవయ్యెను. మావి చివుళ్ళు బుగ్గలపై దోచిన నూత్న వధువుల మదుర లజ్జాకాంతి విరజిమ్మెను ప్రాతః ప్రవిక సన్మల్లికా సువాసనలు పసి యెదలోని ప్రేమబావము వలె తారాడెను గుమ్ముగా కొమ్మలు వంగి అవరించిన మాకంద తరుచ్చాయాశైత్యము చేత తగ్గెనే కాని, మదు మాసపు టెండలకు నియమము లేదు అవి తామే గ్రీష్మాతపములనుకొనును కొంచెము ధనవంతుడు రాజ్యమునకు తానే రాజననుకొనడా? అది ఎవరి తప్పు? నాల్గు పిచ్చుకలు చేరిన తప్పు మధు మాసపుటెండలు గ్రీష్మా తపముల తైక్ష్ణ్యము ప్రదర్శించినంత కోపము వచ్చి కొబ్బరి బొండములెద నీరెచ్చెను అన్నదాతలు వైశాఖ పూజలు చేసి మల్లెపూలు, మంచిగంధము, పానకము, విసనకఱ్ఱలు విరజిమ్మిరి ప్రపామంటపముల వలన మధు మాసపు టెండలకు త్రపాతిరేకము కలిగెను కృపారహితుడైన మన్మధుడు విపాటితా శోక ప్రసూనమును వింట తొడిగెను మధుకరీ జ్యానిస్వాన ప్రతిధ్వనిత రోదోంతరాళు డైన పంచబాణుని శౌర్యరేఖ సర్వమానవ హృదయాంతరాళమున విహ్వలత కలిగించెను మాకందప్రసవ కషాయ వాసనా వాసిత గరుదభిరామలైన మధుకరికా లోకమును మకరందపానోన్మత్తులు మదుకర నాయకులు కించిచ్చుంబితాధర బింబులై వెగటు వాసనలకు విహ్వలించిరి మంటలు, పొదుగు వాసములు, గొంగళులు, కుండలు పూని కొండ కొమ్ముల పట్టిన "ఏనుగు తేనె తుట్టెలు" దులుపుటకు పోయిన శబరకాంతల చికుర బంధముననున్న మల్లికా ప్రసూనముల తేనె గ్రోలుచున్న తుమ్మెదలు సృష్టిలయము లైకకావికములని వ్యాఖ్యానము చేసెను పెద్ద అరుంధతి చిన్న అరుంధతికి తల దువ్వి జడ వేసి పరికిణి తొడిగి, పశుపతి పట్టుత్తరీయమును వల్లెవేసి, పోయిన మేర నెల్ల తన వెంటనే తీసుకొనిపోయెను పశుపతి దర్మారావులు బోజనము చేయుచుండిరి అనసూయయు, అరుందతియును కొంచెము మారము నిలుచుండిరి

పశుపతి నేడు పిల్ల కనిపించలేదే?

అన "ఇదిగో! దీపపు నీడలో నిలుచున్నది అరుంధతియు నరుందతియు నొకటైరి ఇంక మన గోడు లేదు"

ధర్మా అది మంత్రగత్తె దానితో జట్టు

జరిగినకథ: 47- రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు గవర్నరుగారు సుబ్బన్నపేటలో పురపాలకసంఘ బవనాన్ని ప్రారంభిస్తాడు దేవదాసి స్వామిని సేవిస్తూ ఉంటుంది రామేశ్వరము జైలుకి పోయిన తరువాత మంగమ్మకు అతని ఆస్తి అంతా దక్కుతుంది ధర్మారావుకు కొడుకు పుడతాడు గణాచారి ఎప్పటిలాగానే తిరుగుతూ ఉంటుంది పంకజమ్మ గారి ఇంటిలో అప్పుడప్పుడూ జరిగే చర్చలలో ధర్మారావు పాల్గొంటూ ఉంటాడు బారతీయ సంప్రదాయము గురించి ధర్మారావు ఆవేశముగా ఉపన్యసిస్తాడు.

కట్టనీయకుడు మా ఊరిలో గిరిక అని ఉన్నది నేను తెలియక వీరిద్దరిని జత గలిపితిని గిరిక యట్టి యట్టి పెరిగిపోయినది ఇంక మనమాట వినదు

అన అంత వినకపోయిన ఏమి చేయుదుము? నీ భార్య ఎంత చెడిపోయినదో మా పిల్లయు అంతియే చెడిపోవును ఎక్కువ చెడిపోదు గదా!

పశు ఈయన బార్యయగుట ఎక్కువ చెడిపోయినది కాకపోయినదా?

దర్మా వరుసగదా అని అబద్ధములు మాటాడకూడదు నన్ను పెండ్లాడి అది ఏమి చెడిపోయినది? మొగమున్నది అద్దమున్నది అడుగరాదా?

అన ఏమమ్మా! మా దర్మారావును పెండ్లాడి నీవు చెడిపోయినావా. బాగుపడినావా? ఏమో సిగ్గుపడుచున్నది! మొస్తరు చూచినచో బాగు పడ్డట్లే ఉన్నది

పశు నేనొప్పుకొనను

దర్మా నీ వొప్పుకొనక పోయినచో అది నాబార్య కాకపోయినదా?

అరుం ఉఖుముఖిమి మంగలము మీవ పడినట్లు, ప్రసంగము నా మీదికి తిరిగినది

అన అంత కోపమెందుకమ్మా, నిన్ననలేదు మా పిల్లనన్నారనుకొనుము

అరుం పిల్ల మాత్రము? పడవలెనని ఎచ్చట ఉన్నది? అదియు ఉండదు

దర్మా పడకేమి? అది ఎదును అది ముద్ద దబ్బు కాదు

అరుం ఇక్కడ ఎవరును కాదు

అన నేడీమెముక్కు మీద కోపము పెట్టుకొని వచ్చినది

దర్మా పొరుగింటికి వచ్చినప్పుడంత మాత్రముండవలదా?

అరుం మీకు పొరుగిల్లేమో, నాకు కాదు

ధర్మా ముందు వచ్చిన చెవులకన్న వెనుక వచ్చిన కొమ్ములు వాడి

పశు నీవే కొమ్ములు ఆపెదయే చెవులు

దర్మా అట్లయినచో నేను రేపు వెడలిపోయెను

పశు పొమ్ము, మా పిల్లలిద్దరును మా యింటనే ఉందురు

దర్మా మొత్తానికి మీరుమీరు ఒకటియే నేనే పరాయివాడను

పశు పెరుగు తోడుకొనెనేమో చూడుము.

అన ఇందాక అరుందతి చేత తోడు వేయించితిని తోడుకొనెనో లేదో! అరుందతి చేయి ఎటువంటిదో నేడు చూడవలయును ఇంటికి వచ్చిన చుట్టాల మీద దానికి ప్రేమ యున్నచో తోడుకొనును

పశు చాలు చాలు! గట్టిగా తోడుకొన్నది నెమ్మదిగా పోయుము చిలికి మీద పడుతున్నది

దర్మా గట్టిగా తోడుకొన్నచో మీ అమ్మాయికి బందువుల మీద ప్రీతి ఉన్నదన్న మాటయే!


అన నీకు మరీ గట్టి కుదుపబడినది నీమీద మరియు ప్రేమ అన్న మాట

అరుం పసపిల్లను పట్టుకొని మీ యిష్టము వచ్చినట్లనుడు!

అన పసిపిల్ల ఏమమ్మా! ఎనిమిదేండ్లు వచ్చినవి

దర్మా ఎనిమిదేండ్లు వచ్చినచో ఇంకేమి? అష్టవర్షాబవేత్కన్యా" అన్నాడు స్మృతికర్త ఇంక పెండ్లి చేయవలసనదే

పశు ఈ బాల్య వివాహములు మనదేశములో



నుండి పోవలయును.

ధర్మా: అన్నట్లుగా, నీవు సంఘ సంస్కర్తవు కాబోలును.

అన: పైకి మాటలలో!

పశు: నిజముగా! మాటలు కావు. చూచుచుండుము. మా అమ్మాయికి పదుమూడేండ్లు దాటిన తరవాత గాని పెండ్లిచేయను.

అరుం: అందులో లేదు.. దాని యిష్టము వచ్చిన వానికిచ్చి పెండ్లి చేయవలయును.

పశు: అటులే చేసెదను.

అన: ఇప్పుటటులే అనవచ్చును. రేపొక వేళనది యొక ధనహీనుని చూచి పెండ్లి చేసుకొందు ననును. ఒక నలువది ఏండ్ల వానిని చూచి పెండ్లి చేసుకొందుననును.

పశు: నలువది ఏండ్ల వానిని పెండ్లి చేసుకొందునని ఏ పిల్లయు అనదు.

ధర్మా: అట్లనకుము. స్త్రీలు ధనమును భోగమును వాంఛింతురు. శకుంతల చూడుము. దుష్యంతుని చేసికొన్నది. దుష్యంతుడు మహారాజై, యిద్దరు ముగ్గురు భార్యలు కలిగి, వారివలన సంతానము బడయక దిగులుపడుచున్న వయసులోనివాడు. శకుంతల పసిపిల్ల. పదునారు పదునేడేండ్లు వుండవచ్చును. ఆమె దుష్యంతుని వాంఛించలేదా?

పశు: పుస్తకములలో అటులే వుండును.

అన: లోకములో కూడ అటులే ఉండును.

ధర్మా: నాకు ప్రబల సాక్ష్యము వచ్చినది.

అరుం: చేతులెండి పోవుచ్చువి. లేచి చేతులు కడుగుకొనుడు.


ధర్మా: ఈ మాటయే మరచిపోతిమి.

అరుం: ఇంక చేతులు కడుగుకొననక్కరలేదు. బట్టలకు రాచుకొనవచ్చును.

ధర్మా: నేను మాత్రమేనా, మీ అన్నగారు కూడనా?

పశు: దొడ్డిలోకి పోవు యోపిక యున్నది నాకు.

ఆటలు- అద్భుతాలు



వంద అంతర్జాతీయ పోటీలు

వేయిపడగలు

అన: ఆయనకు నున్నది.

అరుంధతియు, అనసూయయు భోజనము చేయుచుండిరి. అనసూయ యత్తగారు కూడ ఫలహారమునకు కూర్చున్నది. వస్తువులన్నియు చేతుల దగ్గర బెట్టుకొనిరి. చిన్న అరుంధతి దగ్గరనే కూర్చుందునన్నది.

అన: అది యివ్వేళ ప్రొద్దు క్రుంకునప్పుడు భోజనము చేయలేదు. నీ దగ్గర కూర్చుందునను చున్నది. కూర్చుండబెట్టుకొనుము.

అరుం: ఒక్క పూటలో పిల్ల నా దగ్గర ఇంత చనువైనదేమో?

అత్త: దాని పిన తల్లి అనుకొనినదేమో?

అన : అట్లనుకొనుటకు పసిపాపయా ఏమి? ఆవిడ ఎవరే, ఆవిడ దగ్గర కూర్చుందునను చున్నావు?

చిన్న అరుంధతి: అక్కయ్య.

అన: ఇది ఏమి వరుసయే? అత్తగారిని పట్టుకుని అక్కగారనుచున్నావు?

అరుం: నేనత్తగారేమిటి? నాకు దాని ఈడునకు తగిన కొడుకైన ఉన్నచో అత్తగారి ననుకొందును. అక్కగారే బాగున్నది. నన్ను నీవు అక్కగారే అనుము.

చి. అరుం: నేనట్లేయందును.

అన: దీనిని నీ వెంట సుబ్బన్నపేటకు తీసుకుని పొమ్ము.

చి. అరుం: నేనే వెళ్ళెదను.


అన: దీనికేదో పట్టినదే. లేకపోయిన రోజును ముంగివలె మాటాడదు. ఎవరు వచ్చినను వారి దగ్గరకు పోదు. ఈనాడిది ఏమిటి? ఈమె దగ్గరకు పోయినది. వారి ఊరు పోయెదననుచున్నది.

అరుం: పట్టినచో నెవరు పట్టుదురు? నేనే పట్టవలయును.

ఆ రాత్రి పశుపతి కూతురు అరుంధతి వద్దనే పండుకొన్నది. తల్లి కోపించినది. మంచము మీద ముగ్గురికిని చోటు చాలదు. రామేశ్వర శాస్త్రి యటుయిటు మసలునని ఆమె చెప్పుచున్నది. నీవు విడిగా పండుకొమ్మనెను. అరుంధతి ఏడ్చినది. అత్తగారు "పోనీలే. వారిని పెద్ద మంచం మీద పడుకొననిమ్ము!" అన్నది. ఒక రాత్రి వేళ అరుంధతికి మెలకువ వచ్చినది. పసివాడటు తిరిగి పండు కొన్నాడు. చిన్న అరుంధతి తన్ను గాఢముగా గవుగిలించుకొన్నది. అరుంధతి మనసులో అనుకొనెను. "ఈ సంబంధమే విచిత్రముగా ఉన్నది.


ఇటీవల జరిగిన బందరు లయనెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. మంజులా రాఘవ్, ట్రజరర్ శ్రీ డి. ఆర్. ఆర్. దేవి, డి. డి. పి. టి. సూర్యకుమారి గుప్తా, సభాధ్యక్షురాలు శ్రీమతి చిత్తర్వు లీల, కార్యదర్శి శ్రీమతి జి. సరస్వతి, ప్రాంతీయ కార్యదర్శి శ్రీమతి టి. సులోచన, శ్రీమతి కె. రాజేశ్వరిగార్లను చిత్రంలో చూడవచ్చు.





ఒకేసారి మూడు ఛాంపియన్‌షిప్‌లు

మూడు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లను ఏక కాలంలో సాధించిన క్రీడాకారుడు అమెరికాకు చెందిన హెన్రీ ఆర్మ్‌స్ట్రాంగ్. ఆయన 1938లో ప్రపంచ ఫెదర్ వెయిట్, లైట్ వెయిట్, వెల్టర్ వెయిట్ టైటిల్స్‌ను గెల్చుకున్నాడు.



మూడు వారాల క్రీడ

మొట్టమొదటి 'సంఘటిత' క్రీడ అయిన ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ 1858లో మెల్‌బోర్న్‌లో జరిగింది. గోల్‌ల మధ్య పావుమైలు దూరం ఉంచారు. ఒక్కొక్క పక్షంలో 40 మంది క్రీడాకారులను ఉంచారు. మూడు వారాల తర్వాత ఏ ఫలితం లేకుండానే ఆ ఆటను రద్దు చేశారు!!

నేనన్నచో ఈ పసిది యిట్లున్నదేమో?" ఆమె పసిదాని చేయి తీసి ప్రక్క నుంచబోయెను. నిద్రలో కూడ ఆమె తీయనీయలేదు. అరుంధతి మరల నిదురపోయినది. మరల మెలకువ వచ్చి యిరువురి మధ్య కుడి వైపునకు ఒదిగి పండు కొనుట కష్టమై పిల్లవానిని చిన్న అరుంధతి ఉన్న వైపునకు కదలించి పరుండబెట్టి తానతని ఎడమ చేతివైపున అని పండుకొనెను. రామేశ్వరశాస్త్రి చిన్న అరుంధతి తన తల్లియే అనుకొనెను కాబోలు! ఆమె డొక్కలో దూరి పరుండెను! పెద్దదయిన గవాక్షము నుండి గాలి చక్కగా లోనికి వచ్చుచుండెను. అరుంధతికి నిదురపట్టెను. ఆమె ఒక కల కనెను. అందు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రెండు తలలతో ఆమెకు కపించెను. ఒక శిరస్సు కనిపించి, కనిపించలేదు. దాని వెనుకనే యింకొక శిరస్సుండెను. మూడు శిరస్సులేమో అని చూచెను. కాని శిరస్సులు రెండే! అరుంధతికి మెలకువ వచ్చెను. స్వామి తన కార్యమునాడు కనిపించెను. ఇంతవరకు మరల జాగ్రదవస్థలో గాని స్వప్నావస్థలో గాని కనిపించలేదు. కాని యామె మనస్సులో స్వామి నిత్యము నాడుచునే ఉండెను. ఆమె నేడు తనకు వచ్చినకలను గూర్చి విచారించెను. "స్వామికి రెండు శిరస్సులా మూడు శిరస్సులా నాకు కనిపించినవి?వెనుక ఒక శిరస్సు కనిపించెను. మూడేమో అనుకొనుచుండగా రెండే అన్నట్లు తోచెను. ఒకానొకప్పుడు స్వప్నములో జరిగెడు సంగతులకు, జాగ్రదవస్థలో జరుగు సంగతులకును సంబంధముండదు. ఈ స్వప్నమునకు ఫలితార్థమేదైనా కలదా. ఇంకొక జాము ప్రొద్దున్నది. ఫలమేదైన గలదేని యిది జరుగుటకు కొంత అలస్యమున్నదన్న మాటయే. మరి తెల్లవారు జామున వచ్చిన స్వప్నములు సద్యః ఫలములని, రాతిరి కాలమున కన్న కలల ఫలిత మాలస్యముగా కలుగునని స్వాప్నికులు చెప్పుదురు. దీనికి ఫలితమేమై వుండును? ఇంతలో ఆమెకు నిదురపట్టెను. తెల్లవార వచ్చుచున్నది. అరుంధతి మేల్కొనెను. చిన్న అరుంధతి నిద్రలో లేచి మరల తన వీపానుకొని పండుకొన్నది. క్రింద పడునేమో? మరియు మంచము పట్టె మీద ఉన్నది. అరుంధతి తాను లేచి అనసూయను లేపెను.

అరుం: అరుంధతి తెల్లవారులు నన్ను కౌగిలించుకొనియే పండుకొన్నది.

అన: ఏమో! దానికి నీవన్నచో అట్లున్నది. కానిమ్ము?మీకును మాకును ఏదియో లేకున్న ఎడల ఇట్టి సంబంధ మెట్లు కలుగును. నేను నిన్నదివరకు చూడలేదు. నీవు నా కాత్మ బంధువవైతివి. ఎనిమిదేండ్ల క్రింద ధర్మారావును చూచితిని. మరల నిన్న చూచితిని. అతనితో మా తమ్మునితో మాట్లాడుచున్నట్లే మాట్లాడుచుంటిని. ఎవరి మీద ఎవరికెందుకు ప్రేమ కల్గుచున్నదో ఎవరును చెప్పలేరు.

అరుం: నిజమే! సృష్టిలోని రహస్యము తెలియ శక్యము గానిది.

అన: నీవు చాల చదువుకున్నావట! మా అరుంధతికి కూడ చదువు చెప్పుము.

అరుం: సంప్రదాయము తెలిసికొనుట కన్న ఎక్కువ చదువుండదు. సంప్రదాయము చదువే! దానిని మరచిపోరాదు. వేరే చదువక్కరలేదు. మన ఇండ్లలో పెద్ద వారందరము నిత్యము గొప్ప సంగతులను గూర్చియే మాటలాడుకొనుచుంటిమే పిల్లల కవి వాటంతట అవియే వచ్చును. అందుకనియే మనదేశమలో నోములు, వ్రతములు, పండుగలు ఇన్ని ఉన్నవి. ఇవి అన్నియు నాడు పిల్లలకు విద్య వచ్చు మార్గములే. ఇంట్లో ఆ సంప్రదాయము చెడకుండ చూచుకొనవలయును.

మరునాడు ప్రొద్దున అరుంధతి బడి నుండి వచ్చుచుండెను. ధర్మారా "ఏటురా" అని పిలిచెను. పిల్ల దగ్గరకు వచ్చెను.

ధర్మా: ఏమి చదువుకొనుచుంటివి?

చి. అరుం: రెండవ క్లాసు.

ధర్మా: ఆడపిల్లలు క్రైస్తవ బడులలోకి పంపించరాదు. మనము బాగుగా చెడిపోతిమి. వారిని కూడ ఏల చెడగొట్టవలయును. దేశమంతయు మన సంప్రదాయములు చెడిపోయినను గృహములలో నైన అవి చావకున్నచో నష్టము లేదు. ఆడపిల్లలను "మిషను స్కూళ్ళ"లో చూచుచున్నాము. మిస్సమ్మలను చూచి మన పిల్లలందరును పూర్వపు పద్ధతులనే తిరస్కరించుచున్నారు. మనము బయటికి పోయిప్పుడు మడీ ఆచారములు లేకపోయినను ఇంటికి వచ్చినంతనే సరిగా నుండక పోయినచో మన ముసలమ్మలు కర్రలు పుచ్చుకొందురు. సంప్రదాయమునకు వెలగట్టు ముసలమ్మలు లేనిచో హిందూవుల గృహములీ పాటికే తక్కిన వారివలె నశించి పోయెడివి. ఇంగ్లీషు చదివి స్త్రీలు ఉద్యోగము చేయనక్కరలేదు కదా?కాదు, చేయవలె నందువే నీ కూతునెవనికో ధనవంతునికి కిత్తువు గాని పేదవాకీయవు. నీ కూతురుద్యోగము చేయవలసిన అవసరం లేదు.

పశు: నా కూతురును పేదవానికే ఇచ్చెదను. నీవలె



మార్చి 23 న మద్రాసులో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సంఘం వారు నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు 27 వ జన్మదిన ఉత్సవ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. నారాయణరెడ్డి, స్మారక భవనంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పమాలను సమర్పించి, స్మారకోపన్యాసం ఇచ్చిన సందర్భంగా తీసిన చిత్రం. శ్రీయుతులు వై. ఎస్. శాస్త్రి (సంఘ గౌరవ కార్యదర్శి), ఎ. వి. కె. రెడ్డి, డా. ఎం. శాంతప్ప (సంఘాధ్యక్షులు) లను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఎవడో మంచి కవిని చూచి వాని కిచ్చెదను.

ధర్మా: సరే! అట్లె! అపుడు నీకూతునకు గృహము చక్కగా బాలించుకొనుట చేతనైన చాలును. గృహదేవతలు, గృహమునకు సంబంధించిన మంచి చెడ్డలు, తెలిసికొని ఉండినచో అది పెద్ద చదువు. ప్రహ్లాదుడనినాడే "చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ" "ఆ మర్మము దైవభక్తి" అ ప్రహ్లాదులే చ్పెరి. మన దేశమునందును, మన గృహములందును, మన సంప్రదాయములలో ఆచారములలో ఆ దైవభక్తి ప్రతిఫలించు చుండెడిది. మన దేశమునందున్న సంప్రదాయములను ఆచారమును చంపి ఆ దైవమును నశింపచేసికొన్నాము. చచ్చి చెడి చేయంగల విన్నపములై ఆ దేవుడింకను మన యిల్లు వదలిపెట్టిపోలేదు. వానినచ్చట గూడ ఉండనీయక ఏల తరిమెదవు? పిల్లలను బడికి పంపించి "అమ్మ, తల, వల, ఝషము, భేకము" ఇవి కొన్నాళ్ళును. "అవుకు నాలుగు కాళ్ళు, దానికి రెండు కొమ్ములు, అది పాలిచ్చును" ఇవి కొన్నాళ్ళును చెప్పి ఏల పాడుచేసెదవు. ఆవు పాలిచ్చునని తెలియని పిల్ల ఎవరు? దానికి నాలుగు కాళ్ళని తెలిసికోని జంతువెవరు? పిల్లల మనస్సులు మెత్తగా నుండును. వారికి చక్కగా కథలు చెప్పి, బోధ చేయుము. వారి మనసుస్సునకు పట్టును. విషయము గ్రహించుటకు పసిపిల్లల మనస్సు సిద్ధముగా ఉన్నది. అక్షరములు నేర్చుకొని పుస్తకము చూచి చదువుకొనుటకు పిల్లల కన్ను సిద్ధముగా లేదు. నాలుగైదేండ్లు రాచి చదివించిన గాని వారు ధారాళముగా చదివి పుస్తకము లర్థము

వేయిపడగలు

చేసికొనలేరు. వ్యగ్రమైన వారి మనస్సు నీ నాలుగేండ్లను వృధాగా ఏల పాడు చేసెదవు? అక్షరములు నేర్పి, చదువు నాటికి నీ చదువు చెప్పు కృత్రిమ మార్గముల చేత, మెత్తని వారి మనస్సు గిడసబారి విషయ గ్రహణమునందశక్తమయి పోవును. పసిపిల్లల మనస్సు సుకుమారముగా నుండును. సుకుమారములైన విషయములు బోధించుము. అవి పిల్లలకు తెలియను. మస్సునందలి సౌకుమార్యము వృద్ధియునగును. మనకు సోము బలిసి పిల్లల గురించి శ్రద్ధ తీసుకొనము. నాల్గవ క్లాసు, మూడవ ఫారము ట్రైనింగై, అక్షర జ్ఞానము లేని ఉపాధ్యాయులకు మన పిల్లల నప్పగింతుము. వారికే రాదు. వీరికేమి చెప్పుదురు? ఈ రీతిగా మన దేశములో పసివాంద్రకు చెప్పు చదువు పాడైపోయినది. నా చిన్నతనంలో మా వూరిలో నిత్యమును పురాణము చెప్పుచుండెడివారు. నాటకము లాడుచుండెడివారు. వీని వలన పౌరాణిక కథలన్నియు నాకు చిన్ననాడే తెలియును. ఇప్పుడు మనుష్యులు బి. ఎ. ప్యాసగుదురు. వారికీ పురాణ కథా సందర్భములే తెలియవు. అవి తెలియక తెలుగు చదువు రాదు. వారికి క్రీస్తనగా క్రీస్తే. మనకు విష్ణువనగా శ్రియఃపతి, మామ మామ, మన్మథుని తండ్రి, పద్మాక్షుడు. మరి యింకను లక్ష పేర్లు. వీని అర్థములు పురాణ కథా విషయములు తెలిసినచో సులభముగా తెలియును. అందుచేత పిల్లలకు పాడు పుస్తకములు మానిపించి, త్రిపురాసుర సంహార మిట్లు జరిగినది, గజేంద్ర మోక్ష మిట్లు జరిగింది, పరశురాముడు రాజుల నిరువది యొక్కసారి వధించెను. రావణాసురునిగర్భమునం దమృత కుంభ మున్నది- యిట్టి కథలన్నియు చెప్పుము. "అతి పరిచయా దవజ్ఞా" అన్నట్లు మన పురాణ కథలలో వున్న హృదయంగమత్వమును మనకు తెలియుటలేదు. ఇంగ్లీషు సారస్వతం చదివిన మనకు గ్రీసు దేశపు పూర్వ గాథలలోనున్న భావ రమ్యత తెలియును."ప్రాక్రాస్టియను బెడ్" అని; "హెర్క్యులీసు వలె బలశాలి" అని, ఆ విషయములు సర్వథా మన వాఙ్ప్రపంచమున చేరినవి. మన పురాణ కథలు కూడ వానికన్న హృద్యములైనవి. మనము దూరమున నుండి చూడవలయును. కొన్ని మనోహర కథలు చూచి అవి "రొమాంటిక్"గా నున్నవందుము. వసిష్ఠుడు పుత్ర శోకము చేత నదిలో పడి చచ్చుటకు రాగా భయమెత్తి శతద్రూనది నూరు పాయలుగా చీలినదట. తన ఆశ్రమ ధేనువును తనకీయ నన్నాడని విశ్వామిత్రు డలిగి బలవంతముగా ధేనువును తెప్పించునప్పుడు వసిష్ఠు ననుమతి పూని నందిని శరీర రోమములను విదిలించెను. ప్రతి రోమ కూపము నుండి సహస్రములైన యవనభటు లుప్పతిల్లి విశ్వామిత్రుని సైన్యమును దునుమాడిరి. "రొమాన్సు" అనగా కథా చమత్కారము. వీనియందు కన్న కథా చమత్కృతి ఎచ్చట ఉండును? ఇవి అన్నియు ఏవో ప్రాత కథలని, వానియందర్థము లేదని, అవి ఏవో స్వప్రయోజనార్థుల చేత రచియింపబడినవని అన్యాయములైన ఊహలల్లి "త్రావలేని పిల్లి బోరగిల ద్రోసికొనె"నన్నట్లు చెడిపోవుచున్నాము. హృదయమునకు సునిశితతత్వము రావలయు నన్నచో, మనస్సు చక్కగా పరిపక్వ దశకు రావలయున్నచో నూహాపోహలు వృద్ధి చేయు నా కథలు చదివినవే రావలయును. వాడూహించుటకు తావు లేకుండ వట్టి గొడ్డు విషయలు చెప్పినచో పసివాని మస్సులో ఊహ రేగదు. శైశవమునుండియు ఇది మంచియా, చెడ్డయా అను విమర్శ తోనే ప్రారంభించిన వాని కీభావనాశక్తి కలుగదు. మన జాతిని చూడుము. నూరేండ్ల నుండి యిట్టి విద్య చదువుకొనుట చేత భావనాశక్తి దరిద్రమయినది. ప్రతి వాడును కృత్రిమ తర్కము నవలంభించును. గాని భావనాబలము కలవాడు కనిపించుట లేదు. మన భావనాశక్తి నశించుటకే యిట్టి విద్య గరపబడుతున్నది. పిల్లలను పాఠశాల నుండి మానిపించుము. నీవు ననసూయయు రాతిరి పూట పిల్లల కనేక కథలు చెప్పవచ్చును. నాటకములను తీసుకొని పొమ్ము.... ఈ నాటకములకు తీసుకొని పోయినచో ఉన్న జ్ఞానము కూడ చెడిపోవును. మంచి నాటకములు లేవు. మొగిలులోని నీరు చూచి చెరువులోని నీరు పోగొట్టుకున్నాము. మేఘమేమో

పిడుగులు కురియుచున్నది. ఏమి చేయవలయును?ఏమయినను సరియే, పిల్ల మాత్రము పాఠశాలకు పంపించకుము. పంపించినను సరేకాని. ఇంటి వద్ద ఆమెకు మన దేవతలు, మన కథలు, మన సంప్రదాయములు అన్నియు చెప్పుచుండవలెను. ఎవనికిచ్చి వివాహము చేసెదవో వానికి తెలుగు భార్యనిమ్ము. ఇంగ్లీషు భార్యనిచ్చినచో వాడేమి చేసుకొనును? వాడు ఐ. సి. ఎస్. అయినచో ఫరవాలేదు మనమందరము ఐ.సి.ఎస్.లము కాము కదా!

పశు : నీవు చెప్పినది నిజమే. ఈ ఆడపిల్లలను బడికి పంపించి పాడుచేయుచున్నాము.

ధర్మా : పాడుచేయుట యేమిటి? మా ఇంటి నెదురుగా ఒక పిల్లయున్నది. ఆమె మూడవ ఫారము చదువుకొన్నదట! ఆమె గర్వము భూమియు ఆకాశమును పట్టుటలేదు. దానికిప్పుడు బి. ఏ. ప్యాసైన వాడు కావలయును. ఒకవేళ ఆమె బి. ఏ. పరీక్ష యిచ్చినచో ఇంగ్లండు పోయివచ్చినవాడు తప్ప పనికిరాదు. ఎంతమందిమి యింగ్లాండు పోయివత్తుము? నేనా చదువు తప్పనుటలేదు. ఆ చదువు వలన సద్గుణములకన్న దుర్గుణములు వృద్ధియగుచున్న వనుచుంటిని. ఇంగ్లీషు చదివిన వానిలో చూడుము! బి. ఏ. పరీక్షయగును. వానికి ప్రపంచ జ్ఞానము కూడనుండదు. వాని అహంకారమునకు

శిలా మురళి

అంతరాల అమావాస్యలోకి
కాగితం పువ్వులాంటి ప్రగతి వైపుకి
తోకలిత్తుకుని తోడేళ్ళ వెనుక
పరుగెడ్తోంది నేటి యువతరం
అమాయక గోకులం!!
ఆశయ సరిహద్దుల్లో
నవ సమాజ నిర్మాణపు ఆశల తీరంలో
భద్రా! ఎత్తరానీ త్రిశూలం అందే
నిద్రా! రావే రావే అంటూ
మాత్రలు మింగుతోంది నేటి యు(గ)వతరం!!
కవికుల కలాల చైతన్య గీతికి
కార్మిక బలం, కర్షక హలం, యువ గళం
సంగీతమైతే...
వినవచ్చే ఆదర్శ మురళీ రవానికి
క్రొత్త వెలుగులు పుట్టుకొస్తాయి!
కోటి ఆశలు పుష్పిస్తాయి!!

—శిరీష

మితియుండదు. జ్ఞానమంతయు ఇంగ్లీషులో యున్నదని, అదియంతయు తనకు వచ్చెనని. కళాశాలలో శీలము కూడ విద్యార్థులకు నేర్పెదమందురు. అది వట్టి మిధ్యా వాదము. వారందరు అవినయమునకు పుట్టినిండ్లగు చున్నారు. మనో వాక్కాయములయందు వారికి నియమము లేదు. అది ఆ చదువులోనే లేదేమో!

పశు : పిల్ల యింటిలో ఉన్నచో అల్లరి చేయునని బడికి పంపించు చున్నాను.

ధర్మా : నేను పంపించ వద్దనుట లేదు. అక్కడ చెప్పు చదువు బాగుగా లేదు. నీ వింటివద్ద మంచి చదువు చెప్పించుము. అందులో పిల్ల కిప్పటి నుండియు ఇంగ్లీషెందుకు? తెలుగు చక్కగా వచ్చిన తరువాత ఆ భాష చెప్పించుము. ఒక యేడాదిలో వ్యవహారమునకు తగిన భాష వచ్చును. ఆఱునెలలలో హిందీ వచ్చుటలేదా? బుద్ధి వికసించిన తరువాతనే భాషయైనను తొందరగానే వచ్చును. మన పెద్ద లందరును చేయు దోషమే యిది. పది పదునాఱేండ్ల వఱకును తెలుగును చక్కగా చెప్పి, యేడాదిలో వ్యవహార జ్ఞానము కుదర్చగల యింగ్లీషు చెప్పుటకు బదులు, మొదటి నుండియు ఇంగ్లీషే చెప్పుచున్నారు. ఈ పట్టభద్రులకు ఇంగ్లీషు కొంచెము వచ్చును. తెలుగేమియు రాదు. మొదటి నుండియు ఇంగ్లీషు చదివినందు వలన ఫలిత మేమనగా వీరందరు ఆంగ్లేయ మానసపుత్రులు, మడికట్టుకొను మనుము– పరిశుభ్రముగా నుండవలయును గాని మదిలో ఏమున్నదనుము – పరిశుభ్రముగా నుండుటలో మాత్రమే మున్నది?– అసహ్యముగా నున్నచో నన్నము సయించదు– ఏనాదివారు,

కార్టూనిస్టులకు సూచనలు !

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

ఇ'వేమన' పద్యాలు

వాగుడు



రజ్జులాడ రాదు రణ భూమిలో పల
బుజ్జగించరాదు బొంకువాని
నొజ్జతోటి వాగు నొనరంగ మానురా
విశ్వదాభిరామ వినుర వేమ.

వేయిపడగలు

కొందఱు నీచజాతివారు అసహ్యమైన దేహములతో గుడ్డలతో తినుటలేదా?- వారనాగరకులు బుద్ధిమాలినవారు, నేను నాగరకుడను. నాకు పరిశుభ్రముగా ఉండవలయునను, పరిశుభ్రముగా ఉండుట నాగరికత యైనచో భోజనము చేయు వేళ మడిబట్ట అని దానితో ఇంకెవని తాకనని నియమముగా ఉండుట మఱియు నాగరికత యేమో! మురికి ఉండుట , లేక పోవుటలోని తారతమ్యము ప్రత్యక్షము దేవుడున్నాడందు వేని యది యప్రత్యక్ష విషయము అప్రత్యక్షమై బుద్ధిమంతుని చేత ఊహింప బడునదియే మతము అదియే దివ్యము, అది నీ సామాన్య జ్ఞానమును దాటి ఉండును సద్విషయమును నీ వాచరించవేని అది నీకే నష్టము సూర్యునిపై దుమ్ము చల్లిన కన్నులలో పడును

పశు ఒక్కమాట! నీవీ ఆవేశమంతయు నడంచుకొని యీ భావములను కార్య రూపమున పరిణమింప చేయుదు వేని అది ఉత్తమము జీవితము కూడ శిల్పము వంటిది కావ్యమునందు విషయము ధ్వనించినట్లే జీవితము నందును మన అదర్శములు ధ్వనించవలయును? ఈ సంగతి నీకును తెలియును ఇంక ఉద్వేగము రానీయకుండ వీలయినంతలో నీ భావములను పదిమందికి విద్యారూపమున తెలియజేయుము

ధర్మా . నేనే కళాశాలలో నైన ఉద్యోగినైనచో నట్లు చేయవచ్చును జాతీయ కళాశాలలో సీతాపతి మొదలైన వారికి నా యీ మార్గముననేకదా బోధించితిని! అందుకనియే మూడు నాలుగేండ్లు చదివిన సీతాపతి బి ఏ పరీక్షయైన వారికన్న ఎక్కువ తెలుగు వచ్చినవాడైనాడు!

పశు . కానిమ్ము ఎప్పుడునూ చీకటి దినములే కావుకదా! ఒకప్పుడు కాకపోయిన మఱియొకప్పుడైనను నీ విజ్ఞానము, నీ పాండిత్యము, నీ విమర్శన శక్తి లోకమునకు తెలియక పోవునా?

ధ కళాశాలాధికారులు విదేశీయులు వారికి భాషా యథార్థ స్వరూపము తెలియదు ఎవడాశ్రయించునో, ఎవడు తమ మతము మతాభిప్రాయములకు సన్నిహిత బుద్ధియో వాడు వారికి పెద్ద పండితుడు హైందవులైన వారే ఒకప్పుడధికారులుగ నుండవచ్చును వారును హూణ భాషావిశారదులే కాని, తెలుగు లోతు తెలియనివారు ఇందులో ఒక రహస్యమున్నది పాతము చెప్పుటకన్నా వారేది యథార్థ ప్రవర్తన అనుకొందురో యట్లు నడచుట ఎక్కువ ముఖ్యము ఈ గోల కేమిగాని మేము తేపు వెళ్ళెదము

పశు తేపా? నేను వెళ్ళుమని చెప్పువరకు వెళ్ళరాదు

ధర్మా మాయమ్మ ముసలి దొక్కర్తయు ఇంటిలో నున్నది ఇపుడామె వంటగూడ చేసికొనలేకుండ నున్నది ఇంటిలో వంట రెండు పూటలును నా భార్యయే

పశు · అందుకనియే అరుంధతి యట్లు చిక్కియున్నది అమె యొడలిలో ప్రాణములే లేవు

ధర్మా : వంట మానలుగురికే యైనను ఇల్లు బోలెడంత యిల్లు అచాకిరీ యంతయు చేయువరకే దాని పని అగుచున్నది 'తాదూర కంతలేదు మెడకొకడో లన్నట్లు నేనొక పరిచారికను పెట్టుకొని నెల నెలకు దానికెక్కడ నుండి తెచ్చి యీయను? అరుంధతి కేదో జబ్బు కూడనున్నది, మందిప్పించుటకు తాకత్తు లేదు కానీ!

ఇరువురను భోజనమునకు లెమ్మనిరి

మఱునాడు అరుంధతి ధర్మారావులు ప్రయాణమైరి, అనసూయా పశుపతులు పోనీయ లేదు అరుంధతి అన్నది అరుంధతిని నా వెంట పంపినచో నేనుండెదను

పశు ఆ పిల్ల మీ పిల్ల యేనమ్మా! తీసికొని పొండు! అదిగో! అది చూడు నిన్ను పట్టుకొని యెట్లు వ్రేలాడుచున్నదో?

ధర్మా . నీకీ చీరలు నగలును తేలేక నేను బాధపడుచున్నాను, అదికూడ ఎందుకు?

అరుం నాకు చాల తెచ్చుచున్నారు. ఒక వేళ మీకంత కష్టమైనచో నాబదులు దానికి తెండు

ధర్మా : అమ్మో! నిన్ను నేను వదలిపెట్టలేను

అన : నీకీమె ఏదియో మందు పెట్టియుండును

ధర్మా : ఆ దశ తొలగిపోయినది (ఇంకా ఉంది)

షేర్ మార్కెట్‌లలో పెట్టుబడులు



-యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

ఈ వారం మనం డిబెంచర్స్ గూర్చి తెలుసుకుందాము. డిబెంచర్ అంటే అప్పు పత్రం అని అర్థం. ఈ డిబెంచర్స్‌ను ప్రజలకు ఇచ్చే ముందు, ఆ కంపెనీ తమ యొక్క స్థిర ఆస్తులను ఏదయినా బ్యాంక్‌ను ట్రస్టీగా వుంచి, ప్రభుత్వం నిర్ధారించే మేరకు ఋణాలను ప్రజల వద్ద నుంచి తీసుకుంటాయి. క్రిందటి సంవత్సరం వరకు వీటి మీద 15 శాతము వడ్డీని ఇచ్చేవి. అయితే ప్రభుత్వం ఈ మధ్య సవరించిన వడ్డీ రేట్ల ప్రకారం ఏ కంపెనీ కూడా 14 శాతం మించి వడ్డీ ఇవ్వటానికి వీలు లేదు. కాబట్టి ఇప్పుడు ప్రజలకు పంచే డిబెంచర్స్ అన్నీ కూడా 14 శాతం వడ్డీ కల్గి వుంటాయి. కానీ పాతవి మాత్రం 15 శాతంగానే ఉంటాయి.


సాధారణంగా ఈ డిబెంచర్స్‌లో పెట్టిన పెట్టుబడి చాలా భద్రమైనదిగా భావించవచ్చు. ఇంకా చెప్పాలంటే మన నాగార్జున సిమెంట్‌తో కట్టిన ఇంటి లాటిది. నాగార్జున సిమెంట్‌వారు చేసే ప్రకటనలు లాగా, మిమ్మల్ని ప్రేమించేవారు నాగార్జున సిమెంట్‌తో కట్టిన ఇంటిని చూసి ప్రేమిస్తారో లేదో కాని, ఈ డిబెంచర్స్ మీద వచ్చే వడ్డీ మాత్రం తప్పక అలరిస్తుంది. ఇవి సాధారణంగా పోర్టు ఫోలియో మానేజిమెంట్‌లో వృద్ధాప్యపు పెన్షన్ పథకాలుగా, ఒక స్థిరమయిన ఆదాయం వచ్చేటట్టుగా ప్రణాళిక వేసుకోవచ్చు. ఎందుకంటే ఈ రోజు బ్యాంక్‌లు ఇచ్చే వడ్డీ మీకు గరిష్ఠ పరిమితిలో 10 శాతము అదే స్టాఫ్ అయితే 11 శాతం ఇస్తున్నారు. మరి ఈ డిబెంచర్స్ మీద 14 శాతం వడ్డీ వస్తుంటే ఇవి చాలా చాలా మంచివి కదూ.

మీకు మరింత వడ్డీ వచ్చే మార్గం వివరిస్తాను. సాధారణంగా ఈ డిబెంచర్స్‌ని కంపెనీ విడుదల చేసేటప్పుడు కన్నా, స్టాక్ ఎక్స్‌ఛేంజిలలో వీటిని కొంటే మీకు సుమారు 16-20 శాతం వడ్డీ రావటానికి అవకాశం వుంది. ఎలాగంటే ఈ డిబెంచర్స్ స్టాక్ ఎక్స్‌ఛేంజిలలో 10-20 శాతం డిస్కౌంట్‌లలో దొరుకుతాయి. ఉదాహరణకు ఓస్వాల్ ఎగ్రో మిల్స్ అనే కంపెనీ యొక్క 100 రూపాయలు అసలు విలువ కల్గిన డిబెంచర్ మీకు రు. 90 లకే దొరుకుతుంది. ఈ 90 రూపాయల పెట్టుబడి మీద మీకు 100 రు. లకు 15 శాతం వడ్డీ అంటే సుమారు 17 శాతం వడ్డీ వస్తున్నట్లే కదా! అంతేకాక 7 సంవత్సరముల తరువాత ఈ డిబెంచర్స్‌ను కంపెనీ రెడిమేషన్ చేస్తుంది. అంటే మరల కంపెనీ వంద రూపాయలకు కొంటుంది.

ఇలా ఎందుకు దొరుకుతుంది అంటే సాధారణంగా స్టాక్ మార్కెట్లలో వున్నవారికి ఈ 14 లేక 15 శాతం వడ్డీనిచ్చే వాటిని ఇష్టపడరు. వీటిని ఎంతో కొంతకు వదిలించుకుని అధిక లాభాల కోసం షేర్‌ల మీద పెట్టుబడి పెడ్తారు. అంతేగాక మార్కెట్‌ను గూర్చి తెలియని వారు అమ్మో ఈ డిబెంచర్‌లు మాకు వద్దు బాబోయ్ అని అంటారు. ఎందుకంటే వారికి ఈ డిబెంచర్‌లు కూడా షేర్‌ల మాదిరి పెరిగిపోవటం. పడిపోవటం జరుగుతుంది ఏమోనని భయం వలన. సాధారణంగా ఈ డిబెంచర్‌ల విలువకి స్టాక్‌మార్కెట్‌లలో పెద్ద ఎగుడు దిగుళ్ళు వుండవు. చూడండి ఎంత విచిత్రమో. మరి తెలిసినవారు కొనరు. తెలియని వారు కొనటానికి భయపడ్తారు. దీనికి గల కారణం ప్రజలకు వీటిని గూర్చి ఇంతవరకు తెలియచెప్పక పోవటమే. బ్యాంక్‌లను నమ్మే వారిలో కూడా కొందరు వుంటారు వారు ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని తప్ప మిగతావాటిని నమ్మరు. ఈ బ్యాంక్‌లు ఈ రోజున ఇంత నమ్మకాన్ని కలిగివున్నాయి. అంటే వాటి వెనుక 50-60 సంవత్సరాల కృషి ఎందరో మహానుభావుల త్యాగఫలమే. మరి అటువంటి ఈ డిబెంచర్‌లకి కూడా వచ్చేలా చేయాలని నా ఈ ప్రయత్నం. ఈ భగీరథ ప్రయత్నంలో నా కృషి కూడా వుంది అని ముందు తరాలకు నేను కూడా గర్వంగా చాటుకోవాలని నాఆకాంక్ష. ఇంతవరకు వీటిని గురించిన వాస్తవాలని సామాన్య జనావళి లోకి ఎవరూ తీసుకొని పోలేక పోవటం బ్యాంక్‌లకు శ్రీరామరక్షగా వుంది. ఈ డిబెంచర్‌లను గూర్చి ప్రజలకు సరైన అవగాహన వస్తే [illegible]ంగా బ్యాంక్‌ల పరిస్థితి ఎలా వుంటుంది. అంటే ఈ రోజు బజాజ్ ఆటో పరిస్థితిలాగా వుంటుంది. ఒకప్పుడు వీరి స్కూటర్‌లు బ్లాక్‌లో తప్ప దొరికేవి కావు. కాని నేడు అధికమయిన స్కూటర్లు, మోటార్ సైకిళ్ళు మార్కెట్‌లోనికి రావటం మూలంగా వీరు కూడా రిప్రజెంటేటివ్‌లను పెట్టి వారి ఉత్పత్తులని అమ్మవలసి వస్తున్నది. ఈ డిబెంచర్స్‌లో రెండు రకాలు వున్నాయి. (1) నాన్ కన్వర్ట్‌బుల్ డిబెంచర్స్ (2) కన్వర్ట్‌బుల్ డిబెంచర్స్.

నాన్ కర్వర్ట్‌బుల్ డిబెంచర్: వీటిలో పెట్టుబడి చాలా సురక్షితంగా వుంటుంది. కంపెనీ యొక్క లాభనష్టాలతో సంబంధం లేక వీరు నిర్ధారించిన వడ్డీని ఈ డిబెంచర్ కొన్నవారికి ఇవ్వవలస ఉంటుంద.

ఒకవేళ ఇటువంటి కంపెనీ దివాలా తీస్తే, ఈ డిబెంచర్స్‌కి గ్యారంటీగా వున్న ఆర్థిక సంస్థ లేక బ్యాంకు గాని, ఆ కంపెనీ యొక్క ఆస్తులను అన్నిటిని వేలం వేసి వారికి రావలసిన బాకీలను వారు తీసుకొని మిగిలిన భాగం డిబెంచర్స్ కొన్నవారికి పంచుతారు. ఇంకా మిగలితె ఫిక్సిడ్ డిపాజిట్‌లు చేసిన వారికి పంచుతారు. కాబట్టి కంపెనీ ఫిక్సిడ్ డిపాజిట్‌లు సురక్షితమయినవి కావు. కాబట్టి సాధారణ పెట్టుబడిదారులు వాటి జోలికి పోవటం మంచిదికాదు. ఈ డిబెంచర్‌లు కొనేటప్పుడు కూడా దివాలా తీయటానికి అవకాశంలేని కంపెనీలను మాత్రమే ఎంచుకోండి. కొన్ని మంచి కంపెనీల పేర్లు ఇవి:-



	అసలు ధర	మార్కెట్ దర	వడ్డీ
1 ఎ సి సి	రు 100	రు 85	15%
? ఐ టి సి	రు 500	రు 455	15%
3 నాగార్జున - ఫైనాన్స్	రు 100	రు 80	15%
4 ఓస్వాల్ అగ్రో	రు 100	రు 90	15%
5 రాన్‌బాక్సి-లాబ్స్	రు 100	రు 88	15%
6 రిలయన్స్ 'ఎఫ్'	రు 100	రు 92	15%
7 టి టి కె ఫార్మా	రు 100	రు 94	15%
8 ఎ ఐ పి ఇండస్ట్రీస్	రు 100	రు 87	15%

ఇలాటివి వుంటాయి పూర్తి లిస్ట్ యివ్వటానికి స్థలం చాలదు కాబట్టి మీకు దగ్గరలో వున్న ఆథరైజ్‌డ్ స్టాక్ బ్రోకరని మాత్రమే సంప్రదించండి గత సంచికలో ఇన్వెస్టర్‌ల యొక్క వుపయోగార్థము నేను 5 షేర్లు యిచ్చాను గుర్తుంది వుంది వుంటుందికదా!

డిబెంచర్స్‌ను ప్రతి కంపెనీ కూడా వాటి అసలు దరకి కొంత తగ్గించి విడుదల చేస్తాయి 6–7 సంవత్సరాల తరువాత అంటే మరల ఆ కంపెనీ డిబెంచర్స్ వున్నవారి దగ్గర నుంచి కొంటాయి కొన్ని కంపెనీలు అయితే 5 శాతం ప్రీమియం (ఎక్కువ) కూడా యిస్తాయి కొన్ని కంపెనీలు డిబెంచర్‌లను విడుదలచేసి 1 సం గడిచిన తరువాత నుంచి కొంతమేరకు వాటి అసలు దరలకు కొంటూ వుంటాయి దీనికి మొదట వచ్చినవారికి మొదటి

షేర్‌మార్కెట్‌లలో పెట్టుబడులు

యిచ్చే పద్ధతిలో సాగుతాయి అంటే ఎవరు ముందు అడిగితే వారికి ఈవిధంగా అవకాశం లేనివాటిని మరల ఇన్వెస్టర్‌లు స్టాక్ మార్కెట్లలో అమ్ముకొనే వీలు కూడా వుంటుంది కాని అదే ఫిక్సెడ్ డిపాజిట్ అనుకోండి ఈరకమైన లాబాలు వుండవు బాంక్‌లో అయితే ఫిక్సెడ్ డిపాజిట్‌లమీద మీరు 75 శాతం మాత్రమే అప్పు తీసుకోవచ్చు అది కూడా బాంక్‌వారు మీకు చాలా మహా పకారం చేసినట్లు పోజ్‌కొడూ యిస్తారు మామూలుగా మన బ్యాంక్‌లలో జరిగే తంతు ఏమంటే మీరు డిపాజిట్ చేస్తాను అంటే బాంక్‌వారు చాలా ఆదరణతో కాఫీ కాని కూల్‌డ్రింక్ కాని ఆఫర్‌చేస్తూ సకల మర్యాదలు చేస్తారు అదే ఒక చిన్న పరిశ్రమను పెడుతున్నాను అప్పు యివ్వండి అంటే ఒక కుష్టురోగిని చూసినట్లు చీదరిస్తారు ఇది సాధారణంగా జరిగే తంతు (కొందరు మినహాయించి) దీనికి కలకారణం ఈ బ్యాక్‌లలో పనిచేసే సిబ్బందికి వారికి డిపాజిట్ చేసేవారు ఎంత ముఖ్యమో అప్పు తీసుకునేవారు కూడా అంతే ముఖ్యం అన్న సంగతి తెలియక పోవటమే

మొన్న నా హైదరాబాద్ ట్రిప్‌లో మా గురువుగారైన శ్రీ గ్లాక్సో సోమరాజుగార్ని కలుద్దామని నాగార్జున సిమెంట్స్‌కి వెళ్ళాను (గ్లాక్సో సోమరాజు ఏమిటి అని అడుగుతున్నారా? సాదారణంగా మందుల పరిశ్రమలో పనిచేసినవారికి, వారు పనిచేసిన సంస్థలు వారి యింటిపేర్లుగా మారుతూ వుంటాయి ఉదాహరణకు హిమాలయ పార్థసారధి, సబా శ్యామలరావుగార్ల పేర్లు కూడా యిలాటివే) ఆయన అందించిన చక్కని టీ త్రాగి ఉభయకుశలోపరి తెలుసుకుని, వారి కంపెనియొక్క మానేజింగ్ డైరెక్టర్ శ్రీ రామచంద్రరాజుగార్ని కలవటం జరిగింది ఆయన వారి కంపెనీ యొక్క ప్రగతి తెల్పుతూ 3 సంవత్సరాల క్రితం పెట్టిన లక్ష రూపాయల పెట్టుబడికి యింతవరకు 70 వేలు లాభశాతంగా ప్రజలకు యిచ్చామని తెల్పుతూ చాలా విజయగర్వంతో చెప్పారు అవునూ యిది కూడా డిబెంచర్‌లాగా బాగుందే అనుకొన్నాను మరి అప్పుడు తెలియని ఇన్వెస్టర్లకి యిప్పుడు పెట్టుబడిపెట్టే అవకాశం ఏమైనా వుందా అని అడిగాను దానికి ఆయన యిలా అన్నారు మేము త్వరలో రైట్ యిస్యూతో రాబోతున్నాం కదా అని మరి యిన్వెస్టర్‌లూ ఆలోచించండి 3 సం.లలో 70 శాతం లాబం పంచిన సంస్థ అంతేకాక వీరి షేర్ ధరను ఎప్పుడూ మని ఫ్లోట్ చెయ్యలేదుకూడా, అయినప్పటికీ దీని ధర 13–14 రూపాయల మధ్యవుంది సిమెంట్ పరిశ్రమ ఈవేళకాకున్నా 1990కి బాగా అభివృద్ధిచెందే అవకాశం వుంది స్వల్పకాలిక లాభాలకోసం ఆశించకపోతే వీటిల్లో పెట్టుబడి బాగానే వుంటుందిసుమా

వచ్చే వారమే కన్వర్ట్‌బుల్ డిబెంచర్స్ గూర్చి తెలుసుకొందాము □


1వ వారం
2వ వారం
3వ వారం
4వ వారం
5వ వారం
చూడండి!
కేవలం 6 వారాల్లో త్వరగా
మీ ఛాయ మెరుగవుతుంది
6వ వారం
క్లియర్•టోన్
ద్వారా ఛాయ మెరుగయ్యే పథకం
మీ ముఖంపైన ఛాయ మరింత మెరుగ్గా మిలమిల మెరిసేలా, ప్రకృతి మీకిచ్చిన వరంలా.
క్లియర్•టోన్ ఛాయను మెరుగు పరిచే క్రీమ్. చేస్తుందిది నిజం.
క్లియర్•టోన్‌ని రోజుకి రెండుసార్లు మృదువుగా రాయండి. దానిలోని మృదుత్వాన్ని మీ చర్మంలో లోపలికి ఇంకుతూన్న అనుభవాన్ని పొందండి —మిగిలేదిక కేవలం అద్భుతమైన ఆ సుగంధం. క్లియర్•టోన్ యొక్క 4 విధాల చర్య యిక మొదలు.
అద్వితీయమైన తీరులో చర్మపు ఛాయని మెరుగు పరిచే పదార్థం (మరే క్రీములోనూ లేదు యిది), మీ చర్మం లోపలనుంచి ప్రకృతి సహజమైన ఆ మెరుగు మెరుపును పునరుజ్జీవితం చేస్తుంది.
సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు రోజంతా రక్షనిస్తుంది, సూర్యకిరణాల నుంచి నల్లబడకుండా.
సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా కోమలంగా యవ్వనంలోని సేవరంగా ఉండే ఆ లక్షణాన్ని తీసుకొస్తుంది.
వారాలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా మాసిపోతాయి. అలా చూస్తూచూస్తూ ఆరు వారాలు తిరిగేసరికల్లా క్లియర్•టోన్ తెచ్చే ఆ తేడాని మీరే చూస్తారిక-దేశమంతట్లోని వేలకి వేల స్త్రీలూ ఇప్పటికే వాటి అనుభవంలోకి తెచ్చుకున్న ఆ అనుభవాన్ని.
క్లియర్•టోన్ తెచ్చే మెరుగైన ఛాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?
Clear·tone
the perfect fairness cream
లండన్• ప్యారిస్•న్యూయార్క్

మార్పు

టి. సంపత్ కుమార్

కల్పన భర్త రాక కోసం ఆతురతతో ఎదురు చూస్తుంది. సాధారణంగా ఆఫీసు నుండి ఆపాటికి ఇంటికి చేరుకొనేవారు. క్షణ క్షణం భయాందోళనగా ఉంది. కాలింగ్‌బెల్ విని తలుపు తెరిచేందుకు పట్టే ఆలస్యానికి కూడ భరించలేకుండా ఉండేందుకుగాను కల్పన తలుపు మరీ తెరిచి ఇంటి ముందు నిలకడలేని మనస్సుతో ఎదురు చూస్తున్నది– భర్త రమణమూర్తి కోసం.

ఆ రోజు కల్పన అంత కంగారు పడటానికి కారణం ఇంకేమీకాదు. తాముండే కాలనీ దగ్గరలో టెర్రరిస్టులు విచ్చలవిడిగా ఇరవైమందిని లింగబేధం లేకుండా, వయస్సు తారతమ్యాలు అసలే పట్టించుకోకుండా ఘాతుకంగా కాల్చారన్న విషయం చుట్టుప్రక్కలా ప్రాకిపోవడమే! దీనితో



భర్తలు ఇంకా ఇళ్ళకు చేరుకోని భార్యలందరికి విపరీతమయిన టెన్షన్ వచ్చేసింది. టెర్రరిజం మొదలయినప్పటి నుంచి ఢిల్లీలో నివసించే కల్పనకు రోజూ సాయంత్రం ఆఫీసు నుండి క్షేమంగా తిరిగి వచ్చిన భర్తను చూసుకొనేసరికి గండం గడిచినంత సంతోషాన్ని పొందుతుంది. అలాటి ప్రతిరోజును జీవితం ప్రసాదించే బోనస్ దినంగా లెక్కిస్తుంది కల్పన పాపం!

దూరంగా బ్రీఫ్‌కేసును ఊపుకుంటూ వస్తున్న మనిషి నడకను కల్పన గమనించింది. ఆ నడక కదలి వస్తున్న తన దైవమే అని కూడా కల్పనకు తెలుసు. మంగళసూత్రాన్ని పైట కింది నుండి తీసి కళ్ళ కద్దుకుంటే కాని ఆమె మనస్సుకు కుదుటపడలేదు. రామకృష్ణాపురంలోని వేంకటేశ్వరుడికి ఐదు కొబ్బరికాయల బాకీ అయ్యింది. మరునాటి రెండు రోజులు శని ఆదివారాలు కావున ఎలాటి టెన్షన్ లేకుండా ఉండవచ్చునని ఎంతో మురిసిపోతూ, రమణమూర్తికి ఎదురుగా పరుగెత్తుతూ వెళ్ళి బ్రీఫ్‌కేసును అందుకుంది. క్షణం క్షణం తాను అనుభవించిన భయాన్ని సంతోషం మరియు తత్తరపాటులతో మిళితమయిన మాటల్లో కల్పన తెలుపుతేరమణమూర్తే మోలాసాఫికల్‌గా తీసుకొని, "ఎలా రాసి ఉంటే అలా అవుతుందిలే" అంటూ కొంటెగా కల్పన వైపు చూస్తూ టెర్రరిస్టుల నుండి తప్పించుకొని వచ్చినానన్నంత ధీమాతో ఫోజు పెట్టాడు.

టెర్రరిస్టుల స్టెన్‌గన్‌లకు గురయినవారి గురించి, వారి కుటుంబాల గురించి మరునాటి దినపత్రికల్లో వివరంగా తెలిపారు. భర్తలను కోల్పోయిన భార్యల గురించి, భార్యలను కోల్పోయిన భర్తల విషాదాలు కల్పన రమణమూర్తులను ఎంతగానో దుఃఖింపజేసాయి. చనిపోయిన వారిలో ఓ ముగ్గురు తెలిసిన వారుండడం వల్ల వారిద్దరి మనసులు ఇంకాపీకుతూనే ఉన్నాయి.

రమణమూర్తి కల్పనలు ఈ మధ్య ప్రతి చిన్న పనికి ఇద్దరు కలిసి బయటకు పోవడం చుట్టుప్రక్కల వారందరిని ఆశ్చర్యపరచింది. కూరగాయలకైనా, రేషన్ తెచ్చుకోవాలన్నా, ఏ ఒకరికి కొద్దిగా తెలిసిన వారింటికైనా ఇద్దరు కలిసి వెళ్ళటం కాలనీలో అందరికి తెలిసిపోయింది. వాకింగ్‌కు అనుకోడానికి కూడ వీలు లేనంత దూరంలో ఉన్న మిల్క్ బూత్‌కు కూడ ఇద్దరు కలిసి వెళ్ళి తేవడం అర్థం కాని ప్రశ్న అయింది. రమణమూర్తి హేర్ డ్రస్సింగ్‌కు వెళ్ళినా కల్పన వెంబడి వెళ్ళటంఎవరికి తెలియలేదు కాని మాటల సందర్భంలో ఆ రోజు సాయంత్రం ఇంటికి వచ్చిన మిసెస్ అగర్వాల్ 'పొద్దున మీ కోసం వచ్చానండీ – మీ ఇంటికి తాళం వేసి ఉంది" అని అన్నప్పుడు కల్పన చెప్పింది. "మూర్తిగారి హేర్ డ్రెస్సింగ్‌కు కలిసి వెళ్ళాము". మరో రోజు ఇలానే మూర్తిగారు ఇంట్లో లేని సందర్భం వస్తే భార్యతో వుమెన్స్ క్లబ్ పరకు వెళ్ళినట్టు తెలిసింది. ఈ రెండు సంఘటనలు



మొదటి పేజి [illegible] పనిచేసి కల్పనా మూర్తులు ప్రతి చిన్న పనికి కలిసి వెళ్ళే విషయం కాలనీ అంతా బాగా తెలిసిపోయి సమాధానం దొరకని ప్రశ్నగా ఉండిపోయింది. కొన్ని కుటుంబాలో అయితే చిన్న చిన్న చిలిపి పోట్లాటలు కూడ మొదలయ్యాయి. "మీరు బయటకు అసలే తీసుకెళ్ళరు. [illegible] ఉండాలి" అంటూ కల్పనామూర్తులను ఉదాహరణంగా తీసుకోవడం మొదలుపెట్టారు కొందరు భార్యలు. మారాం చేసే భర్తలకైతే మంచి అవకాశం దొరికింది. ఈ తెలివి పొందిన భర్తలు కల్పనామూర్తుల పేరుతో భార్యలతో అవసరమయిన చోట్లకు వెళ్ళటం ప్రారంభించారు.

కాలక్రమేణా కల్పనామూర్తులకు "ఏక్ దూజే కేలియే" జంట అనే పేరు పడిపోయింది. కాని సినిమా [illegible] కూడదని మనస్సులో కోరుకున్నారు [illegible].


టెర్రరిజం [illegible] కల్పనామూర్తులు ఇద్దరిలో ఏ ఒక్కరు [illegible] మరొకరు ఒంటిగా బతికే బాధలు పడకూడదని, ఎటు వెళ్ళినా ఏకంగా కలిసి తిరగాలని తీసుకున్న నిర్ణయమని కాలనీలో ఎవరికి తెలియదు.

తాము దగ్గరవడమే కాక తోటి జంటల జీవితాల్లో మార్పులు తెచ్చిన కల్పనా రమణమూర్తులు మాత్రం ఎప్పుడూ టెర్రరిస్టుల దాడికి గురికాలేదు ☐

ఉచితం!

ఒక అపూర్వమైన

దొర్లుతు వెళ్ళే గిలక



త్వరపడండి! స్టాకులు పరిమితం

ప్రతి సెరిలాక్ ప్రమోషనల్ డబ్బాతో బాటు

అందమైన ఈ రంగు రంగుల గిలకతో మీ పాపాయి ఆడుకుంటుంటే చూసి ఆనందించండి కాస్త తోస్తే చాలు ఈ గిలక అన్ని వైపులా నేలంతా దొర్లుకుంటు పోతుంది అది చూచి మీ పాపాయి కేరింతలు కొడతాడు మీరు కొనుగోలు చేసే ప్రతి సెరిలాక్ ప్రమోషనల్ డబ్బాతోబాటు ఈ అందమైన గిలకని ఉచితంగా తెచ్చుకోండి

4 నెలల నుంచి మీ పాపాయికి పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి దీన్ని సెరిలాక్ లాభంతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం

పోషకాహార లాభం

సెరిలాక్ ప్రతి మోతాదులోను (ప్రతిసారి మీ పాపకు తినిపించే సెరిలాక్ లోను) మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు ప్రొటీన్లు కార్బొహైడ్రేట్లు క్రొవ్వు పదార్థాలు విటమిన్లు ఖనిజాలు అన్నీ ఉన్నాయి మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్టుగా సరైన పాళ్ళల్లో అన్నీ సమతూకంలో ఉన్నాయి

రుచి లాభం

సెరిలాక్ మంచి పోషక పదార్థాలకు మంచి రుచిని కలిపింది పాపాయిలకు సెరిలాక్ రుచి భలే ఇష్టం

సమయం ఆదా లాభం

సెరిలాక్ ముందుగా వండినది దానిలో పాలు పంచదార ఉన్నాయి దానిని వెచ్చటి నీటిలో కలిపితే చాలు క్షణంలో ఆహారం తయారు

ఎంపిక లాభం

పాపాయికి ఆహారం తినిపించడం మరింత ఆహ్లాదకరంగా చేసేందుకు యిప్పుడు ఎంచుకునేందుకు రెండు రకాల సెరిలాక్ దొరుకుతోంది 4 నెలల నుంచి సెరిలాక్ వీట్ 6 నెలల తరువాత కొత్త సెరిలాక్ ఆపిల్

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారు చేయడంలో పరిశుభ్రతను పాటించేందుకు డబ్బా మీద సూచనలను జాగ్రత్తగా పాటించండి



మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం

R K SWAMY/FSL/5015 TE

వారఫలం

29-4-1988 శుక్రవారం నుండి 5-5-1988 గురువారం వరకు

★ **మేషం:** మీరు విశేష ప్రజ్ఞావంతులు అట్టయ్యు అపుడపుడు యిబ్బందులకు గురికాక తప్పదు రాశియందున్న "గురుడు" ఏ విధంగా ఉపకారిగాడు. మంచి దినాలు ముందున్నాయి ముద్రణా యంత్రాంగాన పని చేయువారికి సర్వానుకూలం స్త్రీలకు ఆదాయం కార్యానుకూలం, వృత్తి మార్పు

★ **వృషభం:** అనుకూల మిత్ర సమాగమం ఉద్యోగం కొరకు యత్నించిన వారికి మేలున్నది వారమంతా యోగప్రదం కాకున్నా, చివరి రెండు రోజులు అనగా 'బుధ, గురు వారాలు లాభదాయకం కొందరు రాజకీయాలందు ప్రవేశింప తగునా? కాదా? అనుకొంటారు బెంగలేదు దిగవచ్చు స్త్రీలకు యోగాధ్యమైన వారమే

★ **మిధునం:** నూతన మిత్ర సమాగమం శుభ ప్రశంసలు వృత్తియందు వికాసం అయిన వ్యాధి ఆదరించ వలసిన పరిస్థితు లుంటాయి సంతాన సంబందంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలం రాజకీయంగా అనుకున్నంత మేలైన కాలం గాదు, గ్రహించండి స్త్రీలకు ఒడిదుడుకులకు గురి కారాదు, ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి

★ **కర్కాటకం:** సంవత్సర మంతా మీకు అనుకూలం వారం, వారం, ప్రతి దినం సాదారణంగా లాభదాయకమని గ్రహింపక తప్పదు ఉద్యోగ రీత్యా అభివృద్ధి అంటే ప్రమోషన్ రావచ్చు వృత్తి యందు వికాసం స్త్రీలకు రాజకీయా లందు ప్రవేశం ఉంటే మేలే బంధు మిత్ర సమాగమం, స్వల్పాదాయం గలవారం

★ **సింహం:** ఒకానొక విషయంలో మీకు సర్వాను కూలత గలవారం శుభ కార్యాచరణకు అనుకూల సమయం, దిగవచ్చు అలాంటప్పుడు 'మూఢము' లను గుర్తించి మెలగ వచ్చు స్థితి గతులందు సర్వాను కూలత చేకూర గలదు స్త్రీలకు కళారంగాను భవం గల వారికి అనుకూలం రాజకీయాలందు తల దూర్చకండి

★ **కన్య:** కానివర్గ మున్నది మీకు ఈ మాట ఏనాడో గమనించారు గాని, ప్రయోజనం? కృషి లోపం చేయకండి ఉద్యోగంలో చక్కని అవకాశ మున్నది అయినా ఆరోగ్యాన్ని కాపాడు కోవటం అవసరం గదా! స్త్రీలకు సుఖం, ఆనందం, అధికార ప్రీతి గ్రహించండి

★ **తుల:** ఏమేమో జరుగు తుందని బాధపడినారు ఎవరెవరో యిబ్బందులకు గురి చేసారని బెంగ పడ్డారు 'కోర్టు వ్యవహారాలు బాధాకర మనుకొన్నారు అలాంటి దేమీ లేదు అంతా అనుకూలమే స్త్రీలకు: వృత్తి రీత్యా అనుకూలం

★ **వృశ్చికం:** ఇంట శుభం తారుమారవు తుంది తెలిసి చేసిన తప్పుకు క్షమాపణ లేదు అదిక ఆదాయ మున్నది అయినా శ్రమింపక తప్పదు అప్పు లున్నాయి అధికారుల బెడద యున్నది స్త్రీలకు సుఖానందం వృత్తి యందు అనుకూలం, మిత్ర సమాగమం గ్రహించండి

★ **ధనుస్సు:** బంధు మిత్రులు రానున్నారు ఒక మాటకు ఒకటి విరోధంగా మాట్లాడవలసి రావచ్చు ధనాదాయమున్నా, చెప్పరాని ఖర్చులకు లోను గావలసి యుండును కళారంగాన అనుకొన్న అవకాశ మొకటి, లభించినది ఒకటిగా గమనిస్తారు స్త్రీలకు నూతనోద్యోగ సంబంధపు టాలోచనలు, స్వల్పాదాయం

★ **మకరం:** శనిగ్రహ బాద ఉన్నదని, అందువలన పనులు జరుగుట లేదని ఆశిస్తారా? అలాంటి దేమీ లేదు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి, అంతేచాలు కళారంగ ఖ్యాతి అతిశ యిస్తుంది సినిమా ఛాన్సులకై పోరాడు తున్నారా? మేలే స్త్రీలకు ఉద్యోగ రీత్యా అనుకూలం మాటకు విలువ పెరుగుట నిశ్చయం

★ **కుంభం:** ఆదాయ మున్నది అనుకూలు రున్నారు శుభం జరుగుటకు అవకాశ మున్న వారం వృత్తియందు అధికాదాయమున్నది దూరాబారాల నుండి మిత్రులు రానున్నారు కృషి లోపం చేయకండి, అనుకూల సమయం స్త్రీలకు ఈ వారమా? ఈ సంవత్సర మంతా మేలే మరి శ్రమించుట అవసరమేగా!

★ **మీనం:** దన వసతి, రెంట గురుడు, వ్యయాన రాహువు దశమంలో రజితమూర్తి శని యోగదాయకులు, వ్యాపారాను కూలం వృత్తి యందు మేలు, శుభ కార్యాలోచనలకు అవకాశం బంధు మిత్ర సహాయం గల వారంగా గ్రహించండి స్త్రీలకు కృషి యందు అనుకూలం అధిక రాబడి, మిత్రానుకూలం

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

భారతీయ క్రికెట్ రంగంలో క్రొత్త తార

డబ్ల్యు. వి. రామన్

"మద్రాసువాసులకు పొంగల్' రోజు క్రికెట్ పోటీ తిలకించటం అలవాటు అందుకు కారణము మన దేశం పర్యటించు విదేశ క్రికెట్‌జట్లు కార్యక్రమములో సాధారణముగా సంక్రాంతి రోజు మద్రాసులో టెస్టు కాని, ఒక రోజు అంతర్జాతీయ పోటీ జరుగునట్లు నిర్ణయము చేయబడుతూంది ఆవిధముగా కార్యక్రమము ఏర్పాటు చేయుట అనవాయితీగా వచ్చుచున్నది. ఈ ఏడు మద్రాసు వాసులకు 'పొంగల్' క్రికెట్‌లో మరొక 'స్వీటు" స్థానిక ఆటగాడు మొదటిసారిగా పండుగ ముందు రోజు వెస్టిండీస్- ఇండియా మధ్య జరిగిన పోటీలో మన దేశ జట్టులో మొదటిసారిగా అవకాశము లభించడం, అతను అద్భుతముగా ఆడి అందరి ప్రశంసలు పొందడం ఆ క్రీడాకారుడు 23 ఏళ్ళ డబ్ల్యు వి రామన్


వక్కేరి వెంకటరామన్ 1965 మే 23న మద్రాసులో జన్మించారు ట్రిప్లికేన్ నివాసి. బొంబాయిలో గల మాతుంగ, దాదర్‌లాగ ట్రిప్లికేన్‌కి అనేక మంది అగ్రగామి క్రికెటర్లను రూపొందించిన ఘనత ఉన్నది తండ్రి క్రికెట్ అభిమాని క్వాలిఫైడ్ అంపైర్ రామన్ ట్రిప్లికేన్ హిందూ హైస్కూల్ విద్యార్థిగా 'టెన్నీసు బంతి"తో ఎడమ చేతితో బౌలింగ్ చేసేవాడు. కొద్ది కాలములోనే స్కూల్ జట్టుకి స్థానిక జూనియర్ జట్లలో అవకాశము లభించినది అతని ప్రతిభకు గుర్తింపు లభించినది స్థానిక "లీగ్ పోటీలలో ఆడేవాడు 16వ ఏటనే ప్రథమశ్రేణి లీగ్ పోటీలలో పాల్గొని ఒకే యిన్నింగులో 100కు పైగా పరుగులు, 9 వికెట్లు కైవసం చేసుకున్నాడు తమిళనాడు రాష్ట్ర జూనియర్ జట్టు సభ్యునిగా అయిదు ఏళ్ళ క్రితం ఆది విజయాలు సమకూర్చాడు

1982– 83లో తమిళనాడు జట్టుతో రంజీ ట్రాఫీ" పోటీలో మొదటిసారిగా ఆడాడు అతని బ్యాటింగ్ ప్రతిభకు ప్రశంసలు లభించాయి ఢిల్లీలో జరిగిన పోటీలో తన రాష్ట్ర జట్టు విజయానికి సహాయ పడ్డాడు ఆ రోజు పోటీ తిలకించిన జాతీయ క్రికెట్ సెలక్టర్ హనుమంత్‌సింగ్ రామన్ నైపుణ్యానికి బహుమతిగా 1983–84లో మన దేశం పర్యటించిన వెస్టిండీస్ జట్టుతో త్రివేండ్రంలో ఆడిన, అండర్ 22' జట్టులో స్థానము కల్పించారు రామన్ ఆ పోటీలో 10 వికెట్లు కైవసం చేసుకొనుటయే గాక ఎవ్ రిచర్డ్స్‌ను మరి ముగ్గురిని బౌల్డ్ చేసి ఔట్ చేసాడు

1985లో జింబాబ్వే పర్యటనకు వెళ్ళిన మన దేశ "యువత జట్టు' (యూత్ టీమ్)లో కొద్దిలో స్థానము కోల్పోయాడు జింబాబ్వే క్రికెట్ సమాఖ్య మన జట్టులో కొందరు టెస్టు క్రికెట్‌లకు స్థానము కల్పించ వలసినదిగా కోరుట వలన రవిశాస్త్రి, మణీంద్రసింగ్‌లు "బెర్త్'లు లభించాయి 1986లో మన దేశం డేవిడ్‌గోవర్ సారధ్యమున పర్యటించిన ఆంగ్ల జట్టుతో హైదరాబాద్‌లో దక్షిణ మండలం జట్టుతో ఆడిన పోటీలో రామన్ అద్భుతముగా ఆడాడు ఒకే యిన్నింగ్సులో అయిదు వికెట్లు సాధించటమే గాక బ్యాటింగ్‌లో కూడా ప్రతిభ చూపాడు

1986 దిలీప్ ట్రాఫీ పోటీలలో రామన్‌కు మరొక అవకాశము లభించినది బొంబాయిలో దక్షిణ మండలం, పశ్చిమ మండలం మధ్య జరిగిన పోటీలో పశ్చిమ మండలం 516 పరుగులతో యుండగా దక్షిణ మండలం 391 పరుగులతో యున్నది అప్పుడు రామన్, 'బి అరుణ్‌ల ద్వయం 244 పరుగులు చేసింది అరుణ్ 149, రామన్ 95 పరుగులు చేసారు దక్షిణ మండలం జట్టు 700కు పైగా పరుగులు చేసి గెల్చినది సునీల్ గవాస్కర్ ప్రశంసించి, వర్ధమాన భారత క్రికెట్ ఆటగాడు అవగలడని అన్నారు

రాజ్‌కోట్‌లో యిప్పటి వెస్టిండీస్ పర్యటనలో జరిగిన ఒక రోజు అంతర్జాతీయ పోటీలో రామన్ ఆడాడు రామన్ 95 పరుగులు చేసాడు ఫీల్డింగ్‌లో కొంత నిరాశ కలిగించాడు ఆ తర్వాత పొంగల్ పండుగ రోజులలో 'చేపాక్' టెస్టులో ఆడే అవకాశము లభించినది ప్రతిభకు ప్రశంసలు లభించాయి రామన్ తన మొట్ట మొదటి టెస్టులో వికెట్ సాధించి అగ్రగాముల జాబితాలో చేరాడు ఇదివరలో యిటువంటి ఘనత ఎస్ ఎ బెనర్జీ, మనోహర్ హర్డికర్, వి వి కుమార్, చేతన్ శర్మలకి దక్కింది మంచి భవిష్యత్తు గల వర్ధమాన క్రీడాకారుడైన రామన్ మద్రాసు టి ఐ ఎస్ గ్రూప్ వారి సుందరం యిండస్ట్రీస్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా



డబ్ల్యు. వి రామన్

ఉన్నాడు

1988లో మన క్రికెట్ రంగములో నరేంద్ర హిర్వానీ, అజయ్ శర్మ, కిరణ్ మోరీ, రామన్‌లు క్రికెట్ రంగ నూతన తారలు ప్రతిభకు గుర్తింపు లభించాలంటే కొంత అదృష్టము కూడా కలసి రావాలి మన అగ్రగాములు గాయపడుటతో వీరికి అవకాశము దక్కినది, లేకుంటే

– ముకరమ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor. M. Madhava Rao, Chief Editor S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667



దూరదర్శనం

లత

తెనాలి రామకృష్ణ

ఈ వారం కథ చెట్టు సాక్ష్యం ఒక వ్యక్తి ఒక వ్యక్తిని మోసగించి బుకాయిస్తుంటే అక్కడున్న చెట్టు సాక్ష్యం చెపుతుందని నేరస్థుడిని బయపెట్టి నిజం చెప్పించటం

అశోక్‌కుమార్- అశోక్‌లు బాగా నటించారు ప్రస్తుతం ఇది ఒకటే కాస్త బాగున్నటి వి నాటకం మూడు పద్యాలు చక్కనివి వినిపించారు మోసపోయిన బ్రాహ్మడు బాగా నటించాడు

మీరూ ఆలోచించండి

ఈ చెత్త నాటకం ఈ వారం ప్లాటు సిస్టం మంచిదనీ ఏ బాష అయినా ఏ కులమయినా కలిసుండాలనీ మనకి తెలియ చెప్పింది- మనం ఆలోచించనట్టు

ఒక్కళ్ళూ వత్తులూ అవీపెట్టి మాట్లాడలేదు బారతదేశం లాంటి పదాలు కొల్లలుగా ఉన్నాయి ఏదో ఇదో పురాకృత ప్రారబ్ధం

వెంటనే ఏమిసేతురా లింగా అని బాలమురళీ గారు ఘోరంగా బాదపడ్డారు ఆ నాటకానికి ఈయన పాట ఉపశృతిలాగా ఉంది

పాట పెట్టబట్టి బ్రతికాం

అధికార్

స్త్రీల హక్కుల్ని గురించిన కొత్త సీరియల్ నాటిక సుమన్ భర్త చనిపోతాడు మామా మరిదీ ఇన్సూరెన్స్ పాలసీకి ఆశపడతారు కాని న్యాయస్థానం మృతుడి భార్యగా సుమన్‌కే ఆ డబ్బు ఇస్తుంది స్త్రీల హక్కుల్ని గురించి వివరణ బాగుంది కాని బాల విధవ సుమన్ మళ్ళీ పెళ్ళి చేసుకుంటే ఈ ఆస్తి హక్కు నిలుస్తుందా?? కన్న తండ్రికీ సోదరుడికీ వారసత్వం ఉండదా? రేపు సుమన్ కొడుకు పెద్దవాడై తండ్రి ఆస్తికి వారసుడైన తరువాత నడియవ్వనంలో ఉన్న తల్లిని చూడక పోతే ఆమెగతి- తన మామగారి గతికి భిన్నంగా ఉండదుగదా? దీనికి న్యాయస్థానం ఏం చెపుతుంది?? అన్నీ ప్రశ్నలే

భలే సుబ్బారావు

నాటిక మూలకథ- కన్నడం లాగుంది- ఎవరో మురళీ మనోహర్

సుబ్బారావు చేసిన తెలివి తక్కువ పనులు కలిసి వస్తాయి అదీ ఈ నాటకంలో విషయం

పరమానందయ్య శిష్యుల కథలు మోడరనైజ్ చేశారు బాగున్నదా? ప్రారంభంలో నే పళ్ళు రాలటం చూపించారు గొప్పగాలేదు అయినా ఇలాటి నాటకాల బాధ ఇప్పుడే వదలదు ఇదంతా హాస్యమని ప్రేక్షకులు అనుకోవాలి కాని చాలా అధ్వాన్నమైన ఐ క్యూ టి వి ది- శ్రీ రామరామ సుబ్బారావు కథ యమ విసుగ్గా ఉంది సుబ్బారావు ఫరవాలేదు అమాయకంగా మొహం పెట్టాడు

హానీ- అన్ హానీ

యధార్థ సంఘటనలు ఆధారంగా ఇస్తున్న నాటక గుచ్ఛం అధికార్- స్త్రీ, కశిటి- హానీ అన్ హానీ యధార్థ సంఘటనలు ఆధారంగానే వస్తున్నాయ్ స్త్రీ అయిపోయినా- వారానికి మూడు యధార్థ సంఘటనల నాటకాలే ఇస్తున్నారు- ఒక పిల్ల తన తాత కథ చెపుతుంది

ఒక డాక్టరుని ఒక ముసలాడు తీసుకెళ్ళి ఒక పాడు బంగళాలో రోగిని చూపిస్తాడు మరునాడు డాక్టరు వెళ్ళి చూస్తే ఎవరూ ఉండరు కాని డాక్టరు భార్యకి ఒక అష్రఫీ ఫీజు ఇస్తారు ఎవరో?

అంటే ఇది ఏ క్లాసు దయ్యాల కథ రాత్రి తొమ్మిదిన్నరకి ఇది చూపిస్తే పిల్లలు దడుసుకుంటారు నాటకం తీయటం బాగుంది కాని ?

శక్తి

జయకాంతన్ కథలు- ఈ వారం బరొసా అనే కథ

ఒక స్వర్ణకారుడు జీవితం అంతా కష్టపడి నాలుగువేలు తన స్త్రీకి మిగిల్చి అల్సరుతో చనిపోతాడు ఈ కథలో కొత్త ఏం లేదు


చాలా సామాన్యంగా ఉంది చివరకి జయకాంతన్ కథల్లో కూడా సారం కనపడటంలేదు కొంచెం ట్రెండ్ మార్చి 'సిల నేరంగళ్ సిల మనిందర్‌గళ్' నవల ఇస్తే బాగుండును, లేకపోతే 'ఉన్నైప్పోల ఒరువన్' అయినా ఫరవాలేదు


ఇందులో స్వర్ణకారుడు గొప్ప త్యాగం చేశాడు గాని ఆ స్త్రీ ఏడవనే ఏడిచింది ఏదో ఉంది ఈ శక్తి యధార్థ సంఘటనల పదపట్టనల కింద ఇలాటి నాటికలు నలిగి నల్లేరవుతున్నాయ్- ఏదో పరవాలేదు అద్భుతంగాలేవు

రామాయణ్

ఈ తడవ శుక చారకులనే గూడచారులిద్దరు రాముని స్కందావారంలో ప్రవేశిస్తారు వారిని విబీషణుడు పట్టుకుని శ్రీరాముడికి అప్పచెబుతాడు- శ్రీరాముడిని వారు శరణాగతి అడుగుతారు వాళ్ళని విడుదల చేసి- ఇక్కడ చూసినవీ విన్నవీ చెప్పమంటాడు రాముడు

రావణుడు కోప్పడి త్రిలాట పర్వతం మీదికెక్కి రాముడికి ముఖాముఖి ఎదురవుతాడు ఈ వారం కథ ఇది- బాగున్నది తీగ కొంచెం లాగుతున్నట్టుంది ఎదయినా రామాయణం రామాయణమే □





మీ హోదాకి, హుందాతనానికి, దీనికి సాటి మరేదీ లేదు
This Summer
Try...
MANSION
HOUSE
DRY
Meher/Indu


హైదరాబాద్ నోట్‌బుక్

మ్యాజిక్ స్కూలు వార్షికోత్సవం

అరవై నాలుగు కళలలో ఒకటి, ఇంద్రజాలం దీనిని ఏకాగ్రత ఆసక్తి వున్న వారెవరైనా అభ్యసించి ఐంద్రజాలికుడు కావచ్చు దీనిని అబ్యసించడానికి బాలానందం మేజిక్ హిప్నాటిజం పారశాల పెట్టి నేర్పుతున్నది ఈ పారశాలలో అభ్యసించిన విద్యార్థులు ఇంతవరకు ప్రదర్శించిన అంశాలు అద్భుతంగా వున్నాయి వీటిని చూస్తుంటే నాకు కూడా డాక్టర్ పట్టాబిరాం వద్ద మ్యాజిక్ నేర్చుకోవాలని వుంది" అని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ బాపురెడ్డి పైన పేర్కొన్న పారశాల అరవ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు ఈ వార్షికోత్సవం ఫిబ్రవరి 25, 26 లలో జరిగింది హైదరాబాద్ దూరదర్శన్ డైరెక్టర్ శ్రీ అనేస్ ఉద్‌హర్ ప్రసంగిస్తూ, పిల్లలు మేజిక్ నేర్చుకోడం విశిష్ట ప్రక్రియ అని అలాటి దానిని డాక్టర్ పట్టాభిరాం సునాయాసంగా పిల్లలకు నేర్పడం ప్రశంసనీయ మని అన్నారు ఈ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పట్టాభిరాం ప్రసంగిస్తూ, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు కూడా తెలుసుకొని విస్తుపోయిన తమ పాఠశాలలో ఇంత వరకు 400 మందికి పైగా పిల్లలు ఇంద్రజాలంలోను, 240 మంది హిప్నాటిజంలోను శిక్షణ పొందారని, వీరు దేశమంతటా ప్రదర్శన లిస్తున్నారని, ఈ పాఠశాలను స్థాపించాలనే ఉద్దేశం రేడియో అన్నయ్య శ్రీ న్యాపతి రాఘవ రావుగారికి కలిగి తనను ప్రోత్సహించారని అన్నారు

అధ్యక్షురాలు శ్రీమతి సుగుణమణి ఈ పాఠశాల కొత్త బృందం ఉగాది నుంచి ప్రారంభ మవుతుందని, విద్యార్థుల ప్రవేశం ప్రారంభ మయిందని ప్రకటించారు ప్రఖ్యాత ఇంజనీరు శ్రీ ఎ రామచంద్రరావు ఉత్తీర్ణులయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు ఉత్తమ ఇంద్రజాలికులుగా ఎన్నికయిన శ్రీ హనుమయ్య, శ్రీ రామమోహన రావులకు దూరదర్శన్ డైరెక్టర్ కామేశ్వరీ రోలింగ్ షీల్డులను బహూకరించారు ప్రారంభంలో బాల బాలికలు ప్రదర్శన జరిపి రక్తి కట్టించారు ప్రముఖ ఇంద్రజాలికులు శ్రీ బి వి ఎస్ నగేష్ ఈ ప్రదర్శనను నిర్వహించారు తర్వాత బూరెల మూకుడు నాటిక ప్రదర్శించబడింది ప్రారంభంలో శ్రీమతి పి కమల స్వాగతం చెప్పగా, చివర శ్రీ నగేష్ వందన సమర్పణ చేశారు

బాలానందం మేజిక్, హిప్నాటిజం స్కూలు అరవ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్ శ్రీయుతులు జి బాపురెడ్డి, ప్రక్కన వున్న వారు సుగుణమణి, అనీస్ ఉల్ హక్ (దూరదర్శన్ డైరెక్టర్), ఎ రామచంద్రరావు, బి వి పట్టాబిరామ్



తల్లాప్రగడ ప్రకాశరాయుడు గారి కాలధర్మం

పాత కాంగ్రెస్ కురువృద్ధులు, స్వాతంత్ర్య సమరంలో పలుమారు కారాగారవాసం అనుభవించిన మహావీరులు, నూరు నయాపైసల అసలు సిసలైన గాంధీ వాదులు, సంఘ సంస్కర్తలు, బ్రహ్మసమాజ నాయకులు శ్రీ తల్లాప్రగడ ప్రకాశ రాయుడుగారు ఫిబ్రవరి 28న ఉస్మానియా ఆస్పత్రిలో కన్నుమూశారు వీరివయస్సు 96 సంవత్సరాలు ఇటీవల వీరిని దర్శించినప్పుడు సరిగానే సంభాషించారు గాని, కొంత అస్తవ్యస్త ధోరణి కనిపించింది త్యాగానికి ప్రతీకగా ఉన్న ప్రకాశరాయడుగారు నిరాడంబరులు, ప్రచారాన్ని ఎంత మాత్రమూ వాంఛించేవారు కారు

పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరులో జన్మించారు రాయడుగారు రాజమహేంద్రవరం ఆర్ట్సు కాలేజీలో సర్ ఆర్ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి శిష్యులయి పట్టభద్రులయారు వారిపై నాయుడుగారి, శ్రీ వీరేశలింగం పంతులుగారి ప్రభావం బాగా పడింది దానివల్ల బ్రహ్మ సమాజంలో ప్రవేశించారు తర్వాత వారు 26వ ఏట స్వాతంత్ర్య సమరంలో దూకారు రాజమండ్రి, బళ్ళారి, వెల్లూరు, కోయంబత్తూరు కారాగారాల్లో పలుమారు శిక్ష అనుబవించారు బీమవరంలో తీవ్రమైన లాఠీచార్జికి గురి అయి స్పృహకోల్పోయారు వారు సంపన్నులు కావడంవల్ల కారాగారాలలో బి క్లాసు ఇచ్చినప్పటికీ సామాన్య ఖైదీలతో సమంగా ఉండి తగిన అనుబవాలు సంపాదించుకొనడానికి సి క్లాసునే కోరుకున్నారు వారు జాతీయ సమైక్యం, సంఘ సంస్కారం, మత సామరస్యం, ఖద్దరు ప్రచారం, మద్య నిషేధం, కుల నిర్మూలనం, కట్నాల నిషేధం, గ్రామ స్వరాజ్యం, జాతీయ విద్యా విధానం మొదలయిన గాంధేయ కార్యక్రమాలలో పూర్తిగా పాల్గొన్నారు వారు రాజమహేంద్రవరంలో జాతీయ పారశాలను నెలకొల్పారు అప్పుడు బ్రిటిష్ పారశాలలను నిషేధించిన విద్యార్థులు దీనిలో చేరారు ఇది ఉన్నత ప్రమాణాలతో కొనసాగింది గాంధీజీ ఆంధ్రలో పర్యటించినప్పుడు వారు ఆయనతో పాటు ఉండే సదవకాశం పొందారు వారు కామరాజు హనుమంతరావుగారితో కలసి ఆంధ్ర బ్రహ్మ సాధనాశ్రమం పక్షాన ధర్మజ్యోతి అనే పత్రికను నిర్వహించారు ఇది ఇప్పటికినీ కొనసాగుతున్నది వారు పదవులను వాంఛించలేదు, వచ్చినా తిరస్కరించారు అయినా 1947లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంగారి పరిపాలన కాలంలో అనంతపురం జిల్లాలో టెక్స్‌టైల్ కమిషనర్‌గా, ప్రకాశంగారి అభ్యర్థనపై పని చేశారు తర్వాత గోపన్నపాలెంలో గ్రామసేవక్ విద్యాలయానికి ప్రిన్సిపాలుగా పని చేశారు ఈ విద్యాలయంలో ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆహుతి అయిన శ్రీ పొట్టి శ్రీరాములు ప్రసంగించారు వారి ఆత్మకథ గొప్ప సమకాలిక రాజకీయ సాంఘిక సత్య చరిత్ర శ్రీ ప్రకాశ రాయుడుగారి కాలధర్మంతో పాతతరం కాంగ్రెస్ వారు ఆంధ్ర దేశంలో దాదాపు అంతరించినట్లే నవచ్చు వారి ఆదర్శాలు ఎవరికి కావాలి? ఇప్పటి యువకులకు అలాటి వేవీ అక్కరలేదు

మఖ్దూం సంస్మరణ

ప్రముఖ ఉర్దూ కవి, కమ్యూనిస్టు నాయకుడు, రాజనీతిజ్ఞుడు అయిన శ్రీ మఖ్దూం మొహియుద్దీనును జంట నగరాల కవులు, రచయితలూ, మర్క్సిస్ వాదులు ఆయన 80వ జయంతి సందర్భాన ఫిబ్రవరి 27, 28న సంస్మరించారు 27 సాయంకాలం కవులు, రచయితలు, కార్మికులు చార్‌మినార్ నుంచి హుస్సేన్‌సాగర్ టాంక్‌బండ్ వరకు పెద్ద ఊరేగింపుగా వెళ్లారు అక్కడ అశీతివర్ష వృద్ధ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి మఖ్దూం మొహియుద్దీన్ విగ్రహాన్ని పుష్పమాలలతో అలంకరించారు మఖ్దూం గజల్లను, గేయాలను